A-000433

సంపుటము - IV
నెం 5

మార్చి 23, 1999
మంగళవారము
(శక సం 1920
చైత్రం - 2).

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

అధికార నివేదిక

విషయ సూచిక

		పేజి నెం.
1	సభాకార్యక్రమము వాయిదా తీర్మానముల అనుమతి గురించి	813
2	ప్రశ్నలు - సామూహ సమాధానములు	822
3	స్వల్ప వ్యవధి ప్రశ్నలు	859
4	జీరో అవర్	864
5	సంతాప ప్రతిపాదన మాజీ సభ్యులు శ్రీ పి బి తిరుమలయ్య గారి మృతి పట్ల	893
6	సభా సమక్షంలో ఉంచిన పత్రము	893
7	ప్రభుత్వ రంగ సంస్థల సమితి నివేదికల సమర్పణ	894
8	ప్రభుత్వ బిల్లు 1999, ఆంధ్రప్రదేశ్ సంఘాల రిజిస్ట్రేషన్ బిల్లు (ప్రవేశపెట్టబడినది)	894
9	ముఖ్యమంత్రి స్టేట్‌మెంటు. భూమిలేని నిరుపేదలకు ఇండ్ల స్థలాల పంపిణీ గురించి	897

(తరువాయి 3వ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరు గారిచే
శాసనసభ ముద్రణాలయము హైదరాబాదునందు ముద్రించబడినది
1999

మంగళవారము, మార్చి 23, 1999

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)
(గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

సభా కార్యక్రమము
వాయిదా తీర్మానములు అనుమతి గురించి

(కాంగ్రెస్-ఐ సి పి ఐ, సిపియం పార్టీల గౌరవసభ్యులు తమస్థానాల నుండి లేచి నిలబడ్డారు)

శ్రీ పాటూరు రామయ్య (నిడుమోలు) – గోదావరి జలాల విషయం చర్చకు తీసుకోండి సార్

శ్రీ ఎం కోదండ రెడ్డి (ముషీరాబాద్) – క్యాబినెట్ సబ్ కమీటీ అన్నారు అది ఏమి చేస్తుందో అర్థం కావడంలేదు సార్

Mr Speaker.- I have received three adjournment motions

The Adjournment Motion given notice of by Sarvasri Puvvada Nageswara Rao, Ch.Rajeswara Rao, Vanka Satyanarayana, K.Subba Raju, K Ramakrishna, D China Mallaiah, Ch Vittal Reddy, M Anjaneyulu, G Yadagiri Reddy, V Abbaiah, U Narayana Rao and G Demudu with regard to the indefinite fast-unto death by Sri Kolli Nageswara Rao, General Secretary of A.P Rythu Sangam for utilisation of Godavari Waters for 47 4 lakh acres of Agriculatural Lands in Telangana Area has been disallowed

The Adjournment Motion given notice of by Sarvasri Paturu Ramaiya, Narra Raghava Reddy, Jakka Venkaiah, M A Gafoor, N Narasimha Reddy, N.Rama Mohan Rao, Smt P Bharathi, D Rajagopal K Venkata Narsaiah, Kunja Bojji, K Ramulu S Venkata Veeraiah, J Panga Reddy T. Chenchaiah and Ch Raji Reddy with

regard to the indefinite hunger strike by Sri Kolli Nageswara Rao for Government's failure in utilisation of Godavari Waters for purpose of Agricultural Lands, has been disallowed.

The Adjournment Motion given notice of by Sarvasri P.Janardhan Reddy, Gade Venkata Reddy, J.C.Diwakar Reddy, M.Kodanda Reddy, K.Ram Bhupal Reddy, Kanna Lakshmi Narayana, D.S.Redya Naik, D.Nagender, M.Shashidhar Reddy, Dr.D.L.Ravindra Reddy, K.R.Suresh Reddy, T.Jeevan Reddy, N Venkata Rama Raju, S.Sambaiah, M.Narayana Reddy, N.Varadarajulu Reddy, Y.S.Vivekananda Reddy, E.Pratap Reddy, M Sikhamani, R.Venkat Reddy, Smt K Jyothi Devi, R.Damodar Reddy, M.Narasimhulu, G.Muddu Krishnama Naidu, Devineni Rajasekhar, Kotha Kota Prakash Reddy, P.Indra Reddy and T.S.L.Naicker with regard to the delay of the State Government for proper utilisation of Godavari Waters for the purpose of lakhs of acres of Agricultural lands has been disallowed.

It is agreed in the B.A C. meeting. Now, Q.No.8711.

శ్రీ పి జనార్ధన రెడ్డి – గోదావరి జలాలు మోసం, కృష్ణాజలాలు మోసం అన్నీ మోసమే

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు – అక్కడ ఇన్‌డెఫినిట్ స్ట్రైక్ జరుగుతోంది సార్

శ్రీ పి జనార్ధన రెడ్డి.– గోదావరి జలాల గురించి చర్చ చేయాల్ సార్

Mr Speaker:- We will discuss the issue. As decided I will discuss with the Floor Leaders and fix a date for discussion

శ్రీ సిపెచ్ రాజేశ్వర రావు:– ఎప్పుడూ వాయిదా పడుతూనే వుంది అధ్యక్షా నోటీసులు ఇదివరకే వున్నాయి

శ్రీ కె రామకృష్ణ – మీనిస్టరుగారితో స్టేట్‌మెంట్ ఇప్పించండి సార్

శ్రీ పి సారయ్య (పార్కల్) – రాష్ట్రవ్యాప్తంగా ధర్నా జరుగుతోంది సార్

మిస్టర్ స్పీకర్:– మీరు ఏదయినా మాట్లాడదలచుకొంటే జీరో అవర్లో మాట్లాడండి No statement now. We will post it for debate We will ask the Government.

శ్రీ పాటూరు రామయ్య:– వాళ్లు అమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు సార్ ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇవ్వమ్ను కదా

Mr. Speaker:- Please hear me. You do whatever you want I cannot help You should have patience to listen from the Chair.

శ్రీ పి జనార్ధన రెడ్డి – గోదావరి జలాలు లేవు ఏమీలేవు –ఇచ్చిన మాట మీద నిలబడరు

శ్రీ డి నాగేందర్ (ఆసిఫ్‌నగర్):– ఈ ప్రభుత్వం అవాస్తవాలు తప్ప ఏమీ చెప్పడం లేదు స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి

Mr Speaker:- I am sorry. I cannot help. I do not permit. If you do not listen me how can I listen you?

శ్రీ డి నాగేందర్ – వాకింగవర్ డిస్కషన్‌కు ఎలా చేయండి సార్ ఇది నదీ జలాల సమస్య సార్

Mr Speaker:- Every day you are wasting the time of the House

శ్రీ పి జనార్ధన రెడ్డి – మైక్ ఇవ్వండి సార్

Mr Speaker:- I do not give mike I am sorry. First listen to me. Without listening the Chair you are making a noise.

శ్రీ డి నాగేందర్ – ఫ్లోర్ లీడర్ల కన్సెంట్ కూడా తీసుకోండి

Mr Speaker:- You listen me. There are two alternatives. I can allow for debate. I will discuss with you and fix date and according to the date you discuss. If you want to ask for any statement from the Government you ask during the Zero-hour. I will ask the Government to make statement then.

గోదావరి జలాల విషయం డిస్కస్ చేయాలని బీఏసి లో అనుకొన్నాము మీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు ఎలా చేస్తాను నాకు అభ్యంతరం లేదు I will discuss with the Floor Leaders at 11.30 A.M about the date and time Okay? Let the Question Hour be over. I will put it for debate

శ్రీ పి జనార్ధన రెడ్డి – ఇది చాలా ఇంపార్టెంట్ సర్

Mr. Speaker - I will put it for debate You debate and I have no objection

శ్రీ డి నాగేందర్ – ఈరోజు వోస్ట్ చేయండి సార్

మిస్టర్ స్పీకర్ – క్వశ్చన్ అవర్ తరువాత అడగండి

శ్రీ డి నాగేందర్ – క్వశ్చన్ అవర్ వోస్ట్‌పోన్ చేయండి ఇది చాలా ఇంపార్టెంట్ సర్

Mr Speaker - Please hear me. After question-Hour I will ask the Minister to give a statement If you want to debate I will place it for debate.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు – అక్కడ లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వస్తున్నది సార్

Mr Speaker - Do not insist now

శ్రీ పి సారయ్య – రైతు సంఘం నాయకులు అమరణ నిరాహారదీక్ష చేస్తున్నారు ప్రభుత్వం పట్టించుకోకపోతే ఎట్లా సార్

శ్రీ పి జనార్ధన రెడ్డి – క్వశ్చన్ అవర్ ప్రక్కకు పెట్టండి దీనిని చర్చకు పెట్టండి

(ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

9 10 ఉ Mr Speaker - After Question-Hour I will ask the Government to make a statement In the meanwhile I consult the Government Please resume your seats. Let the Question-Hour be over Already, it has been decided to take up the debate in the House I will consult the Floor Leaders. రాజేశ్వరరావు గారూ అల్‌రెడీ ఈ రోజుకు వున్న బిజినెస్‌ను ప్రక్కన పెట్టి ఇదే మాట్లాడదామంటే ఎట్లా?

(తిరిగి అంతరాయం)

శ్రీ బద్దం బాల్ రెడ్డి (కార్వాన్) – సర్, గోదావరి జలాల గురించి చర్చించేటందుకు ఒక రోజు అవకాశం ఇవ్వండి

మిస్టర్ స్పీకర్ – ఇవ్వనని ఎవరన్నారు? If you want tomorrow I will give you What is this?

శ్రీ డి నాగేందర్ – సర్, హౌజ్‌ను ఎడ్జర్న్ చేసి ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెట్టండి

Mr Speaker:- Why don't you listen to me? If things go like this I do not answer anybody I do not want to listen to you You do not have patience to listen I cannot do anything

శ్రీ డి నాగేందర్ – సర్, మేము చెయిర్ మాట వింటాము ప్రభుత్వం రెండు నాల్కల ధోరణితో మాట్లాడుతోంది

Mr Speaker - I cannot help First listen to the Chair Then, you resort to whatever you want You are Floor Leaders I am sorry I cannot yield to anybody If you want you raise during the Zero-Hour. If you want to debate I will consult you and fix a date for debate

శ్రీ ఎం కోదండరెడ్డి – ముందర క్వశ్చన్ అవర్ అయిపోనివ్వండి

Mr Speaker:- We will ask the Government after Question-Hour. In the meanwhile I will ask the Government. During the Question-Hour I cannot ask the Government. After Question-Hour only you raise any point In the meanwhile I consult the Government. This is what I have been saying. Yesterday you raised some issue and I took up the matter with the Government and you discussed it later

శ్రీ ఎం కోదండరెడ్డి – సర్, నేను చెప్పేది ఒక మాట వినండి

Mr Speaker:- I am sorry I am coming to the rescue of the Members. Let me consult the Government Nothing will happen in the meanwhile.

శ్రీ డి నాగేందర్ – సర్, ప్రభుత్వం దగ్గర రియాక్షన్ లేదు ఇంత ఇర్రెస్పాన్సిబుల్‌గా వున్నారు

Mr Speaker - I am categorically saying. I am sorry I do not allow. I will take it up after Question-Hour Now, Q No.8711. Today, I do not allow anything during Question-Hour Rajeswara Rao garu, I am categorically saying that let the question-hour be over You stand like that. I have no objection.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు – సర్, మంత్రిగారు ఇక్కడే వున్నారు కదా

Mr Speaker:- I have categorically told. I am sorry I cannot help Q.No. 8711.

శ్రీ డి నాగేందర్ – జీరో అవర్‌లో మెన్షన్ చేస్తే రియాక్షన్ వుంటుందా? ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ

Mr. Speaker:- Okay. If you stand like that I have no objection. I am sorry I cannot help.

(కాంగ్రెస్ సభ్యులు శ్రీ ఎన్ వరదరాజుల రెడ్డి, శ్రీ ఎం శీనామజీ, శ్రీ జి వెంకట రెడ్డి, శ్రీమతి కొమ్మరెడ్డి జ్యోతిదేవి, శ్రీ ఎం శిశధర రెడ్డి, శ్రీ డి నాగేందర్, శ్రీ ఎం కోదండ రెడ్డి, శ్రీ ఎం నరసింహులు వెల్‌లోనికి వచ్చారు)

Mr Speaker.- I am sorry. If this is the way I take up my own action. I cannot help. I will place it before the House for debate later but not now.

శ్రీ ఎం నరసింహులు (ఆలేర్) – సర్, ముఖ్యమంత్రిగారు ఉపన్యాసాలు చెప్పడమే తప్ప మరేమీ జరగడంలేదు ముఖ్యమంత్రిగారు ప్రకటనలకే పరిమితమ్మైపోయారు ఈ ముఖ్యమంత్రి ఒక అబద్ధాల ముఖ్యమంత్రి

Mr Speaker - This is not the way I cannot help Cannot you wait till the completion of the Question-Hour? I am sorry. You are deviating from the business.

శ్రీ ఎం నరసింహులు – గోదావరి జలాలను తెలంగాణా ప్రాంతానికి తెప్పించాలి

Mr. Speaker:- I do not listen to anybody. I am sorry. Rajeswara Rao garu, What is your submission? If you go into the subject I do not allow.

శ్రీ సివెచ్ రాజేశ్వరరావు.– అధ్యక్ష, ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా గోదావరి జలాల సమస్యపైన చర్చించాలని ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వడం మీకు తెలియంది కాదు రాష్ట్ర రైతు కూలి సంఘం నాయకుడు కొల్లి నాగేశ్వర రావు గారు అమరణ నిరాహార దీక్షలో వున్నారు శాసన సభ సమయం ఎలాగూ దగ్గరకు వచ్చింది కాబట్టి, వాయిదా వేసే ప్రమాదం వుంది కాబట్టి దీనిపైన స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం చేయాలని మేమందరం ఐక్యంగా ప్రశ్నావళిని ఒదలుకుని, పోస్ట్పోన్ చేసి, ఎడ్జర్న్ చేసి చర్చించాలని ఒక నిర్ణయానికి వచ్చాము ప్రభుత్వం వారు సహకరించాలి మీరు వాయిదా వేస్తారేమో, వాయిదా వేయడం కాదు

శ్రీ పి జనార్ధనరెడ్డి – సర్, ఇప్పటికి నాలుగున్నర సంవత్సరాలు అయిపోయింది మరి కొద్ది నెలల్లో ఈ అసెంబ్లీ అయిపోతుంది మాకు మాత్రం ప్రభుత్వం మీద నమ్మకం కలగడంలేదు గతంలో కూడా సెషన్ జరిగేటప్పుడు టి ఎ సి లో గోదావరి జలాల గురించి చర్చించాలి, తెలంగాణా ప్రాంతానికి నీరు ముఖ్యం, 700 టి ఎం సి లనీరు సముద్రంలోకి పోతున్నదని చెప్పడం జరిగింది ఈ సెషన్లో కూడా ఎడ్జర్నమెంట్ మోషన్ ఇస్తే 10వ తారీఖు లోపల రిప్లయి ఇప్పిస్తామని, చర్చిద్దామని చెప్పారు కాని అది చర్చకు రావడంలేదు రాత్రి 1 00 గంట వరకు మమ్మల్ని కూర్చోబెడుతున్నారు ప్రజల సమస్యల మీద మాత్రం స్పందించడంలేదు మా పార్టీ తరపున ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వడం జరిగిందా? తెలంగాణా ప్రాంతం అభివృద్ధి కోసం గోదావరి జలాలు కావాలి కృష్ణన్ అవార్డును ప్రక్కకు పెట్టి చర్చ జరపండి

(అంతరాయం)

9 20 ఉ శ్రీ పాటూరు రామయ్య – అధ్యక్ష, గోదావరి జలాల వినియోగంపై చర్చ జరపాలని అన్ని పార్టీల వారము అడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము సమస్య చాలా తీవ్రమైనది మీరు కృష్ణన్ అవార్డని తీసివేసి నేడు చర్చకు తీసుకోమని మేము కోరాము ప్రభుత్వం మొండి పట్టుదలతో ఉండాల్సిన అవసరం లేదు కృష్ణన్ అవార్డికి వెళితే వెళ్ళండి వివిధ జిల్లాల నుండి ర్యాలీలు వస్తున్నాయి కొల్లి నాగేశ్వరరావు, రైతు ఉద్యమ నాయకుడు అమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్ రెడ్డి – అధ్యక్షా, మన శాసనసభ సమావేశాలు ఫిబ్రవరి 16వ తేదీ నుండి ప్రారంభమయ్యాయి ఫిబ్రవరి 11వ తేదీన మేము గోదావరి జలాల వినియోగ విషయమ్మె పాద యాత్రలు చేస్తున్నాము నేడు పూర్తి అయ్యింది రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి గోదావరీ జలాలను సద్వినియోగం చేసుకోకపోవడం వల్ల నీరంతా సముద్రములోకి పోతోంది బి ఎ సి లో మనం కార్యక్రమాలు తయారు చేసుకొన్నప్పుడు మీరు ఈ అంశమ్మె చర్చించడానికి అనుమతి ఇచ్చారు నేడు ప్రభుత్వం స్పందించడం లేదు దయచేసి నేడు గోదావరీ జలాల విషయమ్మె చర్చ జరపడానికి అనుమతి ఇవ్వండి

(అంతరాయం)

Mr Speaker:- Please resume your seat. The Legislative Affairs Minister want to say something

Sri P.Ashoka Gajapathi Raju:- Sir, nobody want to undermine or belittle this problem. The BAC also .

శ్రీ డి నాగేందర్ – దీని విషయమ్మె మీరు స్పీచ్ చేస్తే మేము వినము డిస్కషన్ పెడతారా? లేదా? చెప్పండి

శ్రీ సిహెచ్ రాజిరెడ్డి (జనగామ) – గోదావరీ జలాల విషయమ్మె చర్చకు తీసుకోండి

శ్రీ డి నాగేందర్ – తెలంగాణాపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ కనబరుస్తోంది

(అంతరాయం)

Sri P Ashoka Gajapathi Raju - Sir, nobody want to undermine the importance of Godavari Waters It is a very important issue There is no doubt about that. The Business Advisory Committee also discussed and decided about it A Cabinet Sub-Committee was also constituted .

శ్రీ ఎం కోదండరెడ్డి – అంతా బోగస్ అండీ సీరియస్‌నెస్ లేదు

(అంతరాయం)

శ్రీ ఎం శశిధర్‌రెడ్డి (సనత్‌నగర్) – అధ్యక్షా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు మీరు మా రెస్క్యూకి రావాలి-

శ్రీ సివెచ్ రాజేశ్వరరావు – మేమంతా క్వశ్చన్ అవర్‌ని తీసి ఈ అంశమ్మీద పెట్టమని చెపుతున్నాము కదా

Mr. Speaker:- I am very clear. I do not allow anything except Question Hour.

శ్రీ పి సారయ్య – ఇంత కంటే సీరియస్ ఇష్యూ ఏదైనా ఉందా? ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే దుర్మార్గం అని తెలియజేస్తున్నాను

(అంతరాయం)

Sri P Ashoka Gajapathi Raju:- Sir, I have no intention of making speeches. But if the Members from the opposition will igve me some uninterrupted time, I want-to-say something. Sir, nobody has undermined the importance of Godavari Waters. Sir, in fact the Business Advisory Committee has decided that this issue ought to be discussed. Even the Government is seized of the matter at the level of Cabinet. They have decided that a Cabinet Sub-Committee would look into the matter and interact with the things and try to find a solution which is implementable as early as possible.

శ్రీ కె ఆర్ సురేష్‌రెడ్డి (బాలకొండ) – ప్రభుత్వం నిద్రపోతోంది

(Interruptions)

9 30
6 Sri D Nagender:- Sir, the Finance Minister wants to project himself in T.V. He is always telling so many unnecessary things.

Sri P.Ashoka Gajapathi Raju:- Sir, this is not the way to raise an issue

Sir, we are ready to discuss the subject as per the time and date fixed by the Hon'ble Speaker. We even want to come with a note. Sir, my request to the Floor Leaders is, do not try to surprise the House by raising an issue and seeking

immediate remedy on the Floor of the House. It is a sign of intolerance and also against the rules of Parliamentary functioning It is not that the Floor Leaders do not know it. They know it very well. This is my appeal to this august House. Let us have some patience.

Sri M.Sashidhar Reddy:- Sir, the Hon'ble Chief Minister was telling for the past two years that he will submit a White Paper on this issue. We waited patiently and how long do they expect us to have patience?

Mr. Speaker:- I have taken note of all the Floor Leader's feelings. I agree with you. But today it is not possible to post the subject in agenda. So, I can take it up tomorrow after Question-Hour. Tomorrow you can discuss the subject and I will also ask the Government to submit a note on this.

Sri D Nagender:- Sir, why can't we postpone Question Hour tomorrow? Straight away we can take up the subject for discussion

Mr Speaker.- No, I would only take it up after Question Hour

Sri P.Janardhana Reddy:- Sir, our Adjournment Motion .

Mr. Speaker:- That has already been disallowed. Now, I request all the Members to resume their seats and allow the Question Hour to go on.

ప్రశ్నలు – వాయిదా సమాధానములు
స్థాయి పెంచిన ఆసుపత్రులకు పక్కా భవనాలు

221-

*8711:- శ్రీ జి వి.శ్రీనాథరెడ్డి (పీలేరు) – వైద్య ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(ఆ) ప్రభుత్వం కొన్ని ఆసుపత్రులను 30 పడకల, 50 పడకల ఆసుపత్రుల స్థాయికి పెంచిన విషయం వాస్తవమేనా,

(ఆ) అయినచో, ఆ ఆసుపత్రులకు పక్కా భవనాలను నిర్మించారా;

(ఇ) ఆ ఆసుపత్రులన్నిటిలోను డాక్టర్లను పోస్టు చేశారా,

(ఈ) ఆ ఆసుపత్రులను కమీషనరేటుకు అప్పగించడానికి ప్రభుత్వం ఏదైనా చర్యలను తీసుకున్నదా,

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి (డా ఎన్ జనార్ధన్‌రెడ్డి) – (అ) అవునండీ

(ఆ) స్థాయిని పెంచడం, 150 ఆసుపత్రి భవనాల నవీకరణ పనులను ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు చేపట్టింది వీటిలో 100 ఆసుపత్రులు పూర్తయ్యాయి మిగిలిన 50 భవనాలు 1999, సెప్టెంబరు నాటికి పూర్తవుతాయి

(ఇ) ఈ ఆసుపత్రులలో డాక్టర్లను నియమించడమయింది ఆ ఆసుపత్రులలో వున్న ఖాళీలను త్వరలో భర్తీ చేయడమవుతుంది

(ఈ) ఆరోగ్యశాఖ డైరెక్టరు నియంత్రణలో వున్న 51 ఆసుపత్రులను ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు కమీషనరు నియంత్రణ క్రిందకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది

(ఉ) ఆసుపత్రులన్నింటినీ 1-4-1999 లోపల ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు స్వాధీనం చేసుకుంటుంది

శ్రీ డి వి శ్రీనాథ రెడ్డి – అధ్యక్షా, మంత్రివర్యులు 150 హాస్పిటల్స్‌లో భవనాల నవీకరణ జరుగుతోందని చెప్పారు ఇందులో చాలా చోట్ల డాక్టర్స్ పోస్టులు వున్నా, వాటిని భర్తీ చేయలేదు దాదాపు 10 సంవత్సరాల నుంచి పోస్టులు ఖాళీగా వున్నా వాటిని భర్తీ చేయలేదు అలాగే మూడు, నాలుగు సంవత్సరాల క్రితం 50 హాస్పిటల్స్‌లో వాటిని అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు యిచ్చినప్పటికీ, బెడ్ స్ట్రెంగ్త్‌ను పెంచమని చెప్పినప్పటికీ అలా చేయలేదు డాక్టర్స్‌ను పోస్టు చేయలేదు అలాగే హాస్పిటల్స్‌ను వైద్య విధానం పరిషత్తుకు కూడా బదిలీ చేయలేదు జాప్యం చేస్తున్నారు 30 బెడ్స్ హాస్పిటల్స్‌ను 50 లేక 100 బెడ్స్ హాస్పిటల్‌గా అప్‌గ్రేడ్ చేసిన జి ఓ 1-1-98న వచ్చినా యిప్పటివరకూ దానిని అమలు చేయలేదు ఏవిధమైన చర్యలు తీసుకోలేదు ప్రజా ప్రతినిధులమైన మన మీద వీటిని చూడవలసిన గురుతరమైన బాధ్యత వుంది కనుక ఈ విషయమై పలుసార్లు ప్రభుత్వం దృష్టికి తేవడం జరిగింది అయితే ఉత్తర్వులు జీరోచేయబడినప్పటికీ డాక్టర్స్ పోస్టులను ఫిలప్ చేయడంలో జాప్యం జరుగుతోంది అందుమూలంగా నా నియోజక వర్గంలో హాస్పిటల్‌లో డాక్టర్స్‌లేక, విషజ్వరం వల్ల దాదాపు 20 మంది రోగులు చనిపోయారు ఇంతవరకు ఈ విషయమై ప్రభుత్వం పట్టించుకోలేదు

మిస్టర్ స్పీకర్ – నిన్ననే అర్ధరాత్రివరకు ఈ డిమాండు మీద చర్చలు జరిగాయి ఇప్పుడు సప్లిమెంటరీలో డిబేట్ చేయకూడదు

డా॥ఎస్ జనార్ధన రెడ్డి:– అధ్యక్షా, పినకొత్తపల్లి, అనంతపురం, సింగనమల, నల్లమంద పుత్తూరు, పిత్తూరులో చంద్రగిరి, చిన్నగుర్కిలు, కడపలో లక్కిరెడ్డిపల్లి, రామవరం ఈస్టుగోదావరి జిల్లా, ఖమ్మంలో అశ్వారావుపేట, మహబూబ్‌నగర్‌లో ఆలంపూర్, జడ్చర్ల, చేవెళ్ల, మెదక్‌లో దుబ్బాక, సదాశివపేట, నల్గొండలో చౌటుప్పల్, ఆలేరు, కోదాడ, నకిరేకల్, అదేవిధంగా నిజామాబాదులో ధోమకొండ, మదునూరు, ప్రకాశంలో కంభం, రంగారెడ్డి జిల్లాలో వాయత్‌నగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్, శ్రీకాకుళంలో కోటబొమ్మాళి, వనస్థలి, విశాఖపట్నంలో కొత్తపాడు, కొత్త వరుట్ల, నక్కలపల్లి వంటి 36 పి హెచ్ సీలను 30 పడకల హాస్పిటల్స్‌ను చేయడం జరిగింది అలాగే రెవిన్యూ డివిజను హాస్పిటల్స్‌ను 30 పడకల వాటిని 50 నుంచి, 100 పడకల దాకా పెంచడం జరిగిందని తెలియజేస్తున్నాను లయబిలిటీస్‌ను మాసుకుని ఒకటవ తారీకున అంటే ఏప్రిల్ ఫస్ట్ నుంచి వీటిని వైద్య విధాన పరిషత్తుకు బదిలీ చేయడం జరుగుతుందని, ఆ తరువాత హాస్పిటల్ భవన నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని కూడా తెలియజేస్తున్నాను సివిల్ 9 40 పర్మన్/అసిస్టెంటు ప్రొఫెసర్‌గా ప్రొమోషన్ను ఇచ్చినప్పుడు తాము బేచింగ్ ఉ స్నెడు ఉంటామని మాకు ప్రమోషన్ను వద్దు అన్నప్పుడు కొంత కాలయాపన జరిగింది ఏప్రిల్ మొదటి వారం లోపల భర్తీ చేయడానికి అన్ని చర్యలు తీసుకొంటున్నాము అని మనవిచేస్తున్నాను ఈ నాడు కావలసినటువంటి అన్నీ వసతులు కూడా ఏర్పాటు చేసేందుకు 150 ఆసుపత్రులను టేక్‌అప్ చేశాము 100 ఆసుపత్రులలో పనులు పూర్తి చేశాము జిల్లా హెడ్ క్వార్టర్సులో చక్కటి బిల్డింగ్స్ ఉన్నాయి శానిటేషన్, మందుల విషయంలో ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకొంటున్నాము వైద్య విధాన పరిషత్తు తీసుకొన్న అన్నీ ఆసుపత్రులు మంచిగా పనిచేయించడానికి అన్నీ చర్యలు తీసుకొంటున్నామని నేను మనవి చేస్తున్నాను

శ్రీ బి డి నాగారాజారెడ్డి (నల్లమడ) – అధ్యక్షా, అనంతపురం జిల్లాలో నల్లమంద కాదు నల్లమడ పిన్న కరక్షన్

డా॥ ఎస్ జనార్ధనరెడ్డి – అధ్యక్షా, జీ ఒ లో నల్లమంద ఉన్నది దానిని నల్లమడ గా మార్పు చేస్తాము.

శ్రీ జి-భద్రయ్య (పాలకొండ) – అధ్యక్షా, పాలకొండ హెడ్ క్వార్టర్సులో 30 పడకల ఆసుపత్రులు 100 పడకల గల ఆసుపత్రిగా మార్చడానికి శాంక్షన్ అయినది 27–10–98 ఆసుపత్రి భవనాలు ప్రారంభించడానికి వైద్య శాఖ మంత్రిగారు వచ్చారు ఆ రోజు ప్రజా సమక్షంలో ఆసుపత్రి భవనాలు ప్రారంభిస్తూ అంబులెన్సు వెంటనే పంపిస్తామని, వైద్య సిబ్బందిని, మీగతా సిబ్బందిని వెంటనే నియామకం చేస్తామని కంప్లీటు ఎక్విప్‌మెంటు పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఇంతవరకు ఏవిధమైన సౌకర్యాలు కల్పించలేదు రాత్రి మెడికల్ డిమాండులో మాట్లాడానికి 12–40 వరకు ఉన్నా వాకు అవకాశం ఇవ్వలేదు. తక్షణమే మీరు ఇచ్చినటువంటి హామీలను ఎంతవరకు నీల బెట్టుకొంటారని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను

డా ఎన్ జనార్ధనరెడ్డి – అధ్యక్షా, ముఖ్యంగా బాక్వర్డ్ ఏరియా, ట్రైబల్ ఏరియాలో కూడా వాహన సౌకర్యం కలుగ చేస్తున్నాము అంబులెన్సు ఖచ్చితంగా సమకూర్చుతామని, కావలసినటువంటి స్టాఫ్, ఎక్విప్‌మెంటు అన్నిటినీ కూడా సమకూర్చడం జరుగుతుందని మనవి చేస్తున్నాను

మున్సిఫ్ కోర్టుల మంజూరు

222–

*7430 – సర్వశ్రీ డి చినమల్లయ్య (ఇందుర్తి), పి నాగేశ్వరరావు, ఎం అంజనేయులు (పెందుర్తి), జె సుబ్బరాజు (విజయవాడ–పడమర), సిహెచ్ వితల్‌రెడ్డి (నర్సాపూర్) – ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) రాష్ట్రంలో, 1998–99 లో కొత్తగా మున్సిఫ్ కోర్టులను మంజూరు చేయుటకు ఏదైనా ప్రతిపాదన కలదా,

(ఆ) అయినచో, జిల్లాల వారీగా మంజూరు చేయనున్న మున్సిఫ్ కోర్టుల సంఖ్య ఎంత,

(ఇ) గత ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా ఒకప్పుడు తాలుకా కేంద్రంగా వున్న హుస్నాబాద్ గ్రామంలో మున్సిఫ్ కోర్టును మంజూరు చేస్తారా?

ముఖ్యమంత్రిగారి తరపున శాసన సభా వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ పి అశోక గజపతిరాజు) – (అ) లేదండీ

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ డి చినమల్లయ్య – అధ్యక్షా, మంత్రిగారు సి-ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అన్నారు గత ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ఇదివరకటి తాలూకా హెడ్ క్వార్టర్ అయిన హుస్నాబాద్ గ్రామంలో మున్సిఫ్ కోర్టును మంజూరు చేస్తారా అని అడిగాను 1985లో ఎం ఆర్ ఓ ఆఫీస్ ప్రారంభోత్సవం సందర్భంగా అప్పటి న్యాయశాఖమంత్రి శ్రీ రాజేషంగౌడ్ హామీ ఇచ్చారు గురుకుల పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా మరో మంత్రి అనంతరావుగారు కూడా హామీ ఇచ్చారు అప్పుడు మంత్రిగా ఉన్నటువంటి సమరసింహారెడ్డి ఇప్పుడు ఫోనాన్సు లేదు తదుపరి ఇస్తామని చెప్పారు బిల్డింగ్స్ లేకుండా మున్సిఫ్ కోర్టు నడుపుకొనే అవకాశం వుంది అంటే మంచిదీ చేస్తామని అప్పటి న్యాయశాఖ మంత్రి అన్నారు ఇప్పటివరకు దానిపైన ఏవిధమైన చర్య తీసుకోలేదు

ఫ్లెనాన్సులో పెండింగ్‌లో ఉందని చెబుతున్నారు ఇక్కడ మంజూరు అయిన కోర్టు కరీం నగర్‌లో నడుస్తున్నది ఇక్కడి నుంచి 50 కిలోమీటర్లు దూరం పోవాలంటే పేద ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు మున్సిఫ్ కోర్టు మంజూరు ఇచ్చినటువంటిది నడిపించే దానికి ఏర్పాటు చేస్తారా?

Sri P Ashoka Gajapathi Raju:- Sir, What the Hon'ble Member is telling was that there is a need to have a Court at Husnabad. I have noted down the matter and at the appropriate time we will take a decision

శ్రీ డి చినమల్లయ్య – అధ్యక్షా, ఇదివరకు ఇచ్చిన హామీలు ఉన్నాయి ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను షిఫ్టు చేసే పని నడిపించే అవకాశం వుంది ఫ్లెనాన్సు లేదని ఉద్దేశ్యంతోటి గత 10 సంవత్సరాల నుంచి కోర్టును నడిపించడం లేదు అక్కడ మున్సిఫ్ కోర్టుకు సరిపడా అవకాశాలు అన్నీ ఉన్నాయి కనుక దానిని నడిపించే ఏర్పాటు చేయండి ప్రస్తుతం డబ్బు లేదన్నా అక్కడకు అధికారులను పంపిస్తే నడిపే అవకాశాలు ఉన్నాయని, ఇప్పుడు పునరాలోచించి కోర్టును నడిపించే ఏర్పాటు చేయమని కోరుతున్నాను

శ్రీ డి రామమూర్తి యాదవ్ (చిలకుర్తి) – అధ్యక్షా, మిర్యాలగుడా దాదాపు 60 కిలోమీటర్లు దూరం ఉండడంవలన నా నియోజకవర్గం ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు 1995లో కోర్టు కావాలని కోరడం జరిగింది ఆ రోజు హామీ కూడా ప్రభుత్వం ఇచ్చింది కాని ఇంతవరకు కోర్టు రాలేదు మా ప్రాంతంలో అవసరమైన టిల్మింగ్ను కోసం మేము చూపెట్టినటువంటి స్థలాలు ఉన్నాయి తప్పనిసరిగా మాకు కోర్టు రావాలని మీ ద్వారా కోరుతున్నాను

శ్రీ డి రాజగోపాల్ (ఆలంబ) – అధ్యక్షా, రాష్ట్రంలో మున్సిఫ్ కోర్టులు అదనంగా స్థాపించాలని ప్రభుత్వం హైకోర్టును సంప్రదించిందా? కేసులు పెండింగ్‌లో ఉండడంవలన హైకోర్టు అడిగిందా? ప్రజలు వాయిదాలకు ఇబ్బంది పడుతున్న సందర్భంగా రాష్ట్రంలో కొత్త మున్సిఫ్ కోర్టులు పెట్టాలని ప్రభుత్వం కూడా హైకోర్టును రిపోర్టు అడిగిందా? ఎన్ని మున్సిఫ్ కోర్టులు పెట్టాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది

శ్రీ వి అశోకగజపతిరాజు – అధ్యక్షా, గౌరవ సభ్యులు చలకుర్తిలో కోర్టు కావాలని అడిగారు Sir, there is procedure for such things We have to look into that. The High Court had made a request on 4-1-99 for all courts. This process is going on Nothing has been finalised so far. Now, all suggestions made by Legislators and other public representatives like Members of Parliament etc , have been put before the Court and the process of consultation is on.

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి (మెట్‌పల్లి) – అధ్యక్షా, నా నియోజకవర్గంలో సబ్ కోర్టు. ప్రక్కనే ఉన్నటువంటి కోరట్లలో మున్సిఫ్ కోర్టు కావాలి. అని క్వొశ్చన్ వేయడం జరిగింది అది అన్‌స్టార్డ్, క్వొశ్చన్ అయినది అది హ్మాకోర్టు పరిశీలనలో ఉన్నదని నాకు సమాధానం వచ్చింది హ్మాకోర్టు క్లియరెన్సు ఎప్పుడు ఇప్పిస్తారు? మెట్‌పల్లి, కోరట్లలో ఎప్పుడు కోర్టులు నెలకొల్పుతారు?

Sri P Ashoka Gajapathi Raju.- Sir, Metpalli does not feature in the all courts that were recommended on 4-1-99. At any rate, this request will be looked into.

విద్యార్థి వేతనాల పెంపు

223–

*8498 – (క్యూ)– సర్వశ్రీ ఎస్ వెంకట వీరయ్య (పాలేరు), డి రాజగోపాల్, పాటూరు రామయ్య, ఎన్ రాఘవరెడ్డి (నక్రేకల్), జక్కా వెంకయ్య (అల్లూరు), ఎం ఎ గఫూర్ (కర్నూల్), కుంజాబొజ్జి (భద్రాచలం), ఎస్ రామమోహనరావు (మంగళగిరి), టి వెంచయ్య (సంతనూతలపాడు), కె రాములు (ఇబ్రాహింపట్నం), జె రంగా రెడ్డి (మీర్యాలగూడ), కె వెంకట నర్సయ్య (మధిర), సిహెచ్ రాజిరెడ్డి, ఎన్ నర్సింహారెడ్డి (నల్గొండ), శ్రీమతి పి భారతి (సత్తెనపల్లి) – సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) నిత్యావసరాల ధరల పెరుగుదలకు అనుగుణంగా కళాశాల పాఠశాల విద్యార్థుల విద్యార్థి వేతనాలను ప్రభుత్వం సవరించిందా,

(ఆ) లేనిచో, ఆ విషయాన్ని ప్రభుత్వం వెంటనే పరిశీలిస్తుందా?

సాంఘిక సంక్షేమ శాఖమంత్రి (శ్రీ కడియం శ్రీహరి).– (అ) లేదండీ

(ఆ) ప్రతిపాదనలు పరిశీలనలో వున్నాయి

శ్రీ ఎస్ వెంకటవీరయ్య – అధ్యక్షా, 1996లో హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలు పెరగడం జరిగింది అప్పటి నుంచి ఇప్పటివరకు పెంచకపోవడం వలన విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు, ధరల పెరుగుదల శాతం 107 ఉన్నట్లుగా తెలిసింది హాస్టల్‌లో ఉన్న విద్యార్థులకు 230/– రూపాయల నుంచి 400/– రూపాయలకు పెంచేదానికి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాదా? పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పు ఎంతమందికి మంజూరు ఇచ్చారు? ఎంత డబ్బు ఇస్తున్నారు? హ్మాస్టెషనల్ కోర్సులలో చదివే విద్యార్థులకు ఎంత మందికి స్కాలర్‌షిప్పు ఇస్తున్నారు? పెంచేదానికి ప్రభుత్వం పరిశీలనలో వున్నదా?

పి మెట్రిక్ విద్యార్థులకు ఎంతమందికి స్కాలర్‌షిప్స్ ఇస్తున్నారు? దానిని పెంచే దానికి పరిశీలనలో ఉన్నదా? పి జీ విద్యార్థులకు 420/– రూపాయల నుంచి 700/– రూపాయలకు పెంచేదానికి ఏమైనా పరిశీలనలో ఉన్నదా? చెప్పమని మీ ద్వారా ప్రభుత్వానికి కోరుతున్నాను

ఉ 9.50 శ్రీ కడియం శ్రీహరి – అధ్యక్షా, కన్వర్షన్ స్కాలర్‌షిప్స్‌కు సంబంధించింది, వీరయ్యగారు మెస్ ఛార్జీలపై కన్వర్షన్ చేశారు అదేవిధంగా స్కాలర్‌షిప్‌కు సంబంధించిన వివరాలు కూడా అడిగారు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఎంతమందికిచ్చారు, ఎంత ఖర్చు అయిందని అడిగారు 98–99లో దాదాపు 207776 మంది విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ యిచ్చాం, అందుకొరకు రూ.70 కోట్ల ఖర్చు చేయడం జరిగింది అదేవిధంగా ప్రిమెట్రిక్ స్కాలర్‌షిప్స్ 98–99లో 713545 మందికిచ్చాం, దానిపైన రూ 5 46,67 000 లు ఖర్చు చేశామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను అదేవిధంగా పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ప్రొఫెషనల్ కోర్సులు చేసే విద్యార్థులకు, ఏమైనా అడిషనల్ ఫెనాన్సియల్ అసిస్టెన్స్ క్రింద యిస్తున్నారా అని అడిగారు వాస్తవానికి ఈసంవత్సరం నుంచి ఎస్ సి కార్పొరేషన్‌లో సిల్వర్‌జూబ్లీ స్కాలర్‌షిప్స్‌ను యింట్రొడ్యూస్ చేశాం, ఎంసెట్ ద్వారా సెలక్ట్ అయి, ప్రొఫెషనల్ కోర్సుల్లో ఎంబిబిఎస్ యింజనీరింగ్ లేదా అగ్రికల్చర్ కోర్సుల్లో అడ్మిట్ అయిన విద్యార్థులకు సిల్వర్‌జూబ్లీ స్కాలర్‌షిప్ క్రింద రూ 400 లు, సంవత్సరానికి నాలుగు వేల రూపాయలు అదనంగా సిల్వర్‌జూబ్లీ స్కాలర్‌షిప్స్ యిప్పున్నామని గౌరవ సభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను

శ్రీ డి రాజగోపాల్ (ఆచంట) – సార్, మంత్రిగారు 'బి' క్వశ్చన్‌కు ఆన్సర్ చేస్తూ, దానికి సంబంధించి ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయన్నారు ఈనాడు స్కాలర్‌షిప్స్ తక్కువగా ఉన్నాయి 96 నుంచి 98 వరకు ధరలు పెరిగిపోయాయి కాని స్కాలర్‌షిప్స్ పెంచలేదు దీనివల్ల ఎస్ సి, బి సి విద్యార్థులు చాలా యిబ్బందులు పడుతున్నారు- ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్స్‌ను పెంచాలి మీ పరిశీలనలో ఉన్న అంశాలు ఏమిటి? వాటిని ఎవరు ప్రతిపాదించారు, ఆ ప్రతిపాదనలో ఎంత పెంచాలనుకున్నారు? ఈనాడు హాస్టల్స్‌లో మెస్ ఛార్జీలు రోజుకు రూ 7 50 లకు మించి లేవు దాని వల్ల కనీస ఆహారం కూడాలభించడం లేదు, రూ 14 లు యివ్వవలసిన అవసరం ఉంది

అదేవిధంగా డే స్కాలర్‌షిప్స్ సరిగా యివ్వడం లేదు, తక్కువగా యిస్తున్నారు, డే స్కాలర్‌షిప్స్‌ను అన్ని హాస్టల్స్‌కు యిస్తారా? ఆరు నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులు యిబ్బందులు పడుతున్నారు, మెస్ ఛార్జీలను పెంచడానికి, ధరలకు అనుగుణంగా పెంచడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా?

శ్రీ కడియం శ్రీహరి – అధ్యక్షా, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్‌ను పెంచే ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో ఉంది త్వరలోనే ఆరకంగా రేట్స్‌కు అనుగుణంగా యివ్వడానికి

ప్రయత్నిస్తాం ఈరోజున్నీ కూడా పట్టే పిడక సంక్రాంతి ముందే అంటే అంత లోపల రావడానికి చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇదేవిధంగా మెస్ ఛార్జీల గురించి అడిగారు. అసలు దీనికి సంబంధించిన విషయం కాదు అయితే దాని గురించి కూడ కొన్ని వాక్యాలు తప్పకుండా చెప్పాలనే ఉద్దేశంతో మెస్ ఛార్జీలను పెంచాలనే ఆలోచన ప్రభుత్వ పరిశీలనలో ఉందని మాత్రం చెప్తున్నాను. ఇంకొక విషయమేమంటే ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్ కులాల విద్యార్థులకు ఇచ్చే పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్ కేంద్రప్రభుత్వం ఇచ్చే రేట్ కన్నా ఎక్కువగా ఉన్నాయని గమనించవచ్చును.

శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి – మంత్రిగారు చక్కని సమాధానం చెప్పారు, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్ పెరుగుతున్నాయన్నారు. ధరలు పెరిగాయి, కొండలు ఎక్కువ ధరలు మధ్యతరగతి పెరిగిన వారు అందరికీ వర్తిస్తాయి అందరికీ పెంచే మాట కాదంటే పెంచుకుంటూ పోవచ్చు. ఇంతగణనీయంగా కాంటిన్యూ చేస్తున్నారు ఇంకా కూడా పెరగాలని కోరుకున్నాను. మీరు బడ్జెట్‌లోనూ ఇవ్వడంతోపాటు ప్రభుత్వంలో కొన్ని కార్పొరేషన్ లు కూడా స్కాలర్‌షిప్స్ యూనిఫారాలు ఫ్రీషిప్ కార్డులు ఇవ్వడానికి ఇస్తున్నాయి. కొన్ని ఆసుపత్రులు కూడా ఫ్రీషిప్ కార్డులు ఇస్తున్నాయి. మీస్సాడ్ కన్వర్షన్ చేయించుకొంటే ఫీజు అడక్కుండా వీరు ఎంతో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటారు. మీరంతా వాళ్ళకు కూడా చెప్పగలరు.

శ్రీ కడియం శ్రీహరి – సార్, ఈ స్కాలర్‌షిప్స్ విషయంలో, మెస్ ఛార్జీల విషయంలో దుర్వినియోగం జరుగుతోందని గౌరవసభ్యులు రాఘవరెడ్డిగారు చెబుతున్నారు వాస్తవంగా ఈ స్కాలర్‌షిప్స్ విషయంలో ఎలాంటి బోగస్ క్లెయిమ్స్ లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం అంతా కంప్యూటరైజేషన్ చేశాం. జిల్లాల వారీగా ఎంపికైన విద్యార్థుల పేర్ల లిస్ట్‌ను పేపర్లలో పబ్లిష్ చేశారు. కాలేజీ నోటీసు బోర్డుల మీద కూడా డిస్‌ప్లే చేయడం జరిగింది బోగస్ క్లెయిమ్స్ ఎటువంటి అవకాశం లేదు.

హాస్టల్స్ మెయింటెనెన్స్ కొరకు 'మెస్కో' ప్లానింగ్‌ను ఇంట్రడ్యూస్ చేశాం. హెడ్‌మాస్టర్ అధ్యక్షులుగా హాస్టల్ అడ్వయిజర్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు పేరెంట్స్ కూడా అందులో సభ్యులుగా ఉంటారు కలెక్టర్స్. జాయింట్ కలెక్టర్స్ నేతృత్వంలో జిల్లాల్లోని హాస్టల్స్ వక్కగా పని చేయడానికి అన్ని రకాల వర్కులు తీసుకుంటున్నాం హాస్టల్స్ రిపేర్స్ కోసం ఈసంవత్సరం రూ.7 కోట్లను రిలీజ్ చేయడం జరిగింది అన్ని హాస్టల్స్‌లో కనీస వసతులు కల్పించడానికి, వెట్ వాషింగ్, వాటర్ సప్లై, ఎలక్ట్రిసిటీ, సానిటరీ కండిషన్స్, లావెటరీ వసతులు ఏర్పాటు చేస్తున్నాం హాస్టల్స్ పరిస్థితి మెరుగుపడిందని బ్రహ్మాండంగా ఉందని చెప్పడం లేదుగాని, అవి మెరుగవుతున్నాయి ఈరోజు హాస్టల్స్ నిర్వహణ సరిగా ఉన్నందువల్లే ఎస్ ఎస్ సి ఫలితాలు బాగావస్తున్నాయని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి.– విద్యార్థులు స్కాలర్‌షిప్స్ పొందడానికి చాలా యిబ్బందులు పడుతున్నారు. ప్రొసిజర్‌ను సింప్లిఫై చేయాలని కోరుతున్నాను, రెండవది, స్టేట్ గవర్నమెంటు, కేంద్రప్రభుత్వం యిచ్చే స్కాలర్‌షిప్స్‌లలో తేడాలున్నాయని అంటున్నారు. రాష్ట్రప్రభుత్వ ఎంత యిస్తోంది, కేంద్రప్రభుత్వం ఎంత యిస్తోందో తెలియజేయాలని కోరుతున్నాను. అలాగే కొంతమంది అనర్హులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ వస్తున్నాయి. దాన్ని అరికట్టడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? ధరలు పెరుగుతున్నాయి. వాటికి అనుగుణంగా స్కాలర్‌షిప్‌ పెంచడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఈవిషయాన్ని సానుభూతితో పరిశీలించి స్కాలర్‌షిప్స్ పెంచాలని కోరుతున్నాను

శ్రీ కడియం శ్రీహరి.– అధ్యక్షా, వివిధ కోర్సుల్లో ప్రవేశం పొందే విద్యార్థులు స్కాలర్‌షిప్స్ పొందడానికి అనుకూలంగా అనేక చర్యలు తీసుకుంటున్నాం. ప్రొసిజర్‌ను కూడా సింప్లిఫై చేశాం. ఇంతకుముందు స్కాలర్‌షిప్స్ పొందడానికి కావలసిన దరఖాస్తును కాలేజీ నుంచి ఫైనల్ డి డి. సోషల్ వెల్ఫేర్ నుంచి తీసుకోవలసివచ్చేది. ఈనాడు అప్లికేషన్‌ను ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ చేస్తున్నాం. దానివల్ల అట్లా చేసుకోవడానికి, ఆ ఫారాన్ని భర్తీ చేసి స్కాలర్‌షిప్ పొందడానికి చర్యలు తీసుకున్నామని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను ఈనాడు ఇంటిగ్రేటెడ్ క్యాస్ట్ సర్టిఫికేటును యింట్రడ్యూస్ చేయడం జరిగింది దాని వీరాకు కాపీ దరఖాస్తుకు ఎన్‌క్లోజ్ చేయమని చెబుతున్నాం. యిన్‌కం సర్టిఫికేటు గురించి సెపరేట్‌గా డిక్లరేషన్ ఉంటే వాలని దాన్ని సిమ్లిఫై చేశాం ఎంసెట్ అడ్మిషన్‌కు సంబంధించి జరిగే కౌన్సిలింగ్ సెంటర్లకు అధికారులను పంపించి, వారిని అక్కడపెట్టి రిజర్వ్ విద్యార్థులకు అప్లికేషన్స్ యిచ్చి. అక్కడే భర్తీ చేయించి, అక్కడిక్కడే స్కాలర్‌షిప్స్ శాంక్షన్ చేయడం జరుగుతోంది. అవిధంగా చాలావరకు ప్రొసిజర్‌ను సింప్లిఫై చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కాలేజీల్లో ప్రతి మాసం 10వ తారీఖు లోపల స్కాలర్‌షిప్స్ సెటిల్‌మెంట్ చేయాలని సంబంధిత అధికారులకు డైరెక్షన్స్ యిచ్చాం కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం యిచ్చే స్కాలర్‌షిప్స్ రేట్లు వేరే గురించి అడిగారు, స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి కేంద్రంకన్నా రాష్ట్ర ప్రభుత్వం రేట్లు ఎక్కువగా ఉన్నాయి ఉదాహరణకు ప్రొఫెషనల్ కోర్సులు చేస్తున్న విద్యార్థులకు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్ క్రింద రూ. 420 ప్రతి నెలా యిస్తున్నాం. అంతేగాకుండా రూ 400 సిల్వర్‌జూబ్లీ స్కాలర్‌షిప్స్ క్రింద యిస్తున్నాం. అదివిధంగా మొత్తం రూ 820 యిస్తే, కేంద్ర ప్రభుత్వం మాత్రం కేవలం రూ. 425 యిస్తోందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను

ఉ 10-00 అదేవిధంగా పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులకు మనం రూ 420/-లు ఇస్తుంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూ.292/-లు. మాత్రమే ఇస్తున్నది. పిహెచ్‌డి విద్యార్థులకు మనం రూ.600/-లు. కేంద్రప్రభుత్వ రూ 292/-. ఎంఫిల్ విద్యార్థులకు మనం రూ.500/-లు. కేంద్రప్రభుత్వం రూ.292/-లు. డిగ్రీ విద్యార్థులకు మన

రూ 322/–లు, కేంద్రప్రభుత్వం రూ.292/–లు ఇస్తున్నది. అవిధంగా కేంద్రప్రభుత్వం ఇచ్చే స్కాలర్‌షిప్పులకన్నా మనం ఇచ్చే మొత్తాలే ఎక్కువగా ఉన్నాయని గౌ. సభ్యులకు తెలియజేస్తున్నాను ఇకపోతే టోగస్ స్కాలర్‌షిప్పుల గురించి గౌ. సభ్యులు అడిగారు. స్కాలర్‌షిప్ పొందే విద్యార్థుల సెలెక్షన్ టిప్ కాలేజీలలో డిస్‌ప్లే చేస్తున్నాము పేపర్లలో డిస్క్లోజ్‌చేయడంగా ప్రకటిస్తున్నాము. కాబట్టి టోగస్ క్వొయిమ్స్‌కు అవకాశం లేదని మీ ద్వారా గౌ సభ్యులకు తెలియజేస్తున్నాను

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు కూడా స్కాలర్‌షిప్స్ మొత్తాలను ప్రభుత్వం పెంచవలసిన అవసరముంది వివిధంగా ఉద్యోగస్తులు కావి, కార్మికులు కానీ నిత్యావసర సరుకుల ధరలు పెరిగినప్పుడు వారికి కరువుభత్యం పెరుగుతూ ఉంటుందో ఆ విధంగా విద్యార్థులకు కూడా స్కాలర్‌షిప్స్ మొత్తాలను పెంచితే వారు ధర్నాలు చేయడం, నిరాహార దీక్షలు చేయడం, ఆందోళనలు చేయడం అనేది ఉండదు. కాబట్టి ఆ విషయం ఇంటర్‌డ్యూస్ చేస్తే బాగుంటుంది చేస్తారా? అన్నీ హాస్టల్స్ అద్భుతంగా లేవు కానీ హాస్టళ్లన్నింటికి సున్నాలు వేయిస్తున్నాం, రిపేర్లు చేయిస్తున్నామన్నారు మంత్రి గారు. అవిధంగా సున్నాలు వేసి, రిపేర్లు చేయించిన హాస్టళ్లు ఎన్ని ఉన్నాయి?

శ్రీ కడియం శ్రీహరి.– అధ్యక్షా, పెరుగుతున్న ధరలకనుగుణంగా పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల మొత్తాని కూడా పెంచాలనే ప్రతిపాదన అందరూ చేస్తున్నారు ఆ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్పులను పెంచాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదని, త్వరలోనే ప్రకటన చేయబోతున్నాము వచ్చే విద్యా సంవత్సరం నుండి పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్పులను పెంచడం జరుగుతుందని తమ ద్వారా గౌ. సభ్యులకు తెలియజేసుకుంటున్నాను ఇప్పటికే కేంద్రప్రభుత్వం వెల్లడించిన దానికంటే మన రాష్ట్రంలోనే ఎక్కువ వెల్లడిస్తున్నాము అయితే ఇక్కడున్న పిట్యూయేషన్స్‌ను బట్టి పెంచాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందని తెలియజేస్తున్నాను. ఇకపోతే జనార్ధన రెడ్డి గారు అడిగారు ప్రతి సంవత్సరం విద్యార్థులు యాజిటేషన్ చేయనవసరం లేకుండా స్ట్రెయిట్‌లింక్డ్ ఎన్‌హేన్స్‌మెంట్ ఉంటే బాగుంటుందని సూచించారు అది రైట్ సజేషనే. దానిని పరిశీలించడానికి దృష్టిలో పెట్టుకుంటామని వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ జి.దేముడు (చింతపల్లి).– అధ్యక్షా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్ సి, ఎస్ టి, బి సి విద్యార్థులకు స్కాలర్ షిప్పులు వెల్లడిస్తున్నారు. అయితే ఎస్-సి ఎస్ టి, బి సి విద్యార్థులకు ప్రయివేటే ఇన్‌స్టిట్యూషన్స్‌లో చదువుతున్న వారికి సకాలంలో స్కాలర్‌షిప్పులు అందుతున్న మాట వాస్తవమా? గవర్నమెంట్

ఇన్‌స్టిట్యూషన్స్‌లో చదువుకునే విద్యార్థులకు సక్రమంగా అందని మాట కూడా వాస్తవమేనా? ఇంటర్‌మీడియట్ చదువుతున్న టెన్త్‌పాస్ విద్యార్థులకు ఫైనలియర్ అయిపోయినప్పటికీ ఇంకా కొంతమందికి స్కాలర్‌షిప్పులు ఇవ్వని మాట వాస్తవమా? ఎ పి ఆర్ ఇ స్కూళ్లలో 1992లో రోజుకు రు 7/–ల చొప్పున ఇచ్చే మొత్తాన్ని ఇప్పటికీ ఏడు రూపాయలే ఇస్తున్నారు సబ్సిడు. నూనెలు కూడా ఆ విద్యార్థులకు ఇవ్వని మాట వాస్తవమేనా? ఆ డబ్బు కూడా పిన్సిపాళ్ళు, విద్యార్థుల మధ్య గొడవ జరుగుతున్న మాట కూడా వాస్తవమేనా?

శ్రీ కడియం శ్రీహరి – అధ్యక్షా, వారు అడిగిన ప్రశ్న క్లియర్‌గా లేదు వారడిగిన ప్రశ్నను నేను ఫాలో కాలేకపోయాను దయచేసి మళ్ళీ ఒకసారి క్లియర్‌గా చెప్పమని కోరుతున్నాను

శ్రీ జి వేముల – అధ్యక్షా, ఎస్ సి, ఎస్ టి, బి సి విద్యార్థులు ఎవరయితే స్కాలర్‌షిప్పులు పొందుతున్నారో, ఎవరయితే గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో చదువుకుంటున్నవారికి సకాలంలో ఈ స్కాలర్‌షిప్పులు అందినిమాట వాస్తవమా? ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు మాత్రం సకాలంలో స్కాలర్‌షిప్పులు అందుతున్న మాట వాస్తవమా? ఎస్ టి, ఇంటర్ మీడియట్ విద్యార్థులకు ఫైనలియర్ అయినప్పటికీ ఇంకా స్కాలర్‌షిప్పులు రాని మాట వాస్తవమేనా? ఎ పి ఆర్ ఇ స్కూళ్లలో 1992 నుండి ఏవిధంగా ఏడు రూపాయలు ఇస్తున్నారో ఇప్పటికి కూడా ఏడు రూపాయలే ఇస్తున్నారా? వారికి సబ్సిడు, నూనెలు కూడా కొని ఇవ్వని మాట వాస్తవమా?

శ్రీ కడియం శ్రీహరి:– అధ్యక్షా, గవర్నమెంట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో మాత్రం ప్రతినెల 10 తారీకున పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్పులు ఇచ్చేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నాము ప్రయివేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు మాత్రం వెరిఫికేషన్ చేయవలసి వస్తుంది కాబట్టి అక్కడ కొంచెం సమయం తీసుకొని ఇవ్వడం జరుగుతుంది ఎస్ సి, ఎస్ టి, బి సి అన్ని క్యాటగిరీస్‌కు సంబంధించిన విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం ఆల్‌రెడీ మేము సోషల్ వెల్ఫేర్‌లో ఇంప్లిమెంట్ చేశాము మిగతా క్యాటగిరీస్‌కు ప్రతినెలా 10వ తారీకున స్కాలర్‌షిప్పులు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని తమ ద్వారా గౌ సభ్యులకు తెలియజేస్తున్నాను

మిస్టర్ స్పీకర్.– క్వశ్చన్ నం 224 (7623) ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ది రికమెండేషన్స్ ఆఫ్ ది మెంబర్, క్వశ్చన్ నెం 7314/ మినిస్టర్ ఫర్ ఎనర్జీ హయర్ అథ్యర్ సింగిల్ క్లియరెన్స్ మెంబర్-

బొగ్గు కొరత

225–

*7314– శ్రీ రెడ్డి సత్యనారాయణ, (మాడుగుల) శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి), శ్రీ ఆర్. చంద్రశేఖర్ రెడ్డి (పనపర్తి):–ఇంధన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) సింగరేణి కాలరీల నుండి రాజీవ్‌గాంధీ రహదారి వెంబడి నెలకొల్పిన దాదాపు 100 తాత్కాలిక షెడ్లకు 10 నుండి 15 టన్నుల బొగ్గును చేరవేస్తూ, ప్రయివేటు లారీలు సుమారు రూ 50 కోట్ల విలువగల బొగ్గును కొర్యం చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి ఎప్పుడైనా వచ్చిందా

(ఆ) బొగ్గును అధికంగా లోడ్ చేయడంలో సింగరేణి కాలరీల అధికారులు ప్రయివేటు లారీ డ్రైవర్లతో కుమ్మక్కై కాలరీలకు భారీ నష్టాన్ని కలుగ చేస్తున్న విషయం వాస్తవమేనా,

(ఇ) అయినచో, ఈ కుంభకోణాన్ని కనిపెట్టడానికి ఏదైనా నిపుణ కమిటీని నియమిస్తారా?

ఇంధనశాఖ మంత్రి(శ్రీ కె రామచంద్రరాజు):లేదండీ

(అ) మరియు (ఆ) అంశంలో తలెత్తదు/దృష్ట్యా ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

(ఇ) ఈ ప్రశ్నకు తావు లేదు

శ్రీ రెడ్డి సత్యనారాయణ – అధ్యక్షా, ఈ సింగరేణి కాలరీస్‌లో జరుగుతున్న అవకతవకల గురించి అనేక పేపర్లలో వార్తలు రావడం దానిమీద శాసనసభలో సుదీర్ఘమైన చర్చ జరగడం, తరువాత ఒక హౌస్ కమిటీని వేయడం జరిగిందని అందరికీ తెలిసిందే వందలాది టన్నులు స్టార్టింగ్ పాయింట్‌లో ఎక్కువగా లోడ్ చేసి మధ్యలోనే బ్లాక్‌మార్కెట్ దార్లకు అమ్మేయడం వల్ల చివరికి వచ్చేసరికి తగ్గిపోయే పరిస్థితి ఉంది దీనివల్ల సింగరేణి కాలరీస్‌కు నష్టం రావడమే కాకుండా అక్కడి ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటుకు కూడా, పరిశ్రమలకు కూడా నష్టాలు రావడం వల్ల సింగరేణి కంపెనీని మూసివేసే పరిస్థితి వచ్చింది కాబట్టి స్టార్టింగ్ పాయింట్‌లో సక్రమంగా తూకాలు వేయిస్తారా లేకపోతే స్టార్టింగ్ పాయింట్‌లో మా బాధ్యత లేదంటారా? దీనివల్ల కంపెనీ నష్టపోయే పరిస్థితి ఉంది కాబట్టి దీనిపైన ఏమి చర్యలు తీసుకోబోతున్నారో చెప్పాలని మంత్రి గారిని కోరుతున్నాను

శ్రీ కె రామచద్రరాజు (ఉండి) – అధ్యక్షా, రామగుండం, బెల్లంపల్లి ఏరియాల నుండి సుమారు 500 టన్నుల బొగ్గు రోజూ ఎగుమతి అవుతున్నది ఎగుమతి చేపట్టేటప్పుడు మెకానికల్ వేబ్రిడ్జ్‌తో, ఎలక్ట్రానిక్ వేబ్రిడ్జ్‌తో తూకం వెయించడం జరుగుతుంది అదనంగా ఎగుమతి చేస్తున్నారన్న ఉద్దేశంతో అక్కడ సీఐఎస్ఎఫ్ విభాగాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి ఆ సీఐఎస్ఎఫ్ విభాగం ఉండడం వల్ల అదనంగా ఎగుమతి చేయడం జరగడం లేదని తెలుస్తుంది బొగ్గురవాణా విషయంలో మేము ఎగుమతి చేస్తాము రాజీవ్ రహదారిలో ఎక్కడయినా లారీలలో కొంత బొగ్గు ఎక్కడో అమ్మేసిన సంఘటనలు మా దృష్టికి రాలేదు మేము లారీలు ద్వారా సరఫరా చేసిన బొగ్గు తక్కువగా వస్తుందని ఏ ఏజన్సీ ద్వారా మాకు ఎటువంటి సమాచారం అందలేదు దీనిని ఇంకా పకడ్బందీగా చేయాలని, ఎక్కడ ఏవిధమైన అవినీతి జరగకూడదని చూస్తున్నాము అందుకే మెకానికల్ వేబ్రిడ్జ్‌లను తీసేసి ఎలక్ట్రానిక్ అబీమేటిక్ వే బ్రిడ్జ్‌లను పెడుతున్నాము వీటిని ఇంకా ఎక్కువ పెంచుతాము అవినీతి జరగకుండా సీఐఎస్ఎఫ్ విభాగాన్ని కూడా పెంచుతాము

ఆప్కాబ్ అధికారులపై ధన దుర్వినియోగం

226–

*8507– సర్వశ్రీ జె సి దివాకర రెడ్డి (తాడిపత్రి), గాదె వెంకట రెడ్డి (పర్చూరు), పి జనార్ధన రెడ్డి, ఎం కోదండ రెడ్డి, డి ఎల్ రవీంద్రా రెడ్డి (మైదుకూరు), కె ఆర్ సురేష్ రెడ్డి (బాలకొండ), జి ముద్దు కృష్ణమ నాయుడు (పుత్తూరు), ఎన్ వరదరాజులు రెడ్డి (వాకాడు), కె ప్రకాష్ రెడ్డి (ఆలంపూర్) శ్రీమతి కె జ్యోతిదేవి – సహకార శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపగలరా

(అ) కొందరు ఆప్‌కాబ్ (బ్యాంకు) అధికారులు ప్రకాశం జిల్లా, కందుకూరు మండలం, మార్కాపురం, పి డి పి సి బ్యాంకు యొక్క చెక్కు పుస్తకాన్ని దొంగిలించి రూ 80 లక్షలకు పైగా డ్రా చేసి దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా,

(ఆ) ఆ వ్యక్తులను గుర్తించారా,

(ఇ) అయినచో, వారిపై తీసుకున్న చర్య ఏమి?

సహకార శాఖమంత్రి (డాక్టర్ నైట్ శ్రీ సత్యనారాయణరావు) – (అ) లేదండి, ఆప్కాబ్ అధికారులు ఎవరూ ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చెక్కుపుస్తకాన్ని దొంగిలించలేదు కానీ ప్రకాశం జిల్లా సహకార కేంద్రబ్యాంకు మార్కాపురం బ్రాంచిలో రూ 81 20 లక్షల మొత్తం దుర్వినియోగం అయినట్లు కనుగొనడమయింది ఆప్కాబ్ చెక్కు బుక్ ద్వారా డ్రాచేయటంలో జిల్లా సహకార కేంద్రబ్యాంకు ఉద్యోగులకు ప్రమేయంవుంది

(ఆ) అవునండీ,

(ఇ) ఇందులో ప్రమేయమున్న వ్యక్తులను సస్పెన్షనులో వుంచడమయింది సంబంధితులపై కందుకూరు, సేషను హౌస్ అధికారి సమక్షలో క్రిమినలు కేసులను దాఖలు చేయడమయింది షోకేసులు 9-9-98 తేదీన నేరం నెం 36/98 గా ఒక కేసును నమోదు చేశారు

10 10 ఉ

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు) – స్పీకర్ సార్, ప్రశ్నకు సమాధానం చెబుతూ, అప్కాబ్ అఫీషియల్స్‌కు ప్రమేయం లేదని, ప్రకాశం జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు వారికి యిన్వాల్వ్‌మెంట్ ఉందనే మాట మంత్రిగారు చెప్పారు ఇది ఒక పెద్ద రాకెట్, దానిపై ప్రభుత్వం కనీసం యిప్పటికైనా వాస్తవాలను ఒప్పుకున్నది రూ 82 లక్షలను దుర్వినియోగం చేస్తే, ఎప్పుడు దుర్వినియోగం అయింది, ఎవరు దుర్వినియోగం చేశారు? వీటి గురించి ఆలోచించకుండా 98లో క్రిమినల్ చర్యలు తీసుకున్నామని చెబితే, రికవరీకి ఏమి చర్యలు తీసుకున్నారన్నది ప్రధాన ప్రశ్న ఇక్కడ ఉన్నటువంటి అప్కాబ్ అఫీషియల్స్ సహకారంతో యిది జరిగిందనే విషయం నాకు తెలుసు అప్కాబ్ ద్వారా చాలామందికి యిర్రెగ్యులర్‌గా, యిల్లీగల్‌గా ఎన్నో లోన్లు యిచ్చారు, ఈ విషయాన్ని తమరి దృష్టికి తీసుకవస్తున్నాను ప్రధానమైన విషయం ఒకటి ఉన్నది ఇన్సూరెన్స్ పేరుతో రూ 1 40 కోట్లను జనరల్ ఇన్సూరెన్స్‌కు డిపాజిట్ చేసి ఛైర్మన్‌గారు 15 శాతం కమీషన్ తీసుకొగా అది 21 లక్షలు అయింది అప్కాబ్ వ్యవహారాలన్నీ కూడా చాలా అస్పష్టంగా ఉన్నాయి ప్రకాశం జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో మిస్యూజ్ ఉంది, మిస్యాప్రొప్రియేషన్ ఉంది, మీస్యూజ్ ఆఫ్ పవర్ ఉందని పెడ్లెన్స్‌తో పేపర్లో వచ్చింది, అక్కడ అవకతవకలు జరుగుతున్నాయని పేపర్లో వచ్చింది మేమంతా దానిమీద సెపరేటీ క్వశ్చన్ వేశాం మిస్యూజ్, మిస్సాప్రొప్రియేషన్ జరుగుతొంది, ఏమీ చర్యలు తీసుకున్నారని అడిగితే దానికి సరైన సమాధానం రాలేదు ఈ అయిదు ప్రశ్నలకు కలిపి ఒకే సింగిల్ సప్లిమెంటరీ కాబట్టి ఈవిషయాన్ని మీదృష్టికి తీసుకవస్తున్నాను మంత్రిగారు తప్పకుండా సమాధానం యివ్వాలని మనవి చేస్తున్నాను వాటిని రుజువు చేయడానికి ఆధారాలున్నాయి దానిమీద కంప్లీట్‌గా ఎంక్వైరీ చేసి, హౌస్ కమిటీ చేసి చర్యలు తీసుకుంటారా?

డా మెట్ల సత్యనారాయణ రావు – అధ్యక్షా, 8 9 98 నాడు ఒక ఒక అజ్ఞాత వ్యక్తి ఫోను చేసి జిల్లాలో గల కొన్ని బ్యాంచిలలో అవకతవకలు జరుగుతున్నాయని చెప్పడం జరిగింది వెంటనే జి ఎం గారు అన్ని బ్యాంచిలకు కూడా సమాచారం రాబట్టమని పంపిస్తే, కందుకూరు బ్యాంచిలో మాత్రమే ఇటువంటి అవకతవకలు జరుగుతున్నాయని,

అక్కడ పనిచేస్తున్నట్లుండి సూర్యప్రకాశరావు, స్టాఫ్ అసిస్టెంట్ అధీనంలో ఆప్కాబ్ చెక్‌బుక్ ఉన్నట్లు తేలింది సూర్యప్రకాశరావు మార్చి, 1998లో మాచవరం నుంచి అద్దంకి కు బ్రాన్స్‌ఫర్ అయి వెళ్లారు. ఆయన చెక్‌బుక్ హ్యాండోవర్ చేయకుండా తీసుకెళ్లడం జరిగింది ఈ చెక్‌బుక్‌లోని 18 చెక్కులను ఉపయోగించి రూ 81 20 లక్షలను దుర్వినియోగం చేసినట్లు తేలింది దీనికి బాధ్యులైన కందుకూరు బ్రాంచి మేనేజరు, సూపర్‌వైజరి స్టాఫ్ ఏజంటు మరియు సూర్యప్రకాశరావులను 9 9 98 11 9 98 నాడు సస్పెండు చేసా కందుకూరు పోలీసు స్టేషన్లో క్రిమినల్ కేసు కూడా నమోదు చేయడం జరిగింది పోలీసు అధికారులు ఈ నలుగురు వ్యక్తులను విచారణ చేయగా, ఈ నేరానికి తానే బాధ్యుడనని సూర్యప్రకాశరావు అంగీకరించడం జరిగింది మరియు ఈక్రింది వ్యక్తులకు ఈనేరంతో సంబంధం ఉన్నట్లు నిర్ధారణ అయింది సూర్యప్రకాశరావు, స్వర్గా శ్రీనివాసరావు పాలవెల్లి వెంకట్రామిరెడ్డి, కేశినేని బసవ నారాయణస్వామి లకు ఈనేరంతో సంబంధం ఉన్నట్లు తేలింది వీరి 18 చెక్కులు ఈ క్రింద తెలిపిన వారి అకౌంట్ల ద్వారా హైదరాబాదులో డ్రా చేయడం జరిగింది వారు ఎవరంటే కె మాధవాచారి, శ్రీమతి వెంకట సుబ్బమ్మ, శ్రీమతి బి రమణమ్మ వీరి అకౌంట్ల ద్వారా హైదరాబాదు బ్యాంకులో డ్రా చేయడం జరిగింది ఈకేసులో ఉన్నటువంటి వారిని కూడా అరెస్టు చేయడం జరిగింది సూర్యప్రకాశరావు స్టాఫ్ అసిస్టెంట్ ప్రకాశం జిల్లా చినగంజాయి గ్రామ వాస్తవ్యులు స్వర్గా శ్రీనివాసరావు, పాలవెల్లి వెంకట్రామిరెడ్డి ఇదే మేకవాడు గ్రామవాస్తవ్యులు, కె మాధవాచారి, హైదరాబాదు ఈ నలుగురు వ్యక్తులు ప్రస్తుతం బెయిల్ మీద ఉన్నారు కేశినేని చిన్న నారాయణస్వామి, ఎక్స్‌పెరిడెంటు స్పెషలిస్ట్, పోలీసుల నుంచి తప్పించుకుంటూ చివరికి నవంబరులో ఫస్ట్ క్లాసు మెజిస్ట్రేట్ ప్రత్యేక కోర్టులో, విజయవాడలో లొంగిపోవడం జరిగింది ఇతను ఆరోగ్య కారణాల వల్ల జుడీషియల్ కస్టడీలో ఉన్నారు ఇతన్ని వెంటనే పోలీసులకు అప్పగించవలసిందిగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం జరిగింది అయితే ఈకేసు యింకా పెండింగ్‌లో ఉండి శ్రీమతి వెంకటసుబ్బమ్మను విచారించగా, తనకు తప్పుడు సమాచారం యిచ్చి రెండు చెక్కులను మార్చుకున్నట్లు వెల్లడి చేశారు పోలీసులు ఆమెను సాక్షిగా తీసుకోవడం జరిగింది శ్రీమతి బి రమణమ్మ జాడ యింతవరకు తెలియలేదు ఆమె జాడ తెలుసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి ఈ నలుగురు నిందితులనుంచి 36 ఖాళీ చెక్కులను రూ 9 70 లక్షల నగదును, 24 సవర్ల బంగారంను, మరియు అయిదు వేల విలువైన గృహోపయోగ వస్తువులను పోలీసు అధికారులు స్వాధీనం చేసుకోవడం జరిగింది ప్రకాశం డిసిసిబి, డిఆర్‌డిఎన్‌డి ఈ నలుగురు నిందితులకు సంబంధించి రూ 6 91 లక్షల ఇన్సూని జప్తు చేయడం జరిగింది కేశినేని చిన్ననారాయణస్వామి జుడీషియల్ కస్టడీలో ఉన్నాడు కాబట్టి పోలీసులకు విచారణ చేయడానికి వీలు కానందున మిగిలిన మొత్తాన్ని రాబట్టడం జరుగలేదు త్వరలో విచారణ చేసి మిగిలింది రాబట్టడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఈ కేసుపై ప్రత్యేక విచారణ జరిపేందుకు 14–9–98 నాడు ఆర్‌సిఎస్‌గారు 31 సెక్షన్ క్రింద ఎంక్వైరీ చేయడం జరిగింది సిసిఆర్‌సిఎస్‌కు రిపోర్టు కూడా వచ్చింది దాని ఆధారంగా ఆప్కాబ్ హెడ్డాఫీసులో పనిచేస్తున్న శ్రీమతి భవాని, వెంకటనారాయణ, రామచంద్రరావు మొదలైన మేనేజర్లపై, బి విశ్వనాధం, అసిస్టెంట్

మేనేజరుపై, వారి అజాగ్రత్త చర్యలకు ఛార్జిమెమోలు యివ్వడం జరిగింది వారి సంజాయిషీని పరిశీలించి తగు చర్యలు తీసుకోవడానికి ఆదేశాలు యివ్వడం జరిగింది- ప్రకాశం డిస్ట్రిక్టిలోని ఉద్యోగులపై డిసిప్లినరీ యాక్షన్ తీసుకోవడానికి ఆదేశాలు యిచ్చాం, ప్రకాశం జిల్లా డిస్ట్రిక్టిక్టికు, అన్ని బ్యాంచీలకు కలిపి ఆప్కాబ్‌లో ఒకే కరెంటు అకౌంట్ ఉండడం వల్ల అనుమానాలు లేకుండా చెక్కులు పాస్ చేయడం ద్వారా ఈసేరం జరగడానికి పరిస్థితులు దారితీశాయని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను ఇటువంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా డిస్ట్రిక్టిక్టిలకు, బ్యాంచీలకు విడివిడిగా అకౌంట్స్ తెరవడానికి ఆదేశాలు యివ్వడం జరిగిందని గౌరవసభ్యులకు మీద్వారా తెలియజేస్తున్నాను

శ్రీ గాదె వెంకటరెడ్డి.– అధ్యక్షా, ఆన్సర్‌లో ఆప్కాబ్ అఫీషియల్స్‌కు సంబంధం లేదన్నారు కాని ఈ 82 లక్షల డ్రాయల్స్‌ను ఆప్కాబ్ అఫీషియల్స్‌తో కుమ్మక్కై డ్రా చేశారు దీనికి సంబంధం తప్పదు సమాచారం ఉంది, యాక్షన్ తీసుకోమని కూడా నేను చెప్పడం జరిగింది, అయితే ఏమి చర్యలు తీసుకోలేదు మంత్రిగారు యింతమంది పేర్లు చెప్పారు, ఎంతమందిని అరెస్టుచేశారు? నాన్ అఫీషియల్స్‌ను అరెస్టు చేసే పనిలేదా? దీనిలో 10 20 నాన్–అఫీషియల్స్ కొల్యూషన్ ఉంది దీనిలో పొలిటికల్ ప్రెజర్ ఉంది ఉ అందుకనే వారు వదలిపెడుతున్నారు, కనపడడంలేదని చెపుతున్నారు వారిపై ఏమి చర్యలు తీసుకొన్నారు? వారిని అరెస్టు చేసారా? ఎంత రికవరీ చేసారు చెప్పమనండి ఇక ఆప్కాబ్‌నుంచి రూ 1,40,00,000/–లు ఇన్సూరెన్స్ ఫీజ్ కట్టి అందులో రూ 21,13,267–35 పైసలు కమీషన్ క్రింద ఛైర్మన్‌గారు వసూలు చేసుకొంటే ప్రభుత్వం ఏమి చేస్తోందని ప్రశ్నిస్తున్నాను దీనికి సమాధానం చెప్పవలసిన బాధ్యత ఉంది

శ్రీ కన్నా లక్ష్మినారాయణ (పెదకూరపాడు) – ఈ రెండింటినీ కమిటీకి రెఫర్ చేయమనండి

Mr. Speaker – I will ask the Chairman. I think Sri Gade Venkat Redy is a Member of the Committee.

డా మెట్ల సత్యనారాయణ రావు.– అక్కడ జరిగిన దానికి కారకులు ఎవరని గౌరవ సభ్యులు అడిగారు ఎవరెవరు వున్నారో నేను అన్ని వివరాలు చెప్పాను, ఎంత ఎమౌంట్ దుర్వినియోగమైంది మొదలైన వివరాలు చెప్పాను ఇంకా వివరాలు కావాలంటే తప్పకుండా తెలియజేస్తాను

శ్రీ కన్నా లక్ష్మినారాయణ – ఇన్సూరెన్స్ విషయం రెఫర్ చెయలేదు మంత్రిగారు.

Mr Speaker.– Anyway Committee is there.

శ్రీ బి.సి.దివాకర్‌రెడ్డి.– రెఫర్ చేసారా లేదా?

Mr. Speaker:- I will ask the Committee to enquire into the matter.

Sri Gade Venkat Reddy:- The scope and terms of the House Committee are different. These incidents have subsequently happened. I request the Hon'ble Speaker to refer these two issues also for the House Committee and finalise immediately i.e., Insurance fee as well as mis-appropriation of the amounts. ఈ విషయంలో స్పెసిఫిక్‌గా ఎంక్వయిరీకి హౌజ్ కమిటీకి అప్పగించేందుకు మీరు ప్రివిలేజ్‌కి డైరెక్షన్ ఇవ్వాలి, మీరు డైరెక్షన్ ఇవ్వకపోతే రాదు.

Mr. Speaker:- The House Committee is under my control. I will ask the House Committee to enquire into them.

విశాఖపట్నం నగరంలో ఐ.ఎస్.ఐ. కార్యకలాపాలు

227–

*7299–(క్యూ)– సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి, పి రామస్వామి (మహారాష్ట్రగంజ్).– హోం శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) విశాఖపట్నం నగరంలోని ఐ ఎస్ ఐ. కుట్రదారులు కోయంబత్తూరు నగరంలో బాంబు పేలుళ్లకు పథకం వేసిన విషయం వాస్తవమేనా,

(ఆ) విశాఖపట్నం నగరానికి చెందిన కొందరు వ్యక్తులకు కోయంబత్తూరు బాంబు పేలుళ్లతో ప్రమేయమున్న విషయం కూడా వాస్తవమేనా,

(ఇ) విశాఖపట్నం నగరంలో ఐ.ఎస్.ఐ. కార్యకలాపాలను గూర్చి ఖచ్చితమైన సమాచారం అందిందా,

(ఈ) అయినచో, ఈ విషయంలో తీసుకున్న చర్యలేవి?

హోం శాఖ మంత్రి (శ్రీ ఎ.మాధవరెడ్డి) – (అ) (ఆ) కాదండి,

(ఇ) అవునండి.

(ఈ) ఐ ఎస్ ఐ. వీటెంట్ని మాత్రమే కాకుండా భారత ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న శక్తులపై కదలికలు, కార్యకలాపాలను కని పెట్టడానికి విశాఖపట్నంలో కౌంటర్ ఇంటెలిజెన్సు సెల్‌ను ఏర్పాటు చేయడమైనది

Mr. Speaker:- I am not allowing. I will cut the mike. I am sorry. Don't flareup the House. Don't go beyond the issue

శ్రీ బద్దం బాల్‌రెడ్డి.– ఐ.ఎస్ ఐ. ఏజెంట్ను మాత్రమే కాకుండా భారత ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఇతర వర్గాలకవల్‌కలను. కార్యకలాపాలను కనిపెట్టేందుకు హైదరాబాదులో కౌంటర్ ఇంటిలిజెన్స్ సెల్‌ను ఏర్పాటుచేశామన్నారు అయితే మేము డైరెక్టగా సి పి ఆధ్వర్యంలో పనిచేసే యాంటి–ఐ.ఎస్ ఐ స్క్వాడ్‌ను ఏర్పాటు చేసి వారి కార్యకలాపాలను అణచమంటున్నాం. కేంద్ర ప్రభుత్వంనుంచి నిధులు రాబట్టడంలో కూడా ఈ ప్రభుత్వం వీఫలమ్మంది కేంద్ర ప్రభుత్వంనుంచి ఎందుకు నిధులను రాబట్టలేకపోయారో కూడా తెలియజేయాలని కోరుతున్నాను

శ్రీ ఎ మాధవరెడ్డి – అధ్యక్షా (ఎ) మరియు (బి) ప్రశ్నలకు సమాధానంగా నేను కాదండి అని చెప్పాను. కోయంబత్తూరుకు సంబంధించి వారు అడిగారు. అలాంటిది లేని విషయం చెప్పాను అదే విధంగా ఐ ఎస్ ఐ విషయంలో ఇంటలిజెన్స్ ఫెయిల్ అయిందని మాట్లాడుతున్నారు. అది ఏమాత్రం వాస్తవం కాదు ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్ యాక్టివ్‌గా పనిచేస్తున్నది హైదరాబాదులో ఇప్పటివరకు ఐ.ఎస్ ఐ కి సంబంధించి వివిధ కేసులలో మన్ను వారిని అరెస్టు చేసాము. అందులో 3 పాకిస్తాన్ నేషనల్స్ ఉన్నారు. అదే విధంగా 25 మంది హైదరాబాదుకు సంబంధించినవారు ఉన్నారు ఇంకో 19 మంది వివిధ జిల్లాలకు అదేవిధంగా కర్నాటక, మహారాష్ట్ర, గుజరాత్, బీహార్, జమ్ము అండ్ కాశ్మీర్ వారిని అరెస్టు చేసాం. 21 కేసులలో ఆర్ డి ఎక్స్ కు సంబంధించినవి. అదేవిధంగా 9 ఎం ఎం పిస్టల్స్‌ను 9 స్వాధీనం చేసుకొన్నాం రీమోట్ కంట్రోల్ డివైజెస్, టైమర్ డెవైస్ అండ్ థోర్‌మెన్, గ్రెనేడ్స్. ఇలాంటి కేసులలో అరెస్టులు చేసాం. ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్ ఎప్పటికప్పుడు ఇన్‌ఫర్‌మేషన్ తెలుసుకొని వారి యాక్టివిటీస్‌ను అరికట్టడం జరిగిందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఐ.ఎస్ ఐ.యే కాకుండా అల్‌ఉమా సంస్థ ఉంది. అధ్యక్షులవారు కోయంబత్తూరుకు పోయిన సందర్భంలో అక్కడ జరిగిన సంఘటన మనకు తెలుసు అది మత తత్వాన్ని రెచ్చగొట్టే సంస్థ.

Mr. Speaker:- In what way it is relevant? Coimbatore is not in our State.

శ్రీ ఎ మాధవరెడ్డి – అల్‌ఉమా ఇక్కడ లేదు. కాకపోతే [illegible] ఇక్కడికి వచ్చిన 12 మందిని వెంటనే అరెస్టు చేసి తమిళనాడు గవర్నమెంట్‌కు అప్పగించడం జరిగింది ఈరోజు కౌంటర్ ఇంటలిజెన్స్ సెల్‌ను ఇక్కడ ఏర్పాటుచేస్తాం. కాబట్టి మేము అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతోంది. డిపార్ట్‌మెంట్ ఫెయిల్యూర్ ఎక్కడా లేదు. బద్దం బాల్‌రెడ్డి గారు దీనిగురించి ఆందోళన చెందవలసిన అవసరం లేదు. ఈరోజు చక్కగా పనిచేస్తున్నాం హైదరాబాదులో మత సామరస్యాన్ని కాపాడుతున్నాం. హైదరాబాదులో లా అండ్ ఆర్డర్‌ను కాపాడే విషయంలో అదర్శవంతంగా మొదటి స్థానంలో ఉండి ముందుకు పోతున్నాం

శ్రీ బద్దం బాల్‌రెడ్డి.– వారిని అణచిపారేయడానికి యాంటీ–ఐ,ఎస్,ఐ స్క్వాడ్‌ను ఏర్పాటుచేస్తారా?

శ్రీ ఎ మాధవరెడ్డి – అధ్యక్షా, నేను మొదలే చెప్పాను, కౌంటర్ ఇంటలిజెన్స్ సెల్‌ను ఏర్పాటుచేసాము హైదరాబాదులో ప్రశాంతంగా ఉంది ప్రశాంతంగా వున్న పరిస్థితిని రెచ్చగొట్టవద్దు నేను అన్ని పార్టీలవారికి చెపుతున్నాం, అనుమానం వచ్చే మాటలు ఎవరూ మాట్లాడవద్దు ఈనాడు హైదరాబాదులో నేషనల్ ఫెస్టివల్స్, ఇంటర్నేషనల్ ఫెస్టివల్స్ జరుగుతున్నాయి కాబట్టి అనుమానాలతో వాతావరణాన్ని చెడగొట్టవద్దని అన్ని పార్టీలవారిని రిక్వెస్ట్ చేస్తున్నాను

తెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కట్ట

228–

*6118– సర్వశ్రీ కి విజయ రామారావు (గజ్వేల్), కె సదాశివ రెడ్డి (సంగారెడ్డి), శేతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), వి వీరభద్రరావు (అనకాపల్లి), రెడ్డి సత్యనారాయణ (మాడుగుల), శ్రీమతి వై,సీతాదేవి (ముదినేపల్లి), శ్రీ ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి:– భారీ మధ్యతరహా నీటి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలుపరా

(అ) తెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు కట్ట యొక్క త్వ్యకపు పనిని 500 మీటర్ల లోపుగా తనిఖీ చేయుటలో డిపార్టుమెంటు వైఫల్యం, తొమ్మిదింటిలో ఐదు రీచ్‌లలో రూ. 33.16 లక్షల అధిక చెల్లింపుకు దారి తీసినదా,

(ఆ) అయినచో, వివరాలెవ్వి, తెలుగు గంగ ప్రాజెక్టుకు సంబంధించి చేపట్టిన దిద్దుబాటు చర్యలెవ్వి

(ఇ) గ్యాన్నెటు రాయి కాని దానిని గ్యాన్నెటు రాయిగా వర్గీకరించి, గ్యాన్నెటు రకానికి వర్తించే రేట్ల ప్రకారం చెల్లింపు చేయటం రూ 28 25 లక్షల అధిక చెల్లింపుకు దారితీసినదా;

(ఈ) అయిచనో, వివరాలెవ్వి, దిద్దుబాటు చర్యలెవ్వి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖమంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) – (అ) అవునండి;

(ఆ) మొట్ట మొదటి అయిదు రీచ్‌లను గుర్తించడం జరిగింది, వీటిలో 6,24,150 క్యూబిక్ మీటర్ల పరిమాణం కలిగిన త్వ్యకం పనిని 500 మీటర్ల లోపలే నిర్వహించడం జరిగింది. ఈ అధిక చెల్లింపులు లెడ్ ఛార్జీలతో తేడాల మూలంగా జరిగాయి అయితే,

నాలుగు అదనపు రీచ్‌లతో సహా వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు మొత్తం పొడవునా 500 మీటర్ల లోపల త్రవ్వివేన మొత్తం పరిమాణం 21,56,238 క్యూబిక్ మీటర్లని దరిమిలా కనుగొనడం జరిగింది మొత్తం పరిమాణానికి లెడ్ ఛార్జీలతో తేడా రూ 24,70, 464/- లుగా లెక్కకట్టడం జరిగింది పై మొత్తాన్ని వివిధ సంస్థల నుండి వసూలు చేసేందుకు చర్య తీసుకోవడం జరిగింది, వసూలు చేసి, ప్రభుత్వ ఖాతాకు జమ చేసిన పూర్తి మొత్తం రూ 15,50,299/-లు మీగులు మొత్తం రూ 9 20,165/-లు శాఖ వద్ద లభ్యంగా వుంది, ఈ మొత్తాన్ని కాంట్రాక్టర్ల అకౌంట్లు ఖరారు చేసినప్పుడు ప్రభుత్వ ఖాతాకు జమచేయడమవుతుంది 500 మీటర్ల లోపల ఎటువంటి త్రవ్వకాలు అనుమతించ కుండా ఖచ్చితమైన నిషేధాజ్ఞలు అమలు చేయడమయింది,

(ఇ) అవునండీ జియాలజిస్టు రిపోర్టు ప్రకారం, వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు గాజులవాగు క్వారీ తీరంలో లభ్యంగావున్న రాయి డోలమైట్ రకంగా పరీక్షకరించడం జరిగింది ఆ ప్రకారంగా, వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయరు మట్టి డ్యాము 2,00 కి మీ నుండి 4 00 కి మీ వరకు 234 00 వరకు రిచ్ ఫీర్వాటు చెయడానికి సంబంధించి అనుబంధ ఒప్పందాలు కుదుర్చుకొనేటప్పుడు, డొలమైడ్ రకం రెటిను అనుమతించడం జరిగింది దీని ఫలితంగా రూ 6,26 లక్షలు అధిక చెల్లింపులు జరిగాయి టెస్టు

(ఈ) గాజులవాగు క్వారీలో లభ్యంగా వున్న రాయి టెస్టు ఫలితాల ఆధారంగా, నంద్యాలలోని తెలుగు గంగ ప్రాజెక్టు సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు రాయిని డోలమైట్ కాకుండా వేరే రాయిగా తీరిగి వర్గీకరించడం మూలంగా, ఇప్పటివరకు రూ 2,50 లక్షల మొత్తాన్ని వసూలు చేయడం జరిగింది మీగులు మొత్తాన్ని ఈడా శాఖ వద్ద లభ్యంగా వున్న డిపాజిట్ల నుండి వసూలు చేయడమవుతుంది

10 30 Dr. G Vijayarama Rao:- Speaker Sir, this question pertains to the embankment formation of work at Velugodu Balancing Reservoir. Serious lapses were pointedout by the concerned Superintending Engineer Immediately adjoining the Reservoir 500 meters is a banned area It is a prohibited area No excavation is expected. However excavation was done to the extent of 21 563 cubic meters in the banned area i.e , within the range of 500 meters and payment was also made to the extent of nearly Rs 9 00 lakhs This amount has to be recovered. With this excavation, the Reservoir is in danger I, therefore, request you to direct the Government to take necessary action

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు – ప్రభుత్వ దృష్టికి రాగానే ఎక్స్‌పర్ట్ కమిటీకి పంపించాము వట్టం ప్రకారం రికవరీ పెట్టాము, వసూలు చేస్తున్నాము రు 9 లక్షలు

ఇమ చేయవలసి వుంది చేసే అవకాశం కూడా ఉన్నది అని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను

రామంతపూర్‌లో అక్రమ లేఔట్లు

229–

*4973– సర్వశ్రీ శేతంశెట్టి వెంకటేశ్వర రావు, జీ విజయరామారావు పి.చందర్ రావు (కోదాడ), కె బిక్షం (భూర్గంపహాడ్), వై కిష్టారెడ్డి (కల్వకుర్తి), బి జనార్ధన్ (చిన్నూర్), ఎస్ విశ్వనాధం (బుగ్గారం), పి.కనకసుందర రావు (తాడేపల్లిగూడెం) – పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) రంగారెడ్డి జిల్లా, రామంతాపూర్ గ్రామానికి (ఉప్పల్ కల్సా) చెందినట్టి సర్వే నంబర్లు 552, 673/1, 674, 675, 675/1, 810 నుండి 813, 815 816, 52, 24, 25లలో గల భూమి అక్రమ లేఔట్లుగా చేయబడినదా,

(ఆ) ఇప్పుడున్న పట్టణ భూగరిష్ం పరిమితి శాసనాల ప్రకారం సదరు భూమి ప్రాసెస్ చేయబడని విషయం కూడా వాస్తవమేనా,

(ఇ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖమంత్రి (శ్రీ బి.సత్యనారాయణ మూర్తి) (అ) అవునండి ఈ సర్వే నెంబర్లలోని కొంత భాగంలో కొన్ని ప్లాట్లకు రాళ్లతో హద్దులు నిర్ణయించడమయింది, కొన్నింటిలో నిర్మాణాలు వెలిశాయి, వై సర్వే నంబర్లలోని ప్లాట్లను కొనుగోలు చేయకూడదని వ్యాపారులకు పట్టణాభివృద్ధి సంస్థ వార్తా పత్రికా ప్రకటన ద్వారా ప్రజలను హెచ్చరించింది రాళ్లను, అనధీకృత నిర్మాణాలను తొలగించేందుకు మునిసిపాలిటీ చర్యను ప్రారంభించింది,

(ఆ) వ్యాపారులు పట్టణాభివృద్ధి సంస్థవై సర్వే నెంబర్లలో ఎలాంటి లేఔట్లను ఆమోదించలేదు, అందువల్ల ఈ దశలో వ్యాపారులు పట్టణాభివృద్ధి సంస్థ మునిసిపాలిటీలు పట్టణ భూగరిష్ం పరిమితి చట్టాలను పాటించే ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ శేతంశెట్టి వెంకటేశ్వరరావు – అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా, రామంతాపూర్ గ్రామం ఉప్పల్ కల్సాకు చెందిన సర్వే నెం 552, 673/1, 674, 675/1, 810, 813, 815, 816, 52, 24, 25లలో అక్రమంగా లేఅవుట్లు మార్చడము జరిగిందా

అంటే 'అవునండి' అన్నారు, రాళ్లు పాతి, ప్లాట్లు వేశారన్నారు, నిర్మాణాలు కూడా చేపట్టారన్నారు కాబట్టి, అక్రమ నిర్మాణం చేసినవారి ఇళ్లను రెగ్యులరైజ్ చేసే అవకాశ ఉందా? ఈ సర్వే నెంబర్లులోని భూమిలో ఎన్ని అక్రమ నిర్మాణాలు జరిగాయి? ఇలా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే, లే అవుట్‌లను మార్చుతుంటే, పట్టణాభివృద్ధి సంస్థ అధికారులు నిర్లక్ష్యంగా కూర్చున్నారా? ఇటువంటి అధికారులపై ఏమి చర్య తీసుకున్నారు ఈ అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే, కనీసావసరాలు ఏర్పాటు చేస్తారా? డ్రింకింగు వాటర్ వీధి దీపాలు, రోడ్లు గానీ ఏర్పాటు చేస్తారా? ఈ కనీసావసరాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారా తమ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను

శ్రీ బి సత్యనారాయణమూర్తి – ఇంతకు ముందు అది ఉప్పల్ గ్రామ పంచాయతీలో వుండేది ఆరోజుల్లో ఇవన్నీ లే అవుట్లు వచ్చాయి మునిసిపాలిటీ ఏర్పడిన తరువాత ఇలాంటివి జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగింది వాడా ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ అన్ అథరైజ్డ్ నిర్మాణాలు జరిగితే ఏక్షన్ తీసుకుంటున్నాము, మొత్తం ఎన్ని ఇళ్లు కట్టారని అడిగారు – చాలా నెంబర్లు ఉన్నాయి, ఒక సర్వే నెంబరు 558లో ఆ లేఅవుట్‌లో 129 ఇళ్లు కట్టడం జరిగింది అందులో మూడు ఇళ్లు మాత్రమే అన్ అథరైజ్డ్‌గా నిర్మిస్తే వాటిని రెగ్యులరైజ్ చేశాము మిగతా సర్వే నెంబర్లులో ప్రతి సర్వే నెంబరులో 2, 3, 6, 10 అక్రమ కట్టడాలు లెక్కలోకి వచ్చాయి వాడా ఇచ్చిన జీవో ప్రకారం – 369 మరియు 409 జీవో ప్రకారం లే అవుట్లు వున్న వారికి మాత్రమే రెగ్యులరైజ్ చేశారు వారి మీద చర్య తీసుకోవాలంటున్నారు – కాని అవి పంచాయతి వున్నప్పుడు ఇచ్చినవి ఇప్పుడు లే అవుట్లు చెయకుండా నిషేధించడం జరిగింది ఎవరు అయినా చేస్తే చర్య తీసుకుంటామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను

ఎం సి,ఎ, విద్యార్థులకు వీసాల నిరాకరణ

230–

*8611– శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి, సర్వశ్రీ కె రామకృష్ణ, పి నాగేశ్వర రావు, సిహెచ్ రాజేశ్వరరావు, వంకా సత్యనారాయణ (పెనుగొండ), సిహెచ్, విర్లల్ రెడ్డి (నర్సాపూర్) – సాంకేతిక విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) యు ఎస్ ఎ లో ఉద్యోగాలను కోరునట్టి సమర్థులైన అభ్యర్థులకు పాస్–I వీసాను జారీ చేయడానికి యు ఎస్ కన్సులేట్‌కు వీలుకలిగించే ఆన్‌లైన్ ఇన్ఫర్మేషన్ వెరిఫికేషన్ డేటా బేస్ లో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన 500 మంది ఎం సి ఎ విద్యార్థుల పేర్లు కనిపించని విషయం వాస్తవమేనా,

(ఆ) ఉస్మానియా విశ్వవిద్యాలయం సమకూర్చిన తప్పుడు సమాచారం ఆధారంగా చెన్నైలోని యు ఎస్, కన్సులేట్ పాస్–I వీసాలను నిరాకరించిన విషయం కూడా వాస్తవమేనా,

(ఇ) అయినచో, డేటా బేస్‌ను ఎప్పటి కప్పుడు, సిద్ధం చేయుటకు దోషులను శిక్షించుటకు వేపట్టదలచిన చర్యలెవ్వి?

సాంకేతిక విద్యాశాఖ మంత్రి (డా పి వి రత్నయ్య) – (అ) అవునండి

(ఆ) లేదండి

(ఇ) ఆలిష్ విషయంలో డేటా బేస్‌ను సక్రమంగా తాజా పరిచి, నిర్వహించేలా చూడాలని, వీసా కోసం దరఖాస్తు వేసుకున్న వారికి అసౌకర్యం కలుగకుండ తగు విధంగా డెటాను సమర్పించాలని అన్ని విశ్వవిద్యాలయాలకు అవసరమైన ఆదేశాలను జారీ చేయడ మయింది

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి – చాలా మంది స్టూడెంట్సు అమెరికాకు పోతున్నారు వీసా పొందడానికి స్టూడెంట్సు చాలా కష్టపడుతున్నారు ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు ఇన్‌ఫర్‌మేషన్, వెరిఫికేషన్ డేటాను సరిగా పంపలేదు ఇలాంటి పొరపాటు ఇకముండ జరుగకుండా అన్ని యూనివర్సిటీలలో సకడ్బంది విధానాన్ని ప్రవేశపెడతారా? ఈ పొరపాటు చేసినవారిపై ఎమి చర్యలు తీసుకుంటున్నారు? తమిళనాడు కంటే, మన ఆంధ్రప్రదేశ్ నుండి ఎక్కువ మంది స్టూడెంట్స్, ఇంకా వేరే వారు అమెరికాకు వెళ్లడం జరుగుతున్నది, మన హైదరాబాద్ సిటి హైటెక్ సిటి అయింది కంప్యూటర్ (సి) ఎడ్యుకేషన్ ఎక్కువగా వున్నది

(ఇంటరప్షన్స్)

డా అబ్దుల్ రహమాన్, యస్, (విశాఖపట్నం–I) – అయితే, సి ఎం, గారికి ధన్యవాదాలు చెప్పుతారా?

(ఇంటరప్షన్స్)

10 40 ఉ శ్రీ గాదె వెంకటరెడ్డి – అధ్యక్షా, నేను మనవి చేస్తున్నాను వారు కాంగ్రెస్ నుంచి మహిళా సభ్యురాలు, సరైన ప్రశ్న వేశారు వారు లేవగానే అధికార పార్టీ వారు నవ్వడం, హేళనగా మాట్లాడడం పద్ధతి కాదు

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఒక మహిళను ఈ విధంగా ఇన్‌సల్ట్ చేయ్యడం భావ్యం కాదు, తమరు కంట్రోల్ చెయ్యాలి, ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను వారిని కంట్రోల్ చేయ్యమనండి ఈ విధంగా ప్రవర్తించడం అన్యాయం

మిస్టర్ స్పీకర్ – ప్లీజ్, ప్లీజ్! (బెల్)

శ్రీ డి.నాగేందర్ – మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా? ముఖ్యమంత్రిగారిని చెప్పమనండి

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు – అధ్యక్షా, మామూలుగా ఆ ఎం.ఎల్.ఎ గారు చాలా గట్టిగా, అసెర్టివ్‌గా మాట్లాడతారు వారు మాకు ప్రాపర్‌గా లెటర్స్ వాస్తూ ఉంటారు, మంత్రులు రిప్లయిస్ ఇస్తారు చాలా ఎఫెక్టివ్‌గా అమె మాట్లాడతారు వెంకట రెడ్డిగారి కంటే కూడా చాలా ఎఫెక్టివ్‌గా మాట్లాడతారు అటువంటప్పుడు వారితో ఉండే సానుకూలతతో, అప్రిషియేషన్‌గా నవ్వుతున్నారే తప్ప మరొక ఉద్దేశం కాదు, దానికి కూడా తప్పు పట్టడం మంచిది కాదు

శ్రీమతి కొమ్మారెడ్డి జ్యోతిదేవి – గట్టిగా, మంచిగా నేను మాట్లాడితే నవ్వాలా?

(ఇంటరప్షన్స్)

తమిళనాడు కంటే మన ఆంధ్రప్రదేశ్‌లో వారే ఎక్కువగా అమెరికాకు వెడుతున్నారు నాకు అవసరం లేదు నా కొడుకులు ముగ్గురూ అడ్వకేట్స్ ఇక్కడ గల శాసన సభ్యుల కొడుకులు, బిడ్డలు గ్రామాల నుంచి హైదరాబాద్‌కు వస్తారు ఇక్కడ నుంచి వెన్నయ్‌కి పోవడంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు ఇది హ్యాబిక్ సిటి అయింది హైదరాబాద్‌లో అమెరికన్ కాన్సిలేట్‌ను ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఇక్కడ ఏర్పాటు చేస్తే మన రాష్ట్ర ప్రజలకు చాలా మేలు కలుగుతుంది ముఖ్యమంత్రిగారు దీనిపై జవాబు చెప్పాలని కోరుతున్నాను వారు అమెరికా వెడుతూ, వస్తూ ఉంటారు అక్కడ ఏమయినా అడిగారా? వారితో మాట్లాడడం జరిగిందా? బిల్‌గేట్స్‌తో కానీ క్లింటన్‌తో కానీ మాట్లాడడం జరిగిందా? ఇక్కడ కౌన్సిలేట్‌ను ఏర్పాటు చెయ్యాలని కోరుతున్నాను.

శ్రీ పి వి రత్నయ్య – అధ్యక్షా, ఎం సి ఎ పాస్ అయిన వారంతా యు ఎస్‌కు వెళ్లడానికి మెడ్రాస్‌కు వెళ్లినప్పుడు వెరిఫికేషన్‌లో కొన్ని బోగస్ అని కనుక్కుని, ఆ తరువాత వారు గవర్నమెంట్‌కు రిఫర్ చేశారు, దాని ప్రకారం ఒక లిస్టు పంపాము, 1993 నుంచి 1997 వరకూ పాస్ అయిన ఎం సి.ఎ విద్యార్థుల లిస్టు పంపమని వారు అడిగారు దాని ప్రకారం మనం పంపాము, కొన్ని కేసులు కోర్టులకు వెళ్లడం వల్ల కానీ, సప్లిమెంటరీ వల్ల కానీ కొందరిని సెకెండ్ లిస్ట్‌లో పంపడానికి ముందు, ఫస్ట్ లిస్ట్ పంపాము ఈలోగా కొందరు అక్కడ కన్‌సల్ట్ చెయ్యడం, ఆ పేర్లు రాలేదని ఇక్కడకు లెటర్ పంపడం జరిగింది దాని ప్రకారం సెకెండ్ లిస్ట్‌ను 1993 నుంచి 1997 వరకూ ఎంత మంది పాస్ అయ్యారో అందరి పేర్లూ పొందు పరిచి పంపాము, 1-4-99 నుంచి పర్‌ఫెక్ట్‌గా పాస్ అయిన ఏ ఒక్క విద్యార్థినీ వదలకుండా పంపాము ఎక్కడయినా చిన్న పొరపాట్లు జరిగితే ఇండివిడ్యువల్‌గా ఇమీడియెట్‌గా ఇన్ఫర్మేషన్ ఫ్లో ంది, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా, ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను కౌన్సిలేట్ మెడ్రాస్‌లోనే ఉంది, హైదరాబాద్‌లో కూడా పెట్టమని అన్నారు నార్త్ ఇండియాలో మెడ్రాస్‌లో ఉంది, దానిపై ఇప్పటి వరకూ ఎటువంటి ఆలోచన

లేదు ఇప్పుడు ఆలోచించి, అవసరమయితే ప్రభుత్వ పరంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో కూడా ఆలోచించి, యాక్షన్ తీసుకోవడం, పరిశీలించడం జరుగుతుందని తెలియ చేస్తున్నాను,

శ్రీమతి కొమ్మిరెడ్డి ద్యోతిదేవి – సి ఎం గారినిచెప్పమనండి, ఇంపార్టెంట్ క్వశ్చన్,

మిస్టర్ స్పీకర్ – ప్లీజ్,కూర్చోండి, There are three announcements:

ప్రకటనలు

1. I am to announce to the House that the cultural proramme of the M L.As followed by the distribution of prizes will take place on Tuesday, the 30th March, 1999 at Ravindra Bharathi from 6 00 p m onwards on account of declaration of Public Holiday on the occasion of Bakrid on 29th March, 1999 All the Members are, therefore, requested to make a note of the change of date and participate in the programme

2 I am to announce to the House that the Finance Minister's Budget dinner will take place on 31st March, 1999

3. I am to announce to the House that workin lunch has been arranged today. All the Members and Press are requested to participate in it

వాయిదా వేయబడ్డప్రశ్నలకు మౌఖిక సమాధానములు

57–

*7041– (సి) సర్వశ్రీ పి జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్), ఎం,కోదండరెడ్డి (ముషీరాబాద్), డి ఎల్ రవీంద్రారెడ్డి (మైదుకూరు), కె,లక్ష్మినారాయణ, ఎన్ వరద రాజులురెడ్డి (యెర్రగుంట్ల) – మునిసిపల్ పరిపాలన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) లేఅవుట్‌కు మంజూరినిచ్చిన పిదప, తాము లేఅవుట్‌కు మంజూరునిచ్చిన భూముల యజమానితో ఒప్పందం కుదుర్చుకొనారదంటూ, ప్రజలను హెచ్చరిస్తూ, వుండా వారు 7-6-1997న నోటీస్లు చేస్తూ పేపరు ప్రకటన ఇచ్చిన విషయం శాస్త్రవమేనా;

(ఆ) అయినచో, అందుకు గల కారణములెవ్వి;

(ఇ) అదే తరహాలో ఏవైనా లేఅవుట్లకు మంజూరునిచ్చారా,

(ఈ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలేవి?

(శ్రీ బి సత్యనారాయణమూర్తి) – (అ) అవునండి,

(ఆ) హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ లేఅవుట్లను రెండు దశలలో విడుదల చేస్తున్నది అవి

1) ముసాయిదా లేఅవుట్

(11) తుది లేఅవుట్ ఒక ముసాయిదా లేఅవుట్ అనేది ఒక తాత్కాలిక ప్రణాళిక ఒక నిర్దేశిత గడువులోగా రోడ్లు, డ్రయినేజి, వాటర్‌సప్లై, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి దరఖాస్తుదారుని అనుమతినిస్తూ ఈ ప్రణాళిక రోడ్డు సెట్‌బ్యాక్‌ను సూచిస్తుంది అభివృద్ధి పనులను పూర్తిచేసిన తరువాత తుది లేఅవుట్‌ను విడుదలచేయడమవుతుంది లేఅవుట్ డెవలపర్లలో కొంతమంది అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా, తుదిలేఅవుట్‌ను పొందకుండా ప్లాట్లను విక్రయిస్తున్నారు అంతిమంగా నష్టపోయేది ప్లాట్ కొనుగోలుదార్లే గనుక ముసాయిదా లేఅవుట్లలోని ప్లాట్లను కొనుగోలు చేయరాదని హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ 1996 మార్చి నెల నుంచి వార్తా పత్రికల ద్వారా ప్రజలను హెచ్చరిస్తూనే ఉన్నది

(ఇ) అవునండి.

(ఈ) ప్రజల ప్రయోజనార్థం అరులేఅవుట్లను విడుదలచేసే విషయాన్ని తెలియజేస్తూ హైదరాబాదు పట్టణాభివృద్ధి సంస్థ అదేమాదిరి హెచ్చరిక నోటీసులను మూడు స్థానిక వార్తాపత్రికలలో మూడు భాషల యందు 29-3-96 తేదీన జారీచేసింది 11 ముసాయిదా లేఅవుట్ల విషయంలో 20-6-96 తేదీన, 4 ముసాయిదా లేఅవుట్ల విషయంలో 17-8-96 తెదిన 22 ముసాయిదా లేఅవుట్ల విషయంలో 30-01-1997 తేదీన హెచ్చరిక నోటీసులను జారీచేసింది

శ్రీ పి జనార్థన్‌రెడ్డి – అధ్యక్షా, మంత్రిగారు జవాబు చెబుతూ తుది లేఅవుట్ కంటే ముందు ఒక ముసాయిదా లేవదీయడం జరుగుతుందని అన్నారు మొదట రోడ్లు వెయ్యడం, వాటర్ లెన్స్, కరెంట్ సదుపాయాలు కల్పించడం వంటివి అయిన తరువాత ప్లేనల్ లేఅవుట్ ఇస్తారని అన్నారు దాని తరువాత అమ్మవచ్చని అన్నారు అయితే వివరకు నష్టపోయేది

ప్లాట్స్ కొనే వారు నష్టపోతారని కూడా అంటున్నారు మాదాపూర్, గచ్చిబౌలిలో ఫెక్టెక్ సిటీ అయింది జూబ్లీ ఎన్‌క్లేవ్ అని ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మురళీమోహన్ బెనిఫిట్ లేఅవుట్‌తో ప్లాట్స్ వేసి అమ్మడం జరిగింది? పెద్ద బిల్డింగ్ మూడంతస్తులది కట్టారు అదే కాకుండా చుట్టుప్రక్కల మాదాపూర్‌లో, గచ్చిబౌలిలో జయభేరీ ఎన్‌క్లేవ్ అని పెట్టి బెనిఫిట్ లేఅవుట్‌తో అమ్ముతున్నారు వారు టి డి పిలో చాలా యాక్టివ్ సి ఎం గారికి చాలా క్లోజ్ ఎఫ్ డి సి ఛైర్మన్

(ఇంటరప్షన్స్)

అటువంటి వారే అమ్ముతుంటే ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటోంది? పెద్ద బిల్డింగ్ కట్టారు లక్ష్మీపార్వతి గారు అడిగితే సి ఎం గారు చెప్పారు ఎవరయినా సరే అనాధరైజ్డ్‌గా కడితే, కూలగొడతామని అన్నారు మరి వారికి ఒక రూల్, ఇతరులకు ఒక రూల్ పెడతారా? ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? క్రిమినల్ కేసు ఎందుకు పెట్టరు? జనాన్ని మోసం చేస్తున్నారు మధ్యతరగతి వారు, ఎన్ ఆర్ ఐ వారు పర్చేజ్ చేస్తున్నారు ప్రభుత్వం ఎం చర్య తీసుకుంటోంది?

శ్రీ బి సత్యనారాయణమూర్తి – చాలా కాలం నుంచి మునిసిపాలిటీలలో, అర్బన్ డెవలప్‌మెంట్ ఏరియాస్‌లో మా ప్రభుత్వం రాకముందే చాలా మంది లేఅవుట్ తీసుకోవడం, ఒక పద్ధతి ప్రకారం డెవలప్ చెయ్యకుండా, అమ్ముకుపోవడం జరిగింది తరువాత కొనే వారు ఇబ్బంది పడతారనే ఉద్దేశంతో చంద్రబాబునాయుడుగారు వచ్చిన తరువాత మోసపోయేవారిని రక్షించాలనే ఉద్దేశంతో ఫైనల్ లే అవుట్ ఇవ్వక ముందే డ్రాఫ్ట్ లేఅవుట్ ఇవ్వగానే, లేఅవుట్ ఉందని చెప్పి, హుడా పేరుతో స్థలాలు అమ్ముతున్నారు అని ప్రకటించడం జరిగింది

10 50 ఉ ఎక్కడైతే డ్రాఫ్ట్ లే అవుట్ ఇస్తున్నామో హుడా నారమ్స్ ప్రకారంగా రోడ్స్, డ్రైనేజ్ డెవలప్ చేయాలనే దృక్పథంతో అన్ని పేపర్ల ద్వారా దీనికి డ్రాఫ్ట్ లే అవుట్ ఇచ్చాము, ఫైనల్ లే అవుట్ అయ్యే వరకు ఎవరూ కొనకూడదని చెప్పిన మొట్ట మొదటి ప్రభుత్వం మాదే సర్ ఆ రకంగా యాక్షన్ చేస్తూ ఎప్పటికప్పుడు పేపర్ ద్వారా ప్రకటనలు చేస్తూ ప్రజలలో అవేర్‌నెస్ కల్పించాము దేనికి ఫైనల్ లేఔట్ ఇచ్చాము దేనికి డ్రాఫ్ట్ లేఅవుట్ ఇచ్చాము అన్న విషయాలు పేపర్ల ద్వారా ప్రకటన చేసే కార్యక్రమం చేపట్టాము మేము రాక ముందు చాలా మోసాలు చేయడం జరిగాయి గౌరవ సభ్యులు మురళీమోహన్ గారి విషయం సభ దృష్టికి తెచ్చారు మాకు ఎటువంటి ఫిర్యాదులు లేవు అలాంటి ఇన్‌ఫర్‌మేషన్ కూడా మాకు లేదు ఫిర్యాదులు చేయనప్పుడు గౌరవ సభ్యులు వారి పైన ఆరోపణలు చేయడం సమ్మతం కాదు ఇన్‌ఫర్‌మేషన్ ఉండే ఇవ్వండి పేపర్ ద్వారా ప్రకటన చేస్తాము ఈనాడు ప్రజలలో అవేర్‌నెస్ కల్పించాము ఇలాంటివి కంప్లయింట్స్ లేకుండా ఆరోపణలు చేయడం మంచిది కాదని తెలియజేస్తున్నాను

శ్రీ పి జనార్థన్‌రెడ్డి – ఇది నేను ఫ్రూవ్ చేస్తాను సర్ మంత్రిగారు చెబుతున్నారు సర్వే నెం 66, 67 జూబిలీ ఎన్‌క్లేవ్ మంత్రి గారు చెబుతున్నారు మా గవర్నమెంట్ రాక ముందు అయన రిజిస్ట్రేషన్ అంటున్నారు ఉదాహరణ – కాపీ డాక్యుమెంట్ ఉంది నెం 6855/96, భువనేశ్వరి వైఫ్ ఆఫ్ చంద్రబాబు నాయుడు వారి పేరు మీద రిజిస్ట్రేషన్ అయిన డాక్యుమెంట్ ముఖ్యమంత్రి గారి భార్య గారి పేరు మీద రిజిస్ట్రేషన్ అయింది వేరే ఎవరో కూడా కాదు మా వద్ద ఫ్రూఫ్ ఉంది,

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ – ఫ్రూఫ్ వుంటే ఇవ్వండి But, there is no relevance to it

శ్రీ బి సత్యనారాయణమూర్తి – వారు వేసిన క్వశ్చన్ ఏమిటి? వారిక్కడ చూపించే డాక్యుమెంట్ ఏమిటి? డ్రాఫ్ట్ లే ఔట్ గురించి అడిగారు సపరేట్ రిజిస్ట్రేషన్ చూపించి సభలోకి తెచ్చి సభను తప్పుదోవ పట్టిస్తుంటే ఎలా?

(అంతరాయం)

శ్రీ పి జనార్థన్‌రెడ్డి – నేను ఉన్న వాస్తవాలను చెబుతున్నాను డాక్యుమెంట్ ఎవిడెన్స్ ఉంది నెం 6855/96 ముఖ్యమంత్రిగారి సతీమణి భవనేశ్వరి వినండి సార్

మిస్టర్ స్పీకర్ – ఇన్ వాట్‌వే ఇటీజ్ కన్సర్న్‌డ్

శ్రీ బి సత్యనారాయణమూర్తి – ఇది రిలవెంటా సర్? వారు వేసిన ప్రశ్నకు ఈ డాక్యుమెంట్‌కు ఏమి సంబంధం సర్? వారు అడిగింది లే ఔట్ గురించి

శ్రీ పి జనార్థన్‌రెడ్డి – ఇది అర్బన్ ల్యాండ్ సీలింగ్ గవర్నమెంట్ ల్యాండ్ సర్ ల్యాండ్ గ్రాబర్స్ మీద చర్య తీసుకుందాము, ఇళ్ల కూలగొడతామని అన్నారు మ్రెక్ ఇవ్వండి సర్

మిస్టర్ స్పీకర్ – అస్క్ సప్లిమెంటరీ,

శ్రీ పి జనార్థన్‌రెడ్డి – ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో చెప్పారు, లక్ష్మీపార్వతి గారు ఆరోజు అడిగితే ఎంత పెద్ద వ్యక్తి అయినా, బిల్డింగ్స్ కూలగొడతామన్నారు ఎంత పెద్ద వారైనా ల్యాండ్ గ్రాబర్స్‌ను శిక్షిస్తామన్నారు ఈ డాక్యుమెంట్ ఇస్తాను మీరే ఏం చేయమంటారో చెప్పండి

శ్రీ బి సత్యనారాయణమూర్తి – లే అవుట్‌కు, డాక్యుమెంట్‌కు సంబంధం ఏమిటి? ఏదో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పట్టుకుని అడిగితే ఎలా? లేఅవుట్‌కు దీనికి సంబంధం లేదు

(అంతరాయం)

Mr Speaker.- The question is with regard to lay-out and it is notified on 07-06-1997 Don't deviate the subject

శ్రీ పి జనార్థన్‌రెడ్డి – రిజిస్ట్రేషన్స్ అవుతున్నాయి సర్

మిస్టర్ స్పీకర్ – లే అవుట్‌కి డాక్యుమెంట్‌కి సంబంధం లేదు యు సెండ్ ది డాక్యుమెంట్ పుట్ ఇన్ సప్లిమెంటరీ ది క్వశ్చన్ ఈజ్ టోటల్లీ డిఫరెంట్

శ్రీ బి సత్యనారాయణమూర్తి – అధ్యక్షా, వారు అడిగింది–డ్రాఫ్ట్ లే అవుట్ గురించి డ్రాఫ్ట్ లే అవుట్ ఇచ్చిన తరువాత ఎవర్నైనా అక్రమంగా చేసి ఎవర్నైనా తప్పులు చేస్తే దానిని నిరోధించడానికి డ్రాఫ్ట్ లే అవుట్ ప్రకటిస్తున్నాము ఫైనల్ లే అవుట్ ఇచ్చే వరకు తీసుకోవద్దని చెబుతున్నాము ఏ సర్వే నెంబర్లో డ్రాఫ్ట్ లే అవుట్ ఇచ్చాము? ఏ దానిలో ఫైనల్ లే అవుట్ ఇచ్చాము ప్రకటించి అనాధర్నైట్ అమ్మకాలు జరగకుండా ప్రకటిస్తున్నాము, సంబంధం లేనివి ఇక్కడ అడుగుతున్నారు

శ్రీ పి జనార్థన్‌రెడ్డి – ఎన్నిటికి ఫైనల్ లే అవుట్ ఇచ్చారో చెప్పమనండి సర్ మేరు ఆ సర్వే నెంబర్ చూడమనండి

శ్రీ బి సత్యనారాయణ మూర్తి – ఆ సర్వే నంబరుకు దీనికి సంబంధం ఏముంది?

మిస్టర్ స్పీకర్ – పిచ్ సర్వే నెంబర్?

శ్రీ ఎమ్ కోదండ రెడ్డి – అధ్యక్షా, హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి లే అవుట్ మంజూరు చేయడం లో అపారమైన అధికారాలున్నాయి టెంటెటివ్ లే అవుట్ ఒకటి పర్మనెంట్ లే అవుట్ ఒకటి, ఈ ముసాయిదా లే అవుట్ చేసేటప్పుడు ఈ స్థాయిలో రిజిస్ట్రేషన్ చేయకూడదన్నది వాస్తవం కాని దీనికి భిన్నంగా హైదరాబాద్‌లో చాలామంది ముసాయిదా లే అవుట్ స్థాయిలోనే రిజిస్ట్రేషన్స్ చేసుకోవడం వల్ల, ఎవరైతే భూములు కొన్నారో, ఆ భూములకు రోడ్స్ డ్రైన్స్ లేక కనీస వసతులు లేక, నీటి వసతి లేక వారు ప్లాట్స్ కొన్న తరువాత మళ్లీ తిరిగి సదుపాయాలు కల్పించుకోవడానికి పెద్ద ఎత్తున డబ్బు ఖర్చు చేయవలసి వస్తున్నది

మిస్టర్ స్పీకర్ – సప్లిమెంటరీ అడగండి

శ్రీ ఎం కోదండ రెడ్డి – ఇప్పుడు మంత్రి గారేమంటున్నారు – మేము పత్రికా ప్రకటన చేశాము, చేతులు దులుపుకున్నామనే పద్ధతిలో మంత్రి గారి సమాధానం ఉంది మీ ద్వారా మనవి చేసేది ముసాయిదా స్థాయిలో ట్రాన్స్‌ఫర్ చేసి రిడీస్ట్రిక్షన్ చేసిన వారి విషయంలో కాని, కన్‌స్ట్రక్షన్ చేసే విషయంలో కాని మూడా వారికి ఉన్న అధికారాలు ఉపయోగించి ఏమయినా యాక్షన్ తీసుకున్నారా? నేను మనవి చేసేది రామంతపూర్ విషయంలో కూడా ఇదే విధంగా సమాధానం చెప్పారు మేము పత్రికా ప్రకటన చేశామన్నారు మరొక మాట కూడ మంత్రిగారన్నారు మేము అధికారంలోకి వచ్చాక సక్రమంగా చేశామని ఇంకొ మాట మాట్లాడారు దీనిలో ప్రభుత్వానికి పెద్ద ఎత్తు నష్టం జరుగుతోంది మునిసిపల్ కార్పొరేషన్‌కు పెద్ద ఎత్తున నష్టం జరుగుతోంది ఎవరైతే ప్లాట్స్ కొంటున్నారో వారు మోస పోతున్నారు దీని విషయంలో వారి పైన యాక్షన్ తీసుకోకుండా చేతులు ముడుచుకుని ఉన్నారు ప్రభుత్వం ఏమి చేస్తున్నది?

శ్రీ బి సత్యనారాయణమూర్తి – ప్రభుత్వం ఏమీ చేస్తున్నది అన్నారు అధ్యక్షా, మేము యాక్ట్ 97 ఏదయితే ఉన్నదో అస్సైన్డ్ ల్యాండ్ ఉన్నదో దాని ప్రకారంగా రిడీస్ట్రిక్షన్ ఆఫీసులో ఇవన్నీ రిలవెంట్ అవునా, కాదా ఫైనల్ లే అవుట్స్ ఇచ్చారా, లేదా అని వాస్తున్నాము మీరేమి యాక్షన్ తీసుకున్నారని అడిగారు 1995 లో 25 డ్రాఫ్ట్ లే అవుట్స్ ఇస్తే 13 ఫైనల్ లే అవుట్స్ ఇచ్చాము 12 క్యాన్సిల్ చేశాము, 1996 లో 38 డ్రాఫ్ట్ లే అవుట్స్ ఇస్తే 9 ఫైనల్ చేశాము మిగతావి క్యాన్సిల్ చేశాము, 1997లో 59 డ్రాఫ్ట్ లేఅవుట్స్ ఇస్తే 32 ఫైనల్ చేశాము 1998 లో 50 డ్రాఫ్ట్ లే అవుట్స్ ఇస్తే 28 ఫైనల్ చేశాము 1999లో 4 డ్రాఫ్ట్ లే అవుట్స్ ఇస్తే ఒక్కటే ఫైనల్ లే అవుట్ ఇచ్చాము, ఎప్పటికప్పుడు డ్రాఫ్ట్ లే అవుట్స్ వెరిఫై చేసుకుని ఫైనల్ లే అవుట్స్ ఏవయితే ప్లానింగ్ ప్రకారం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడ్ చేస్తారో వాటికి రిడీస్ట్రిక్షన్ చేస్తారు, ఏవయితే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ చెయరో వాటిని రిడీస్ట్రిక్షన్ డిపార్ట్‌మెంట్‌కి పెప్పి ఇవన్ని ఇల్లిగల్ మేము ఫైనల్ లే అవుట్స్ ఇవ్వలేదని పెప్పి రిడీస్ట్రిక్షన్ పెయవద్దని పెబుతున్నాము, అంతే కాకుండా అక్కడ స్పాట్ మీద బోర్డులు కాని, రాళ్లు కాని బౌండరీస్ కాని ఉంటే ఇమిడియట్‌గా రమూవ్ పైసి అక్కడ ఇది ఇల్లిగల్ లే అవుట్ ఇవి కొన రాదని బోర్డులు పెడుతున్నాము పైబుతున్నాము, మొత్తం 65 లే అవుట్స్ మేము క్యాన్సిల్ పైశాము

శ్రీ డి నాగేందర్ (ఆసిఫ్‌నగర్) – అధ్యక్షా, తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను మూడాలో ఒక సిస్టం ఉంది

మిస్టర్ స్పీకర్ – యు పుట్ సప్లిమెంటరీ ఇంకా చాలా బిజినెస్ ఉంది?

శ్రీ డి. నాగేందర్ – ఎక్కడైతే లే అవుట్స్ ఇస్తున్నారో, అలే అవుట్స్ ఇవ్వె ముందు లే అవుట్ పర్మిషన్ తీసుకుని వారు అక్కడున్నటువంటి రోడ్స్‌కాని, డ్రైనెజెస్‌కాని సివిక్ ఎమినిటీస్ ప్రొవైడ్ చేసిన తరువాత అవన్నీ రెగ్యులరైజ్ చేస్తారు అయితే ఈ మధ్య కాలంలో ప్రత్యేకించి మాదాపూర్ ఆ చుట్టుప్రక్కల ప్రాంతాలలో మూడా వారు కొన్న ప్లాట్స్ ఓపెన్ ఆక్షన్‌లో లే అవుట్స్‌చేశారు అ లే అవుట్స్ క్రింద సివిక్ ఎమెనిటీస్ ప్రొవైడ్ చేశారా? మీకు ఒక రూల్స్, కామన్ మ్యాన్‌కి ఒక రూల్స్ ఉన్నాయా? మూడా వారు ఏవయితే లే అవుట్స్ చేయడం జరిగిందో ఆ లేఅవుట్స్ ఒకపారి చూస్తే కేవలం బౌండరీస్ వేశారు ఇది ఓపెన్ సీక్రెట్, కావాలంటే మీరు చూడవచ్చు

మిస్టర్ స్పీకర్ – యు పుట్ సప్లిమెంటరీ

శ్రీ డి నాగేందర్ – ఆ రకంగా ఓపెన్ ఆక్షన్ క్రింద ప్లాట్లు అమ్మడం జరిగింది, వాటికి మినిమమ్ సివిక్ ఎమెనిటీస్ ప్రొవైడ్ చేశారా? మంత్రి గారి ఆన్సర్‌లో It is clearly mentioned that the Hyderabad Urban Development Authority has issued similar auction notices in fifteen languages in the local newspapers for the information sake of the general public. ఇక్కడ ఏం చెప్పారంటే 22 ముసాయిదా లేఅవుట్స్ విషయంలో 11.00 30-1-97న పొచ్చరిక నోటీసులను జారీచేసిందని అన్నారు కామన్ మేన్‌కు ఉ[illegible] అన్యాయం జరుగుతుందనే దానిని దృష్టిలో పెట్టుకుని ఇల్లీగల్ లేఅవుట్స్‌తో చేసినవి క్యాన్సిల్ చేయడం జరుగుతుంది అన్నారు మంత్రిగారిని కోరుతున్నాను టెన్‌టేటివ్ లే అవుట్స్‌ను ఇచ్చే ముందు, ఒక సిస్టమ్ ఉంటుంది, వారితో వ్రాయించుకుంటారు సివిక్ ఎమినిటీస్ ప్రొవైడ్ చేస్తామని, చెయ్యకపోతే యాక్షన్ తీసుకోవచ్చని వ్రాయించుకుంటారు మూడా వారు టెన్‌టేటివ్ లేఅవుట్స్‌తో చేసినవి క్యాన్సిల్ చేశారని అన్నారు మూడా వారే ఆ రకంగా అమ్మిన వాటిని క్యాన్సిల్ చేస్తారా?

శ్రీ బి సత్యనారాయణమూర్తి – మూడా వారు ఎన్ ఆర్ ఐలకు అమ్మిన వాటిలో సివిక్ ఎమినిటీస్ – వాటర్ ఇవ్వడం వంటివి చేశారు సెప్టిక్ విషయంలో కోర్టు కేసు వల్ల కొంత ఆలస్యం అయింది, ప్రభుత్వం ఏదున్నా కాని మూడా అనేది గ్యారంటీ కోర్టు ఇబ్బందులు ఉన్నందున ఆయా పార్టీల వారితో మాట్లాడి, ప్రతిపక్ష నాయకులతో మాట్లాడి కొంత ఎగ్జంప్షన్ ఇచ్చాము ప్రయివేట్ పార్టీకి ఎగ్జంప్షన్ దొరుకుతుంది అమ్మిపోయిన తరువాత వారి నుంది రికార్డ్ దొరుకుతుంది ప్రయివేట్ వెరు గవర్నమెంట్ వేరు, గవర్నమెంట్ కంటిన్యుయిస్‌గా ఉంటుంది, అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ ఎప్పటికీ ఉంటుంది ఎప్పటికప్పుడు ఎమినిటీస్ ఇస్తాము మాదాపూర్ విషయంలో చిన్న చిన్నవి ఉంటే రెక్టిఫై చేశాము అసోసియేషన్‌తో మాట్లాడాము వారికి కొన్ని ఎగ్జంప్షన్స్ ఇవ్వడం జరిగింది

శ్రీ డి నాగేందర్ – అధ్యక్షా, వారి ప్రశ్నలోనే చెప్పారు మార్చి 1996 నుంది డ్రాఫ్ట్ లేఅవుట్‌లోని ప్లాట్స్ కొనరాదని పొచ్చరిస్తున్నట్లు చెప్పారు, చివరకు నష్టపోయేది పర్చేజర్ కనుక ఆ రకంగా అందుకు బాధ్యులయిన అధికారులపై ప్రభుత్వం ఏం చర్య తీసుకుంటుంది? ఇల్లీగల్ లేఅవుట్ చేసి, అమ్మారు ఏం చర్య తీసుకుంటారు?

శ్రీ బి సత్యనారాయణ మూర్తి – యాక్ట్ ప్రొవిజన్‌లో ఉన్నట్లు ఓనర్ ప్లాట్‌ని క్యాన్సిల్ చేస్తాము తప్ప ప్రాసిక్యూషన్ లేదు అమెండ్‌మెంట్ చేసుకోవచ్చు, అది కూడా పరిశీలిస్తాము ప్లాట్స్ క్యాన్సిల్ చేసే పవర్స్, రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వ్రాసే పవర్స్ ఉన్నాయి కానీ ప్రాసిక్యూషన్‌కి లేదు ఆ రకంగా కూడా ఆలోచిస్తాము

శ్రీ బద్దం భాస్కర్‌రెడ్డి – హుడా అనేది సిటీ సరౌండింగ్స్‌లో గల రంగారెడ్డి జిల్లాకు కూడా ఉంది హుడా తీసుకున్న వర్యలలో లోపాలు ఉన్నాయి- వాటిని పరిహరించుకోవలసిన బాధ్యత మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు ఉంది అగ్రికల్చర్ ల్యాండ్ ఉంటే, ఫ్రీజోన్ ఆఫ్ ల్యాండ్ యూజ్ క్రింద మూడు సంవత్సరాల నుంచి ఫ్లెల్స్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో పెండింగ్‌లో ఉన్నాయి అవి త్వరగా క్లియర్ చేస్తే ఇబ్బంది ఉండదు, దానికి ప్రభుత్వం ఏం చేస్తుంది? హుడా అథారిటీ కాని లేఅవుట్స్‌కి కూడా హుడాకి అప్లయ్ అవి పెద్ద పెద్ద హోర్డింగ్స్ పెట్టి, మోసం చేస్తున్నారు, హుడా వారే ప్లానింగ్ చేసి పబ్లిక్ ఎమినిటీస్ క్రింద డెవలప్ చేస్తామన్నారు డ్రయినేజి, సెప్టిక్ లెట్రిన్స్, కరెంటు, రోడ్లు, ప్లాంటేషన్ వగైరా చెయ్యకుండా జాప్యం చేయడం జరుగుతుంటే, ప్రయివేటు వారు కూడా ఆ రకంగానే చెయ్యడం వల్ల ప్రజలకు అసౌకర్యంగా ఉంది హుడా తీసుకువే వర్యలు ఆదర్శంగా ఉండాలి ఆ రకంగా ఆదర్శంగా లేవు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో ఫ్రీజోన్ ఆఫ్ ల్యాండ్ విషయంలో ఎన్ని ఫ్లెల్స్ పెండింగ్‌లో ఉన్నాయి? వాటిని ఎప్పటిలోగా క్లియర్ చేస్తారు? సామాన్యులు ఇళ్లు కట్టుకోడానికి లేక మోసపోతున్నారు; ఆ రకంగా కాకుండా ఏం వర్యలు తీసుకుంటారు?

శ్రీ బి సత్యనారాయణమూర్తి – బాస్కర్‌రెడ్డిగారు సంబంధం లేకపోయినా అడిగారు- ఇల్లీగల్ లేఅవుట్స్ వల్ల జనం ఇబ్బంది పడకుండా ఉండాలని జి.వో. 357 ప్రకారం అయా కార్పొరేషన్స్, మునిసిపాలిటీల ద్వారా ఫ్రీజోన్ ఆఫ్ ల్యాండ్ అటోమేటిక్‌గా జరగాలని పర్మిషన్ ఇచ్చాము ఫ్రీజోన్ ఆఫ్ ల్యాండ్ అప్లికేషన్స్ ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయన్నారు- ఇండివిడ్యువల్స్‌వి వస్తున్నాయి కొత్త పాలసీనో నోటిఫై కాని ఏరియాల్లో నోటిఫై చెయ్యాలని చెప్పి అనుకున్నాము దాని కోసం ఇండస్ట్రీస్ క్లియర్ చేశాము- కమర్షియల్‌కు సంబంధించి ఇండివిడ్యువల్స్ గవర్నమెంట్‌కు రానవసరం లేకుండా కొన్ని ఏరియాస్‌ను నోటిఫై చెయ్యాలని నిర్ణయించాము హైదరాబాద్ కార్పొరేషన్ వారిని ప్రపోజల్స్ అడిగారు- వారు కొన్ని రోడ్స్ పంపారు గవర్నమెంట్ వాటిని పరిశీలిస్తోంది; త్వరలోపే కామన్‌గా కొన్ని కమర్షియల్ ఏరియాస్ నోటిఫై చేస్తాము అటువంటి చోట ఆటోమేటిక్‌గా ఫ్రీజోన్ ఆఫ్ ల్యాండ్ వస్తుంది ప్రభుత్వం వద్దకు రానవసరం లేకుండా అయిపోతుంది-

(ఇంటరప్షన్స్)

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – నేను మనవి చేసేది 64, 70 మంది అని కాదు- వారికి కావలసిన వ్యక్తులు మురళీమోహన్

మిస్టర్ స్పీకర్ – నాన్ మెంబర్స్ గురించి పదేపదే రిపీట్ చెయ్యడం బాగా లేదు-

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి – బెనిఫిషియరీ లేఅవుట్ వేసి ఆయన అమ్మడం మొదలుపెట్టారు; కూలగొడతామని అన్నవారే కొంటున్నారు ఏం చర్య తీసుకుంటారు? మురళీమోహన్ మీద ఏం చర్య తీసుకుంటున్నారు? ఎస్ ఆర్ ఐలు ఎవరున్నారు- మధ్యవర్తిగానీ వారు, పేరువారే కొన్నారు భువనేశ్వరిగారి పేరు

(అధికారపక్షం నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ – ప్రశ్నతో దీనికేం సంబంధం ఉంది?

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – 1000 గజాలు క్రొన్నారు డాక్యుమెంట్ ఉంది

(ఇంటరప్షన్స్)

శ్రీ బి సత్యనారాయణమూర్తి – దీనికేం సంబంధం? సెపరేట్ క్వశ్చన్ వెయ్యమనండి, సమాధానం ఇస్తాను;

మిస్టర్ స్పీకర్ – ఆల్‌రెడీ రిప్లయ్ వచ్చింది

శ్రీ బి సత్యనారాయణమూర్తి – ప్రశ్న డ్రాఫ్ట్ లేఅవుట్, ప్లానర్ లేఅవుట్‌కి సంబంధించినది స్పెసిఫిక్ కేసు ఉంటే ఇవ్వమనండి వేరే ఫారంలో రమ్మనండి చెబుతాను

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – ఇచ్చాను కదా?

మిస్టర్ స్పీకర్ – మీరు నాకు పంపండి

శ్రీ బి సత్యనారాయణ మూర్తి – డ్రాఫ్ట్ లేఅవుట్ తీసుకుని, ఎమినిటీస్ ప్రొవైడ్ చెయ్యకుండా, ప్లానర్ లేఅవుట్ లేకుండా అమ్మే వారి మీద యాక్షన్ తీసుకుంటాము ఎవరయినా సరే, తరతమ భేదాలు లేకుండా చర్య తీసుకుంటాము

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – జయభేరీ ఎన్‌క్లేవ్, జూబ్లీ ఎన్‌క్లేవ్ విషయం చెప్పాను

(ఇంటరప్షన్స్)

సర్, మేము ప్రొటెస్ట్ చేస్తాము మెన్షన్ ఇవ్వండి

మిస్టర్ స్పీకర్ – దీనిలో ఏం ప్రొటెస్ట్? ఏముంది?

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – ఏం యాక్షన్ తీసుకుంటారు? ఏం కేసులు చట్ట ప్రకారం పెడతారు?

శ్రీ బి సత్యనారాయణ మూర్తి – వెంటనే ఎంక్వయిరీ చేయిస్తాను చట్టప్రకారం డీవియేషన్ ఉంటే యాక్షన్ తీసుకుంటాము

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – ఏం యాక్షన్?
మిస్టర్ స్పీకర్ – ఎంక్వయిరీ చేసి వెంటనే చేయిస్తామన్నారు కూర్చోండి

11 10 ఉ | హైదరాబాద్ ఖాజీ షరియత్ పన్నాలిదా కాజీవేసిన అవకతవకలు
Question No.17(8496) (postponed from 18-2-1999)

Sri K R.Suresh Reddy (Balkonda):- Speaker Sir, the Hon'ble High Court has given directions on 8-9-1998. Nearly, six months time has elapsed. Is it a fact that the contempt case is pending for not taking action in the said matter. Secondly, as far as the irregularities committed by the Naib Quazi are concerned, the Hon'ble Minister has stated that the misappropriated amount comes to a tune of Rs.40 to Rs.50 lakhs. What is the exact amount misappropriated? Is it the same gentleman who was involved in the scandalous marriage of Amina with that of an Arab national that was highlighted in the national newspapers? Is it the same quazi who has performed the marriage and is he still continuing the process of performing marriages? Whether it is a fact that the Quazis Act of 1880 is being enforced in all the three regions of the State Sir, the Act is very clear with regard to the appointment of Quazis As far as the legal opinion which the Government is seeking for taking action, is it a fact that the District Collector has clearly recommended the names of certain individuals to be appointed as Quazis. If so, the reasons for delay in the appointments?

శ్రీ బి వేణుగోపాల్ రెడ్డి - రు 40 లక్షల నుండి రు 50 లక్షల దాకా మిస్ అప్రాప్రియేషన్ చేసినట్లు సమాచారం వుంది అధ్యక్షా దానికి ప్రకారం డిపార్ట్‌మెంట్ వారు ఎంక్వయిరీ కూడా స్టార్ట్ చేస్తున్నారు యాక్ట్ 1880 ప్రకారం క్వాజీలను ఎపాయింట్ చేయాలని జడ్జిమెంట్ వుంది ఆ జడ్జిమెంట్ ప్రకారం ఫాలో కావడం జరుగుతుంది

Sri Asaduddin Owaisi (Charminar):- Speaker Sir, the Government is accepting that Sri Mir Mohd.Khader Ali has misappropriated a sum of Rs.40 to Rs 50 lakhs of Kazath amount I would like to know about the action taken by the Government so far. Why the Government has not filed any criminal case against the said person so far? What are the steps that are being contemplated for the recovery of the said amount? Why the Government has not taken steps to fill up Sadar Quazi post of Shariat Panaha Balda This person

claims to be a Sadar Naib Quazi. Sir, the post of Sadar Naib Quazi does not exist at all. When the same complaints were made against the Quazi of Golconda, Mohammed Nagar, he was removed. On the same lines, this Quazi can also be removed Lastly Sir, the Hon'ble High Court in Writ Petition Nos.34919, 31859 and 31860/98 dated 8-3-1999 had given clear cut directions that within two months Sadar Quazi of Shariat Panaha Balda should be appointed and enquiry should also be held. Sir, the RDO has given a report in favour of a person Why it is not being followed? Why a case is not being booked against the said person? Why he was not removed? When the Government would be able to fill up the vacancy of Sadar Quazi of Shariat Panaha Balda?

శ్రీ యస్-రాఘవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు ఒక విషయం అంగీకరిస్తున్నారు వక్ఫ్ మంత్రిగారు లేరు· ఈ మంత్రిగారయినా చర్య తీసుకుంటే సంతోషమే కావాలని మంత్రిగారు అక్కడ పెట్టుకుంటున్నారు అనేది మా ఆరోపణ, రు 50 లక్షలు ఆ క్వాడీ తిన్నాడని వారు అంగీకరిస్తున్నారు· కలెక్టర్‌గారు ఒక పేరు యిచ్చినప్పుడు, ఆ పేరుగల వ్యక్తిని అపాయింట్ చేయకుండా వుండడంలో మంత్రిగారి భాగస్వామ్యం కూడా వుంది లేకపోతే ఆ మంత్రి ఎందుకు క్రొత్తవారిని ఎపాయింట్ చేయడం లేదు? ఆ వ్యక్తి మండి రు·50 లక్షలు వసూలు చేయడం కోసం వారి ఆస్థిని ఎందుకు జప్తుచేసి డబ్బు రాబట్టలేదు అవి అడుగుతున్నాను 'మేము యాక్షన్ తీసుకుంటాము, యాక్షన్ తీసుకుంటున్నాము' అంటే ఏమి అర్థం? ఉన్న ఆస్థులు అవతలికి పోయాక మీరు యాక్షన్ తీసుకునేది ఏమిటి? తిన్నాడని ఋజువు అయ్యాక అతని నుండి ఆస్థి రాబట్టడానికి చేసే ప్రయత్నం ఏమిటి? అతడిని శిక్షించడానికి ఏమి ప్రయత్నం చేశారు? ఆ వ్యక్తిని క్వాడీగా పెంటవే తొలగించి వేరే వ్యక్తిని నియమించవలసిందిగా కోరుతున్నాను మూడు విషయాల్లో గవర్నమెంట్ ఫెయిల్ అయింది· మంత్రిగారి దగ్గర ఈ ఫైలు ఎన్నేళ్ల నుండి పెండింగ్‌లో వుందో చెప్పమనండి· కలెక్టర్ నుండి ప్రతిపాదనవచ్చి ఎంతకాలం అయింది? ఎంతకాలం నుండి పెండింగ్‌లో వుంది? ఎందుకు పెండింగ్‌లో వుంది?

(గౌ. ఉపసభాపతి అధ్యక్షస్థానం వహించారు)

Sri K.R. Suresh Reddy:– I have been very very specific in my questions. [illegible] తరువాత అదే వ్యక్తిని . అదే జాబ్‌లో ఎందుకు కంటిన్యూ చేస్తున్నారు? వెంటనే ఆ క్వాడీ గారిని తొలగించి. కలెక్టర్ గారు రికమెండ చేసిన క్వాడీని అపాయింట్ చేస్తారా? గత ఆరు నెలల నుండి పెండింగ్‌లో వుందంటే ఫైలల్లో డౌట్ వస్తుంది మినిష్టర్ గారికి, క్వాడీ గారికి సంబంధం లేకపోతే ఎందుకు పెండింగ్‌లో వున్నట్లు? Even though irregularities were proved, the Government has failed to take action.

అందుకొరకు క్వాడీని వెంటనే రిమూష్ చేసి, కలెక్టర్ రికమండ్ చేసిన వ్యక్తిని నియమిస్తారా?

శ్రీ యస్ రాఘవరెడ్డి – అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను రు 50 లక్షలు తిన్న వ్యక్తిని అట్లాగే పెట్టుకొని, కొత్త ప్రతిపాదన ప్రకారం అపాయింట్ చేయక పోవడం ఎంతవరకు న్యాయం?

శ్రీ కె ఆర్ సురేష్‌రెడ్డి – అధ్యక్షా, ఇది చాలా సీరియస్ యిస్యూ ఇది హోస్ట్ హోస్ట్ క్వశ్చన్ అసెంబ్లీలో రెయిజ్ చేసి వన్ మంత్ అయింది ఆరోజు నుండి ఈరోజు వరకు కూడా జవాబులో తేడా లేదు,

శ్రీ కె.సుబ్బరాజు – అధ్యక్షా, 1989 నుండి యిప్పటివరకు రు 50 లక్షలో లేక రు·60 లక్షల దాకా మిస్‌అప్రాప్రియేషన్ చేశాడని స్పష్టంగా సమాధానం యిచ్చారు ఇది తీవ్రమైన నేరం అని హైకోర్టు కూడా జడ్జిమెంట్ యిచ్చి వున్నది, ఇతనిపై ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు? వక్ఫ్ ప్రాపర్టీస్ ఏవిధంగా దుర్వినియోగం అవుతున్నాయనే దానికి ఇది ఒక నిదర్శనం పారిడిబరీ కాదని హైకోర్టు డైరెక్షన్ యిచ్చిన విషయం వాస్తవమా, కాదా? అపాయింట్‌మెంట్‌కు సంబంధించినంతవరకు కలెక్టర్‌గారి ప్రతిపాదనను ఎందుకు అమలుజరపడంలేదు? ఈ విషయం ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో చర్చకు వచ్చిన తరువాత, క్వశ్చన్ వాయిదా పడ్డాక కూడా ఆనాటి నుండి ఈనాటివరకు, ఇంత తీవ్రమైన సమస్యకు సంబంధించి, ఇంత బాహాటంగా లక్షల రూపాయలు దుర్వినియోగం చేసిన తరువాత కూడా ఎందుకు చర్య తీసుకోలేదు? వెంటనే ఏమి చర్యలు తీసుకుంటారో తెలుప వలసిందిగా కోరుతున్నాను

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – అధ్యక్షా, ఈ యిస్యూ 10 సంవత్సరాలుగా నడుస్తోంది రు 50 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు ప్రభుత్వం ఒప్పుకుంది, కలెక్టర్‌గారు సూచించిన ప్రకారం ఆ క్వాడీని మార్చి కొత్త క్వాడీని వేయడానికి ఎందుకు చర్యలు తీసుకోలేదు? కోర్టు ఈ క్వాడీపై చర్య తీసుకోవాలని చెప్పింది నేను గత రెండు, మూడు సంవత్సరాలుగా రిప్రజెంట్ చేస్తున్నాను వక్ఫ్ మంత్రిగారు అతనిపై చర్య తీసుకోకుండా కొనసాగించడంలో గల ఆంతర్యం ఏమిటి? ప్రభుత్వం ఎప్పటిలోగా కొత్త క్వాడీని నియమిస్తుందో స్పష్టంగా చెప్పాలి అధికార దుర్వినియోగం చేసి రు 50 లక్షలు మిస్ అప్రాప్రియేట్ చేసినందుకు, ఆ డబ్బు రాబట్టడానికి తీసుకున్న చర్యలు ఏమిటి? ప్రభుత్వం చెప్పలేదు ఇవన్నీ తేలడం కోసం ఉన్నత స్థాయి ఎంక్వయిరీ కమీషన్ ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను

శ్రీ డి నాగేందర్ – అధ్యక్షా, సురేష్‌రెడ్డిగారు మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడగడం జరిగింది రాఘవరెడ్డిగారు కూడా అడిగారు, మంత్రిగారి పర్సనల్ అల్మరాలో ఆ ఫైలు పెట్టారు

శ్రీమతి వై సీతాదేవి – వారికి ఎలా తెలుసు?

శ్రీ డి నాగేందర్ – మాకూ యిన్‌ఫర్‌మేషన్ యిస్తారమ్మా, ఐ కెన్ హ్యూవ్, ఇది హౌస్‌హోల్డ్ క్వశ్చన్ ఈ షెల్లు పెండింగ్ పెట్టడానికి కారణం ఏమిటి? దీనివల్ల ప్రభుత్వానికి, బ్యాంకరికి లోవర్ బర్డెన్ ఏమీ కాదు కలెక్టర్‌గారు కిన్నర్‌గా చెప్పారు The Government has sent a letter to the Collector, Hyderabad కలెక్టరుగారు గవర్నమెంట్‌కు రికమండ్ చేయడం జరిగింది హైదరాబాదు కలెక్టర్‌గారు ఎంత మందిని రికమండ్ చేసి పంపించారు? 1880 నుండి తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర ఏరియాస్‌లో ఈయొక్క క్యాజీ యాక్ట్ అమలులో వుంది, ఈ వ్యక్తి రు.30 లక్షల నుండి రు 40 లక్షల వరకు అవకతవకలు చెశాడంటె మంత్రిగారు సమాధానంలో "Yes, Sir. Certain complaints have been received against Mir Mohammed Ali Khan." మేము 40 లక్షల రూ లు మిస్‌అప్రాప్రియేట్ చేశాడని చెపితే, మంత్రిగారు 11 20 మరో 10 లక్షల రూ లు ఎక్కువే వేసి మిస్‌అప్రాప్రియేట్ చేశారని చెప్పడం ఉ జరిగింది ఆ వ్యక్తి అవకతవకలకు పాల్పడుతున్నాడు, మిస్‌అప్రాప్రియేట్ చేస్తున్నాడని చెప్పిన తరువాత కూడ అతన్నే ఎందుకు కంటిన్యూ చేయిస్తున్నారు? అలాంటి వారిని ప్రభుత్వం ఎందుకు ఎంకరేజ్ చేస్తున్నది? ఏ రూల్ ప్రకారం అతన్ని అపాయింట్ చేయడం జరిగింది గవర్నమెంట్, వక్ఫ్‌బోర్డు, కలెక్టరు ద్వారా గాని ఎలాంటి అపాయింట్‌మెంట్ లెటర్ అతనికి ఇవ్వలేదు అతను ఇల్లీగల్‌గా కంటిన్యూ అవుతున్నాడు సదరు క్యాజీ మీద వెంటనే చర్య తీసుకొని, అతన్ని తొలగించి, వేరే అతన్ని అపాయింట్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను కొత్త కాజీ అపాయింట్‌మెంట్ వల్ల గవర్నమెంట్‌కు ఎక్స్‌ట్రా ఫైనాన్షియల్ బర్డన్ ఉండదు

శ్రీ టి దేవేందర్ గౌడ్ – అధ్యక్షా, కన్సర్న్డ్ మినిస్టర్‌గారు లెరు ముఖ్యంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఒక ప్రపోజల్ పంపాడు ఆ ప్రపోజల్ ప్రకారంగా హాజీ అజీం సుభే అనే వ్యక్తిని కాజీగా అపాయింట్ చేయాలని After due enquiry and giving opportunity to every one అతని పేరు కూడ పంపాడు అది డిపార్టుమెంట్ కన్సిడరేషన్‌లో ఉంది లా డిపార్టుమెంట్ యొక్క ఒపీనియన్ గురించి వ్యాశాం అది రాగానే అపాయింట్‌మెంట్ చేయడం జరుగుతుంది రెండవది, నిధులు దుర్వినియోగం చేశాడని చెప్పారు అది మా నోటీసుకు కూడా వచ్చింది నేను అస్యూర్ చేస్తున్నాను ఒక నెల లోపల అతని మీద ఎంక్వయిరీ కంప్లీట్ చేయించి, We will take appropriate action against the concerned person

శ్రీ ఎస్ రాఘవరెడ్డి – నేను కొన్ని స్పెసిఫిక్ ప్రశ్నలు వేశాను హైదరాబాద్ కలెక్టరు నుండి ప్రతిపాదనలు వచ్చి ఎంత కాలం అయింది? ఏ తేదీన వచ్చింది? ఇంత వరకు ఎందుకు అపాయింట్ చేయలేదు అతని మీద కంప్లయింట్ వచ్చి ఎన్ని రోజులయింది, ఇంతవరకు ఎందుకు విచారణ చేయలేదు? ఇందులో మంత్రి భాగస్వామ్యం కూడ ఉంది ఇప్పటికైనా కొత్త కాజీని ఎన్ని రోజుల్లో అపాయింట్ చేస్తారో చెప్పండి, ఎందుకండే మిస్‌అప్రాప్రియేషన్ చేసిన విషయాన్ని అంత తేలికగా తీసుకొంటారేమిటి? ఒక ధర్మసంస్థకు చెందిన 40, 50 లక్షల రూ లు కాజేస్తే ఎవరికే పట్టకపోతే ఎట్లా? సర్కార్ ఎట్లా ఉందో నాకు అర్థం కావడం లేదు

Sri Asaduddin Owaisi:- Sir, I want to know from the Hon'ble Minister for Revenue who is answering this question This person is claiming to be Sadar Naile Quazi. But, no such pot of Sadar Naile Quazi exists Secondly, what is the problem in appointing quazi of Shariat Panah Baldah? Thirdly, you are accepting the allegations. Then, you remove him pending enquiry. What is there? You consult the Law Department An amount of Rs.50 lakhs is misappropriated. You kindly remove him.

Sri T.Devender Goud:- Sir, the first point raised is regarding removal of this gentleman. Allegations are made against this particular person. We will take action against him. We will remove him. Further, there is a recommendation We will act on the recommendation of the Collector, Hyderabad We will appoint appropriate person for the post

స్వల్పవ్యవధి ప్రశ్న

నెం 9037-మి- శ్రీ ఎం సురాజన్, శ్రీ శేతంసెట్టి వెంకటేశ్వరరావు - గౌరవ నీయులైన చేనేత, జౌళిశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా

(అ) చిత్తూరు జిల్లా, సత్యవేడు నియోజకవర్గంలో బాలాజీ స్పిన్నింగ్ మిల్లును ప్రారంభించాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వున్నదా?

(ఆ) సదరు ప్రాంతంలో గత 5 సంవత్సరాలుగా స్పిన్నింగ్ మిల్లు ఏదీ పనిచేయడం లేదన్న విషయం కూడా వాస్తవమేనా?

(ఇ) సదరు ప్రాంతంలో స్పిన్నింగ్ మిల్లు ప్రారంభించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొంటుందా?

చేనేత మరియు జౌళి శాఖ మంత్రి (శ్రీ ఎస్ కిష్టప్ప) - (అ) సత్యవేడు నియోజక వర్గంలో బాలాజీ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులు ప్రారంభించాలన్న ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద లేదు

(ఆ) అవునండీ సదరు ప్రాంతంలో, గత అయిదేళ్ల నుండి కో-ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు ఏదీ పనిచేయని మాట వాస్తవమే

(ఇ) ప్రభుత్వం వద్ద అటువంటి ప్రతిపాదన ఏదీ లేదు స్పిన్నింగు పరిశ్రమలో ప్రస్తుతం అధిక సామర్థ్యం వున్నట్లు నివేదికలందాయి చాలా ప్రయివేటు స్పిన్నింగు మిల్లులు మాంద్యం మూలంగా మూతపడ్డాయి

శ్రీ కె రామకృష్ణ (అనంతపూర్) – అధ్యక్షా, సత్యవేడు నియోజకవర్గ ప్రాంతంలో అయిదేళ్ల నుండి కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లు ఏదీ పనిచేయడం లేదని మంత్రిగారు చెప్పారు ఉన్న మిల్లులనే మూసేస్తున్నారు ఇంకా కొత్తగా తెరిచేవి ఉండవు కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులో పనిచేసే కార్మికులకు కూడా వి ఆర్ ఎస్ ప్రకటించారు మేరు ప్రకటించినట్లుగా, గుంతకల్లు, రాజమండ్రి కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులో పని చేసే కార్మికులు ఎవరయితే వి ఆర్ ఎస్ పెట్టుకున్నారో, వారికి ఎప్పటిలోగా డబ్బుని ఇస్తారు? దాని కోసం ప్రభుత్వం ఎంత మొత్తం కేటాయించింది చెప్పవలసిందిగా కోరుతున్నాను

శ్రీ ఎన్ కిష్టప్ప – అధ్యక్షా, కృష్ణన్ బాలాజీ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్‌కు సంబంధించినది వారు మిగతా మిల్లుల గురించి అడుగుతున్నారు అయినప్పటికీ, స్పిన్నింగ్ మిల్లులో పనిచేసే కార్మికులు ఎవరయితే వి ఆర్ ఎస్ కోరారో, వారికి ఎంత మొత్తం అవసరం అవుతుంది, వారి వివరాలు తెలపవలసిందిగా కోరడం జరిగింది అక్కడి నుండి వివరాలు, కార్మికులకు సంబంధించిన అప్లికేషన్స్ వచ్చిన తరువాత, వాటిని బేకప్ చేసి, పే-ఆడిట్ జరిగిన వెంటనే డబ్బులు చెల్లించడం జరుగుతుంది

శ్రీ ఎం సురాజన్ (సత్యవేడు) – అధ్యక్షా, గత పది సంవత్సరాలుగా సత్యవేడులోని బాలాజీ స్పిన్నింగ్ మిల్లు పనిచెస్తున్నదిదాని కోసం ప్రభుత్వం దగ్గర దగ్గర ఒక కోటి రూపాయలు ఖర్చు చేసి, ప్రత్యేకంగా మెషీన్స్ తీసుకొని వచ్చింది తెచ్చిన రెండు సంవత్సరాలుగా అవి బాగా పనిచేశాయి ఆ తరువాత అవి పాడైపోయాయి అప్పటి నుండి మేము ప్రభుత్వానికి తెలియజేస్తున్నప్పటికీ ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు దాని వల్ల కొన్ని మెషీన్స్, గోడౌన్స్ చాలా దీనస్థితిలో ఉన్నాయి కాబట్టి దయచేసి ఈ విషయమ్మై ఏదైనా ఒక కమిటీని ఏర్పాటు చేసి, తిరిగి మిల్లు స్టార్ట్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను

శ్రీ ఎన్ కిష్టప్ప – అధ్యక్షా, దీనిలో కేంద్రప్రభుత్వ ఈక్విటీ షేర్ క్రింద 52 50 లక్షల రూ లు కేంద్రప్రభుత్వం మంజూరు చేసింది మిగతా లోన్ కోసం ఐసిఐసిఐ, ఐడిబిఐ వంటి ఆర్థిక సంస్థలను ఆర్థించడం జరిగింది ఇప్పటికే భారతదేశంలో అధికంగా స్పిన్నింగ్ మిల్లులు ఉన్నాయనే ఉద్దేశ్యంతో ఫైనాన్స్ చేయడానికి ఆర్థిక సంస్థలు మన ప్రతిపాదనలను తిరస్కరించాయి అందువల్ల ఆ కార్యక్రమం చేపట్టబడి లేదని గౌరవ సభ్యులు దృష్టికి తీసుకొని వస్తున్నాను

11 30 ఉ | శ్రీ కె రామకృష్ణ – అధ్యక్షా, మంత్రిగారి సమాధానం వినపడలేదు

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – మంత్రిగారు జవాబు చెప్పారు- మెంబర్ శాటిస్ఫై అయినారు రామకృష్ణగారూ, కూర్చోండి

శ్రీ కె రామకృష్ణ – క్వశ్చన్‌కు ఆన్సర్ రావడం మాకు ఆన్సర్ మినహడలేదు-

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – మంత్రిగారు ఆన్సర్ యిచ్చారు- రికార్డ్స్‌లోకి పోయింది

శ్రీ కె రామకృష్ణ – అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు వినాలి- ఇది మోస్ట్ యింపార్టెంట్ ముఖ్యమంత్రిగారి దృష్టికి వాళాసార్లు తెచ్చాము ముఖ్యమంత్రి గారు పర్సనల్ యింటరెస్టుతో సమావేశం కూడా ఏర్పాటు చేశారు కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ గురించి కొన్నేళ్ళుగా వారికి చెబుతున్నాము వియర్‌యస్ యిస్తామని కొన్నేళ్ళుగా చెప్పడం జరుగుతోంది బ్లేమ్ బౌండ్ పోగ్రామ్‌గా తీసుకొని ప్రభుత్వం ఎంత డబ్బు కేటాయించింది? ఎప్పటిలోగా యిస్తారు?

శ్రీ ఎన్ చంద్రబాబునాయుడు – అధ్యక్షా, స్పష్టంగా ఆదేశాలు యిచ్చాము- ఏవయితే రాజమండ్రి గుంటకల్, ఆదిలాబాదు, అన్ని స్పిన్నింగ్ మిల్స్ వివయితే వున్నాయో వాటికి స్పష్టమైన ఆదేశాలు యిచ్చాము అవని వేస్తున్నాము వీలైనంత త్వరలో వియర్‌యస్ యివ్వడానికి అన్ని చర్యలు తీసుకున్నాము- డేట్స్ కూడా యిన్‌ఫార్మ్ చేస్తాము- చాలా స్పష్టమైన ఆదేశాలు యిచ్చాము ఏమాత్రం సందేహం లేదు-

నెం- 9043–ఎఫ్– సర్వశ్రీ సిహెచ్ రాజిరెడ్డి, కె రంగారెడ్డి, డి-రాజగోపాల్, కుంజా బొజ్జి, యస్ రామమోహన్ రావు, యస్ నర్సింహారెడ్డి:– గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(అ) వరంగల్ జిల్లా, జనగాం నియోజకవర్గంలో ఎన్ని రక్షిత మంచినీటి పథకాలను చేపట్టారు ఎన్ని పథకాలు ప్రారంభమయ్యాయి- అందులో ఎన్ని పథకాలు పూర్తి అయ్యాయి?

(ఆ) మెయిన్ పంపింగు లైను, ట్యాపులు వేయకుండా ఎన్ని ట్యాంకులు పూర్తి అయ్యాయి పనులనుపూర్తిచేసి ఈ వేసవి కాలంలోగా మంచినీటిని సరఫరాచేస్తారా?

(ఇ) రాగల 6 నెలల్లో ట్యాంకులను నిర్మించి అన్ని గ్రామాలకు రక్షిత మంచినీటిని అందించడానికి తీసుకున్న చర్యలు ఏమిటి?

(ఈ) మండలంలో కావలసిన నిధుల కొరత వల్లను, గ్రామాలలో కి-లా-ట్యాపులు, కరెంటు మోటార్లు, మరియు ఇతర సామగ్రి లేవనువల్ల పోర్లు పాడయిపోయిన విషయం వాస్తవమేనా? అయితే, గ్రామాలకు రక్షిత మంచినీటి సరఫరా చేయడానికి వనరుల పనులకోసం, ప్రత్యేక నిధులను సమకూర్చడమవుతుందా?

పంచాయతీరాజ్ శాఖమంత్రి (డా॰ కోడెల శివప్రసాద రావు) – (అ) వరంగల్ జిల్లా, జనగామ నియోజకవర్గంలో, 187 రక్షిత నీటి సరఫరా పథకాలు మంజూరు అయ్యాయి॰ వాటిని అమలు పరచడానికి 102 పథకాలను చేపట్టడమయింది, అందులో 45 పథకాలు పూర్తి అయ్యాయి॰

(ఆ) 29 ఓవర్ హెడ్ ట్యాంక్ రిజర్వాయరు పూర్తి అయ్యాయి ప్లంబింగ్ వేసిన మీదట, 24 ఓవర్ హెడ్ సర్వీసు రిజర్వాయర్ల ద్వారా ఈ వేసవికాలంలోనే నీటిని సరఫరా చేయడమవుతుంది॰

(ఇ) నివాస యోగ్యమయిన అన్ని ప్రాంతాలకు రక్షిత నీటిని సరఫరా చేయడ మవుతుంది అవసరమయినచోట్ల ఓవర్‌హెడ్ సర్వీసు రిజర్వాయర్ల నిర్మాణాలను చేపట్టడ మవుతుంది

(ఈ) 48 గంటలలోగా చేతిపంపులను మరమ్మతు చేయాలని, మరియు 30 రోజుల లోగా, మంచినీటి సరఫరా పథకాలను పునరుద్ధరించాలని ఆదేశాలు జారీచేయడమయింది ఒక్కొక్క చేతిపంపు నిర్వహణకోసం ఏటా ఆరువందల రూపాయల రేటు వంతున నిధులను విడుదలచేయడమవుతున్నది

శ్రీ సిహెచ్ రాజిరెడ్డి.– అధ్యక్షా, గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా వరంగల్ జిల్లా మొత్తానికి సంబంధించి అడిగాను వారు జనగాం నియోజక వర్గానికి సంబంధించి జవాబు యిచ్చారు జిల్లాకు సంబంధించిన మొత్తం డిటెయిల్స్ యివ్వవలసిందిగా కోరుతున్నాను వారు సమాధానంలో 187 రక్షిత మంచి నీటి పథకాలు మంజూరయ్యాయి వాటిని అమలు పర్చడానికి 102 పథకాలు చేపట్టడమయింది అందులో 45 పథకాలు పూర్తయ్యాయి' అని చెప్పారు కాని అన్ని వర్క్స్ మొదలయ్యాయి సమాచారం తేడాగా వచ్చినట్లుంది డిటెయిల్స్ పంపితే బాగుంటుంది మొత్తం 187 పథకాలు మొదలయ్యాయి 29 ఓవర్ హెడ్ రిజర్వాయర్లు పూర్తయ్యాయని వారన్నారు 35 నుండి 40 ట్యాంక్స్ వరకు పూర్తయ్యాయి అవి 8 మాసాల్లో అవి పూర్తయ్యాయి ఇప్పుడు అవి పగిలిపోయే ప్రమాదం వుందంటున్నారు ప్రజలకు నీరు అందడంలేదు రు 10 లక్షల నుండి రు 15 లక్షల వరకు ఖర్చు చేసి ట్యాంక్స్ కట్టారు, రు, 1 లక్ష 50 వేలు ఖర్చు చేస్తే ప్రజలకు నీరందించే అవకాశం వుంది చాలావరకు వర్కింగ్ కండీషన్ లేక ఆగిపోయాయి 35 ట్యాంక్స్ ప్రారంభోత్సవానికి సిద్ధంగా వున్నాయి, అందువల్ల వర్కింగ్ కండీషన్ కొరకు డబ్బు యివ్వవలసిందిగా కోరుతున్నాను అదీ డ్రై ఫిరియా మా దగ్గర బోర్స్ విషయంలో సీజనల్ కండీషన్స్ వున్నాయి కొన్ని బోర్‌వెల్స్ డ్రై అయినాయి ఈరోజు జిల్లాలో డబ్బు లేక చాలా యిబ్బందిగా వుంది బోర్‌వెల్స్ ప్లంసింగ్ చేయడానికి అవకాశం లేని పరిస్థితి వుంది॰ అందుకొరకు ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను మా నియోజకవర్గంలో కడవేటి దగ్గర జాతర జరిగింది బోర్‌వెల్స్ ప్లంసింగ్ చేయడానికి విల్లగవ్వ లేదని జవాబు చెప్పారు॰ ఇక్కడ ఇబ్బంది వుంది సీజనల్ బోర్స్ డ్రై అయినాయి

ఒక్క గ్రామపంచాయితీలో, ఒక్క మండలంలో కూడా జీ ఐ షెడ్స్ లేవు 600 యిస్తామన్నారు జనరల్ బడ్జెట్‌లో యివ్వండన్నాము మండల్ ప్రజాపరిషత్తులో, జిల్లా ప్రజా పరిషత్తులో జనరల్ ఫండ్ నుండి యివ్వండని రిక్వెస్ట్ చేస్తున్నాము షెడ్స్ లేక బోర్‌వెల్స్ ఎండిపోయిన పరిస్థితి వుంది మా జిల్లాకు బాగా యిచ్చినందుకు గౌరవ ముఖ్య మంత్రిగారికి ధన్యవాదాలు ఇప్పుడు కట్టిన ట్యాంక్స్ పగిలిపోయే పరిస్థితి వుంది పూర్తిగా జిల్లాకు సంబంధించి మీరు కొంత డబ్బు యిస్తే గానీ నీరువచ్చే పరిస్థితి లేదు- యిబ్బందులు వున్నాయి ప్రజలు యిబ్బందిపడే పరిస్థితి వున్నందున నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను జనగామ నియోజకవర్గానికి సంబంధించి వన్ వీక్ లోనే మీరు పెట్టగలిగితే జనాలను తృప్తిపరచగలుగుతాము ట్యాంక్స్ పగిలి పోతాయి ఈ మంత్‌లో డబ్బు రిలీజ్ చేయాలి క్రొత్త బోర్‌వెల్స్ వేయడానికి ఆర్‌డబ్ల్యుయస్ నిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను మోటర్స్ కొనడానికి కూడా అవకాశం యివ్వవలసిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను ఈ నిధులు కూడా మంజూరు చేస్తే ట్యాంక్స్ పూర్తి చేసి నీరు యివ్వగలుగుతారు

శ్రీ యస్ యతిరాజారావు (వెన్నూర్) – అధ్యక్షా, రాష్ట్రం మొత్తం మీద యిచ్చిన స్కీమ్స్‌లో నాలుగవ వంతు మా వరంగల్ జిల్లాలో తీసుకోవడం జరిగింది అందు కొరకు చాలా డబ్బు అవసరం 1998–99 యాక్షన్ ప్లాన్ తయారు చేశారు- ఆ డబ్బు సరిపోక అన్ని స్కీములు కంప్లీట్ కాలేదు 1999–2000 ప్లాన్‌లో డబ్బు అదనంగా యిచ్చి తీసుకున్న స్కీమ్సును పూర్తి చేస్తారా? ముఖ్యమంత్రిగారు యిక్కడే వున్నారు వారు వినాలి వరంగల్ జిల్లాలో వోవర్ హెడ్ ట్యాంక్స్ ఎక్కువగానే తీసుకున్నారు శాసనసభ్యులం అందరం తమ దగ్గరకు వచ్చాము మేము కోరేది ఏమిటంటే, కొత్తగా ఎడిక్షనేస్ట్రిబ్ 11 40 సాంక్షన్ ఇవ్వకుండా ఉన్నవాటిని పూర్తి చేయించే ప్రయత్నం చేయాలని మనవి ఉ చేస్తున్నాను

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు – యతిరాజారావుగారు మిగిలిన వారు చెప్పారు రాజిరెడ్డిగారు మాట్లాడుతూ బాగా చెశామని అన్నారు, ఒక్క జిల్లాలోనే అన్ని వ్యాగ్రాములు కావాలంటే, శాంక్షన్ అయిన దానికంటే ఎక్కువగా చేస్తే గవర్నమెంట్‌కు లిమిటేషన్స్ ఉంటాయి ఆర్‌డబ్ల్యుయస్ క్రింద వరంగల్‌లో ఎన్ని కావాలంటే అన్ని ఇచ్చాము మిమ్ములను చూచిన తరువాత రాష్ట్రమంతా కావాలనే పరిస్థితి వచ్చింది మొత్తం డబ్బులు పే చేయకుంటే ఇబ్బందులు వస్తాయి ఏ విధంగా పే చేయాలో ప్రయత్నం చేస్తున్నాము శాంక్షన్ చేసిన దానికంటే ఎక్కువ తీసుకొంటే అనేక ఇబ్బందులు రావడానికి అవకాశం ఉంది దీనిపై కొంత క్రమశిక్షణ పాటించాలని కోరుతున్నాను

శ్రీ సిహెచ్ రాజిరెడ్డి – తృప్తిపడే విధంగా సమాధానం రాకపోతే ఎట్లా సార్

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – సిఎం గారు సమాధానం చెప్పారు కదా ప్రతిదానికి లేస్తే ఎట్లా? ప్రతి ఒక్కరూ హౌస్‌ను స్తాల్ చేయాలని చూస్తే ఎట్లా? వరంగల్ గురించి అడిగారు దేశం అంతా గురించి చెప్పాలంటే ఎట్లా? కొత్త సంప్రదాయం పెడదామా?

శ్రీ పి.వి.వి. రాజిరెడ్డి – క్లారిఫికేషన్ అడగవచ్చా సార్? నేను అడగలేదు ఒకసారి ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – ఎందుకు అడగలేదు అడిగారు రాజిరెడ్డిగారూ స్పీడ్ కోపరేట్- దివాకర్ రెడ్డిగారూ మాట్లాడండి

శ్రీ కె.సి.దివాకర్‌రెడ్డి:– తమరు హౌస్‌ను ఆర్డరులో పెడితే సభదృష్టికి తేవాలని అనుకొంటున్నాము- హౌస్ ఆర్డరులో పెట్టకుండా మమ్ములను మాట్లాడమంటే ఎట్లా అధ్యక్షా- మీకు ప్రతిపక్షంపై సానుభూతి లేకుండా ఒక గవర్నమెంట్ వైపే చూస్తే ఎట్లా అధ్యక్షా-

శ్రీ పి.వి.వి.రాజిరెడ్డి – తమద్వారా గౌరవ మంత్రిగారికి రిక్వెస్ట్ చేస్తున్నాను మాకు పీజనల్ బోర్డు డ్రై అయివాయి అవి వేసే పరిస్థితి లేదు 185 శాంక్షన్ అయితే 45 పూర్తి అయివాయవి చెప్పారు- అక్కడ డబ్బు రిటీష్ చేయకపోతే నీళ్లు దొరకని పరిస్థితి- పెట్టిన ఖర్చుకు సార్థకత ఉండాలి 10 కోట్లు ఖర్చుపెట్టి 10 లక్షలు ఇవ్వకపోతే నష్టపోయే పరిస్థితి ఉంది వెంటనే సీజనల్ బోర్లు, 35 ట్యాంకులు బాగు చేయడానికి మంజూరు చేసి ఆదుకోవాలనీ మంత్రిగారు సమాధానం చెప్పాలనీ కోరుతున్నాను

డా.కోడెల శివప్రసాద రావు:– గౌరవసభ్యులు రాజిరెడ్డిగారు చెప్పినట్లు రక్షిత మంచినీటి పథకాలు మంజూరు అత్యంత ప్రాధాన్యమయిన విషయం దానికిగాను గత ఏ సంవత్సరంలో కూడా ఖర్చు పెట్టని విధంగా రు 310 కోట్లు ఈ పథకాలకు ఖర్చుపెట్టాము- ఇందులో వరంగల్ జిల్లాలో ఎక్కువగా చేశారు అక్కడ ప్రయర్ పర్మిషన్ లేకుండా తీసుకొన్నవి కూడా వున్నాయి అది విచారించవలసిన విషయం ఈ జనగాం వియోజకవర్గంలోను, వరంగల్ జిల్లాలోను తీసుకొన్న కార్యక్రమాలు పూర్తి చేయడానికి వీలయినంత త్వరలో నిధులు కేటాయించి పెప్పిల్చేస్తాం, డిస్ట్రిబ్యూటర్లు ఇచ్చి పూర్తి చేస్తామని మనవిచేస్తున్నాను- వేసవికాలంలో కొన్ని హ్యాండ్‌పంపులు డ్రై అయే పరిస్థితి వుంది వేసవికాలంలో మంచినీరు ఇవ్వడానికి సమ్మర్ యాక్షన్ ప్లాన్ క్రింద రు 1980 కోట్లు శాంక్షన్ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను

క్వశ్చన్ అవర్

శ్రీ కె.ఎస్. దివాకరరెడ్డి (తాడిపత్రి) – అధ్యక్షా, ఇది పంచాయతీ రాజ్ శాఖ మంత్రికి సంబంధించిన విషయం ఇద్దరు ఎంపిడివోల గురించి ప్రభుత్వ దృష్టికి, సభ దృష్టికి తేవలసిన అవసరం ఏర్పడింది ఎందుకు చెబుతున్నానంటే ప్రజాస్వామ్య మనుగడకు ముప్పు వాటిల్లే విధంగా ఇలాంటి ఆఫీసర్స్ ఉండడం వలన పార్టీ రహితంగా ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రభుత్వం వెంటనే యాక్షన్ తీసుకోవలసిన అవశ్యకత వచ్చిందని తమద్వారా మనవిచేస్తున్నాము- కె.ఆర్.రమణయ్య, ఎంపిడివో, 1997 జూలై నుండి కోవ్వూరులో పని చేస్తున్నారు- ఆయన వరస శాడిస్ట్- ఎక్కడ పనిచేస్తున్నా అక్కడి మండల అధ్యక్షులకు గౌరవం ఇవ్వడంగానీ, ఎంఎల్‌ఏలకు అనధికారులకు గౌరవం ఇచ్చేవారు కాదు నిషాలో

వుండి పేకాట ఆడుకొంటూ తన ఇల్లునే ఆఫీసుగా చేసుకొంటూ అక్కడ వున్న పరిపాలన అస్తవ్యస్తం చేస్తున్న పరిస్థితి కొవ్వూరులో పనిచేస్తున్న అక్కడి మండల అధ్యక్షుడు రంగారావును చాలా బాధిస్తున్నాడు దురదృష్టవశాత్తు ఆయన కాంగ్రెస్‌వాడు కావడమే ఆయన చేసుకొన్న పాపం ఎంత దూరం వెళ్ళాడంటే నీవు మండల అధ్యక్షుడిగా వుంటే ఇక్కడ నా పరపతి ఆగిపోదు మరొక అధ్యక్షుని పెట్టుకొని పరిపాలన చేస్తానని మరొక సమావేశం ఏర్పాటు చేసిన విధానం ఉంది ఎంపిటిసి లను వేధించడమే కాకుండా ఆయనకు లేని అలవాటు లేదు లంచగొండి ఒక్కటి కాదు అక్కడ వున్న జడ్‌పిపి ఛైర్‌పర్సన్ అండదండలు చూసుకొని సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్ వారు గానీ అందరినీ వేధించే వ్యక్తిగా తయారయినాడు ఇంతకుముందు నరసాపురంలో శ్రీమతి నిర్మల అనే కాంగ్రెస్ మండల ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్‌ను ఎన్నోవిధాలుగా వేధిస్తే, సరైన గౌరవం ఇవ్వకపోతే అక్కడ డిసిసి అధ్యక్షురాలు కూడా ఆమెకు సహకరించి యాక్టివేషన్ చేశారు సిఎల్‌పి తరపున మేము కూడా వెళ్ళి పార్టిసిపేషన్ చేశాము ఆ తరువాత ఆయనను యలమంచిలికి ట్రాన్స్‌ఫర్ చేశారు అక్కడ శ్రీమతి సుజాత, సిపిఎం మండల అధ్యక్షురాలిని వేధించడం 11 50 మొదలుపెట్టాడు ఆయన వ్యాటోకాల్ ఈనాటి వరకు ఆచరించిన పరిస్థితి లేదు ఉ అవే కాదు ఈ సభలో వున్న డి రాజ్‌గోపాల్ గారికి కూడా చెప్పకుండా, వ్యాటోకాల్ చూడకుండా అక్కడ వున్న పారశాలకు ప్రారంభోత్సవం చేయడం జరిగింది ఆగస్టు 15 తారీఖున

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – ప్లీజ్

శ్రీ జె సి దివాకర్‌రెడ్డి – మీరు వినకుండా ప్లీజ్, ప్లీజ్ అంటే ఎట్లా? మీరు భలేవారే బాగా నేర్చుకున్నారు అది ముంచేది కాదు You have to give some time for us నేను మనవి చేసేదేమంటే, ఆగస్టు 15వ తారీఖున మండలాధ్యక్షులు ఫ్లాగ్ హోయిస్టింగ్ చేయవలసి వుంటే వారి సమక్షంలో ఈయన దౌర్జన్యంగా ఫ్లాగ్ హోయిస్టింగ్ చెస్తారు, ఇదేమిటంటే నాకు మొదటినుంచి ఇదే అలవాటు నేను తప్ప ఇంకెవరూ చేయకూడదంటారు ఈ రకంగా అక్రమాలూ, అన్యాయాలూ చేస్తున్నారు ఈయనపై పార్టీలకు అతీతంగా వ్యవహరించాలని మనవి చేస్తున్నాను శాసన సభ్యులతో ఒక కమిటీ వేయండి, ఆయన ఏమి చేస్తున్నాడో చూడండి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసిన బాధ్యత మీపైన ఎక్కువగా వుంది

అదే విధంగా మెట్‌పల్లిలో ఎం పి డి ఒ జగదీశ్వర్ అనే ఆయన మరింత గొప్పవాడు ఈయన ఎంత గొప్పవాడంటే అక్కడ వున్న ముగ్గురు ఎం పి టి సి లు కోటగిరి దశరథ, హనుమంతు, ఎస్ బి శేఖర్ అనే ఎం పి టి సి లను 3 రోజులు సస్పెండ్ చేసారు ఎందుకు చేసారంటే, రు 2 00 లక్షల మేరకు గతంలో పనిచేసిన వాటికి మళ్ళీ శాంక్షన్ చేసి ఈయన స్వాహా చేస్తూ వుంటే, మీరు చేస్తున్న పని మంచిదీ కాదని చెబితే ఈ ముగ్గురినీ సస్పెండ్ చేయడం జరిగింది ఈయనకు ఇన్ని అధికారాలు ఎక్కడినుంచి వచ్చాయి, ఎవరివల్ల వచ్చాయి, ఎవరి అండదండలను చూసుకుని చేస్తున్నాడు అనేది మాకు తెలియని సరిస్థితి వుంది దయచేసి వీరిద్దరిపైనా యాక్షన్ తీసుకోవాలి జగదీశ్వర్

గారిని, రమణయ్య గారిని కూడా సస్పెండ్ చేయాలి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది

డా కోడెలశివప్రసాదరావు – గౌరవసభ్యులు దివాకరరెడ్డిగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను, విచారణ జరిపించి వారికి రిపోర్ట్ కూడా పంపిస్తాను

(ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – ఏమి విచారణ జరిపిస్తారు, ఎన్ని రోజులలో విచారణ జరిపిస్తారు? వారి మీద చాలా రిపోర్టులు వచ్చాయి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – వన్ వీక్‌లో రిప్లయి వస్తుంది

శ్రీ జె సి దివాకరరెడ్డి – ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం ఇది మొదటిసారి కాదు, ఇంతకుముందు దఫ దఫాలుగా కంప్లయింట్లు వచ్చాయి

డా కోడెలశివప్రసాదరావు – వారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను విచారణ ప్రారంభం చేసి ఏ విషయం వారికి తెలియజేస్తామని చెప్పాను

శ్రీ జె సి దివాకరరెడ్డి – పోలీటికల్ నిబంధనలను అతిక్రమించాడు ఇది మొదటి సారి కాదు, ఇంతకు ముందు చాలాసార్లు జరిగింది ప్రభుత్వ దృష్టికి కూడా వచ్చింది This is not the first time The Government have received so many complaints

శ్రీ డి రాజగోపాల్ – సర్, ఇది న్యాయం కాదు అది నా కాన్‌స్టిట్యూయెన్సీలో జరిగింది

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – మీరు ప్రివిలెజ్ నోటీసు ఇచ్చారు కదా?

శ్రీ పాటూరు రామయ్య – ఏ చర్యా లేకుండా ఫీమిటీ సర్ ఇది?

శ్రీ జె సి దివాకరరెడ్డి – పోలీటికల్ నిబంధనలను పాటించకుండా వున్నపుడు మీరు ఈవిధంగా చెప్పడం న్యాయమా? నాకు మైకు ఇవ్వండి

(అంతరాయం)

సర్, ఇది బాగోలేదు మొదటిసారి మంత్రిగారి దృష్టికి వచ్చినపుడు ఏమీ చర్య తీసుకున్నారు? ఎన్నో కంప్లయింట్లు వచ్చాయి

శ్రీమతి కొమ్మారెడ్డి జ్యోతిదేవి – సార్, కాంగ్రెస్‌కు సంబంధించిన వారిని సస్పెండ్ చేయడం జరిగింది

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – మినిష్టర్‌గారు వన్ వీక్‌లో చెబుతానని అన్నారు కదా?

Sri Vanka Satyanarayana (Penugonda):- Sir, I am on a Point of Order

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – జీరో అవర్‌లో పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటండీ?

శ్రీ వంకా సత్యనారాయణ – స్పీకర్ సర్ జీరో అవర్‌లో అబ్జిక్ట్‌గా ఇస్యూ వచ్చినప్పుడు మంత్రులు మేము నోట్ చేసుకుంటున్నాం, తరువాత చర్య తీసుకుంటామని చెప్పడం న్యాయమే కాని ఇది అది కాదు, ఒకసారి, రెండు సార్లు మూడు సార్లు కాదు, ఆ ఆఫీసర్ మీద దఫదఫాలుగా వెస్ట్ గోదావరిలో వున్నపుడు ఆరోపణలు వచ్చాయి ఆయన ఎక్కడుంటే అక్కడే వస్తున్నాయి ఆ రికార్డు వుంది ఎం ఎల్ ఎ ల లెటర్స్ వున్నాయి అటువంటప్పుడు మేము ఆలోచిస్తామని అంటే అర్థమేమిటండి? The records are with you. Many times he has been accused I request the Minister to give an assurance to this House Otherwise, what is the meaning of this Zero Hour? జీరో అవర్‌లో వ్రాసుకున్నాము, అన్సర్ ఇస్తాము అంటే సరిపోదు కదా? కొత్తవి అయితే టైమ్ తీసుకోండి This is an old one, so that the Government have to come forward to give a definite reply

Sri P Ashoka Gajapathi Raju - Sir, the Hon'ble Member has raised a point of Order

(Interruptions)

డా కొడెలశివప్రసాదరావు – అధ్యక్షా, శాసన సభా కార్యక్రమాలలో ఒక అంశాన్ని ఏ రూపంలో తీసుకువస్తే, దానికి తగిన సమాధానం చెప్పడానికి కొన్ని నియమాలున్నాయి· జీరో అవర్‌లో వారు తీసుకొచ్చారు, ఆ అంశాన్ని నేను నోట్ చేసుకున్నానని చెప్పాను ఆ నియమాలు చెప్పడానికి లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారికి వారు అవకాశం ఇవ్వడంలేదు నేను మనవి చేస్తున్నాను, వారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది ఏమి చర్య తీసుకున్నామో వారం రోజుల లోపల వారికి తెలియజేస్తాము

(ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

(శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి వెళ్లి కూర్చున్నారు)

12 00 మ | శ్రీ వి అబ్బయ్య – అధ్యక్షా, నేను చెప్పబోయే అంశం ఇరిగేషన్ శాఖ మంత్రి గార్కి సంబంధించింది

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – ఒక వారము రోజుల్లో మంత్రిగారు సమాధానం చెపుతానని అన్నారు కదా మీరు కూర్చోండి జనార్ధన్‌రెడ్డి గారు మీరేనా ఆమెకు చెప్పండి

(అంతరాయం)

శ్రీ జె సి దివాకరరెడ్డి – అధ్యక్షా, ముగ్గురు ఎం పి టి సి లను వంద రోజులకు గాను సస్పెండ్ చేశారు అది న్యాయం కాదు మంత్రిగారు స్పందించి వెంటనే సస్పెన్షన్‌ని లిఫ్ట్ చేస్తున్నామని చెపితే బాగుంటుంది కదా

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – మంత్రిగారు నోట్ చేసుకొన్నారు వారం రోజుల్లో తీసుకొన్న చర్యల గురించి మీకు చెపుతారు

(అంతరాయం)

శ్రీ జె సి దివాకరరెడ్డి – అమో (శ్రీమతి జ్యోతిదేవి) అవేదనను మీరు అర్థము చేసుకోండి వారి డిల్మాలో ఎం పి టి సి లను సస్పెండ్ చేశారు సస్పెన్షన్‌ని లిఫ్ట్ చేయాలని ఆమో విజ్ఞప్తి చెస్తున్నారు,

(అంతరాయం)

శ్రీ పి అశోకగజపతిరాజు – అధ్యక్షా, ఇది శాసనసభ ఈ సభలో రాజ్యాంగం ఉంటుంది రూల్స్ ఉంటాయి పద్ధతులు ఉంటాయి ఇప్పుడు ఏమౌతోందో అర్థం కాని పరిస్థితి ఉంది, ఒకపార్టీ నుండి నిన్న ఒకరు వచ్చి వెళ్లిలో కూర్చొన్నారు నేడు మరొకరు కూర్చొన్నారు అసలు పార్టీనేనా? అసలు పొయింటాఫ్ ఆర్డర్ ఏమిటి? స్పీకర్ గారి రూలింగ్‌ని ఖాతరు చేయరు ఇదేమి పద్ధతి

(అంతరాయం)

ఈనాటికాలాడే వారిని మీరు ఎంకరేజ్ చేయరాదు Sir, you name her I am willing to get rid of her.

(అంతరాయం)

(శ్రీమతి కొమ్మరెడ్డి జ్యోతిదేవి తమ స్థానములోకి వెళ్ళి కూర్చొన్నారు)

శ్రీ పి అబ్బయ్య (ఎల్లందు) – అధ్యక్షా, తూరాల ప్రాజెక్టు కాకతీయుల కాలం నాటిది రెండు కొండల మధ్య.

(అంతరాయం)

శ్రీ పి జనార్థన్‌రెడ్డి – సస్పెన్షన్ ఎత్తివేసే విషయమ్మో చెప్పమనండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – ఒక వారం రోజుల్లో రిప్లయి ఇస్తామని మంత్రిగారు చెప్పారు కదా

(అంతరాయం)

ఒక్క జీరో అవర్ మెన్షన్ విషయమ్మో ముగ్గురు సభ్యులు మాట్లాడితే ఎట్లా?

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి – అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇస్తే మీరు 304 అనో, జీరో అవర్‌లో అనో ఏదో ఒక రూపంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను పెట్టమని చెప్తుంటారు. జీరో అవర్‌లో రెయిజ్ చేస్తే సమాధానం తరువాత చెప్తామని అంటారు వాటి ప్రధాన మైన సమస్యలమ్మో ఏ రూపములో రావాలో అర్థం కావడం లేదు కష్టజీవ్యాస్వామ్యంగా ప్రజాస్వామ్యంగా ఎన్నిక కాబడిన ముగ్గురు ఎం పి టి సి లను సస్పెండ్ చేశారు ఇది న్యాయమా? I appeal to the Hon'ble Minister for Panchayat Raj through you Sir to consider the matter దీని విషయంలో ఒకటి రెండు రోజుల్లో విచారణ జరిపించి యాక్షన్ తీసుకొనే విధంగా మీరు వారిని ఆదేశించండి వారం రోజులంటే శాసనసభ సమావేశాలు ముగుస్తాయి మీరు యింక్వయిరీ చేయండి సస్పెన్షన్ లిఫ్ట్ చేస్తే బాగుంటుంది ప్రజాస్వామ్యాన్ని గౌరవించినట్లు కాకుండన్ విజ్ఞప్తి చేస్తున్నాను మంత్రిగారు ఈ విషయమ్మో స్పందించాలి సస్పెండ్ చేయడమే కాకుండా వారిమ్మీన క్రిమినల్ కేసులు పెట్టే విధం బాగాలేదు వారంతా ప్రజాస్వామ్యబద్ధంగా ఎలక్ట్ అయిన వారు ప్రజాస్వామ్యం గురించి అశోక్‌గజపతిరాజు గారు ఎప్పుడూ పోరాడుతుంటారు Please see that the suspension is lifted and criminal cases are withdrawn These are the two appeals we are making. Let the Hon ble Minister, after going through-- రెండు మూడు రోజుల్లో సభకి తెలుపండి They can irform the House I leave it to them, whether they respond or not. That is the only point, Sir

డా కోడెలశివప్రసాదరావు – అధ్యక్షా, గాదె వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ వారం రోజుల్లో అసెంబ్లీ అయిపోతుందని అన్నారు అంటే అసెంబ్లీ లేనప్పుడు ఒక రకంగా ప్రవర్తించడం, అసెంబ్లీ ఉన్నప్పుడొకరకంగా ప్రవర్తించడం మాకు చేతకాదు న్యాయం ఉంటే తప్పకుండా చేస్తాము వారు చెప్పిన విషయాన్ని నేను నోట్ చేసుకొన్నాను తప్పకుండా ఏమి చేయబోతున్నామో వారికి చెపుతాను

(అంతరాయం)

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి – అధ్యక్షా, మంత్రిగారు ఇప్పుడే చెపితే పరిపోతుంది కదా.

(అంతరాయం)

శ్రీ వి అబ్బయ్య – అధ్యక్షా, ఇల్లందు నియోజకవర్గంలో తురాల ప్రాజెక్టు కాకతీయుల కాలం నాటి సహజ సిద్ధంగా రెండు కొండల మధ్య మట్టితో కట్ట నిర్మించి వ్యవసాయం చేసుకోవడం జరిగింది కాలక్రమేణా మట్టి కట్ట వర్షాలకు కొట్టుకుపోవడం జరిగింది ప్రస్తుతం వ్యవసాయం చేసుకొనే పరిస్థితులు అక్కడ లేవు దీనికి ఫారెస్ట్ క్లియరెన్స్ ఇవ్వాలని ప్రభుత్వం ఇప్పుడు పేపర్ పెడుతోంది గతంలో తుమ్మల నాగేశ్వరరావు గారు ఫారెస్ట్ వారికి వేరే స్థలం ఇవ్వడానికి ఆదేశాలు ఇచ్చారు బేకులపల్లి, జూలూరు, ఏజుకూరు మండలాల్లో ఇవ్వమని చెప్పడం జరిగింది ఫారెస్ట్ క్లియరెన్స్ ఇంకా రాలేదు వినోభానగర్ గ్రామం దగ్గర ఈ కట్ట నిర్మించడం వల్ల గౌరారం లక్ష్మీనరసింహపురం, బాలాజీపేట, తోట్ల తండ మండలాల్లోని 10 గ్రామాలకు ఉపయోగ కరంగా ఉంటుంది అలాగే మహబూబాబాద్ నియోజకవర్గంలోని 10 గ్రామాలకు ఉపయోగకరంగా ఉంటుంది కంబాలపల్లి, అబ్బాయిపాలెం, కొరివి లాంటి మండలాలకు నీటి సౌకర్యం కలుగుతుందని తెలియజేస్తున్నాను అక్కడ కాంగ్రెస్‌పార్టీ వాళ్ళు, సి పి ఐ, సి పి ఎం, ఇతర రైతు 12 10 సంఘాలు అందరూ, రైతు సంఘాలుగా ఏర్పడి ఉద్యమం చేస్తున్నారు గతంలో మం- కూడా 40, 50 సంవత్సరాల క్రితం గౌరీప్రసాద్‌గారు ఈ కట్టను నిర్మించాలని కోరారు. రాజేశ్వర రావుగారు కూడా ఈ విషయమై పోరాటం జరిపారు కనుక ఈ వ్యవసాయాన్ని ప్రాజెక్టును నిర్మించడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను

డా కోడెలశివప్రసాద రావు – అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను ప్రాజెక్టు ప్రోగ్రెసులో వుంది అది త్వరలో పూర్తి అయ్యేటట్లు చేస్తామని మనవి చేస్తున్నాను

శ్రీ జక్కా వెంకయ్య.– అధ్యక్షా, నిన్న మనం శాసనసభలో కులవివక్షత మీద సమగ్రమైన చర్చ జరుపుకొని, దానిమీద ప్రభుత్వం స్పందించడంతో, అన్ని రాజకీయ పార్టీలవారము, ఈ కులవివక్షతను పొగొట్టిందుగాను సుముఖతను చూపాము, అందుకుగాను అందరము ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని రూపొందించడం జరిగింది ఈ

ఈ విషయమ్మె రాష్ట్రంలోని నలుమూలలనుంచి పౌరాటం జరుపుతూ వచ్చిన వెలాదిమందికి ఈ విషయాన్ని యిక్కడ శాసనసభలో ఘనం చేసిన తర్మానం గురించి చెప్పిందుకుగాను అభినందిస్తున్నె వారికి అందించడానికి రామయ్యగారు గౌరవ సభ్యులు రామయ్యగారు అక్కడికి వెళుతున్నారు. ఈ లోపే ఆ కులవివక్షతకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరుపుతున్నవారి మీద విపరీతంగా, పాశవిక రీతిలో లారీ చార్జ్ చేయడమూ, అలాగే సిటీ స్ట్రెరింగ్ చేసి, వాళ్లకళ్లల్లోకి నీటిని చిమ్మడం వంటి చర్యలకు పాల్పడ్డారు వ్యవసాయ కూలీలు, కార్మికులు, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరుడుతున్న సి పి ఐ, ఇతర ప్రజానాయకులు ముష్ట్ మందిని వివక్షత లేకుండా పోలీసులు బాదారు ఇక్కడ కులవివక్షతను పారద్రోలాలవి ప్రభుత్వం ఏదైతే ప్రకటనలు చేస్తున్నదో అసమయంలోనే, అక్కడ ఈపోరాటం చేస్తున్న ప్రదర్శకులపై చేసిన దాడి, ప్రభుత్వానికి మాటలలో తప్ప, ఆచరణలో చిత్తశుద్ధిలేదన్న అనుమానాన్ని మాకు కలిగిస్తున్నది అధ్యక్షా, ఇది చాలా సీరియస్ విషయం మంత్రిగారు పోలీసులను ఆవిధంగా చేయకుండా కంట్రోలు చేయవలసిన బాధ్యత కలిగి వున్నారు. ఇక్కడ తీర్మానం చేసిన తరువాత అక్కడ లారీచార్జ్ ఎందుకు చేయడం జరిగిందని మంత్రి గారిని నేను ప్రశ్నిస్తున్నాను ఈ సంఘటనకు బాధ్యులైన అధికారులపై మంత్రిగారు వెంటనే చర్యతీసుకోవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను సామాన్యుడు, నిమ్నజాతుల, కులాల వారిని భయభ్రాంతులను చేసేందుకే, ఈ విధంగా అగ్రకులాలవారు చేసిన చర్యగా మేము అనుమానించవలసి వస్తున్నది కనుక ఈ విషయమ్మె తీవ్రంగా స్పందించి మంత్రిగారు తగు చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను

అక్కడ పోలీసులు లారీచార్జ్ చేయడమేకాకుండా అరెస్టు చేసిన వారిని కొట్టడం, వారిమీద కేసులు బనాయించడం సరైన చర్య కాదని, దీనికి బాధ్యులైన వారిపై ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను

శ్రీ ఎ మాధవ రెడ్డి – గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను, అదే విధంగా వాళ్లు కావాలంటే స్టేట్‌మెంట్ కూడా యివ్వడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాను నేను స్టేట్‌మెంట్ యివ్వడానికి సిద్ధంగా వున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – మీరు రేపు స్టేట్‌మెంట్ యిస్తారా?

శ్రీ ఎ మాధవరెడ్డి – నేను ఇందాకే చెప్పాను, స్టేట్‌మెంట్ యిస్తానని, రేపు తప్పకుండా స్టేట్‌మెంట్ యిస్తాను

శ్రీ పి రామస్వామి (మహారాజ్‌గంజ్) – అధ్యక్షా, నేను ఎలక్ట్రిసిటీకి సంబంధించిన విషయాన్ని తెలియజేస్తున్నాను ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వాకల్చర్ ద్వారా చాలా మంది రైతులు ఒకప్పుడు జీవనాన్ని గడిపారు ఈ ప్రభుత్వం ఆక్వాకల్చర్ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు సముద్ర తీరాన దాదాపు 974 కిలోమీ లలో ఈ పంటను వేయడం జరిగింది అయితే మా ఒంగోలు జిల్లాలో అద్దంకి మండలంలో కొంత

మంది దీనిని వేశారు అప్పుడు కరెంటు కూడా తీసుకున్నారు అది కమర్షియల్ క్యాప్ కనుక ఆవిధంగా పవర్ చార్జిచేయడం జరిగింది కమర్షియల్ టారిఫ్‌గా చార్జి చేశారు అయితే ఆ చెరువులు ఎండి పోవడంతో ఆ ప్రాంతం వారు ఆక్వాకల్చర్‌ను మానివేసి, తిరిగి వ్యవసాయాన్ని చేసుకోవడం జరుగుతోంది ఇప్పుడు వారు వ్యవసాయం చేసుకుంటున్నప్పటికీ ఎలక్ట్రిసిటీ అధికారులు మాత్రం రైతులకు అగ్రికల్చర్ టారిఫ్‌గా బిల్లులను వేయడంలేదు ఇంకా కమర్షియల్ క్యాప్ పై విధించేలా చార్జి చేస్తున్నారు వాస్తవాలు అక్కడి అధికారులకు తెలుసు ఎన్నోసార్లు రైతులు తమ పొలాలకు అగ్రికల్చర్ టారిఫ్‌గా మార్చమని రిప్రజెంటేషన్స్ పెట్టుకోవడం జరిగింది మంత్రిగారు, ఇతర రాజకీయనాయకులు అందరూ ఈ విషయమై ఎ పి ఎస్ ఇ బి వారికి రిప్రజెంటేషన్స్ యిచ్చినప్పటికీ వారు పట్టించుకోవడంలేదు ఈ విషయమై స్పందించి రొయ్యల చెరువులు వున్నప్పుడు వేసే విధంగా కరెంటు చార్జీలను రైతులపై వేయకుండా, ఇప్పుడు వారు వ్యవసాయం చేసుకుంటున్నారు కనుక అగ్రికల్చర్ టారిఫ్‌గా మార్చవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ కె రామచంద్ర రాజు – రామస్వామి గారు చెప్పినది నోట్ చేసుకున్నాను తప్పకుండా తగు విధమైన చర్యలు తీసుకుంటానని తెలియజేస్తున్నాను

శ్రీమతి మహ్మద్ అమానుల్లాఖాన్ – ఈ సమస్య రెవెన్యూ మంత్రి గారి సంబంధించినది. ఒక సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ హైదరాబాద్‌లో ఒక బిల్డింగ్‌లో 50 సంవత్సరాల నుంచి ఉంది. ఆ బిల్డింగ్ చాలా పాతది. ఆ బిల్డింగ్ ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి ఉంది. ఆ బిల్డింగ్‌లో ఆఫీస్ ఉండటం వల్ల ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఆ ఆఫీస్‌ను వేరే చోటికి మార్చాలని ప్రజలు కోరుతున్నారు. ఆ ఆఫీస్‌ను మార్చడానికి ప్రభుత్వం కూడా ప్రయత్నాలు చేస్తోంది. ఆ ఆఫీస్‌ను మార్చడానికి ఒక బిల్డింగ్‌ను కూడా ఎంపిక చేశారు. ఆ బిల్డింగ్ ఎక్కడ ఉందంటే, ఆ బిల్డింగ్ ఉన్నది ఎంతో రద్దీగా ఉండే ప్రాంతంలో ఉంది. ఆ ప్రాంతంలో ఆ బిల్డింగ్ ఉండటం వల్ల ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఆ ప్రాంతంలో ఆ బిల్డింగ్ ఉండటం వల్ల ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. ఆ బిల్డింగ్‌ను ఖాళీ చేయించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది

۳ سال سے سے آرڈر نکال رہے ہیں۔ اس آفس کو یہاں سے دوسری جگہ منتقل کرنیکی کوشش کر رہے ہیں۔ اس آرڈر کو منسوخ کرنا چاہیئے۔ اس آفس کو دوسری جگہ منتقل نہ کرنے کیلئے لوگ کئی درخواستیں حکومت کو دے رہے ہیں۔ منسٹر صاحب اس تعلق سے بخوبی واقف ہیں۔ وہاں پر رجسٹریشن کے پورے معاملات کو کمپیوٹرائز کیا جارہا ہے۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ اس آفس کو دوسری جگہ منتقل نہ کیا جائے ورنہ عوام لوگ احتجاج کرینگے۔

شری ٹی۔ دیویندر گوڑ۔ ۔ اماں اللہ خان صاحب نے جو بات کہی ہے۔ یہ پہلے پروپوزل تھا کہ رجسٹریشن آفس کو وہاں سے دوسری جگہ منتقل کیا جائے۔ میں آئی جی سے بات کرنے کے بعد اس پر ضرور غور کروں گا۔

(Sri Basheeruddin Babu Khan in the Chair)

12 20 మ Sri Asaduddin Owaisi - Chairman Sir, the matter pertains to the Minister for Higher Education This is in regard to the regularisation of the services of part-time lecturers working in the aided colleges They have completed six hundred days/five years of service Last year, on the basis of the Supreme Court's judgement a G O , was issued i e , G O Ms No 328, Education Department dated 15-10-97 for regularisation of the services of part-time lecturers According to the said G O , the cut off date was 25-11-93 and only those part-time lecturers were regularised who have joined before the year 1989 But there is no consideration for such part-time lecturers who have joined after the year 1990 For all the temporary employees, N M Rs , part-time employees, the High Court has given a judgment and a similar direction was issued by the Supreme Court in SLP No 27275-2727 of 1998 dated 06-02-98 Here the Supreme Court directed the Government that all the employees who have completed five years of continuous service should be considered for regularisation in accordance with the terms of G O Ms.No 212, dated 22-4-94 Not only this, the A P A T., has given a direction that the part-time lecturers who are working in Government Colleges and completed

six hundred days/five years of service by 31-03-98 should be regularised. Sir, these part-time lecturers are working for a meagre remuneration of Rs.20/- per period and they will be engaged for 6-8 months in an academic year In addition to that they will be working under the constant fear of termination even after putting up five years of service. Most of them have crossed the upper age limit. I request the Government to kindly regularise their services in the light of the Supreme Court judgement and also the judgement which has been pronounced by the A P.A T. There will not be any financial burden on the part of the Government since all these colleges are Grant-in-Aid ones

Chairman:- Any thing from the Government?

Sri Asaduddin Owaisi - Sir, all of them are chit-chatting with one another Not even a single Minister is taking note of it They have not even listened to what I have stated

Chairman:- Do you want to repeat it again?

శ్రీమతి పి అరుణ – అధ్యక్షా, పార్ట్‌టైము లెక్చరర్ల గురించి చెప్పడం జరిగింది ఈ సమాచారాన్ని వాయ్యర్ ఎడ్యుకేషన్ మంత్రిగారికి అందచేస్తాను

Sri Asaduddin Owaisi:- This is a routine reply stating that we have noted down and take action. What is this?

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి (పాతపట్నం) – అధ్యక్షా, 1997-98 సంవత్సరంలో 17 ఐటీఐలను అధునీకరించేందుకు 3 కోట్ల రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది ఈ 3 కోట్ల రూపాయలు 17 ఐటీఐలకు సమతూకంగా పంచాలని ప్రపంచ బ్యాంకు ఆదేశించింది ఉపాధి కల్పనా శిక్షణా శాఖ డైరెక్టర్, 11 ఐటీఐ సంస్థల ప్రిన్సిపాల్సు బ్రిజరీ అధికారులు కుమ్మక్కై కోటీ 35 లక్షల రూపాయల ధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగింది దాని మీద కేసు కూడా నమోదు అయినది ఎ సి బి రిపోర్టు కూడా ఇచ్చింది ప్రభుత్వం వారిని ఇంతవరకు పదవుల నుంచి తప్పించకపోగా వారి మీద యాక్ష న్ కూడా తీసుకోలేదు

రంగారెడ్డి, కరీంనగర్ ఖమ్మం జిల్లాలలో 17 ఐటిఐలలో నిధులలో కోటి 35 లక్షల రూపాయలు గోల్‌మాల్ జరిగింది దీని మీద ఎసిబి రిపోర్టు కూడా వుంది కాని ప్రభుత్వం మాత్రం చొరవ చూపించి ముందుకు రావడం లేదు చాలా అన్యాయంగా ఈ శాఖ డైరెక్టర్, 17 కాలేజీల ప్రిన్సిపాల్సు కుమ్మక్కై మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక బోగస్ సంస్థను నెలకొల్పి అధిక శాతం అక్కడే కొనుగోలుచేసి గోల్‌మాల్ చేస్తావున్నారు ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు ఊరుకొన్నది ఎసిబి రిపోర్టు పరిశీలించకుండా వారి మీద యాక్షన్ తీసుకోకుండా ఈ విధంగా నిధులు దుర్వినియోగం అవుతావుంటే ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి పాత్ర ఏమిటో ఇంతవరకు కూడా మాకు అర్థం కావడంలేదు దీని మీద ఎప్పటి లోపల యాక్షన్ తీసుకొంటుందో మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను,

12 30 మ Chairman:- Any thing from the Government?

Sri P Ashok Gajapathi Raju - Sir, ...

శ్రీ బద్దం బాల్‌రెడ్డి - అధ్యక్షా, వారన్న పద్ధతి బాగుందా?

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి - అశోక్‌గజపతిరాజుగారు మెంబర్స్‌కు రెస్పెక్ట్ ఇవ్వాలి ఇంత రెక్‌లెస్‌గా అంటారా? ఇంత నిర్లక్ష్యమా? సమాధానం చెప్పే అవసరం లేదా?

Chairman - That has not gone on records

Sri P Janardhan Reddy:- Point of Order, Sir. లక్ష్మీపార్వతి గారికి జీరో అవర్‌లో అవకాశం ఇచ్చారు అమె అడిగిన దానికి జవాబు ఇచ్చే మంత్రి లేరు ఎవరినయినా చెప్పమన్నారు దానిపై ఫైనాన్స్ మినిస్టర్‌గారు సిట్ డౌన్ అని అనడం ఏం పద్ధతి? తప్పు కాదా? ఛైర్‌కు డైరెక్షన్ ఇస్తారా? మంత్రిగారిది దొరపాటు కాదా? వారి పద్ధతి వల్ల చాలా ప్రాబ్లమ్స్ వస్తున్నాయి హౌస్ నడవకుండా చెయ్యాలని మొదటి నుంచి చూస్తున్నారు ఛైర్‌ను రిక్వెస్ట్ చెయ్యాలి కాని డిక్టేట్ చేస్తున్నారు మీరు చెప్పాలి

Chairman - The Minister for Finance was not on his feet while she was speaking You cannot demand like that

(Interruptions)

When some Member is speaking there will be comments from all sides of the House But that will not go on record

Sri Mohd. Amanullah Khan:- That is not the issue here. He is giving direction to the Chair while sitting in his seat. He has to respect the Chair. What is this?

Chairman:- Any thing from the Government or the Lakshmi Parvathi's zero hour mention?

Sri P Ashok Gajapathi Raju.- It is very unfortunate. The responsible Members should behave according to the rulings of the chair Certain courtecies have to be extended to one another and imagining issues and putting words in other peoples mouth is not correct It is quite uncommon in parliamentary practice. When you expect another Member to respond you must sit down Now, this is being Misinterpreted.

(Interruptions from Sri P Rama Swamy)

This is what the case Unfortunately, the chair is being burdened with this behaviour

శ్రీ పి. రామస్వామి:- కిందట మంత్రి గారు కూర్చుని ఆయనకు ఎలా డైరక్షన్ ఇవ్వగలరు. చైర్‌ని గౌరవించాలి. టి.వి.లో అందరూ చూస్తారు. మంత్రి గారు కూర్చుని ఎలా ఆర్డర్ ఇవ్వగలరు.

Sri P Ashok Gajapathi Raju - They have gone to the extent of imagining that I am giving directions to the chair This is most unfortunate and deserves to be condemned I have never given directions to the Chair

శ్రీ పి. రామస్వామి:- నేను ఇంతకు ముందు ఎప్పుడూ ఇలాంటి ప్రవర్తన చూడలేదు. మంత్రి గారు కూర్చుని చైర్‌కు ఎలా ఆర్డర్ ఇవ్వగలరు. ఇది చాలా దారుణం. ఇలా ఎలా మాట్లాడగలరు.

Sri P.Ashok Gajapathi Raju - Through you, I wish to submit that I have not given directions to the Chair I am not an irresponsible legislator as some of them who behave like that. The Hon'ble Member (addressing Sri N Lakshmi Parvathi) even now is not extending elementary courtesy If she decides to extend courtesy then I will give reply

శ్రీ పి. రామస్వామి:- మిస్టర్ చైర్మన్ గారు, మంత్రి గారు మీకు డైరక్షన్ ఇస్తున్నారు. ఇలా ఎప్పుడూ జరగలేదు. ఇలా జరిగితే సభ నడవదు. కూర్చుని ఆర్డర్ ఇవ్వడం మంత్రి గారి తప్పు.

Chairman:- I have already stated that these comments have not gone on record. However, you have to maintain decorum When a Member is speaking there will be comments from all sides of the House but this will not go on record. There is no point in raising those issues.

Sri P Ashok Gajapathi Raju:- Sir, I am responsible legislator I am not Mr.P.Janardhan Reddy or Mr.P.Rama Swamy or any other who indulge in filibustering.

శ్రీ పి. రామస్వామి:- మంత్రి గారు తప్పుడు డైరక్షన్ ఇచ్చారు. ఇది చాలా తప్పు. మంత్రి గారు క్షమాపణ చెప్పాలి.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- మీరు ఎవరిని ఉద్దేశించి మాట్లాడుతున్నారు?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి. ఆయనకు రామారావుగారు మంత్రిపదవి ఇవ్వలేదు మేమే బ్రతిమాలి ఇప్పించాను వాకే రెస్పెక్ట్ లేదు కనీసం శాసనసభ్యురాలిగా అయినా గౌరవం ఇచ్చే బాధ్యత ఉండాలి.

तेरी जी . रामास्वामी — वह बैठकर आपको क्या डाइरेक्शन दे सकते हैं, क्या यह बात अच्छी है. क्या ऐसा कहना ऐथिक्स रूल्स में है. क्या मिस्टर स्पीकर साहब को नहीं मालूम. इन को चाहिये कि माफी माँगें.

(అంతరాయం)

12-40 మ | శ్రీ డి వాగేందర్ – ఆపాలజీ చెప్పమనండి సార్.

శ్రీ పి అశోక గజపతి రాజు – అధ్యక్షా, నేను ఎవరినీ అగౌరవపరచడం లేదు నేను వారిని అగౌరవపరిస్తే వాకు గౌరవం వస్తుందని నేను అనుకోవడం లేదు

శ్రీ పి. రామస్వామి:– అధ్యక్షా, వారు మమ్మల్ని అగౌరవపరచారని చెప్పడంలేదు ఆయన కూర్చునే ఛైర్‌కు డైరెక్షన్ ఇవ్వవచ్చా? అది మా ప్రశ్న మా భాద అర్థం చేసుకోండి. ఆయన కూర్చునేటుండి ఛైర్‌కు డైరెక్షన్ ఇచ్చే అధికారం ఉందా?

శ్రీ పి అశోక గజపతి రాజు – అధ్యక్షా నాకు అర్థమైనంతమటుకు ఛైర్‌ను శాసించే అధికారం ఏ సభ్యునికీ లేదు ఉండరాదుకూడా ఛైర్‌ను గౌరవించడం మనందరి ధర్మం ఒకరినీ ఒకరు గౌరవించడం కూడా మన అందరి ధర్మం అధ్యక్షా, ఏదో నాప్పైన అందరూ వ్యక్తిగతంగా మాట్లాడితే నేను తప్పు చేస్తానని, అలాగ రుజువు చేయడానికి ప్రయత్నిస్తే ఆది జరిగే విషయం కానేకాదు మనం ఒకరిని ఒకరు గౌరవించడం వేర్చుకుంటే మనకందరికీ ఇబ్బంది ఉండదు గౌరవ సభ్యులు మాట్లాడుతున్నప్పుడో, పిలబడినప్పుడో నేను వారిపై రన్నింగ్ కామెంటరీ చెయ్యను నేను అస్తమానం నా సీట్‌నుండి లేవను అపలు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తితే నేను కూడా రూల్స్ పాయింట్ అవుట్ చేస్తాను. ఆది కూడా కొందరికి ఇష్టం లేదు అది నా అదృష్టంగా నేను భావిస్తాను గౌరవసభ్యులు టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన ఐ టి ఐ ల గురించి కొన్ని అంశాలు లేవనెత్తారు. నేను నోట్ చేసుకున్నాను. గౌ మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను మంత్రిగారు తమరు ఇచ్చిన రూలింగ్ శిరసావహించి పాటిస్తారు తమరు ఇచ్చిన రూలింగ్‌ను వారుకూడా శిరసావహించి పాటించాలని ప్రార్థిస్తున్నాను

(అంతరాయం)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:– వారు సమాధానం కూడా నిలబడి చెప్పివుంటే సభ్యతగా ఉండేది. మీరు రూలింగ్ ఇవ్వండి సార్

ఛైర్మన్ – సమాధానం ఇచ్చారు కదా

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – కనీసం మధ్యాహ్నం రూలింగ్ ఇవ్వండి-
(అంతరాయం)

شری پی۔ راما سوامی:۔ اشوک گجپتی راجو صاحب نے بہت بڑی غلطی کی ہے چیر کی عزت نہیں کی ہے۔ آپ انکو بلیئے معافی چاہئے کیلئے۔

شری بدم بالا ریڈی:۔ راما سوامی صاحب کو مائیک دیجیئے تاکہ وہ کچھ کہہ سکیں۔

مسٹر چیرمن:۔ ٹھیک ہے آپ لوگ بیٹھ جائیے۔

(అంతరాయం)

శ్రీ టి పండరి (జుక్కల్) – అధ్యక్షా ఇది అగ్రికల్చరల్ మినిష్టర్ గారికి సంబంధించిన ఇష్యూ మా జుక్కల్ నియోజకవర్గంలో కాటన్ పంటకు బాగా నష్టం జరిగింది. ఈ సంవత్సరం 60 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగింది అయితే అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారు వాళ్ల అంచనాలో దాదాపు అరుకోటి రూపాయల పంట నష్టం జరిగినట్లు చెప్పడం జరిగినది అక్కడ రైతులు చాల తీవ్రమైన ఆందోళన చేస్తున్నారు. రాస్తారోకోలు ధర్నాలు చేస్తున్నారు గత సంవత్సరం కూడా ఇదేవిధంగా జరిగింది అప్పుడు కాటన్ కాంపెన్సేషన్ ఇవ్వడం జరిగింది- గత సంవత్సరం ఇచ్చిన కాటన్ కాంపెన్సేషన్ ఆదిలాబాదు, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో మాత్రమే పేమెంట్ చేయడం జరిగింది కాని మా నిజామాబాదు జిల్లా మిస్ అయింది మా నియోజకవర్గం మహారాష్ట్ర బార్డర్‌లో ఉంది ఆ రాష్ట్రంలో ప్రతి రైతుకు హెక్టారుకు రు 1200 చొప్పున చెల్లించడం జరిగింది కాబట్టి నేను గౌ ముఖ్యమంత్రిగారికి మనవిచేసేదేమంటే కనీసం ఈ సంవత్సరంలోనయినా మా జుక్కల్ నియోజకవర్గంలో కాటన్ కాంపెన్సేషన్ ఇవ్వాలని మనవి చేస్తున్నాను

శ్రీ టి దేవేందర్ గౌడ్ – అధ్యక్షా, గౌ శాసనసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను పరిశీలిస్తాం అన్నీ తెప్పించుకొని తప్పకుండా దానిపై చర్య తీసుకుంటాము-

శ్రీ ఒగ్గు లక్ష్మణరావు (నరసన్నపేట) – గౌరవ శాసనసభ చైర్మన్‌కి, గౌరవ శాసనసభ్యుల హక్కులకు గౌరవానికి సంబంధించిన విషయాన్ని మేము ప్రస్తావించదలచుకున్నాను ఈ నెల 16వ తేదీన నేను, నాతోపాటు గౌ సభ్యులు శ్రీ డి- బాబురావు గారు, శ్రీ టి భద్రయ్యగారు, శ్రీ కె అప్పంనాయుడు గారు శ్రీకాకుళం జిల్లాలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పంపిణీ చేసిన కళ్లద్దాలు నాసిరకమైనవని, దాని కొనుగోలులో అవకతవకలు జరిగాయని మేము వేసిన ప్రశ్నకు గౌ ఆరోగ్యశాఖ మంత్రిగారు సమాధానం చెబుతూ ఈ కొనుగోలు విషయంలో ఎంక్వయిరీ చేయించి రిపోర్టు వచ్చిన తరువాత తగు

చర్య తీసుకుంటానని చెప్పడం జరిగింది గౌ మంత్రిగారి సమాధానంపైన శాసనసభ్యులు బాబూరావు గారు, అప్పన్నాయుడు గారు, భద్రయ్య గారు అనుబంధ ప్రశ్నలు కూడా వేయడం జరిగింది- దానిపైన గౌ మంత్రి గారు స్పందించి ఈ శాసనసభ సమావేశాలు పూర్తయ్యేలోగా ఒకవారం రోజులలోపల ఎంక్వయిరీ చేయించి సంబంధిత అధికారి ఫ్రాడ్ అని నిరూపణ అయితే అతనిమీద యాక్షన్ తీసుకుంటామని చెప్పడం జరిగింది దానికను గుణంగా నిష్పక్షపాతంగా ఎంక్వయిరీ జరగడానికి వీలుగా రెండు రోజుల్లో డి ఎం హెచ్ ఒ ను ట్రాన్స్ఫర్ చేస్తామని వారు చెప్పిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను అయితే 17వ తేదీన శ్రీకాకుళం జిల్లా కలెక్టరుగారు ప్రెస్‌మీట్ ఏర్పాటు చేసి ఇక్కడ శాసనసభలో శాసన సభ్యులు చర్చించిన విషయంపైన ఆయన కామెంట్ చేశారు మనలను కించపరచే విధంగా, మన వాక్కులను, గౌరవానికి, స్థైతిక విలువలకు భంగం కలిగేవిధంగా ఈ గౌరవ శాసనసభను అవహేళన చేసే విధంగా ఆయన చేసిన వాఖ్యలు మీ ద్వారా ఈ గౌరవ సభ దృష్టికి తీసుకువస్తున్నాను ఆంధ్రజ్యోతి పేపర్లో 18 3 1999న 'అనవసర చర్చలతో అభివృద్ధికి అటంకం' అని, శాసన సభలో జరిగిన చర్చలపైన వ్యాఖ్యానిస్తూ జిల్లా అధికారులపైన అనవసర చర్చలు, వివాదాలతో అభివృద్ధి కుంటుపడుతుందని, అభివృద్ధికి సహకరించవలసిన వారే ఈ విధంగా ప్రవర్తించడం సరికాదు' అని, 'వివరాలు అసెంబ్లీకి చేరడం ఈ విషయంలో మంత్రులు జిల్లా అధికారులకు వ్యతిరేకంగా అసెంబ్లీ ప్రకటన చేయడం కష్టంగా ఉంది' అని వ్యాఖ్యానించడం జరిగింది అంతేకాకుండా 'ప్రభుత్వ పథకాలను అమలు చేసి అభివృద్ధి కోసం పాటుపడుతున్న అధికారులపైన నిందలు మోపడం, వాటి నిరూపణకు వ్యతిరేకంగా ప్రచారం చేయడం అభిలషణీయం కాదు' అని కూడా వ్యాఖ్యానించడం జరిగింది ఈ విషయంపైన పేపర్లలో వస్తున్న వార్తలు, అలాగే గ్రామస్థాయిలోని అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని ఈ విషయంపైన శాసనసభలో మీ అనుమతితో ఇక్కడ చర్చించాము ఏదైనా ఒక వ్యక్తిపైన ముందు అనుమతితో శాసనసభలో చర్చిస్తే అది ఎందుకు సమంజసం కాదో ఒకసారి ఆలోచించాలి ఈవిధంగా ఆయన కించపరచే వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని మీ ద్వారా ప్రశ్నిస్తున్నాను అలాగే గౌరవ మంత్రుల ప్రకటనపైన, శాసన సభ్యులపైన గానీ వ్యాఖ్యానించడం ఎంతవరకు సమంజసమో తమరు ఆలోచించాలి శాసనసభలో ఈ విషయం ప్రస్తావించరాదని మేము తమ ఆజ్ఞానుసారం ఇచ్చిన రూలింగ్ ప్రకారమే మేము ప్రస్తావించాము ఒకవేళ మా మాటలు అసందర్భంగా ఏమైనా ఉంటే, ఏమైనా అనుచితంగా మాట్లాడితే మీరు రికార్డుల నుండి తొలగిస్తారు కాని మీ అనుమతితో జరిగిన చర్చకు జిల్లా కలెక్టరు గారు స్పందించి అసెంబ్లీలో అనవసర చర్చలు జరిగాయని వ్యాఖ్యానిస్తే మేము ఏమి కావాలో ఒకసారి ఆలోచించండి

12-50 మ- అదేరోజు ఈనాడు దినపత్రికలో కళ్లద్దాలు నాణ్యమైనవని కలెక్టరుగారు స్టేట్‌మెంట్ యిచ్చారు- ఈ కళ్లద్దాల నాణ్యత గురించి యిక్కడ మంత్రిగారు ఎంక్వైరీ జరిపిస్తామని హౌస్‌లో కమిట్ అయితే, ఎంక్వైరీ జరగకముందే కలెక్టరుగారు మధ్యలో ఒక నిర్ణయానికి వచ్చి యిందులో యింటర్‌ఫియర్ అయి అవకతవకలు జరుగలేదని చెప్పడం, ఎంక్వయిరీ ఉండగానే ఆయన ఈ విధంగా స్పందించి

దీంట్లో ఫైనల్ రూలింగ్ యివ్వడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను ముఖ్యంగా ప్రజాప్రతినిధులు చేస్తున్న ఆరోపణలలో నిజం లేదని వారన్నారు ప్రజాప్రతినిధులం ఆన్ ఫ్లోర్ ఆఫ్ ది హౌస్‌లో అనేక విషయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తాం. వాటి గురించి చర్చించడానికి, సభ దృష్టికి తీసుకురావడానికిమాకు హక్కులున్నాయనే విషయం అందరికీ తెలుసు మాకున్నటువంటి హక్కులను ఉపయోగించుకొని, ప్రజాసమస్యలను యిక్కడ ప్రస్తావించడం జరుగుతుంటే, ప్రజాప్రతినిధులు చేస్తున్న ప్రకటనలు అవాస్తవమని చిత్రీకరించడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను ఎంక్వైయిరీ పెండంగులో ఉండగానే ఆయన ఫైనల్ కన్‌క్లూజన్ ఇ్చా చేయడం జరిగింది, ప్రజాప్రతినిధులు అవాస్తవాలు చెబుతారని, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పట్ల వారికి యింట్రస్టు లేదని, అభివృద్ధి నిరోధానికి ప్రజాప్రతినిధులే కారకులని మమ్మలను ఆపాదించడం జరిగింది ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను ఏదైనా ప్రభుత్వ ప్రోగ్రామును యింప్లిమెంట్ చేయాలంటే అధికారులది ఒక్కరిదే బాధ్యత కాదు, అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు కలసికట్టుగా పనిచేసినప్పుడు ఆ పథకం సద్వినియోగం అవుతుంది మా గురుతరమైన బాధ్యత నుంచి మేము ఎప్పుడూ కూడా తప్పుకోలేదు ఏదైనా ప్రభుత్వ పథకం యింప్లిమెంటేషన్‌లో తప్పు జరిగితే సంబంధిత అధికారికి ట్రాన్స్‌ఫర్ వస్తుంది, నిర్దిష్టంగా నిరూపణ చేస్తే ఆయన ఒక్కరే పనిష్‌మెంట్ పొందుతారు కాని ప్రజాప్రతినిధులు తప్పుచేస్తే ప్రభుత్వాలు హూర్తిగా బదనాం అవుతాయి, రాజకీయ జీవితానికి స్వస్తి చెప్పవలసి వుంటుంది అధికారులకు మాత్రమే బాధ్యత లేదు, అంతకంటె ఎక్కువగా ప్రజాప్రతినిధులకు గురుతరమైన బాధ్యత ఉందని మనవి చేస్తున్నాను మా హక్కులకు, గౌరవానికి భంగం కలిగించే విధంగా ప్రెస్ స్టేట్‌మెంట్ యిచ్చిన అధికారులపై వెంటనే తగు చర్యలు తీసుకొని మా గౌరవాన్ని కాపాడాలని కోరుతూ, నాకు ఈ అవకాశాన్నిచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

Sri P Ashok Gajapathi Raju - Sir, there are two things here. One relates to what was mentioned during Question Hour and the Minister's Statement as to what he would do. The second relates to Civil Servants' relationship with this Legislature On this, Parliamentary Practices are very clear How the Civil Servants have to behave is very clear I don't think there is any ambiguity Since the Hon'ble Member has raised the issue like this, we will look into it and follow the Parliamentary practice as far as this is concerned.

Sri Ch. Rajeswara Rao. One submission Sir, It is the property of the House. The subject is the property of the House.

Sri P Ashok Gajapathi Raju.- One word I would like to submit It is a Zero Hour mention On 15th November a bulletin was issued. It does not require any substantiation at all No Member can support any Zero Hour Mention This is the ruling.

(Interruptions)

They accused me of dis-regarding the Chair

శ్రీ బద్దం బాస్‌రెడ్డి - అధికారులకు యిష్టానుసారం మాట్లాడే హక్కు ఉందా? అసెంబ్లీనే సవాల్ చేస్తున్నారు

Sri Ch Rajeswara Rao.- One point of submission.

(Interruptions)

Point of order Sir

Chairman: What is your point of order

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు - మై పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఈజ్ గౌరవ శాసనసభలో శాసనసభ్యుల యొక్క విధులు, బాధ్యతలు, అదేరకంగా ప్రభుత్వ అధికారుల విధులు, బాధ్యతలకు సంబంధించి ప్రశ్న వచ్చినప్పుడు గౌరవ మంత్రిగారు చక్కగా స్పష్టంగా చెప్పారు ఎవరి బాధ్యతలు వారికి ఉంటాయి, అడ్మినిస్ట్రేషన్‌లో అధికారులు వాళ్ల హద్దులు దాటకూడదు, శాసనసభ్యులు కూడా వారి హద్దులను దాటకుండా పరస్పర అవగాహనతో దేశానికి సేవ చేయాలన్నారు, సంతోషం ఈ సందర్భంగా గౌరవసభ్యులు ప్రివిలేజ్ మోషన్ గురించి, అక్కడ ఏవిధంగా జరిగిందో వివరణ యిచ్చారు పత్రికలలో కూడా వచ్చింది మేము కూడా చూశాం జన్మభూమి కార్యక్రమంలో పంపిణీ చేసిన కళ్లద్దాలు నాసిరకాని వని, దానిపై అసెంబ్లీలో చర్చ జరుగుతున్న సందర్భంలో గౌరవసభ్యులు చర్చిస్తున్నప్పుడు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా యింటిదగ్గర ప్రెస్‌మీట్‌ను ఏర్పాటు చేసి, శాసన సభ్యులు చేస్తున్నవి పనికిరాని చర్చలని, ఎం ఎల్ ఎ లు, మంత్రులు అభివృద్ధి నిరోధకులని ఆయన మాట్లాడడం ఏమాత్రం మంచిదికాదు is an interference with the legitimate discharge of the duties of MLAs - absolutely 100 per cent case for privilege. It is a Breach of Privilege Don't consider it as a prestigious issue It is

the question of the right of the Member of the House The Collector has no business to meddle with the activity of a Member inside the House

Chairman - I will convey the matter to the Speaker and ask him to consider a Special Discussion on whatever has been mentioned now

శ్రీ సిహ్ాచ్ రాజేశ్వరరావు – వీల్ఛర్ విషయాలు, పనికి రాని విషయాల అభివృద్ధిని అటంకపరిచేవాళ్ళు అని మాట్ాడితే ఎగ్జిక్యూటివ్ మధ్య లెజిస్లేటర్ల మధ్య ఉండవలసిన మ్యూచివల్ రెస్పెక్ట్గాని, డిగ్నిటీగాని దెబ్బ తింటుంది I am sincerely requesting you to please allow the Hon'ble Members to speak on this subject

1 00 మ | It is a question of privilege

Chairman Anyway, the issue requires discussion The Privileges Committee will examine this issue I will draw the attention of the Hon'ble Speaker to this issue and see that a discussion on this issue will be taken place

Sri Ch Rajeswara Rao - We have every right to move a Motion before the Committee on Privileges

Chairman - The Committee on Privileges will look into the matter

(Interruptions)

The issue has already been raised

Sri P. Janardhan Reddy - Sir, Point of Order

Chairman What is your Point of Order?

Sri Ch. Rajeswara Rao - Sir, it is the property of the entire House. You have to necessarily give a direction to the Member or to anybody . .

Chairman:- The concerned Hon'ble Member is aware of the Committee on Privileges.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా, మమ్మల్ని చెప్పనివ్వండి

శ్రీ డి నాగేందర్ – మాకు చెప్పడానికి అవకాశం ఇవ్వండి, బోల్‌నేదేవ్ ఇది ప్రివిలేజ్ క్రిందికి వస్తుందో లేదో చెప్పండి సభ్యుల సమస్య ఇది, స్పీకర్‌గారు మారెమ్మ్యాకు రావాలి మంత్రులను కూడా కించపరిచారు

Sri Gade Venkat Peddy:- Don't you like to give us an opportunity

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – మమ్మలను చెప్పనివ్వండి

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I would like to make a submission to this august House. Sir, I wanted to be of some assistance to this august House. The Hon'ble Member has raised certain issues during Zero Hour There is two fold nature to this issue One is regarding

Sri D Nagender.- You please let us know, whether it comes under breach of privilege or not.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I have already stated about that One is regarding breach of privilege The issue is already in the cognizance of the Hon'ble Minister for Medical and Health and he will look into the matter. Secondly a civil servant has interefered with the functioning of this Legislature. Sir, I have clearly mentioned, that the parliamentary practices are very very clear in this regard, as to how the civil servants should behave with this institution and with the Members of Parliament Every thing is quite clear. Nothing is left over

Sri D. Nagender:- Sir, Speaker Sir.

Sri P. Ashok Gajapathi Raju:- But, the only thing is that the running commentary is not good and it is not mentioned in the parliamentary practices. I have already clearly stated that we will take necessary action against the concerned civil servant as per the parliamentary practices. I am not saying anything more than that and less than that. When Sri Ch Rajeshwara Rao raised the issue, he raised it a little differently. He said that this is a case of breach of privilege Prima facie, to me, it looks like that There cannot be two different opinions on that. When such a thing has happened, it is definitely in the cognizance of the Hon'ble Speaker and he will decide it ultimately. This is what I am trying to say to this august House.

శ్రీ గాది వెంకటరెడ్డి - అధ్యక్షా, తమకు ఒక్క మాట మనవిచేయవలసిన అవసరం ఉంది రాజ్యాంగంలోని ఆర్టికల్ 194 క్రింద మనకు కొన్ని పివిలేజస్ వాక్కులు ఉన్నాయి. మన శాసనసభలో ఏ విషయం మాట్లాడినప్పటికి కొన్ని వాక్కులు ఉన్నాయి ఇక్కడ మాట్లాడిన విషయాలపై సభ బయట కామెంట్ చేయడం చాలా దురదృష్టకరమైన విషయం అని చెప్పక తప్పదు ఇందులో రెండు ఇష్యూస్ ఉన్నాయి మొదటిది ఏమిటంటే కళ్ళకోళ్ళ కొనుగోళ్ళ వ్యవహారంలో అవినీతికి పాల్పడ్డారు, సర్టెన కొటేషన్స్ ఇవ్వలేదు, ఈ విషయంలో అధికారులు దుర్వినియోగానికి పాల్పడ్డారని అధికార పార్టీ సభ్యులే చెప్పారు ఇక్కడ చర్చ జరిగింది, and allegations have been made against the Collector on the Floor of the House. ఇంత జరిగిన తరువాత దీనిమీద కలక్టరుగారు, పబ్లిక్కుఉ రెస్పాన్సిబిలిటీగా వుండవలసిన కలక్టరుగారు బయట ఈ విధమైన కామెంట్స్ చేయడం చాలా ప్రమాదకరమైన విషయం.What the concerned Hon'ble Member has said here on this very Floor of the House is that they are on the record and you can straight away refer the issue to the Committee on Privileges and see that it is disposed of very quickly There are two aspects in it. One is calling for an explanation from the Collector and another is calling for an explanation for misusing the power and misappropriating the amount. These are the two issues which you cannot mingle them. Therefore, the Government has to initiate action on two things, and I request the Government to respond well

Chairman - As I have already stated that this issue will be referred to the Committee on Privileges.

Sri Gade Venkat Reddy:- The civil servant has no right to interefere with the rights of the Hon'ble Members. It is absolutely breach of privilege. An enquiry must be ordered on the misuse of power with regard to spectacles in Janmabhoomi programme. Action must be initiated on two counts, otherwise, justice cannot be done.

అందువల్ల నేను మనవిచేసేది ఈ రెండింటిలో చర్య తీసుకోకపోతే న్యాయం చెసిన వాళ్ళం కామని మీ దృష్టికి తెస్తున్నాను. అధికారులు శాసన సభ్యులను అగౌరవపరిచే విధానం మంచిది కాదు కలక్టర్ కావచ్చు, ఇంకే అధికారి అయినా కావచ్చు అసలు ప్రొటొకోల్ ఇగ్నోర్ చేసిన దానిమీద ఇంతవరకూ చర్య తీసుకోలేదు అలాంటి వారు ఒక్కరి మీద్నైనా చర్య తీసుకొని వుంటే ఇలాంటి అసంబద్ధమైన వ్యవహారాలు జరిగిఉండేవి కావు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రొటొకోల్ పాటించకపోవడం వల్ల ఇట్లా జరిగిందని మనవిచేస్తున్నాను

Chairman: with regard to second issue, the Hon'ble Minister for Revenue will take care.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the Hon'ble Member has given another dimension, to it.

శ్రీ బద్దం భాస్‌రెడ్డి – మమ్మల్ని చెప్పనివ్వండి

ఛైర్మన్ – ఆల్‌రెడీ..

శ్రీ బక్కా వెంకయ్య:– అధ్యక్షా, ఏ విషయమైనా చర్చించడానికి అసెంబ్లీకి అధికారం ఉంది. అసెంబ్లీలో జరిగిన చర్చను కించపరుస్తూ శ్రీకాకుళం జిల్లా కలక్టరు చేసిన వ్యాఖ్య అసెంబ్లీని అగౌరవపరచేదిగా వుందని నేను భావిస్తున్నాను అందువల్ల ఆయనను సభముందుకు పిలిపించి క్షమాపణ చెప్పించే ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను ఇది శాసనసభ్యుల గౌరవాన్ని భంగపరిచే విధంగా వుంది కాబట్టి ప్రివిలేజ్ కమిటీకి కూడా పంపించమని కోరుతున్నాము ఈ రెండు చర్యలు తీసుకోవలసిందిగా నేను ప్రతిపాదిస్తున్నాను.

1.10 మ. శ్రీ బద్దం భాస్‌రెడ్డి:– శాసనసభలో జరుగుతున్న విషయాలన్ని కూడా ప్రాముఖ్యత కలిగినటువంటివి శ్రీకాకుళం జిల్లాలో జన్మభూమి కార్యక్రమంలో నానిరకం అయిన అద్దాలు కొటేషన్ లేకుండా, ఇష్టానుసారంగా ఇచ్చారని, అవినీతికి పాల్పడ్డారని సభలో మాట్లాడారు. దానిపై శ్రీకాకుళం జిల్లా కలక్టరుగారు, 'వారు

అసెంబ్లీలో చీటికి మాటికి అనవసర విషయాలపై ప్రజాప్రతినిధులు మాట్లాడుతున్నారని మంత్రులు డిల్లా అభివృద్ధిపట్ల ఇష్టంలేకుండా ప్రభుత్వం యొక్క కార్యకలాపాలకు అడ్డు పడుతున్నారని అన్నారు అసెంబ్లీలో మాకు మాట్లాడే హక్కు వున్నది- కలక్టరుగారు, బ్యూరోక్రసి అయిన ఐ ఎ ఎస్ ఆఫసరు, క్రిందిస్థాయి ఉద్యోగస్తుడు అయినప్పటికి; మేము కూడా ప్రజాప్రతినిదులం కూడా సివిల్ ఉద్యోగులే— కాదు అనడానికి వీలు లేదు ప్రజలయొక్క సమస్యలు అవకతవకల విషయంలో, అవినీతి విషయంలో, ఏ చిన్న విషయం అయినా కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం, ప్రజల దృష్టికి తీసుకురావడం మన హక్కు కలెక్టరుగారు మాట్లాడడం తప్పు అంటే, అసెంబ్లీనే కించపరచినటే- మంత్రులు డిల్లా అభివృద్ధి విషయంలో పట్టించుకోవడంలేదనడం అది కూడా తప్పు మూడవది, శాసనసభ్యులు అడ్డు పడుతున్నారనేదానికి నిందారోపణ చేస్తున్నారు శాసనసభ్యులపై, మంత్రులపై అసెంబ్లీపై యీరకంగా ఇష్టం వచ్చినట్లు మాట్లాడే యీ ఐ ఎ ఎస్- అధికారికి ఎవరు ఇచ్చారు అధికారం? ఈ ప్రభుత్వ ప్రకటన ఇంట్లో చేశారు వారి ఇళ్లు జాగిరా? ఉద్యోగం శాశ్వతమా? ఈ రకంగా ప్రజాప్రతినిధులను ఏమనుకుంటున్నారంటే, మాకు 30 సంవత్సరాలవరకు ఉద్యోగం వుంటుంది, మీరు 5 సంవత్సరాలకు వస్తారు – పోతారని చులకనగా మాస్తున్నారు ప్రభుత్వాలు కూడా చీటికి మాటికి మారతాయి ఏ ప్రభుత్వం ఏమి చేస్తుందని అనుకుంటున్నారు ప్రభుత్వాల పట్ల చులకనగా వుంది ఈ చర్య అవమానకరచేవిధంగా వుంది తప్పకుండా దీనిని ప్రివిలెజ్ కింద తీసుకుని, ప్రివిలెజ్ కమిటీకి పంపించాలని కోరుతున్నాను

Sri P Ashok Gajapathi Raju:- Sir, there are few things to mention here The parliamentary practices, as I said, are very very clear This August House has already identified the issues and they are seized. Sri Gade Venkat Reddy has alleged that this Government is not initiating any action. It is totally incorrect As I have already assured to this House, we are going to take action as per the Parliamentary practices. I have made it clear. Even in the parliamentary practices it is mentioned very clearly. I don't expect any misunderstanding amongst us It is our responsibility to protect this institution of Legislature. It is also the responsibility of everybody to protect the democratic structure of our constitution and we will not found wanting. With regard to this issue, I cannot, directly, say that it is a privilege issue. There is a procedure to decide as to whether it is a breach of privileges or not. As a responsible parliamentarian, I cannot say that now That is why, I have made a request to the Chair to bring the issue to the notice of the Hon'ble

Speaker. I am sure, the Hon'ble Speaker knows it very well as to how to tackle this issue and he will do it accordingly. Since the Chair has stated that this issue would be brought to the notice of the Hon'ble Speaker, I request that let there be an end to it and let us go to the regular business

Sri Gade Venkat Reddy:- Has this matter been referred to the Committee on Privileges Sir?

Chairman:- Yes, it is referred to the Committee on Privileges.

శ్రీమతి వై.సీతాదేవి – ఈ విషయం గౌరవ రెవిన్యూ మంత్రిగారికి సంబంధించినది సరిగ్గా డిమ్‌కు వెళ్లి పోయారు

ఛైర్మన్.– అదర్వీస్ విష్ మేక్ ఎ నోట్.

శ్రీమతి వై.సీతాదేవి – అధ్యక్షా, నేను 1985–89 వరకు శాసనసభ్యురాలుగా వున్నాను అట్లాగే 1994 నుంచి ఈనాటివరకు కూడా వున్నాను 1987లో నేను ఒక ఇన్యామును రేక్ చెయడం జరిగింది 400 ఎకరాలు బంజరు భూమి మేడారం వెంకటాపురం హామ్‌లెట్, నందిగామ మండలంలో వుంది దానిని నిరుపేదలకు పంచాలని కోరడం జరిగింది ఆ ప్రయత్నంలో శ్రీనివాస ఎగ్రికల్చరు కోపరేటివ్ సొసైటీ, ఫార్మింగ్ సొసైటీ వుంటే దాని మీద హైకోర్టులో కేసు వుంటే, వెకేట్ చేయించుకుని బోగస్ సొసైటీని లిక్విడేడ్ చేయాలని, ఆరోజు లిక్విడేట్ చేయడం జరిగింది ఆరోజు నుంచి యీ రోజు వరకూ అక్కడ 400 ఎకరాల భూమిని సర్వే చేసి నిరుపేదలకు పంచాలంటే, ఈరోజు వరకూ ఏక్షన్ తీసుకొలేదు సర్వే చేయడానికే మూడు సంవత్సరాలుగా అనేక కష్టాలు పడి సర్వే చేయించడం జరిగింది- ఇవాళ రికార్డు తయారు చేయడం జరిగింది కాని, మళ్లీ హైకోర్టు నుంచి ఆర్డరు వుందని చెప్పి 193 మెంబర్సుతో, ఎలీజీబుల్ మెంబర్సుకు ఇవ్వాలని చెప్పి డైరెక్షన్ ఇవ్వడం జరిగిందని, ఆర్డీవోకు, ఇచ్చిన డైరెక్షన్ ప్రకారం డి ఆర్- బోగస్ సొసైటీని ఎక్కడా లేని, వారిని, ఆ ఏరియాలో వైనవారిని తీసుకువచ్చి లిస్టులో ఇన్‌కార్పొరేట్ చేసి, పట్టాలు యివ్వడానికి లిస్టును తయారు చేయడం జరిగింది దీంట్లో నందిగామలంక పిఎవో, యేల్పుర్ పిఎవో, ఆర్ ఐ; మొత్తం – ఎంఆర్‌వో కుమ్మక్కు అయి వున్నారు అది కాకుండా కొత్తగా, పట్టాలు తయారు చేశారని నేను వెళ్లినప్పుడు తెలిసింది- ఎంఎల్ఏ గారికి సంబంధం లేకుండా పట్టాలు ఇస్తారా? ఎస్సెన్‌మెంటు కమిటీ అక్కరలేదని క్లియర్‌గా చెప్పడం జరిగింది ఎస్సెన్‌మెంటు కమిటీలు లేకుండా పట్టాలు పంపడానికి వీలులేదు పిఎవో, ఎంఆర్‌వో కలిసి, వల్లభనేని వెంకట్రామయ్య, రైసు మిల్లరుకు వెయ్యి ఎకరాలు తప్పుకోవడానికి అవకాశం కల్పించారు ఇది దాంట్లో ఒక భాగం అని సభ దృష్టికి తెస్తున్నాను వెయ్యి ఎకరాలలో

త్రిప్పుతున్నారు ఏ చట్టప్రకారంగా యిచ్చారు? ఈరోజు వరకు ఏక్షన్ తీసుకోలేదు ఇవాళ్టి వరకు కూడా ఆపలేదు కొల్లేరు భూముల్లో కాంటూరు 7 నుంచి 4 కాంటూరు లోపల వున్న భూమి వల్లభనేని వెంకట్రామయ్యకు – 130 మందికి వెయ్యి రూపాయలు చొప్పున యివ్వడం జరిగింది? అధికారులు యిచ్చారని సభా దృష్టికి తెస్తున్నాను ఈనాడు ముగ్గురు జాయింటు కలక్టర్లు రికార్డును, పట్టా సర్టిఫికెట్లను తయారు చేశారు వాటిని నిరుపేదలకు యివ్వడం లేదు ఈరోజు నేను ఒక్కటే కోరుతున్నాను ఆ రికార్డును సీజ్ చేయాలి మొట్టమొదట 400 ఎకరాలు పంచాలి అలాగే, రెండు మిల్లర్లు గురించి కూడా అడిగాను ఏప్రిల్ వరకు చేయాలి – లేకపోతే, వర్షాలు వచ్చిన తరువాత ఏమీ చేయలేని పరిస్థితి వుంటుంది, కాబట్టి, ఏప్రిల్, మే నెలవరకు పూర్తి చేసి, రాబోయే జన్మభూమిలో పట్టాలు ఇవ్వాలి లేనిచో, నిరాహారదీక్ష చేస్తానని రెవిన్యూ మంత్రికి తెలియ చేస్తున్నాను

(ఇంటరప్షన్స్)

శ్రీ టి దేవేందర్ గౌడ్ – గౌరవ సభ్యులు కొన్ని ఇస్యూస్ చెప్పారు, నాకు తెలుసు అవి డిఫినెట్‌లీ ఏక్షన్ చేస్తాము, దీని కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదు, డెఫినెట్‌గా వర్య తీసుకుంటాము

శ్రీ వై కిష్టారెడ్డి – గౌరవ హోంశాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం ఇది వెంటనే స్పందించి చర్య తీసుకునేటటువంటి విషయం నా నియోజకవర్గంలో 4 రోజుల క్రితం రెండు హృదయవిదారక సంఘటనలు జరిగాయి రెండు హత్యలు జరిగాయి బలహీనవర్గాలకు సంబంధించిన ప్రజలు భయభ్రాంతులలో వున్నారు ఉగాది పండుగ రోజున అమగళ్ గ్రామ పంచాయతీలోని జంగారెడ్డిపల్లి గ్రామంలో, బిల్లల యాదమ్మ అనే 15–16 సంవత్సరాల వయస్సు గల అమ్మాయిని అత్యాచారం చేసి, హత్యచేయడం జరిగింది నిరుపేద, వెనుకబడిన కులాలకు సంబంధించిన యాదవ కులానికి సంబంధించిన అమ్మాయిని పండుగ రోజున హత్య చేశారు తల్లిదండ్రులు అజ్ఞ ప్రకారం కొలుకు తీసుకున్న పొలం దగ్గరకు వెళ్లి 10 గంటల సమయంలో పశువులను తీసుకుని వస్తుంటే కొంత మంది దుండగులు సంగోలి చెరువు దగ్గర అత్యాచార ప్రయత్నం చేసి, ప్రతిఘటించలేని సమయంలో దుండగులు గొంత పిసికి దారుణంగా చంపారు ఆరోజు పండుగ రోజు, ఎవరు కూడా జంగారెడ్డి పల్లి లో పండుగ చేసుకోలేదు ఆమెకు ఇద్దరు చెల్లెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు, తల్లితండ్రులు ఉన్నారు దయచేసి దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరుతూ, వారికి లక్షరూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను,

Chairman - Anything from the Government?

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి) – గత 10వ తేదీన ఆదివారము 45 సంవత్సరాల వయస్సు గల గిరిజనుడిని చింతపల్లి గ్రామానికి సంబంధించిన ఆయనను దొంగతనం చేశాడని దౌర్జన్యం చేశారు కొబ్బరి కాయల దండలు మెడలో వేసి, దారుణంగా

(ఇంటరప్షన్స్)

1 20 ఎమ్ Chairman - Anything from the Government?

శ్రీ వై. కిష్టారెడ్డి – చెప్పనివ్వండి సార్ ఇది చాలా దారుణమైన సంఘటన ట్రయిబల్‌ని హత్య చేశారు కొబ్బరికాయల దండ మెడలో వేసి, చెప్పులతో కొట్టి నానా హింసలు పెట్టి, 12 గంటల వరకూ బాధపెట్టి, తండాలో వదిలి పెట్టి పోయారు

Chairman.- We have heard you

శ్రీ వై. కిష్టారెడ్డి – మీరు పినాలి సార్‌కి మైకు ఇవ్వండి ఒక గిరిజనుని హత్యకు సంబంధించినది మైక్ ఇవ్వాలి చెప్పనివ్వండి

శ్రీ ఎం. బి. చౌహాన్ (దేవరకొండ) – వారిక ఇవ్వండి

Chairman.- You have told this point. Please take your seat

శ్రీ వై. కిష్టారెడ్డి – మైక్ ఇవ్వండి మీరు అవకాశం ఇవ్వండి

ڈپٹی سپیکر۔ راما سوامی :۔ ان کو بات کرنے کا موقع دیجیئے۔

منسٹر چیئرمین :۔ وہ بات ساری باتیں کہہ چکے ہیں منسٹر صاحب اسکا جواب دینگے۔ آپ لوگ بیٹھ جائیے۔

శ్రీ వై.కిష్టారెడ్డి – అంత బాధ పెట్టిన తరువాత తండాలో వదిలిపెట్టారు అతని భార్యపిల్లలు, భార్యాపిల్లలు ఎంతో బాధపడడం జరిగింది ప్రయివేట్ హాస్పటల్‌కు తీసుకుపోతుంటే మార్గమధ్యంలోనే చనిపోయాడు అన్ని పత్రికలలో వచ్చింది? కానీ అధికారులు వారం రోజుల వరకూ స్పందించలేదు ఆదుకునే ప్రయత్నం చెయ్యలేదు భార్యా, ఆరుగురు పిల్లలు ఉన్నారు దారుణంగా కొట్టి, హింస పెట్టి చంపారు నిస్సహాయుడిని చేసి చంపారు హోం మంత్రిగారు ఎక్స్‌గ్రేషియాను ఇవ్వాలి రు.1 లక్ష ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి వారు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు అన్నారు నేను విజ్ఞప్తి చేస్తున్నాను దోషులెవరైనా సరే చర్య తీసుకోవాలి

(ఇంటరప్షన్స్)

అతని పిల్లలను ఆశ్రమ పాఠశాలలో చేర్పాలి, వారి కుటుంబాన్ని ఆదుకోవాలి

Chairman - Anything from the Government?

శ్రీ వై. కిష్టారెడ్డి – అధ్యక్షా, అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి చెప్పనివ్వండి పోలీస్ అధికారులు ఇచ్చిన స్టేట్‌మెంట్ మడండి

(కొన్ని పత్రాలను ఛైర్మన్‌గారికి పంపడం జరిగింది)

శ్రీ ఎ. మాధవరెడ్డి – అధ్యక్షా, కిష్టారెడ్డిగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను పోలీస్ డిపార్ట్‌మెంట్ వైపు నుంచి ఏం చర్యలు తీసుకున్నారో రిపోర్టు తెప్పించి వారికి చెబుతాను గిరిజనుడి హత్య అన్నారు ఎస్.సి.ఎస్.టి అట్రాసిటీస్ క్రింద వచ్చే డబ్బు నుండి కానీ, ఆపద్బంధు క్రింద కానీ ఏ రకంగా ఎలిజిబిలిటీ ఉంటుందో చూసి ఇవ్వడానికి గాను కలెక్టరుకు చెబుతాను

శ్రీ వై. కిష్టారెడ్డి – ఇంకొకటి ఉంది ఆ అమ్మాయి బి.సి కులానికి చెందినది, పేద అమ్మాయి రిక్వెస్ట్ చేస్తున్నాను ఆమెకు కూడా సహాయం చెయ్యాలి చాలా నిరుపేదలు పత్రికలలో వచ్చింది మీ ద్వారా హోం మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను, అత్యాచారానికి గురి అయి, పేద కుటుంబానికి చెందిన ఆమెకు సహాయం చెయ్యాలి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి అత్యాచారానికి గురి అయి, హత్య చెయ్యబడింది

శ్రీ ఎ. మాధవ రెడ్డి – పోలీసు వారు తీసుకున్న చర్యల గురించి వారికి రేపే చెబుతాను రిపోర్టు తెప్పించుకుని చెబుతాను, అతను ఎస్.టి కనుక దేని క్రింద ఎలిజిబిలిటీ ఉంటుందో చూసి ఇవ్వేందుకు కలెక్టరుకు చెబుతాను వారు రెండు కేసులు చెప్పారు ఒకటి ఎస్.టి, ఇంకొక అమ్మాయి బి.సి రెండు విషయాలలో డిపార్ట్‌మెంట్ ఏం చర్య తీసుకున్నదీ వారికి తెలియపరుస్తాను, ఎక్స్‌గ్రేషియా అంటే ఎలిజిబిలిటీ ఉండాలి, ఉంటే ఇస్తాము

శ్రీ వై. కిష్టారెడ్డి – పేద కుటుంబం ఎంతో మందికి ఇచ్చారు వారికి ఇవ్వండి

శ్రీ డి. ముద్దుకృష్ణమనాయుడు – అధ్యక్షా, ఇది వెస్ట్ గోదావరి జిల్లాలో కొల్లేరు సరస్సులో కొల్లేటికోట అనే గ్రామంలో అక్కడ గల కొందరు నాయకులు డిన్నర్ పెట్టుకునేందుకు జడ్ పి.పి.హైస్కూల్‌లో ఆదివారం సెలవు రోజున ఏర్పాటు చేసుకున్నారు స్కూలు తాళాలు పగలకొట్టి, ఏర్పాటు చేశారు ఎం.బలరాం అనే తెలుగు యువతకు సంబంధించిన వ్యక్తి డిన్నర్ ఏర్పాటు చేశారు మేకలు, చేపలు, పీతలు ఎన్నో తెచ్చి, స్కూలును పాడు చేశారు, వెజ్ & నాన్ వెజ్ రిజర్వేషన్ యాక్ట్ ప్రకారం అడవి జంతువులను కాపాడాలి సైబీరియా నుంచి కొల్లేరు సరస్సుకు చాలా పక్షులు వస్తాయి, 60, 70 పక్షులను వేటాడి, 60 కిలోల మాంసాన్ని వండిపెట్టారు, సాక్ష్యం ఉంది సోమవారం

శ్రీ పి అశోకగజపతి రాజు – దిస్ రన్నింగ్ కామెంటరీ ఆఫ్ చౌహాన్–నాగేందర్ గారు వేరి శిష్యుడో చౌహాన్ గారు నాగేందర్ గారి శిష్యుడో నాకు తెలియని పరిస్థితి ఎందుకంటే దె డోన్'ట్ వాంట్ మి టు గివ్ ఎ క్లియర్ రిప్లయ్ దిసీడ్ ది థింగ్ ఇప్పుడు లక్ష్మీనారాయణ గారు కోట్లాది రూపాయలు తినేసారని అన్నారు అసలు పేమెంట్ ఎంతో చూడండి నా నోట్‌లో కూడా వెప్పారు The value of the work Completed is Rs. 251 79 lakhs and the payment made is Rs 175 45 lakhs అంటే 175 లక్షలు అంటే ఎన్ని కోట్లు అండి? అంతా తినేశారా? ఎన్ని కోట్లో తినడానికి? ఇలాగ అభాండాలు వేస్తారు The main thing is that this is the work which is incomplete It is not yet completed. It has to be completed The reason for not completing is that we have certain problems They are like as Sri Vanka Satyanarayana said inlet pipes, trimming slopes, bed width etc , These are all technical problems. But close to 40 Km వంకర టింకరగా ఎక్కింది దానిని ఆల్‌మోస్ట్ స్ట్రెయిటెన్ చేయడం స్ట్రెచెస్‌లో ల్యాండ్ ఆక్విజిషన్ భూమి ఇవ్వడం ఇవన్ని దే ఆర్ గుడ్ యింట్స్ There are problems We have to see the thing in its right perspective. Sri Rajagopal has requested for a Reservoir also. That is a different issue I am not saying - Let us not request for Reservoir Why not? The type of work that is being done - anything that is feasible which helps people particularly poor people should be encouraged ఒక నెలలో ఒక రోజు జరిగిన ఎరౌండ్ మే – సెకండ్ జన్మభూమి 97 లో, విశ్వనాధంగారు వెప్పారు 'not at all useful for people', 'Contractors and officials are eating up.' It is a sweeping statement

శ్రీ కె విశ్వనాధం – ఇప్పుడు కూడ జరుగుతోంది కాంగ్రెస్ నాయకులే ఆ పని చేస్తున్నారు వారే కోట్లు సంపాదించారు

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ – వర్క్స్ మీద హౌస్ కమిటీ చేయమని అడిగింది మేమే అది గుర్తు పెట్టుకోండి

శ్రీ పి అశోకగజపతి రాజు – అధ్యక్షా, ఒకప్పుడు మెషినరీ రేట్ అడాప్టెడ్ ప్రయర్ టు 1996-97 ఇన్ దిస్ సి-ఆర్ పి వర్క్స్ మాన్యుయల్ కంటే మెషినరీ ఎక్కువ ఉంటుందని అనాడు ఇంజనీర్లు అనుకొని అనాడున్న ప్రభుత్వం అనుకుని అది వాలక 100 per cent more tendering, eating up public fund leaving a debt to the State are all different issues I am not going into them Manual rates today are higher than machinery rates But earlier, machinery rates are higher than the manual rates You can see our own records This is the situation By end of June what all we have grounded we have completed within one month. I personally feel that there is nothing wrong in using the machinery. The villagers formed into 15 groups and did this work. Good work has to be encouraged Dishonesty has to be dis-couraged Incomplete works have to be completed I am not confusing the three. Even in the past, in this august House when House Committees were demanded on Janma Bhoomi, I dis-agreed with it. When we have 3000 or 4000 works, we are getting complaints in respect of only 3 or 4 works in the district. What per centage is it? We will look into it if there is any dis-honesty We will book the culprits. We will not allow anything that will be de-motivation for Janma Bhoomi.

Thank you Sir,

శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు – అధ్యక్షా, గౌరవ మంత్రిగారు సుదీర్ఘమైన సమాధానం ఇచ్చారు ఈ పనులు కొన్ని వేల పనులలో ఇది ఒక పని అన్నారు దానికి అభ్యంతరం లేదు మాకు అభిప్రాయం భేదం లేదు తరువాత కొన్ని అనేక 30, 40 కి మీ లలో కొంత భాగం అన్నారు అందులో సందర్భంగా మాన్యుయల్ లేబర్‌కి మెషినరీ లేబర్‌కి కంపేరిజన్ చూపించినారు సంపూర్ణంగా అంగీకరిస్తున్నాము మా ఎలిగేషన్ అంతా మిస్ అప్రాప్రియేషన్ లేకపోతే అవకతవకలు అన్నప్పుడు మీరు పేమెంట్ చేసిన దానిలో 21 అడుగులు ఉండాలంటే 18 అడుగులు పెట్టారు లేకున్నా మీరు మెజర్‌మెంట్స్ చేసి బిల్ చేసి ప్రైవేట్ వారికి ఇచ్చారు ఆ ఎలిగేషన్స్ ఏవయితే ఉన్నాయో కాంక్రీట్‌గా ఉన్నాయి వీటిని మీరు జనరల్‌గా చేసి ఇంకా కాలేదు తరువాత చేస్తాము, విచారణ చేస్తాము అన్నారు కాని కాంక్రీట్‌గా అక్కడి కార్యక్రమాలపైన చెప్పిన ఎలిగేషన్స్ పైన మీ సమాధానం చెప్పలేదు జడ్-పి ఛైర్‌పర్సన్ స్వంతంగా చొరవ తీసుకుని కమిషనర్స్ పైన ఎక్సెస్ ఇచ్చారన్నారు

అది వాస్తవమా? దానిని గురించి అసలు పట్టించుకోలేదు మాట్లాడలేదు అందుకొరకు ఏ ఆరోపణలు చేశామో వాటి గురించి ఎంక్వయిరీ చేయించవలసిన అవసరం ఉందని మేమే కాకుండా సోదర అధికార పక్ష సభ్యులు చెప్పినప్పుడు దీని మీద ప్రభుత్వం ఎంక్వయినీ పెట్టించక తప్పదు హౌస్ కమిటీ వేయండి చాలా త్వరగా వీరు ఎంక్వయినీ వేసి వాస్తవాలు బయటకు వస్తాయి లేకపోతే ప్రభుత్వం తరపున సీనియర్ ఆఫీసర్ సుబ్బరామి రెడ్డి లాంటి వారిని పంపి 15, 20 రోజులు తిరిగి మేమిచ్చిన ఎలిగేషన్స్ వరకు మొత్తం రిపోర్టు కాదు ఇవ్వమని చెప్పండి నిజానిజాలు తెలుసుకోండి నిర్ణయాలు చేయండి ఆ తరువాత ప్రభుత్వం వారు తగిన చర్య తీసుకోండి నాకు అభ్యంతరం లేదు జనరలైజ్ చేసి ఎలిగేషన్స్ ఏ మాత్రం పట్టించుకోకుండా సమాధానం చెప్పకుండా దాటవేయడం మంచిది కాదు మేము పిన్‌డౌన్ చేస్తున్నాము దాని మీద ప్రభుత్వం సమాధానం ఏమిటి?

శ్రీ ఎన్ రాఘవ రెడ్డి – అయ్యా, మా పేరు ఉంది క్లారిఫికేషన్ ఇవ్వండి

*శ్రీ గాదె వెంకట రెడ్డి – సర్ నేను స్పెసిఫిక్‌గా క్వశ్చన్ వేశాను మట్టి పని అంతటికి జన్మభూమి రూల్స్ ప్రకారం 50 శాతం, 50 శాతం అని ఆర్డర్ ఇచ్చింది కాని 70 శాతం 30 శాతం ఇచ్చారు దానిని స్పెసిఫిక్‌గా అడగడం జరిగింది రెండవది ప్రొక్లెయిన్ పేరు మీద పని చేయించి మ్యాన్ మాన్యుయల్ లేబర్ ఛార్జెస్ ఇన్‌క్లూడేసి ఎమౌంట్ డ్రా చేశారు

3 10 మ | మూడవ విషయం ఏమంటే అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ రూ 3 62,00,000 అన్నారు తరువాత టెక్నికల్‌శాంక్షన్‌కు వచ్చేప్పటికి అది రూ 2,57,00,000 అయినది, పేమెంట్ జరిగిందేమో రూ 1 75,00,000 మాత్రమే కాల్వ పిడ్త ప్రకారం, లెక్కప్రకారం త్వవ్వలేదు క్వాలిటీ ఆఫ్ వర్క్ లేదు ఎంక్వయిరీ కమిటి వేస్తే అదికూడా క్లియర్‌గా తప్పు జరిగిందని చెబుతుంటే జిల్లా పరిషత్ ఛైర్మన్ దానికి ఆధిపత్యం వహించే కాజేశారని చెబుతుంటే మీరేదో జనరల్‌గా రూ 3000 కోట్లో లేక రూ 4000 కోట్లో ఖర్చు పెట్టామని, పనులు చేశామని అంటే ఎట్లా? This is a specific question We are not discussing on all other developments of the entire district. It is a question relating to excavation of canal. అందువల్ల ప్రభుత్వం దీని విషయంలో ఏమి చర్య తీసుకోదోతోంది ఎట్లా రికవరీ చేయబోతోంది? ఇందుకొరకు హౌస్ కమిటీ వేస్తారా? లేదా స్పెషల్ ఆఫీసర్‌ను వేసి ఎంక్వయిరీ చేపించి అసెంబ్లీ సమావేశాల లోపల రిపోర్ట్ హౌస్‌లో పెడతారా? మేము చెప్పిన సుబ్బరామి రెడ్డిగారు ఇప్పుడు పంచాయతీ రాజ్ డిపార్ట్‌మెంట్‌లో రికవరీస్ చేస్తున్నారు ఆర్డర్ విస్మరించితే కాంట్రాక్టర్ వద్ద రికవరీ చేస్తున్నారు, బిల్ వేయకపోతే ఆఫీసర్ వద్ద రికవర్ చేస్తున్నారు ఇటువంటి కార్యక్రమం

మేరు కూడా చేయకపోతే న్యాయం చేయలేరని అంటున్నాను జన్మభూమిలో వర్క్స్ చేయటం లేదు క్వాలిటీ తనిఖీ చేసి, సక్రమంగా వర్క్స్ జరిగాయా లేదా, దుర్వినియోగం జరిగిందా లేదా అనేది చూడాలి స్పెసిఫిక్‌గా సమాధానం చెప్పండి

శ్రీ ఎస్ రాఘవరెడ్డి – మంత్రిగారు ఇంతసేపు చెప్పారు ఇంతకూ అవినీతి జరిగిందంటారా, జరగలేదని అంటారా దానిని మెత్తగా మొత్తడానికి ప్రయత్నం చేశారు అని నాకు అనిపిస్తోంది అది నా ఖర్మ లేక నా తీరే అంతేనేమో ఆయన అవినీతిని మెత్తడానికి శేష్యంగా ప్రయత్నం చేశారు రాజుగారు ఇదివరకు ఎందుకో అవినీతికి వ్యతిరేకం అని అనుకునేవాడ్ని, కాని సమర్థిస్తాడని ఈరోజు తేలింది ఆ సమర్థత కూడా ఏ విధంగా ఉందంటే వీరు ఒక ఆరోపణ పెట్టారు దానిని వదిలిపెట్టి చుట్టూరా చెప్పారు ఇంగ్లీషులో ఒక నామెత ఉంది అసలు బుష్‌ను వదిలిపెట్టి బుష్ చుట్టూతా కొట్టినట్లు ఉంది కొవ్వాడ కాల్వ తీయవలసినంత వెడల్పు తీయలేదు అక్కడ పనులు జరగవలసిన విధంగా జరుగలేదు ఆ జరిగినవి కూడా ఎస్టిమేట్‌కు చేసినదానికి చాలా తేడా ఉంది కాబట్టి ఆ విషయాలు విచారణ చేపించండంటే సమాధానం లేదు అవకతవకలు జరిగినాయి, అదీ నిజమేనని మీరే వ్రాసి ఇచ్చారు సమాధానం చెబుతూ ఇప్పుడు అది లేదు ఇది ఎంతో పవిత్రమైన కార్యక్రమం, ఆ పవిత్రమైన కార్యక్రమంలో ఒక్క అపవిత్రత మాత్రమే వచ్చిందంటే ఎట్లా? ఈ ఒక్క అపవిత్రతే తన దృష్టికి వచ్చిందంటే దానిని బట్టి మరి కొన్నింటిలో కూడా ఈ విధంగా జరిగాయని జనం అనుకుంటారు ఆ అనుమానం కలిగే పరిస్థితిని మీరే కల్పిస్తున్నారు ఇదివరకు ఒక సందర్భంలో ఇదే అంశం చర్చకు వచ్చినప్పుడు కూడా అప్పుడు హౌస్ కమిటీకి ఒప్పుకోలేదని మీరన్నారు ఒప్పుకోకపోవటంవల్ల మీమీద అనుమానమే మిగిలింది మీరు సంతోషపడటం కాదు కొంచెం అర్థంచేసుకోవాలి అవినీతి అనేది ఎక్కడ వచ్చినా నిర్దాక్షిణ్యంగా అణచివేయాలి లేకపోతే మీ నిజాయితీని శంకించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది మంత్రిగారు ఎంత చుట్టూ తిరిగి చెప్పినా ఒక్కటే మాత్రం వాస్తవం తప్పు జరిగిందనే విషయం ఇక్కడ నేకెడ్‌గా పట్టుబడింది మేము అడుగుతున్నాము అయ్యా, ఇప్పటికైనా హౌస్ కమిటీ వేయండి, లేకపోతే సుబ్బరామిరెడ్డిగారి చేత విచారణ జరిపించి ఈ వారం రోజుల లోపుల విచారణ జరిపించి శాసనసభ ముందు రిపోర్ట్ పెట్టండని అడుగుతున్నాము దయచేసి అర్థంచేసుకోండి ఏమీ తప్పులు జరగలేదని మీరు రిపోర్టులో పెట్టగలిగితే పెట్టండి మీకు అధికార సభ్యులు చెప్పినా, ప్రతిపక్ష సభ్యులు చెప్పినా నమ్మకం లేకపోయింది వారికి నమ్మకం లేదు, వీరికి నమ్మకం లేదని మీరు చెబితే అసలు మీకు నమ్మకం ఉందా అనే ప్రశ్న వస్తుంది దయచేసి మీరు ఆ అపవాదును నెత్తిన వేసుకోవద్దు దానివల్ల మీ పేరు చెడుతుంది తప్పకుండా ఈ విషయంలో తీవ్రంగా రియాక్ట్ కావాలని కోరుతున్నాను

శ్రీ సి సింగన్నదొర – అధ్యక్షా, అధ్యక్షా,

(అంతరాయం)

శ్రీ ఎన్ రాఘవరెడ్డి – వారి గౌరవసభ్యులు ఏమంటున్నారంటే వారివద్ద జరిగే పనులు చూసి ఓర్వలేక ఈ మంద అంతా వెబుతున్నారు అవి అంటున్నారు అయ్యా మాకేమి ఖర్మ? మీకు ధైర్యం ఉంటే సుబ్బరామిరెడ్డి వేత విచారణ చేపించండి మీరా భయపడేది లేక మేమా భయపడేది అనేది తేలుతుంది. విచారణ జరిపించినట్టయితే ఎవరు నేరస్థులనేది తేలుతుంది నువ్వు చేసింది సక్రమమో, అక్రమమో, గండ్లు ఎన్ని పడ్డాయో కాల్వ క్రింద ఎంత భూమి మునిగిందో మొదల్నెన విషయాలన్నీ విచారించుకుని రమ్మనండి రెండు రోజులలో సంగతి తేలుతుంది

శ్రీ కె విశ్వనాధం - మంత్రిగారు మాట్లాడుతూ విశ్వనాధంగారు స్లీపింగ్ పార్ట్‌మెంట్ ఇచ్చారని అన్నారు గతం కాదు ఇప్పుడు నాలుగు రోజులనుండి ఎర్రకాల్వ పేరుతో నిధులు ఇంకా దుర్వినియోగం చేస్తున్నారనే మాట వాస్తవం ఆ విషయం కూడా తెలియచేయవలసినదిగా కోరుతున్నాను గతం దాని గురించి, జన్మభూమి గురించి నేను మాట్లాడటంలేదు

శ్రీ పి రామస్వామి – జరిగిన వాస్తవాలు చెబుతాను అవకాశం ఇవ్వండి

శ్రీ సి కృష్ణాయాదవ్ – ఇది హైదరాబాద్‌కు సంబంధించింది కాదు, వెస్ట్‌గోదావరికి సంబంధించినది

శ్రీ పి రామస్వామి – మంత్రిగారు సిటీలో జరిగితేనే అడగమంటున్నారు, ఎక్కడో రాష్ట్రంలో జరిగితే ఎందుకంటున్నారు మిస్‌యూజ్ ఆఫ్ ఫండ్సుపై మనం మాట్లాడవలసిన అవసరంలేదా సర్? వెస్ట్ గోదావరికి సంబంధించిన ఫండ్స్ వేరుగా, రాష్ట్రానికి సంబంధించిన ఫండ్స్ వేరుగా ఉంటాయా సర్? మంత్రిగారు కొంచెం అర్థంచేసుకోవాలి ప్రభుత్వం ఇక్కడ పెట్టిన పేపర్లలో క్లియర్‌గా ఇచ్చారు ఇద్దరు చీఫ్ ఇంజనీర్లుపోయి తప్పు జరిగిందని, పనులు టెక్నికల్‌గా కాలేదని అన్నారు అక్కడ లోకల్ ఎమ్ ఎల్ ఎ గారేమో గట్టిగా వాదిస్తున్నారు ఇంజనీర్స్ కంటే మనం గొప్పవారమాండీ? టెక్నికల్‌గా వారు సౌండ్ అది కూడా తప్పంటే లోకల్ ఎమ్ ఎల్ ఎ గారికి ఏమి చెప్పాలి? ఇందులో ప్రజలయొక్క సొమ్ము దుర్వినియోగం జరిగింది కాబట్టి దీనిని ప్రాపర్‌గా ఎంక్వయిరీ చేపించవలసిన అవసరం ఉన్నది ఎంక్వయిరీ హౌస్ కమిటీ ద్వారా జరిపిస్తారా లేక వేరే విధంగా జరిపిస్తారా అనేది మీరే నిర్ణయించుకోవాలి ఆ బాధ్యత ప్రభుత్వమే తీసుకుని ఏమి జరిగిందనేది క్షుణ్ణంగా ఈ సభ ముందు పెట్టాలని కోరుతున్నాము ప్రభుత్వానికి

వీత్తశుద్ధి ఉంటే మీరు చెప్పిన ప్రతి మాటకు విలువ ఉంటే దీనిని క్లియర్‌చేసి రిపోర్ట్ హౌస్‌లో పెట్టాలని కోరుతున్నాను

శ్రీ పి సింగన్నదొర - అధ్యక్షా, ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి

శ్రీ మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - హౌస్‌లో రిపోర్ట్ పెట్టారు కదండీ ఇంకా ఏమి చెబుతారు?

శ్రీ ఎస్ రాఘవరెడ్డి - ఏమి చేసినా అది మాయలేవు, ఏమి పద్ధతి మీది?

Sri P. Ramaswamy - I am asking about .

(INTERRUPTIONS)

Sri P. Ashok Gajapathi Raju - Whenever I get up, I have a problem with my colleague Sri Ramaswamy. He does not like me. I don't know what he is?

(INTERRUPTIONS)

శ్రీ పి రామస్వామి - సర్ నాకు ఉన్న నేమరాలిటీ నాకు ఉంది, ఆయనకు ఉన్న నేమరాలిటీ ఆయనకు ఉంది ఆయన రాజ కుటుంబంలో పుట్టారు, నేను లేబర్ కుటుంబంలో పుట్టాను

Sri P Ashok Gajapathi Raju - Incident of birth has nothing to do with this

శ్రీ పి సింగన్నదొర - నాకు అవకాశం ఇవ్వండి సర్

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- హౌస్‌లో రిపోర్టు పెట్టిన తరువాత మీరేమి మాట్లాడతారండి? షేడ్ కూర్చోండి ఆ ఇంజనీర్లను సమర్థిస్తారా మీరు?

శ్రీ పి అశోక గజపతిరాజు - రామస్వామిగారు ఒక విషయం చెప్పారు స్టేట్‌ఫండ్ వినియోగించుకున్నారా, లేదా అన్నారు అవును, ఉపయోగించుకున్నాము

శ్రీ పి సింగన్నదొర – అవకాశం ఇవ్వండి సర్

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ప్లీజ్ కూర్చోండి

Sri P. Ashok Gajapathi Raju:- In fact we want to encourage people's participation. A lot of other States are enquiring about these works They are very appreciative of our work This work was accepted between May and June, 1997.

3 20 మ Sir, the machinery rate has come into effect from 04-10-1997. The estimate adopted @ Rs. 1870/- per cubic meter Payments have been made for the works done, but not for the undone works As sharply reacted by various Hon'ble Members on this subject, a House Committee is not necessary. I don't subscribe to a House Committee, but we will get the matter enquired into by a Senior Officer and sincere officer. We will not encourage the dishonesty at any level.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ – అధ్యక్షా, ఎప్పటిలోగా ఎంక్వయిరీ చేయిస్తారు? సమావేశాలు ముగిసేలోపల చేయిస్తారా, ఒక్కమాట చెప్పమనండి, ఎంక్వయిరీకి ఒప్పుకున్నారు ఈ 31 లోపల చేయిస్తారా?

శ్రీ డి రాజగోపాల్ – అధ్యక్షా, గవర్నమెంట్ తన రిపోర్ట్‌లో ఒప్పుకుంది కాబట్టి వెంటనే ఎంక్వయిరీ చేయించాలి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – ఎంక్వయినీ చేయిస్తామంటున్నారు కదా

శ్రీ వంకా సత్యనారాయణ – టైం లిమిట్ చెప్పమనండి

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ – ఎంక్వయిరీ చేయించడానికి టైం పడుతుంది కదా

శ్రీ పి రామస్వామి – గవర్నమెంట్ అడ్వయిజర్ శ్రీ సుబ్బరామిరెడ్డి గారితో ఎంక్వయిరీ చేయించమనండి

Sri P. Ashok Gajapathi Raju:- I have clearly stated that the work is not completed and the payments have been made only to the works done, but not to the undone works. They demanded an enquiry, I have stated that it will be enquired by a senior Officer. They are telling some name. I don't know his name. The Government will not spare any dishonesty at any level.

శ్రీ పిపొ రాజేశ్వర రాజు – అధ్యక్ష గౌ మంత్రిగారు ఎంక్వయిరీ చేయిస్తా మంటున్నారు. సబ్మిక్ట్ ఏమిటనేది ఇంకా ఐడెంటిఫై కాలేదు దయచేసి రేపు కాని, ఎల్సండి కానీ ఏ అధికారితో, ఏ టర్మ్స్ అండ్ రెఫరెన్స్‌తో ఎంక్వయిరీ చేయించబోతున్నారో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని దానిని సభ ముందు పెడతారా? When he will submit the report?

Sri P. Ashok Gajapathi Raju:- I will get the matter enquired into by a Senior most Officer and once he submits a report to the Government I will let you know. There is nothing to hide in it.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– అధ్యక్ష మేము చెప్పాము జరిగిన పనికి, ఎం బుక్‌లలో ఉన్న వాస్తవ పనికి తేడా ఉందని విచారించి దానిలోని లోపాలను కనుగొనమంటే మంత్రిగారు పని పూర్తి కాలేదని తమ తప్పిదాలను కప్పిపుచ్చుకొనే ప్రయత్నం చేస్తున్నారు

శ్రీ పి. అశోక గజపతి రాజు – మేమెంబుకు జరిగిన పనికి తేడా లేదు అయితే జరగుబడిన పనికి-- -

(అంతరాయం)

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:– అధ్యక్ష, మంత్రిగారు ఒప్పుకోవడం లేదు మేం ప్రొటెస్ట్ చేస్తాము.

శ్రీ గాది వెంకటరెడ్డి:– వారు ప్రొటెస్ట్ చేస్తామంటున్నారు, వేయనివ్వండి

శ్రీ ఎన్ రాఘవరెడ్డి – అధ్యక్షా, జరిగిన పనికి, రాసిన బిల్లుకు ఏమీ లేదా ఉందో చెప్పమన్నాను అది పబ్లిష్ చేయకుండా పని ఇంకా పూర్తి కాలేదని అంటున్నారు పనికీ దీనికీ సంబంధం లేదు జరిగిన పనికి ఎం బుక్కులో రాశారు పనికి తగ్గ బిల్లు తేడాలు ఉన్నాయని మేము చెబుతున్నాము కావాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న సుబ్బరామిరెడ్డి గారిచేత విచారణ చేయించండి సభా సమావేశాలు ముగిసేలోపల రిపోర్టు తెప్పించండి దానికి కూడా ప్రభుత్వం సిద్ధం కాకపోవడం లేదు ఏమీ జరగలేదని ప్రభుత్వం అనడం సరికాదు ప్రజలకు తగుమాత్రం నివృత్తి చెయ్యవలసిన అవసరముంది ఈ ప్రభుత్వం ఎంతో గుడ్డిగా దానిని మూసిపెయ్యడానికి చేస్తున్న ప్రయత్నానికి నిరసన తెలుపుతూ మేము వాకౌట్ చేస్తున్నాము

(సి పి ఐ (ఎం) సభ్యులు సభలోండి వాకౌట్ చేశారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – అధ్యక్షా, జన్మభూమి కార్యక్రమం పవిత్రమైన కార్యక్రమం మేము గానీ శపవిత్రం చేయడం లేదు ఎమ్మెల్యేలు చెప్పి వాయిలు అమ్ముకుంటున్నట్లు జన్మభూమి పేరుచెప్పి దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకుంటున్నారు ఈ విషయం నేను చెప్పడంలేదు ఇంజనీర్లే చెబుతున్నారు ఎక్కడ పనులు సరిగా జరగడం లేదని ఇంజనీర్లే చెప్పడం జరిగింది ఈ విషయాలు తెలిసినప్పటికీ వారం రోజుల నుండి 304 క్రింద వస్తుందని తెలిసి కూడా మంత్రివర్యులకు వేసిన మధ్య కష్టపడి రిపోర్టులు తయారుచేసి అంటున్నారు, ఒరిజినల్ ఎస్టిమేట్ ఒక రకంగా ఉంది, ఎగ్జిక్యూషన్ ఒక రకంగా ఉంది, ఎం బుక్కుల్లో ఒక రకంగా ఉంది, పనులు చెయకుండా బిల్లు రికార్డు చెయడం ఎంతవరకు సమంజసం ఈ నెగ్గు సత్యాన్ని కూడా మనం బయటపెట్టలేకపోతే అసెంబ్లీలో చర్చకు పెట్టినప్పుడు కూడా చర్య తీసుకోక పోతే, ఎంక్వయిరీ చేయించకపోతే మనం ప్రజాస్వామ్యంలో ఏమి సాధిస్తున్నట్లు? కాబట్టి నేను మీ ద్వారా కోరేది ఏమంటే కేంద్రంలోని సంకీర్ణ ప్రభుత్వాన్ని తెలుగుదేశం బలపరుస్తున్నది కాబట్టి మేము చేటికి మాటికి వాకౌట్ చేసి వ్యతిరేకించాలని లేదు కాని జరుగుతున్న అవకతవకల విషయంలో, ఈ పనుల్లో అవినీతి జరిగిన విషయాన్ని మేము గొంతెత్తి చెబుతున్నప్పటికి ప్రభుత్వం ఇప్పటికయినా అర్థం చేసుకోవడం లేదు సుబ్బరామిరెడ్డి గారితో ఇప్పటికయినా ఎంక్వయిరీ చేయించి ఈ శాసనసభ సమావేశాలు ముగిసే 31వ తేదీ లోపల రిపోర్టు సమర్పిస్తారా అని అడుగుతున్నాను అశోక్ గజపతి గారికి మేము నిరసన తెలియజేస్తూ ఎప్పటిలోగా నివేదిక సమర్పిస్తారో చెప్పాలని కోరుతూ నిరసన తెలిపినప్పటికీ వాకౌట్ చేయకుండా కూర్చుంటున్నాను

304ఎ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశము పశ్చిమ గోదావరి జిల్లాలో జన్మభూమి నిధుల దుర్వినియోగము గురించి

శ్రీ ఎంకా సత్యనారాయణ – అసలు మీమంచి కోసం చెప్పినా మీరు వినిపించుకునే స్థితిలో లేరు మీరు చేసిన పనిలో మొత్తం ఫ్రాడ్ ఉందని చెప్పడం లేదు. చేసిన వర్క్ కంటె ఎక్కువగా మీరు పేమెంట్ చేశారు, కావాలంటే చూడండి. ఒక ఫర్లాంగు మీనమాయించి, ఒక కిలోమీటరు మీనహాయించి అంతా అయిపోయిందని వ్రాశారు మీరే యింకా పని ఉందని అంటున్నారు. అసలు ఉన్నదే తక్కువ వర్క్ అందులో మళ్లీ అసంపూర్తిగా చేశారు, మీరు యిచ్చిన రిపోర్టులో టెక్నికల్‌గా మీస్టేక్ ఉందని అంటున్నారు పొడ్డాలిక్ పరిక్యులర్స్ తప్పుగా ఉందని వ్రాశారు ప్లెపుల్లెను తక్కువగా ఉందని వ్రాశారు. సోప్ కట్ చేయలేదని వ్రాశారు. ఆవిధంగా చేస్తే నష్టం వస్తుందని చెప్పాం దీనిగురించి ఆలోచించడం మానేసి, మీరేదో గిరాగారా తిప్పి కన్‌ఫ్యూజ్ చేయడానికి ప్రయత్నం చేయకండి, పొరపాటు జరిగింది బాధ్యుల్నెన వారి మీద చర్యలు తీసుకోవడానికి మీరు నిరాకరిస్తున్నారు మీ ఆఫీసర్ సుబ్బరామిరెడ్డిగారు ఉన్నారు కదా ఆయన చక్కగా పనులు చేస్తారు నిజాయితీగలవారు, ఆవిధంగా చేస్తున్నారు కాబట్టి పని యిచ్చారు తెలుగుదేశానికి చెందిన ఛైర్‌పర్సన్లు యిన్వాల్వ్ అయ్యారు కాబట్టి దీన్ని నిజాయితీపరులకు అప్పజెప్పితే అన్ని వివరాలు బయటకు వస్తాయి. మీరు హౌస్‌కమిటీకి ఒప్పుకోరు, సుబ్బిరామిరెడ్డిగారిని ఒప్పుకోరు

Sri P. Ashok gajapathi Raju.- I said that I will get it enquired by the Officers' Committee. How can I say his name, since I don't know his name? If you want I will ask Sri Subbirami Reddy to enquire into the matter.

Mr. Dy.Speaker:- Enquiry will take place

శ్రీ పి రామస్వామి – గుమ్మడికాయల దొంగ ఎవరంటే వాళ్లెందుకు సార్ భుజాలు తడుముకుంటారు

రంగారెడ్డి జిల్లాలోని మజిక్కొండ గ్రామములో ఇండియన్ బిజినెస్ స్కూలు ఏర్పాటు గురించి-

శ్రీ పి. జనార్ధనరెడ్డి – అధ్యక్షా, ఈ బిజినెస్ స్కూల్‌కు సంబంధించి, మేము హౌస్ మొదల్నెనప్పటినుంచీ, చర్చ చేయాలని 304 క్రింద నోటీసు యిచ్చినా, 15 రోజుల నుంచి అడుగుతున్నా మాట్లాడడానికి అవకాశం రాలేదు చిట్టచివరికి ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంటు యిచ్చిన దానిమీద కూడా మాట్లాడనీయకుండా, సభాసమయాన్ని సేవ్ చేయాలనే ఉద్దేశ్యంతో చివరికి ఈ అవకాశం వచ్చింది ఈ ఇండియన్ బిజినెస్ స్కూలుకు సంబంధించి 6-9-98 నాడు ఒక Memorandum of Understanding చేసుకోవడం జరిగింది

మన రాష్ట్రప్రభుత్వం తరపున గవర్నరుగారి తరపున ప్రిన్సిపల్ సెక్రటరీ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సంతకం చేశారు ఇండియన్ బిజినెస్ స్కూలు తరపున ఎల్ అండ్ టి కు చెందిన అనిల్ అంబానీ, హౌసింగ్ డెవలప్‌మెంటు ఫైనాన్స్ కార్పొరేషనుకు చెందిన దీపక్ పరేఖ్, ఐసిఐసిఐ కు చెందిన కె సి కామత్ మహీంద్రా గ్రూపుకు చెందిన ఆనంద్ మహీంద్రాగారు, గోద్రేజ్‌కు చెందిన ఆదిగోద్రేజ్‌గారు, బిర్లాగారు దానిపైన సంతకం చెయడం జరిగింది రంగారెడ్డిజిల్లా రాజేంద్రనగర్ మండలంలోగల మన్నెంకొండ గ్రామంలో జాగీరుకు చెందిన సర్వే నెం 303 210, 211 లలో 250 ఎకరాల భూమిని ఇండియన్ బిజినెస్ స్కూలుకు యివ్వాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయించడం జరిగింది 6 9 98 నాడు Memorandum of Understanding చేసుకుంటున్నపుడు కెబినెట్ ఏమైనా డెసిషన్ తీసుకున్నదా లేదా తెలపాలని కోరుతున్నాను ఇండియన్ బిజినెస్ స్కూల్‌కు సంబంధించి చేసుకున్న Memorandum of Understanding లో 20 అంశాలు పెట్టాము అవన్నీ కూడా ఐటిఎస్ వారికే ఫేవర్‌గా ఉన్నాయి, లాభదాయకంగా కూడా ఉన్నాయి ఐటిఎస్‌కు సంబంధించి అందులో పెద్దపెద్ద పారిశ్రామికవేత్తలు యిండస్ట్రియలిస్టులు ఉన్నారు ఇండియన్ బిజినెస్ స్కూలుకు చెందిన కొంతమంది యిండస్ట్రియలిస్టుల కలసి మహారాష్ట్రకు వెళ్లి మహారాష్ట్ర గవర్నమెంటును కలిశారు మహారాష్ట్రలో ఈస్కూలు పెడతాం, మాకు కావలసిన స్థలం యివ్వమని కోరారు అదేవిధంగా కర్నాటకు కూడా వెళ్లారు, అక్కడ కూడా స్కూలుకు స్థలాలు యివ్వండి కనీసం వసతులు కల్పించడని అడిగారు అదేవిధంగా తమిళనాడుకు వెళ్లి చెన్నైలో బిజినెస్ స్కూలు పెడతాం మాకు వసతులు కల్పించడని కోరారు మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా మురళి మనోహర్‌జోషిగారు ఉన్న సమయంలో ఈ యిండస్ట్రియలిస్టులు వెళ్లి, బిజినెస్ స్కూలుకు స్థలం యివ్వమని అడిగినపుడు, మీరు మా రాష్ట్రంలో బిజినెస్ స్కూలును పెట్టుకున్నట్లయితే 50 శాతం సీట్లు మారాష్ట్రంలో చదువుకునే విద్యార్థులకు యివ్వాలని అపుడే నదుపాయాలు కలుగ చేస్తామని కండిషన్ పెట్టారు అదేవిధంగా కర్నాటక ముఖ్యమంత్రి జె హెచ పటేల్‌గారు కూడా యివే కండిషన్స్ పెట్టారు, మా కర్నాటక రాష్ట్రంలోని విద్యార్థులకు 50 శాతం సీట్లు యివ్వాలి అపుడే మీకు వసతులు కల్పిస్తామని వారు 50 శాతం రిజర్వేషన్ కోరడం జరిగింది తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి కూడా యివేకండిషన్స్ పెట్టారు, 50 శాతం సీట్లు తమ రాష్ట్ర విద్యార్థులకు రిజర్వ్ చేయాలని కోరారు కాని మన రాష్ట్రముఖ్యమంత్రిగారు ఎందుకో ఏమోగాని ఎల్ అండ్ టి మీద ప్రేమో శేక అంబానీ మీద ప్రేమో, వేరే వ్యాపారస్థుల మీద ప్రేమో వారికి 250 ఎకరాలను అప్పజెప్పడం జరిగింది ఈరోజు ఆ 250 ఎకరాల భూమి కొన్ని కోట్ల రూపాయల పిలువైన భూమి రాష్ట్ర ముఖ్యమంత్రిగారు వారికి 21 కండిషన్స్ పెట్టి, వారు ఏది చెబితే అది విని, మాకెటువంటి అభ్యంతరం లేదు, వారు ఏది చేసినా అభ్యంతరం లేదని ఒప్పుకోవడం జరిగింది ఒక్క ఎకరం రూ 25 వేల చొప్పున యివ్వడం జరిగింది సుమారు రూ 62 50 లక్షలు దానికి వచ్చిన పిలువ అందులో 11 మంది పెద్ద పారిశ్రామిక వేత్తలున్నారు మన ముఖ్యమంత్రిగార్కి ఎవర్నైతే 'బెస్ట్ బిజినెస్‌మేన్' అని బిరుదు యిచ్చారో, వారిలో ఈపది మంది పారిశ్రామిక వేత్తలు ఉన్నారు

3.40 ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి బెస్ట్ సి ఎం ఎవార్డ్ ఇచ్చినందుకు మేము బాగా మ[illegible]రంతోషపడేవాళ్ళం కాని బెస్ట్ బిజినెస్‌మన్ ఎవార్డ్ వచ్చిందంటే ఎందుకు వచ్చిందో నాకు అర్థం కాని పరిస్థితి ఉందని చెపితివేస్తున్నాను

క్కే ఎదియం లోకేష్ బెస్ట్ సి ఎం ఎవార్డ్ కూడా వచ్చింది

లోకేష్ కాంగ్రాచ్యులేషన్స్ – వచ్చింది, వచ్చింది, టాటా, బిర్లా బెస్ట్ సి ఎం ఎవార్డ్ ఇచ్చారు ఈ మధ్యనే ఎలక్షన్లలో బెస్ట్ సి ఎం ఎవార్డ్ కోసుకోండి జన్మభూమి గురించి చెప్పలేదండి అన్నారు మళ్ళీ వెనక్కి తగ్గిపోయారు ఇక మీద్వారా మనవి చేసేది ఆ భూమికి రూ 62 50 000 ల రేట్‌ను ఫిక్స్ చేసారు కాని అది సుమారు 62 కోట్ల రూపాయల విలువైన భూమి అన్ని కోట్ల విలువైన భూమిని రూ 62 50 000 లకు ఇస్తామంటే ఎవరు వద్దనే పిచ్చివాళ్ళు ఎమిటోగారూ మన దగ్గర అక్కడ ఇన్ను రెగ్యులరైజ్ చెయ్యడానికి 40 వేల రూపాయలైనా 50 వేల రూపాయలైనా ఒకేసారి అంటే ఒకే ఇన్‌స్టాల్‌మెంట్‌లో కట్టమంటారు 60 గజాల స్థలంలో ఇల్లు వున్న పేదవారి ఇంటి ప్రక్క 15, 20 గజాల స్థలం వుంటే మార్కెట్ రేట్ నిర్ణయించి ఒకే ఇన్‌స్టాల్‌మెంట్‌తో ఆ డబ్బును వసూలు చెయడం జరుగుతున్నది మంత్రులుగానే ఇంకెవరైనాగాని రెకమండ్ చేస్తే అప్పుడు కలక్టరు గారికి జాలి కలిగి ఇన్‌స్టాల్‌మెంట్‌కు అవకాశం ఇవ్వడం జరుగుతుంది అలాంటి పరిస్థితి వున్నప్పుడు ఇక్కడ టాటా బిర్లా ఎల్ అండ్ టి కి సంబంధం వున్న వాగికి అంబానీ, కామత్ అలాంటి వ్యక్తులు వున్నదానికి 6 ఇన్‌స్టాల్‌మెంట్స్ అని చెప్పడం జరిగింది వారు 6 ఇన్‌స్టాల్‌మెంట్స్ డబ్బులు చెల్లించవచ్చని చెప్పడం జరిగిందని మనవిచేస్తున్నాను అంతే కాకుండా ప్రభుత్వ ఖర్చుతోనే వారికి టు–వే రోడ్డును వేసి ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది అంతే కాకుండా ప్రభుత్వ ఖర్చులోనే మంజీరా పైప్‌లైనును అక్కడిదాకా తీసుకుపోతామని చెప్పిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుగారు వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఇక్కడ రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే మునిసిపాలిటీలలో 12 పర్సెంట్ స్టాంప్ డ్యూటీ, 1 పర్సెంట్ రిజిస్ట్రేషన్ ఫీజు – మొత్తం 13 పర్సెంట్ ఖర్చు భరించవలసి వస్తున్నది కాని అంబానీ, బిర్లా, కామత్ – అలాంటి వారికి రూ 62 50.000 రూ లకు భూమి ఇచ్చి ఆ భూమిని రిజిష్టర్ చేయడానికి అయ్యే 13 పర్సెంట్ ఖర్చును అంటే సుమారు 10 లక్షల రూపాయలను కూడా వారికి మాఫీ చేయడం జరిగిందినే విషయం మీదృష్టికి తెస్తున్నాను అంతేకాకుండా అక్కిడిదాకా పవర్‌లైన్‌ను కూడా తీసుకుపోవడం జరిగిందని మనవిచేస్తున్నాను వారికి నీటిని కూడా 15 రూపాయలకు లీటర్ చొప్పున ఇస్తామన్నారు పైగా వారికి ఇచ్చిన 250 ఎకరాల భూమిలో ఎలాంటి వస్తువులు దొరికినా వారికే వదలివేయడం జరుగుతుంది, మనం క్లెయిమ్ చేయడం జరగదని చెప్పడం జరిగింది అనాడు జాగీర్లు వున్నప్పుడు రాజులు, మహారాజులు పరిపాలించినప్పుడు ఏ భూమిలో ఏమి వున్నాయో మనకు తెలియదు ఇప్పుడు కొన్ని చోట్ల రంగురాళ్ళు దొరకడం మనం చూస్తున్నాం అదేవిధంగా ఈ భూమిలో ఏమి దొరికినా మీరే తీసుకొండి అని ఆ

ఇండస్ట్రియలిస్ట్స్‌కు అప్పగించడం జరిగింది అదేవిధంగా కరెంటు వస్తుంది విషయానికి వస్తే ఒక లక్ష యూనిట్లవరకు రూ 2 44 పైసలు వొప్పున లక్ష యూనిట్లు దాటితే రూ 2 85 పైసల చొప్పున, 2 లక్షల యూనిట్లు తరువాత రూ 3 5 పైసల చొప్పున సరఫరా చేస్తామని చెప్పడం జరిగింది అంతేకాక అక్కడ ఇర్మింగ్స్ నిర్మాణం కోసం వారికి సహరించడానికి ప్రభుత్వం ఒక నోడల్ ఆఫీసర్‌ను నియమించడం జరుగుతుంది అదేవిధంగా ఐ ఐ ఐ టీ గురించి మనం డిస్కస్ చేసాం అక్కడ 500 స్క్వేర్ ఫీట్ల స్థలం రెండు సంవత్సరాల వరకు ఎలాంటి రెంట్ లేకుండా అప్పగిస్తున్నారు, ప్రభుత్వం తరపున 4 ఫోన్స్ కనక్షన్స్ ఇస్తున్నారు, ప్రభుత్వం తరపున ఒక ఐ ఎ ఎస్ ఆఫీసర్‌ను నియమించి మీకు కావలసిన వసతులను సమకూరుస్తామని చెప్పడం జరిగింది ముఖ్యంగా ఇండియన్ బిజినెస్ స్కూల్‌లో కనీసం స్వీపర్ ఉద్యోగాలలో ఎక్కువుల్ని నియమించాలన్నా అది వారి ఇష్టాఇష్టాలకే వదలివేసారు ఇండియన్ బిజినెస్ స్కూల్ మేనేజ్‌మెంట్ తన ఇష్టం వచ్చినట్లు ఎపాయిమెంట్స్ చేసుకోవచ్చు కనీసం స్వీపర్ ఉద్యోగాలక్కూడా ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజినుంచి ఇక్కడి అభ్యర్థుల్ని తీసుకొంటామని మాట ఇవ్వలేదు నేను మనవిచేసాను మహారాష్ట్ర ముఖ్యమంత్రిగాని, కర్నాటక ముఖ్యమంత్రిగాని, తమిళనాడు ముఖ్యమంత్రిగాని వారి వారి రాష్ట్రాలలో ఇలాంటి బిజినెస్ స్కూల్ వస్తే తమకు కనీసం 50 పర్సెంట్ రిజర్వేషన్ కావాలని కోరడం జరిగింది, కాని ఇక్కడ ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తే వసతులు కల్పించిన తరువాత ఇక్కడ విద్యావంతులైన యువకులు ఇక్కడ ఇండియన్ బిజినెస్ స్కూల్ వస్తే తమకు ఉద్యోగాలు వస్తాయని ఎదురు చూస్తే వారికి ఉద్యోగావకాశాలు కల్పించవలసి వుండే, కాని అట్టా కాని ఉద్యోగాలకు వరల్డ్ లెవల్లో కాంపిటీషన్ వుందని మనవిచేస్తున్నాను స్కూల్‌లో అడ్మిషన్ వ్యవహారం కూడా పూర్తిగా వారికే వదలివేసారు వారు ఎవరినైనా అడ్మిట్ చేసుకోవచ్చు అందులో మనం కోక్యం చేసుకోకే వీలులేదని కూడా మీ దృష్టికి తెస్తున్నాను బిజినెస్ స్కూల్ మీ రాష్ట్రంలో రాకుండా లేదు ఆంధ్రప్రదేశ్‌లో వస్తోందని మహారాష్ట్ర ముఖ్యమంత్రిగారితోగాని, కర్నాటక ముఖ్యమంత్రిగారితోగాని చెబితే వారు అన్నది ఏమిటంటే అందులో 50 పర్సెంట్ ఉద్యోగాలలో విద్యావంతులైన మా యువకులకు రిజర్వేషన్ లేనప్పుడు అలాంటి స్కూల్ మాకు అవసరంలేదని అన్నారు అయితే మనం కొన్ని కోట్ల రూపాయల వీలుచేసి 250 ఎకరాల భూమి ఇచ్చాం ఇందాకా జన్మభూమిపై డిస్కషన్ జరిగింది జన్మభూమి కార్యక్రమంలో ఒక కాలువకు సంబంధించిన పని చేయాలన్నా 30 పర్సెంట్, 50 పర్సెంట్ ఇవ్వాలంటున్నారు కాని ఇక్కడ ప్రభుత్వమే కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి రోడ్లు వేస్తామంటున్నది అదేవిధంగా అన్‌ఇంటరప్టెడ్ పవర్ సప్లయి చేస్తామంటున్నారు, కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి వాటర్ పైప్‌లైన్స్ వేస్తామంటున్నారు అదేవిధంగా రిజిస్ట్రేషన్ ఖర్చు లేకుండా మినహాయింపు ఇచ్చారు ఈరాష్ట్రంలోని నిరుద్యోగులైన విద్యావంతులు తమకు ఉద్యోగాలలో రిజర్వేషన్ వుంటుందేమో అని ఎన్నో ఆశలు పెట్టుకొన్నా అలాంటి రిజర్వేషన్ లేకుండా వరల్డ్ లెవల్లో కాంపిటీషన్ పెట్టారంటే ఇది ఎంతో విచారకరంగా వుందని మనవి చేస్తున్నాను· మహారాష్ట్ర ముఖ్యమంత్రి, కర్నాటక ముఖ్యమంత్రి, తమిళనాడు

ముఖ్యమంత్రి మాదిరిగా అందులో మన రాష్ట్రి విద్యార్థులకు అడ్మిషన్ వుండాలనే కోరిక మన ముఖ్యమంత్రిగారికి లేదని మీ దృష్టికి తెస్తున్నాను ఈనాడు 250 ఎకరాల భూమిని ప్రభుత్వం ధారదత్తం చేస్తున్నా మన రాష్ట్రానికి ఏమి ప్రయోజనం కలుగుతోందో ఒక్కసారి ఆలోచించాలని మనవిచేస్తున్నాను గతంలో ధూల్‌పేటలో గుడంబా అమ్మే కుటుంబాలవారు ఒక్కసారి ఆలోచించాలని మనవిచేస్తున్నాను గతంలో ధూల్‌పేటలో గుడంబా అమ్మే కుటుంబాలవారు వంద సంవత్సరాల క్రితం నానక్‌రామ్ గుడాకు వచ్చి వ్యవసాయం చేసుకొంటూ వారి కుంటుంబాలతో సహా అక్కడ నివసిస్తుంటే ఆ 50 కుటుంబాలవారికి ఇప్పుడు ఇబ్బంది కలుగుతోంది దేవేందర్‌గౌడ్ గారికి తెలుసు వారిలో బలహీన వర్గాలకు చెందినవారు హరిజనులు, గిరిజనులు – అలాంటివారు అక్కడ వ్యవసాయం చేస్తుంటే వారికి ఒక్క మాట కూడా చెప్పకుండా ఆ భూమినంతా బిజినెస్ స్కూల్ వారికి అప్పగించి, ఈ రోజు పోలీస్ ఫోర్స్‌ను ఉపయోగించి అక్కడ పంటలను పాడు చేయడం జరుగుతోందనే విషయం మీ దృష్టికి తెస్తున్నాను కావాలంటే ఆఫోటోలు కూడా మీకు పంపుతాను ఆస్థలాన్ని బిజినెస్ స్కూల్‌కు అప్పగింపడంవల్ల వారెంత బాధపడుతున్నారో మీరు మూడాలి పేద రైతులను ఈ ప్రభుత్వం ఆదుకొంటుంది అనుకొంటే ఈవిధంగా చేస్తున్నది ఇండియన్ బిజినెస్ స్కూల్ వారికి ఎకరం 25 వేల రూపాయల చొప్పున ఆ భూమిని ఇస్తున్నారు అయితే అక్కడి రైతులు ఆ భూమిని తమకు ఇస్తే డబుల్, ట్రిబుల్ రేటు కేడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు

3 50 మాదాపూర్‌లో గాని, గుట్టల బేగంపేటగాని, శేరిలింగంపల్లి మండలాలో భూమి
మ్ము పిలువ పెరగాలని చేయడం జరిగిందని నేను ఉదయమే చెప్పాను అందుకని వేలాది ఎకరాల భూమిని కొనడం జరిగింది భూముల పిలువ పెంచడానికి ఇటువంటి సంస్థలకు యిచ్చి అన్యాయంచేస్తున్నారు ప్రజలకొరకు చేయడంలేదు విద్యార్థులు ఎన్నో ఆశలు పెట్టుకుని ఉన్నారు ఈరోజు వారికి 50 శాతం రిజర్వేషన్ ఇవ్వడం లేదు వేరే రాష్ట్రాల వారు 50 శాతం సీట్లు అడిగారు, వారు దాని మీద పట్టించుకోలేదు దళిత రైతులు, వ్యవసాయం చేసుకునేవారు మొరపెట్టుకున్నా కూడా వారికి యివ్వడం జరిగింది సుమారు 60 సంవత్సరాల నుంచి అక్కడ వ్యవసాయం చేసుకుని, పంటలు పండిస్తున్నారు అటువంటి రైతులను కాదని వారికి యివ్వడం జరిగింది రాష్ట్రంలో వుండె విద్యార్థులకు యీ విధంగా ఇబ్బందిపెట్టడం జరిగింది మన దేశంలో పెద్ద పెద్ద సంస్థ లున్నాయి ప్రపంచంలో ప్రఖ్యాతిగాంచిన సంస్థలు ఉన్నాయి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కాన్‌పూర్, మద్రాసు, : బొంబెలలో వున్నాయి అక్కడ రిజర్వేషన్ వుంది మొన్న ఎడ్వర్డయిజ్ మెంట ఇచ్చారు బలహీనవర్గాలకు ఎస్‌సి, ఎస్‌టి వారికి రిజర్వేషన్ ఆ సంస్థలలో పెట్టారు ఇది మీ ఆనియా? ప్రపంచంలో వేరుగా వుందా? ఆంధ్రప్రదేశ్ భారత దేశంతో పిడిపోతున్నదా? భారత రాజ్యాంగానికి లోబడి పనిచేయాలి వేరే విధంగా పని చేయకూడదు? వ్హాకోర్టు జడ్జిమెంటు వచ్చిందని చెప్పవమ్మ న్యాయదేవతకు కళ్ళకు బట్ట కట్టడడం జరుగుతున్నది కళ్ళు కనిపించవు న్యాయదేవత కళ్ళకు బట్ట కట్టడడం

జరుగుతున్నది కళ్ళు కనిపించవు న్యాయదేవతకు కళ్ళకు బట్టకట్టుకుని వుంటుంది హైకోర్టులో కూడారాష్ట్ర విద్యార్థులకు న్యాయం జరగలేదని నంకూపథంగా తెలియచేస్తున్నాను హైకోర్టు జడ్జిమెంటు వచ్చిందని ఇచ్చామంటున్నారు దళితులకు హైకోర్టులో అన్యాయం జరిగింది డివిజనల్ బెంచికి సుప్రీంకోర్టుకు పోవడం జరుగుతుంది ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాకుండా ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంటు సంస్థలు ఇంటర్‌నేషనల్ లెవెల్‌లో ఫేమస్‌గా వున్నాయి కాంపిటిషన్‌గా వుంది అహ్మదాబాదులో బెంగుళూరులో, కలకత్తాలో వున్నాయి· మీద్వారా మనవి చేసేది ఏమిటంటే

శ్రీ టి దేవేందర్ గౌడ్ – ఆనరబుల్ మెంబరు మాట్లాడుతున్నారు వీటిపైన, దీనికి సంబంధించిన అభిప్రాయం తెలియచేయవచ్చు హైకోర్టులో అన్యాయం జరిగిందని, జడ్జిమెంటు యీ విధంగా వచ్చిందనే మాట యీ హౌసులో వారు చెప్పడం భావ్యం కాదని మనవి చేస్తున్నాను, Comments should not be made on the Judgement of the High Court

శ్రీ పి జనార్థన రెడ్డి – కోర్టులో సింగిల్ బెంచిలో జరిగితే, డబుల్ బెంచికి పోయే అవకాశం వుంది వారి బాధ ఏమిటో మీదృష్టికి తెస్తున్నాను· ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ సంస్థలో కూడా రూలు ఆఫ్ రిజర్వేషన్ వుంది అట్ ఇండియా మెడికల్ సైన్స్‌స్ అనే పెద్ద సంస్థవుంది ఢంబనగరాలలో వుంది ఇటువంటి సంస్థలలో కూడా రూలు ఆఫ్ రిజర్వేషన్ వుంది ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సంస్థలు మన దేశంలో ఉన్నాయి వాటిలో కూడా రిజర్వేషన్ వుంది

(గౌ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

ఇందులో ఎందుకు రిజర్వేషన్ లేదు దీని ప్రత్యేకత ఏమిటి? నాకు అర్థం కాని పరిస్థితి వుంది ఈ రాష్ట్రప్రభుత్వం విద్యార్థులకు సహాయం చేసేది పోయి సెబరాబాదు అని పెడుతున్నారు దాని కోసం అక్కడ వుండె పేద ప్రజలకు, పేద రైతులను తొలగించారు వీరికి కావలసిన భూములు కొన్నారు కోట్లాది రూపాయలు వీలువగల భూమిని ముఖ్యమంత్రిగారికి సంబంధించినవారు గాని, వాటి వీలువ పెంచాలనే ఉద్దేశ్యంతో యీ రోజు, యీ సమస్యలను తీసుకురావడం జరిగింది ఎవరు అయితే బిల్డర్సు ఉన్నారో, వారు అందరూ, ఎడ్వాన్సుగా వస్తున్నారు ఇవన్నీ ఇన్స్టిట్యూషన్స్ వస్తున్నాయని, ఉద్దేశ్యంతో స్థలాలు కొన్నారు క్రొన్ని వేలాది ఎకరాలు కొన్నారు లావని పట్టాలు కూడా కొనడం జరిగిందని మంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది పేద ప్రజానికానికి ఆ ప్రాంతంలో వుండకుండా యా రాష్ట్రముఖ్యమంత్రి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని ఐఎస్‌బి సంస్థను పెడుతున్నారు ఇక్కడ చుట్టు ప్రక్కల ఏమీ రాకూడదని,

వీన్ని ఇళ్ళు రాకూడదని చేస్తున్నారు కాంగ్రెసు ప్రభుత్వంలో వారికి లాండు ఎలాట్‌మెంటు చేయడం జరిగింది సెంట్రిల్ యూనివర్సిటికి ఇవ్వడం జరిగింది టెలిఫోన్ డిపార్ట్‌మెంటుకు యివ్వడం జరిగింది ఏది అయినా రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతినకూడదు సెంట్రిల్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్‌లో పేమస్ అయిన సంస్థ అక్కడ కూడా రిజర్వేషన్ కల్పిస్తున్నారు అక్కడ యిరోజు విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నారు కాని, యిదీ విద్యార్థులకు దళితులకు లాభం చేస్తుంచా మహారాష్ట్ర బేక్ మినిష్టరు గారు, కర్నాటక బేక్ మినిష్టరుగారి తమిళనాడు బేక్ మినిష్టరుగాని 50 పర్సెంటు రిజర్వేషన్ కావాలని యూ స్టంట్‌ను డిమాండు చేయడం జరిగింది మీరు కూడా 50 శాతం సీట్లు తీసుకుని దళితులకు ఇబ్బంది లేకుండా చేయడం యించిదన్నారు పెద్దపెద్ద సంస్థలకు, పారిశ్రామిక క్షేత్రాలకు, అంబానీ ఎల్ అండ్ టి సంబంధించిన వారికి కాకినాడ పోర్టును ఇస్తున్నారు పెట్రోకెమికల్స్‌ని ఎల్‌అండ్‌టి వారికి ఇస్తున్నారు తిరుమలకు సంబంధించిన క్యూ కాంప్లెక్సును కూడా వారికి ఇస్తున్నారు బెనామీగా ముఖ్యమంత్రిగారికి -

స్వీకరు –కంక్లూడ్ చేయండి?

(ఇంటరప్షన్)

శ్రీ పి జనార్దన్ రెడ్డి – ఎల్ అండ్ టి డైరెక్టరుగారు సంతకం పెట్టారు సార్

దేంట్లో మొత్తం రాష్ట్రాన్ని అంబానికి ఇస్తున్నారు కాకినాడ పోర్టు పెట్రోకెమికల్ సిటిగాని, ఎక్కడెక్కడో

మిస్టర్ స్వీకర్ – కంక్లూడ్ చేయండి? అయాం సారి

శ్రీ పి జనార్దన రెడ్డి – ఎక్కడెక్కడ ఇచ్చారో చెప్పాలి ప్రజల దృష్టికి తీసుకు వచ్చే బాధ్యత మాది సార్ రాష్ట్రాన్ని దారాదత్తం చేస్తున్నారు ఈ సి ఎం గారు

(ఇంటరప్షన్)

Sri Kanna Lakminarayana:- Theyare part and parcel of it.

తిరుపతి క్యూ కాంప్లెక్సు కూడా ఇచ్చారు ఏది అప్పచెప్పలేదు వారికి? ఏమి తప్పు మాట్లాడారని మైకు కట్ చేశారండి? మైకు కట్ చేయడం బాగాలేదు సార్

శ్రీ పి జనార్దనరెడ్డి:– వారికి మైకు ఇస్తారు నేను ఎల్ అండ్ టి అంటే తప్పా?

శ్రీ కన్నా లక్ష్మినారాయణ – యీ రాష్ట్రాన్ని ఎల్ అండ్ టికి తాకట్టు పెడుతున్నారు

శ్రీ పి జనార్ధనరెడ్డి – ఎల్అండ్టి కి సంబంధం అంటె, అంబానిదే సార్ అది

మిస్టర్ స్పీకర్ – అర్గ్యూ చేయకండి?

శ్రీ కన్నా లక్ష్మినారాయణ – ఎట్లాసార్?

Mr. Speaker:- I know how to tackle the issue. I am sorry. I have permitted you to speak only on the Indian School of Business

---- (Interruptions)

It is not the subject to open to all. You please confine to the subject

4 00 సా శ్రీ పి జనార్ధన రెడ్డి – మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో రిలయెన్స్ కంపెనీకి సంబంధం ఉందని ఇచ్చారు ఎల్ అండ్ టికి కూడా ఈయన డైరెక్టర్ అని చెప్పడం జరిగింది తప్పా? వారు ఇచ్చింది సబ్మిక్ట్ మేము చెప్పేది సబ్మిక్ట్ కాదా?

మిస్టర్ స్పీకర్ – ప్లీజ్ కంక్లూడ్

శ్రీ పి జనార్ధన రెడ్డి – అంబానికి ఇస్తున్నారు 250 ఎకరాలు ఎకరం రు 25 వేల చొప్పున ఇచ్చారు ఆరు వాయాదాలు, కరెంటీ వాటర్ రిజిస్ట్రేషన్ ఫ్రీ ఈరాష్ట్రంలో ఉండే విద్యార్థులు దీనిపై ఎన్నో కలలు కన్నారు ఫ్రెంచ్ ఇండియన్ బిజినెస్ స్కూల్ వస్తే రిజర్వేషన్స్ వచ్చి తాము కూడా చదువుకునే అవకాశం వస్తుందని అనుకుంటున్నారు కానీ ఇది ప్రపంచాంలోనే కాంపిటీషన్ ఉండి ఒక ఉద్యోగం రావాలన్నా, ఒక అడ్మిషన్ దొరకాలన్నా ఆ యజమాని దయ ఉండాలి

(బ్రేక్)
(ఇంటరప్షన్స్)

రంగారెడ్డి జిల్లాలోని మణికొండ గ్రామములో ఇండియన్ టీచినెస్ స్కూలు ఏర్పాటు గురించి.

శ్రీ కన్నా లక్ష్మినారాయణ – ఏట్లా అధ్యక్షా, బెల్ కొడతారు దీనం ఇవ్వండి చెప్పనివ్వండి

Mr. Speaker - You cannot dictate terms to the Chair,

శ్రీ పి జనార్ధన రెడ్డి – డిస్కస్ చేస్తున్నాము కదా?

Mr. Speaker - Already you have taken one hour time. I have been observing the proceedings from my Chamber

శ్రీ పి జనార్ధన రెడ్డి – 15 నిమిషాలు కాలేదు

Mr. Speaker - If you want to discuss, you discuss it. But I have been observing the proceedings from my Chamber. You have taken one hour time.

శ్రీ పి జనార్ధన రెడ్డి – డిస్రప్ట్ చేసినందువల్ల డివియేషన్ వస్తోంది డైవర్షన్ చెయ్యడానికి వేస్తున్నారేమో అర్థం కావడం లేదు మేము మాట్లాడుతుంటే, సి ఎం గారు వచ్చి ఒక స్టేట్‌మెంటు ఇచ్చారు 'మీరు మాట్లాడవద్దు' అంటే మాట్లాడలేదు ఆ తరువాత వారినీ మాట్లాడించారు అటువంటివి ఎలవ్ చేస్తారు ఇటువంటివి చెయ్యరు ఇది రాష్ట్ర భవిష్యత్తుకు మంచిది రాష్ట్ర విద్యార్థులకు మంచిది దళితులకు మంచిది సర్ నేను మాట్లాడుతుంటే మైక్ పోయింది మైక్ ఇవ్వండి మాగొంతు నొక్కేస్తున్నారు

Mr. Speaker - Today, I have to take up Revenue Demands You do whatever you want I don't mind I have to follow the procedure

శ్రీ పి జనార్ధన రెడ్డి – ప్రొసీజర్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాదు సి ఎం గారికి అదే ఉండాలి మంత్రులకు ఉండాలి అన్ని పార్టీలకు ఉండాలి నాలుగున్నర సంవత్సరాల నుంచి భరించలేక పోతున్నాము ఈ బాధ

Mr. Speaker - If the proceedings go like this, I have to do the same thing. Please conclude

శ్రీ పి జనార్ధన రెడ్డి – నేను మనవి చేసేది, వేరే రాష్ట్రాల ముఖ్యమంత్రులు రాష్ట్ర యువత గురించి, విద్యార్థుల గురించి, ఏరకంగా డిమాండ్ చేశారో చూస్తే, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారు తమ స్వార్థం కోసం చేసుకున్నారు కానీ రాష్ట్ర విద్యార్థులకోసం కాదు, రాష్ట్ర ప్రయోజనాల కోసం కాదు రాష్ట్ర ప్రయోజనాలను ఈ రోజు అంబానీకి, బిర్లాకు, ఎల్ అండ్ టికి తాకట్టు పెట్టడం జరిగింది ఇండియన్ బిజినెస్ స్కూల్ తమ స్వార్థం కోసం కోట్లాది రూపాయల ముడుపుల కోసం తీసుకున్నారు

Mr. Speaker:- You demand whatever you want You have not given notice under Rule 281. How can you make allegations? You are not following the procedure.

శ్రీ పి జనార్ధన రెడ్డి – వాస్తవాలు చెబుతున్నాను ఎంక్వయిరీ చెయ్యండి

మిస్టర్ స్పీకర్ – వాస్తవాలయినా, ఏమయినా కానీ ఫ్యాసిజర్ ఉండాలి ప్లీడ్ కంక్లూడ్

శ్రీ పి జనార్ధన రెడ్డి – దళితులను వ్యవసాయం చేసుకోనివ్వకుండా పోలీస్ పోర్స్‌తో పంటు నష్టం చేశారు సి ఎల్ పి డిలిగేషన్ వెళ్లి మాని రావడం జరిగింది

Mr. Speaker - Please conclude. It is already 4 00 p.m. We have to comlete the agenda

శ్రీ పి జనార్ధన రెడ్డి – రాత్రి గం ।। 00 వరకు గవర్నమెంట్ అజెండా కోసం కూర్చోబెడుతున్నారు ఇది ప్రజల అజెండా ఇంపార్టెంట్ ఇందులో ఏ రోజున ఎలాట్‌మెంట్ చేశారో ఆ రోజే క్యాబినెట్ డెసిషన్ అయిందా అనేది తెలియచేయాలి

Mr Speaker.- Today we cannot sit If you argue like this, I have to call another person. Please conclude.

శ్రీ పి జనార్ధన రెడ్డి – విద్యార్థులకు ఎటువంటి న్యాయం జరగడం లేదు దళిత క్రైస్తులు, బలహీన వర్గాలకు చెందిన వారు, ఎస్ సి , ఎస్ టి బి సి లను బలవంతంగా వెళ్లగొడుతున్నారు వారికి వ్యవసాయం చేసుకునేట్లు ఉంచాలి 50 శాతం రిజర్వేషన్ విధానం ఉండాలి దీనిలో గవర్నమెంట్ కంట్రోల్ ఏమీ లేదు వారికి కోపం వచ్చినా, ఏదయినా మిస్‌అండర్‌స్టాండింగ్ అయినా మూడు మాసాల తరువాత వెళ్లిపోతే, వారు కట్టిన ఇన్‌స్టాల్‌మెంట్స్ వాపస్ చేస్తామని అగ్రిమెంట్‌లో ఉంది ఇది న్యాయమా?

936 23 మార్చి, 1999 రంగారెడ్డి జిల్లాలోని మజీకొండ గ్రామములో ఇండియన్ బిజినెస్ స్కూలు ఏర్పాటు గురించి.

ఆ బిజినెస్ స్కూల్‌కి వెందిన వారు ముఖ్యమంత్రిగారి భుజాన చేయి వేసి మాట్లాడారు అవిధంగా రామకృష్ణగౌడ్ సి ఎం భుజాన చేయి వేసి

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ – మల్లేష్‌గారు మాట్లాడండి

శ్రీ పి జనార్ధన రెడ్డి – సర్ చెప్పనివ్వండి నేరు మనవి చేసేది మీరు వెంటనే అగ్రిమెంట్ క్యాన్సిల్ చెయ్యండి సర్మైన న్యాయం జరిగినట్లు అవుతుంది సర్ మ్నెక్ పోయింది

మిస్టర్ స్పీకర్ – మీరు డిమాండ్ చెయ్యండి

శ్రీ పి జనార్ధన రెడ్డి – మా బాధ ఏమంటే మీ వైపు చూడాలి మ్నెక్ మాసుకోవాలి మాట్లాడవలసింది ఆలోచించుకోవాలి ఇంత మెంటల్ టెన్షన్ పెడితే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ – ట్నిం మెయిన్‌టెయిన్ చెయ్యాలి చెయ్యకపోతే ఎట్లా?

శ్రీ పి జనార్ధనరెడ్డి – చాలా కాలం నుంచి ఎం ఎల్ ఎగా ఉన్నాను ఇటువంటి సిట్యుయేషన్ ఎప్పుడూ రాలేదు

Mr. Speaker - I am sorry. I have to answer to 294 Members.

శ్రీ బి దేవేందర్ గౌడ్ – నేను అప్పటి నుంచీ నేను అదే ఆశ్చర్య పోతున్నాను 5 నిమిషాలు మాట్లాడి, మళ్ళి రిపీట్ చేస్తారు పాయింట్ ఏమీ రావడం లేదు మాకు క్లారిటీ లేదు వారికి లేదు.

(ఇంటరప్షన్)

శ్రీ పి జనార్ధన రెడ్డి – చెవిటివాని ముందు శంఖం ఉదినట్లు ఉంది దున్నపోతు మీద వర్షం పడితే కదలిక లేనట్లు ఉంది నేను మనవి చేసేది, రాష్ట్ర విద్యార్థులకు ప్రయోజనం లేకుండా ఉంది దళితులకు వ్యవసాయం చేసుకునేందుకు లేకుండా ఉంది దీనిని వెంటనే నివారించాలి విద్యార్థులకు ప్రయోజనం లేదు కనుక వెంటనే క్యాన్సిల్ చెయ్యాలి

శ్రీ టి మల్లేష్ (ఆసిఫాబాద్) – అధ్యక్షా, మన రాష్ట్రంలో ఇండియన్ బిజినెస్ స్కూల్‌కి సంబంధించి మన రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి పెద్దయెత్తున రాయితీలు ఇచ్చి, కార్యక్రమాన్ని ప్రారంభించారు ముఖ్యంగా అమెరికాకు చెందిన రెండు ప్రముఖ బిజినెస్ స్కూల్స్‌కి సంబంధించి నార్త్ వెస్ట్రన్ యూనివర్సిటీకి సంబంధించి, జె ఐ కెల్లాగ్ స్కూల్ ఆఫ్ బిజినెస్, వార్టన్ స్కూల్ ఆఫ్ యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా వారి గ్రేడ్‌వెన్స్‌లో మన రాష్ట్రంలో ఇండియన్ బిజినెస్ స్కూల్‌ని ప్రారంభించడానికి ఏర్పాటు చేయడం జరిగింది సంతకాలు చేశారు కానీ మన రాష్ట్రం కంటే ముందు మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడులలో కూడా ఈ పాఠశాలను పెట్టాలని చాలా ప్రయత్నాలు చేశారు కాని కర్నాటక ప్రభుత్వం, తమిళనాడు మహారాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని విషయాల మీద అంగీకారం కుదరక, వారు పెట్టిన కండిషన్స్‌కు సిద్ధంగా లేక ఇండియన్ బిజినెస్ స్కూల్ ప్రారంభించడం సాధ్యం కాదని అన్న బ్యాక్‌గ్రౌండ్‌లో మన రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లాలోని మణికొండ వద్ద ఈ స్కూల్‌ని ప్రారంభించారు ముఖ్యంగా బడా పారిశ్రామిక వేత్తలు భారతదేశంలోని పెద్ద పారిశ్రామిక వేత్తలు పేరుపొందిన పారిశ్రామిక వేత్తలు హైదరాబాదుకు వచ్చి గౌరవ ముఖ్యమంత్రిగారితో చర్చించి ఒప్పందం చేసుకోవడం జరిగింది

4 10 సా ఈ బిజినెస్ స్కూల్‌కు సూత్ర బద్ధంగా మేము వ్యతిరేకం కాదు. కాని ముఖ్యంగా దీనికి సంబంధించిన దానిలో 250 ఎకరాల భూమి కేవలం ఎకరం 25 వేల చొప్పున ఇవ్వడం జరిగింది కాని వాస్తవానికి ఎకరం 25 లక్షల రూపాయల విలువ ఉందని చెబుతున్నారు ఇంత పెద్ద విలువైన స్థలంలో ఇండియన్ బిజినెస్ స్కూల్ వారికి ఇవ్వడం జరిగింది అంతే కాదు అక్కడ స్కూల్ కట్టే వరకు రోడ్లు వేయడం, ఎలక్ట్రిసిటీ సప్లయ్ చేయడం, రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ లేకుండా రాయితీలు కల్పించడం చేస్తున్నారు అనేకమైన విలువైన రాయితీలు కల్పించి రాష్ట్ర ప్రభుత్వం ఇండియన్ బిజినెస్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతోంది ఈ బిజినెస్ స్కూల్ పారిశ్రామిక వేత్తలు నిర్మిస్తున్నారు దీనికి సుమారు 95 మిలియన్ డాలర్లతో కూడిన ఖర్చు జరుగుతుందని అంచనా – 95 మిలియన్ డాలర్లు సూత్ర బద్ధంగా ఖర్చు చేయడం జరుగుతుందని తెలుస్తున్నది అందువల్ల ఇది ఇంత పెద్ద ఎత్తున ఖర్చు చేయబడి ఈ ఇన్‌స్టిట్యూట్ ఇక్కడకు రావడం తప్పు అనడం లేదు ప్రపంచ స్థాయిలో విద్యకు సంబంధించి గుర్తింపు రావడం మంచిదే కాని దీనిని ఇంత పెద్ద ఎత్తున ఖర్చు చేసి ప్రభుత్వ రాయితీలు ఇచ్చి ఇది ఎవరిదో స్వంతానికి దానం చేసే కార్యక్రమమా కాదు ప్రభుత్వ ఆస్తి అంటే రాష్ట్ర ప్రజల ఆస్తి ఈ రాష్ట్ర ప్రజలకు సంబంధించి దీనిలో ప్రత్యేకమైన ప్రతిపత్తి ఉండవలసిన అవసరం ఉంది

ముఖ్యంగా మన రాష్ట్రంలో ఉండే బీద విద్యార్థులకు, ఎస్ సి, ఎస్ టి విద్యార్థులకు సంబంధించి దీనిలో రిజర్వేషన్ ఉండవలసిన అవసరం ఉంది వారిని కూడ

చేర్చవలసిన అవసరం ఉంది పేద వారికి అవకాశాలు వచ్చే మాదిరిగా చేయాలి ప్రభుత్వం తరపున సహాయం చేస్తున్నందువల్ల, ప్రభుత్వం రాయితీలు కల్పిస్తున్నందువల్ల వీరిని చేర్చ వలసిన బాధ్యత మన రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది కోర్సు ఆర్డర్లు వేయవచ్చు కాని రాష్ట్ర ప్రభుత్వానికి సంపూర్ణమైన అధికారం ఉంది ఇది మన ప్రభుత్వం మర్చిపోవ డానికి లేదు అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది కాబట్టి రాజ్యాంగబద్ధమైన పద్ధతులలో చూసినప్పటికీ ఈ వెనుకబడిన కులాల వారికి సంబంధించి, ఎస్ సి , ఎస్ టి లకు సంబంధించి వారికి భవిష్యత్తులో ఈ రాష్ట్రంలో ఉండే వారికి రిజర్వేషన్స్ కలిగించి రూల్ ఫ్ రిజర్వేషన్ రాజ్యాంగ బద్ధంగా చేసి బిజినెస్ స్కూల్‌లో అవకాశాలు కలిగించవలసిన అవసరం ఉంది నా సలహా ఏమంటే ఇది మీరు చేయకపోతే మీరు అపవాదు పాలవుతారు మంచి చేయాలనే ఉద్దేశ్యం ఉన్నప్పుడు ఇది చేయకపోతే మంచి చేసినా కాని చెడుపేరు తెచ్చుకున్నవారవుతారు అందుకని చెడు పేరు తెచ్చుకోవద్దని ప్రభుత్వానికి చెప్పడం జరుగుతున్నది అలాంటి దానికి పోకుండా పేదవారికి, ఎస్ సి , -ఎస్ టిలకు, బలహీన వర్గాలకు ఈ రిజర్వేషన్ ఉండే మాదిరిగా ఈ రాష్ట్ర విద్యార్థులకు లాభం కలిగేలా చూడాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను ఇది మోడరన్ ప్రభుత్వం దీనిలో పెద్దపెద్ద పెట్టుబడిదారులు ఉన్నారు అమెరికా లాంటి దేశస్థులు ఈ దేశంలో వారి పెద్ద పెట్టుబడిదారులున్నారు వీరికి మాత్రమే ప్రభుత్వం అనుకూలంగా ఉందనే ముద్ర వేసుకో వద్దు ప్రభుత విధాన నిర్ణయాలలో స్పష్టమైన ప్రకటన ఈ రోజు చేయవలసిన అవసరం ఉంది ఈ రాష్ట్ర విద్యార్థులకు అశాజనకంగా ముందుకు పోయే విధానం ఉండాలని మీ ద్వారా కోరుతూ శెలవు తీసుకుంటున్నాము

శ్రీ ఎన్ రాఘవరెడ్డి – అధ్యక్షా బిజినెస్ స్కూల్ మన దగ్గర ఏర్పాటు చేస్తున్నారు దానికి ఇప్పుడు ప్రభుత్వం చెప్పిన దాని ప్రకారం 250 ఎకరాలు ఎకరం 25 వేల రూపాయలకు ఇస్తున్నారు స్టేట్ వరకు రోడ్‌వేసి ఇస్తున్నారు డ్రింకింగ్ వాటర్ పైప్‌లైన్ వేస్తున్నారు రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ చెల్లింపు నుంచి మినహాయింపు చేస్తున్నారు కరెంటు ఉచితంగా ఇస్తున్నారు వీరంతా ప్రపంచ పెట్టుబడిదారులు చిన్న వారు కాదు భారత దేశంలో ఉన్న పెట్టుబడి దారులంతా ఈ ఇండియన్ బిజినెస్ స్కూల్ యాజమాన్యం వారంటూ మీరే చెప్పారు "అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని రెండు ప్రముఖ బిజినెస్ పాఠశాలైన వార్ట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ పెన్సిల్వేనియా యూనివర్సిటీలోని జె ఎల్ కెల్లాగ్ ఆఫ్ బిజినెస్ పెన్సిల్వేనియా యూనివర్సిటీలోని వార్టన్ ఇండియన్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ వ్యవస్థాపకులు 2 9 1997 తేదీన ఎం ఓ యును సంతకం చేశారు" ఇది అమెరికాతో సహా ఇందులో ఉన్నారు మన దగ్గర ఇక్కడ ఎవరైనా చిన్న పరిశ్రమ పెట్టుకుంటానంటే వారినే కొనుక్కోమంటున్నాము ట్రాన్స్‌ఫార్మర్ తెచ్చుకోమంటున్నాము లైన్ ఖరీదు కట్ట మంటున్నాము అన్నీ చేసి ఉచితంగా ఈ బిజినెస్ స్కూల్‌కు ఎందుకు ఇస్తున్నామో నాకు అర్థం కావడం లేదు భూమి, నీరు రోడ్, కరెంట్ ఉచితంగా ఇస్తున్నాము రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుంది అనుకుంటే దీనిలో ఎంత శాతం రిజర్వేషన్ నిర్ణయించారు? మన

రాష్ట్రం ఇంత ప్రయోజనం పొందుతాము అన్న డబ్బు మాట ఎక్కడా లేదు మీరు ఏమన్నారంటే "హైదరాబాదులో ఐ ఎస్ బి ని స్థాపించిన తరువాత, ఈ స్కూలులో అనేక మంది ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు ప్రవేశం పొందగలరని ఆశించడమ్మైనది" అన్నారు అనేక మంది ఎలా పొందుతారో నాకు అర్థం కాలేదు అందులో రిజర్వేషన్ ఉందా? ఊరికే కాంపిటీషన్‌లో మొత్తం ప్రపంచంలో ఉండే విద్యార్థంతోపాటు వీరు ఉత్తీర్ణులై దానిలో ప్రవేశం పొందుతారా? అది ఏ రకంగానో అర్థం కాలేదు దయచేసి చెప్పండి ఈ పద్ధతిలో 250 ఎకరాల భూమి నిజంగా ఈ స్కూలుకు అవసరం లేదు అది వాడుకోకపోతే వాపసు తీసుకుంటామన్న షరతు లేదు ఆ రకంగా చూస్తే సమర్థించేందుకు లేదు బాగా ఉపన్యాసం అవసరం లేదనుకుని చెబుతున్నాను ఇప్పటికైనా ప్రభుత్వం ఈ పెట్టుబడిదారులకు, కోటీశ్వరులకు సహాయం కల్పించే పద్ధతి ఉపసంహరించుకోండి ఇప్పుడు మీరు పెట్టుబడి ఎందుకు పెడుతున్నారు? వారి అవసరాల కొరకు పెడుతున్నారు ఈ బిజినెస్ స్కూల్‌లో చదువుకున్నవారు మేనేజర్స్ అవుతారు ఇవన్నీ వారి సౌకర్యం కొరకు పెట్టినది ఇది పేద ప్రజల డబ్బు పైసాపైసా కూడబెట్టి ఇచ్చినది అలాంటిది ఇస్తున్నప్పుడు మనకు వచ్చే సౌకర్యం ఏమిటి? ఇది వరకు కార్పొరేట్ హాస్పిటల్స్ ఇచ్చాము భూమి ఇచ్చి 30 శాతం, 20 శాతం ఉచితంగా వైద్యం చేస్తారన్నారు హౌస్ కమిటీ కూడా వేశారు అది వెళ్ళి చూసి వచ్చింది వారు ఎవరికీ ఏమీ చేయడం లేదు అలాంటి వారికి సౌకర్యం కల్పించి పేద ప్రజల డబ్బు వారి కొరకు ఖర్చు చేసినందువల్ల రాష్ట్రానికి వచ్చే ప్రయోజనం ఏమిటో చెబితే తప్పకుండా ఇవన్నీ అర్థం చేసుకోగలుగుతాము లేకపోతే దీనిని ఏవిధంగా కూడా బలపరచేది కాదని మేము అభిప్రాయ పడుతున్నామని చెబుతున్నాను

మిస్టర్ స్పీకర్ – శ్రీ బాల్ రెడ్డి, ఓన్లీ టెన్ మినిట్స్

శ్రీ బద్దం బాల్ రెడ్డి – కష్టం సార్

మిస్టర్ స్పీకర్ – కష్టం అనుకుంటే అడ్జర్న్ చేద్దాము బికాజ్ సిటింగ్ ఫ్రమ్ ది మార్నింగ్

శ్రీ బద్దం బాల్‌రెడ్డి – అధ్యక్షా, ఇండియన్ బిజినెస్ స్కూల్ విషయంలో మా పార్టీ ఏమాత్రం వ్యతిరేకించదు కాని బిజినెస్ స్కూల్ మన రాష్ట్రంలో ఏ రకంగా స్థాపించబడింది, మిగతా రాష్ట్రాల పోటీ తట్టుకుని నిలబడింది అదంతా గొప్పగా చెప్పుకుంటున్నాము ఆ గొప్పతనం అంతా రాష్ట్ర ప్రజలు అనుభవించాలి మిగతా రాష్ట్రాలు ఎందుకు ఈ బిజినెస్ స్కూల్ వద్దన్నారో, ఏ కండిషన్ మీద వారు ఒప్పుకోవడానికి ముందుకు వచ్చారో మనకు తెలియదు కొన్ని పత్రికలలో వచ్చిన విధంగా చూస్తే బిజినెస్

స్కూల్‌కు మీగతా రాష్ట్రాలలో 50 శాతం రాష్ట్ర ప్రజలకు, విద్యార్థులకు మేనేజ్‌మెంట్ విషయంలో అడ్మిషన్ ఇవ్వమన్నారు ఆ రకంగా అడ్మిషన్ ఆ రాష్ట్రాలలో ఇవ్వము అని చెప్పి తరువాత ఈ రాష్ట్రానికి రావడం జరిగింది ఇక్కడకు వచ్చిన తరువాత వారికి ఆ రకంగా అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామంటే ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, దేశం అభివృద్ధి చెందాలన్నా మనం అన్ని సౌకర్యాలతో సహాయ సహకారాలు అందిస్తున్నాము కాని పేదవారికి అలా అందిస్తున్నామా? బాగా డబ్బున్న వారికి, కుబేరులకు, కోటీశ్వరులకు దేశ విదేశాలలో బాగా కోట్లు సంపాదించిన వారికి డాలర్లు సంపాదించిన వ్యక్తులకు ఈ సదుపాయాలు దక్కుతున్నాయి ఇప్పుడు రాఘవరెడ్డి గారు చెప్పినట్లుగా జన్మభూమి కార్యక్రమం తీసుకుంటున్నాము ఎక్కడైనా ఇవ్వాళ పని చేయాలంటే 50 శాతం, 30 శాతం స్లమ్ ఏరియాలో అయితే 15 శాతం కట్టమంటున్నాము వారికి రోడ్స్ ఇస్తున్నాము స్ట్రీట్‌లైట్స్ ఇస్తున్నాము వాటర్‌లైన్ డ్రింకింగ్ వాటర్ ఇస్తున్నాము రిజిస్ట్రేషన్ ఛార్జెస్ ఫ్రీగా ఇస్తున్నాము

4-20 సా పేదవాడికి అయిన రిజిస్ట్రేషన్ ఛార్జీలు, స్టాంప్ డ్యూటీలు తక్కువ చేయమని ఆంటే ప్రభుత్వం దగ్గర అసలే డబ్బులేదు, ఆర్థికంగా దెబ్బతిన్నది, రాష్ట్రాభివృద్ధి లేకపోతే, రాష్ట్ర సంక్షేమ కార్యక్రమాలు జరపాలంటే స్టాంప్ డ్యూటీ కంపల్సరీగా కట్టాలని చెబుతారు 6 శాతం వున్న దానిని 8 శాతం, 8 శాతం వున్న దానిని 14 శాతం పెంచి వాల్యుయేషన్ పెంచుకుంటూ పోయారు కానీ ఇక్కడ వీళ్లకు స్టాంప్ డ్యూటీ కూడా ఫ్రీ ఇక్కడ మాత్రం ఇన్ని కండిషన్స్ పెట్టారు మరి వీళ్లు ఎకరానికి రు 25 వేలు తీసుకుంటున్నారు ఎకరానికి రు 25 వేలు ఎందుకు తీసుకుంటున్నారు? అది కూడా తీసుకోకుండా ఉచితంగా ఇచ్చి వుంటే 50 శాతం రిజర్వేషన్ అడిగే హక్కు మనకు వుండేది అది కూడా కోల్పోయాము అన్ని సౌకర్యాలు ఇచ్చిన తరువాత మరి ఎకరానికి రు 25 వేలు ఎందుకు తీసుకోవాలి? అది కూడా ఫ్రీగా ఇస్తే 50 శాతం మనకు ఇవ్వాళ బిల్డర్స్‌వున్నారు అభ్యక్షా, గతంలో 30 శాతం, 70 శాతం వచ్చేది ఇప్పుడు రోజుకు రోజుకు పెరుగుతూ వున్న కోడ్ ల్యాండ్ వ్యాల్యూ పెరిగిన కొద్ది, ల్యాండ్ వ్యాల్యూ తక్కువ అయిన కొద్ది 50 శాతం, 50 శాతం పోతుంది మరి ఇక్కడ బిజినెస్ చేస్తున్నప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రిగారు బెస్ట్ బిజినెస్ అవార్డ్ పొంది, ఫ్యూచిక్ ముఖ్యమంత్రిగా పేరు సంపాదించుకున్న వ్యక్తి, స్వర్ణాంధ్ర రాష్ట్రాన్ని 2020 విజన్‌లో నిర్మాణం చేస్తాననే ధృడ సంకల్పంతో వున్న వ్యక్తి ఈ బిజినెస్ స్కూల్ విషయంలో మరి ధృడంగా ఎందుకు ఆనాడు మాట్లాడలేకపోయారు? 50 శాతం మన రాష్ట్రానికి, ఇక్కడున్న విద్యార్థులకు మనం వున్న రాష్ట్రాభివృద్ధికి అది కూడా ఆకాంక్షించవలసిన అవసరమే గదా? ఆ 50 శాతం కోల్పోయినందులకు నేను చాలా బాధపడుతున్నాను ఇవ్వాళ కోర్టు ఇచ్చిన తీర్పు హర్షించదగిన విషయమే కోర్టును తప్పు పట్టడానికి వీలులేదు కానీ ఎస్.సి , ఎస్ టి రిజర్వేషన్ విషయంలో తప్పుదారి పట్టారు- నేను గోదావరి జలాల విషయంలో జిల్లాల

వారేగా వెడితే అక్కడి జనం నన్ను నిలదీసి అడుగుతున్నారు ఏమయ్యా మీ పార్టీ ఎస్ సి , ఎస్ టి లకు వ్యతిరేకమా, నీవు ఎందుకు బిజినెస్ స్కూల్ విషయంలో మాట్లాడలేదనీ ప్రజలు నిలదీస్తున్నారు దాని గురించి నేను తమ ద్వారా కోరుతున్నది ఏమిటంటే ఇక్కడ రిజర్వేషన్ పాటించాలనా, లేదా? మన దగ్గర ఎడ్యుకేషన్‌లో, ఉద్యోగాలలో రిజర్వేషన్ పాటిస్తున్నప్పుడు ఈ బిజినెస్ స్కూల్ విషయంలో రిజర్వేషన్ ఎందుకు పాటించవద్దు పాటించవలసిన అవసరం వున్నది ఈ విషయం మరల ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలి రెండవది నిజంగా చెప్పాలంటే ఎం ఓ యు కింద 21-9-97 నాడే మన దగ్గర సంతకం చేసినారు అయితే మన రాష్ట్రానికి వచ్చినప్పుడు 250 ఎకరాల భూమిని ఇస్తున్నది అంటే రంగారెడ్డి జిల్లాలో మజిక్కొండ గ్రామం ఇది షేక్‌పేటకు దగ్గరగానే వున్నది అలాంటి సందర్భంలో పేద రైతుల భూములు తీసుకుని, లేకపోతే ఎస్టేన్‌మెంట్ ల్యాండ్ తీసుకుని వాళ్లకు అల్టర్‌నేట్‌గా ల్యాండ్ ఇవ్వాలి అయితే ఎస్టేన్‌మెంట్ ల్యాండ్ కానీ, ప్రభుత్వ ల్యాండ్ కానీ, లేకపోతే పేద రైతుల భూమి కానీ తీసుకుంటే వాళ్లకు ప్రత్యామ్నాయంగా ల్యాండ్ ఇవ్వాలి లేకపోతే వాళ్లకు మార్కెట్ రేటు కట్టివ్వాలి లేకపోతే ఇలాంటి బిజినెస్ డెవలప్‌మెంట్ విషయంలో పబ్లిక్ పర్పస్ కింద తీసుకున్నప్పుడు ఏ ఇండస్ట్రీ పెట్టినాకూడా, ఏ యొక్క సంస్థ వచ్చినా కూడా కాలేజ్ కానీ, యూనివర్సిటీ కానీ వచ్చినా అక్కడుండే ప్రతి కుటుంబానికి ఉద్యోగావకాశం కల్పించాలి ఈ బిజినెస్ స్కూల్‌లో అక్కడ వుండే భూములు కోల్పోయిన కుటుంబీకులకు పేద రైతులకు ఉద్యోగం ఇప్పిస్తారా అనేది గ్యారెంటీ యివ్వాలి ఈనాడు కోర్టు తీర్పు ఇచ్చిన దానిని శిరసావహించవలసిన అవసరం వున్నది కానీ మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో ఏ రకంగా ఒప్పందం పెట్టుకున్నది అనేది ప్రజల ముందు పెట్టాలి వాళ్లు ఎందుకు అక్కడ రెఫ్యూజీ చేశారు? మన రాష్ట్రానికి ఎందుకు వచ్చారు? ఏ రకంగా అలోచించి వచ్చారు? ఏమి ఆశించి వచ్చారు? మన రాష్ట్రాన్ని ఎన్నుకున్నందుకు, మనపట్ల ఏ విశ్వాసం వున్నదనేది ప్రభుత్వం స్పష్టంగా శ్వేతపత్రం విడుదల చేయాలి అదే రకంగా 50 శాతం రిజర్వేషన్ విషయంలో ఇప్పటికయినా ప్రభుత్వం ఆ బిజినెస్ స్కూల్ వాళ్లతో అగ్రిమెంట్‌కు రావాలనేది మరల ఒకసారి తమ ద్వారా కోరుతున్నాను ఆ రకంగా చేస్తారా? ఇవాళ విద్యార్థులు విదేశాలలో ఎం బి ఎ చదవాలన్నా, లేకపోతే ప్రపంచంలో ఇవాళ బిజినెస్‌లో తలతూగాలన్నా, వాళ్లతో సరిసమానంగా పోటీ పడాలన్నా ఇలాంటి బిజినెస్ స్కూల్స్ చాలా అవసరం దీనికి మా పార్టీ తరఫున వ్యతిరేకించడం లేదు కానీ మన రాష్ట్రానికి ఏమి లాభం మనం చేస్తున్నాము? మన నిరుద్యోగ సమస్యను తీర్చడానికి, మన జీవనోపాధి కల్పించడానికి ఈ బిజినెస్ స్కూల్‌లో 50 శాతం వుండడంలో తప్పులేదు ఎందుకంటే ఇవాళ అమెరికాలో ఇంజనీర్స్ కానీ, డాక్టర్స్ కానీ, సాంకేతిక నిపుణులు కానీ, వర్కర్స్ కానీ ప్రతి ఒక్కరు ప్రతిభతోని పేరు ప్రఖ్యాతులు సంపాదించుకొంటున్నారు ముఖ్యంగా భారతదేశంలో 70 శాతం విదేశాలకు వెడితే దేశం మొత్తం మీద 50 శాతం వెడుతున్నారు ఇక్కడ ఆ రకంగా సాంకేతిక నిపుణులు కానీ, పరిజ్ఞానం పొందిన వాళ్లు కానీ, విద్యార్థులు కానీ వేరే శక్తి కలిగిన వాళ్లు కానీ మన ఆంధ్ర రాష్ట్రంలో వున్నారు బిజినెస్ స్కూల్ వాళ్లతో అగ్రిమెంట్‌కు

రావారి 'మన ముఖ్యమంత్రి అమెరికాలో వున్నలాగా హైటెక్ సిటీని ఏర్పాటు చేసినప్పుడు మరి ఈ విద్యార్థుల గురించి ఆలోచన ఎందుకు చేయలేదు? 50 శాతం విద్యార్థులకు అవకాశం కల్పించాలి ఎస్ సి , ఎస్ టి లకు రిజర్వేషన్ కల్పించాలి భూమి కోల్పోయిన వాళ్లకు అల్టర్నేట్‌గా భూమి యివ్వాలి ప్రతి ఒక్కరికి ఉద్యోగం యివ్వాలని తమ ద్వారా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – అధ్యక్షా ప్రధానంగా ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టులో హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పోరేషన్ క్రింద వున్న ఇండస్ట్రీస్ దీపక్ పరాట్ ఇండస్ట్రీస్, క్రెడిట్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, అదే విధంగా కామత్ మహేంద్రా అండ్ మహేంద్రా, గొద్రేజ్ గ్రూపుకు చెందిన గొద్రేజ్, రిలయన్స్ గ్రూపునకు చెందిన అంబానీ వీళ్లందరు కూడా నాలుగు రాష్ట్రాలలో పర్యటించి తెలుసుకున్న దాని మీద ఆంధ్రప్రదేశ్‌లో అనువుగా వుంటుందనే అభిప్రాయానికి వచ్చారని చెప్పారు ఏ ఇండస్ట్రియలిస్ట్ అయినా సరే తనకు అనుకూలం కాకపోతే అతను దానిని డిస్మెడ్ చేసుకోవడం కష్టం అదే విధంగా రాష్ట్రానికి సంబంధించి బిజినెస్ స్కూల్ కానీ హైటెక్ సిటీ లాంటివి కానీ కేవలం రాష్ట్రాభివృద్ధికి కోసం ప్రజల ఉపయోగం కోసం సిన్సియారిటీగా ప్రభుత్వం వాటిని తీసుకుంటే అందులో తప్పులేదు వాటిని ఆహ్వానించవలసిన అవసరం వున్నది అలాంటప్పుడు కొంత నష్టపోయే అవకాశం వున్నది మరి మూడు రాష్ట్రాలలో జరిగిన విశ్లేషణలో మరి మిగిలిన రాష్ట్రాలు కొన్ని అగ్రిమెంట్స్ వాళ్లతో కుదరనందువలన ఒప్పుకోలేదనేది పేపర్లతో పదవడం జరిగింది మహారాష్ట్ర కానీ, కర్నాటక కానీ ఆ ముఖ్యమంత్రులు స్వయంగా చెప్పడం కూడా జరిగింది కానీ మన ప్రభుత్వం వీళ్ళు ఇచ్చిన అన్ని ఒప్పందాలకు ఒప్పుకుని వాళ్ల షరతులు అన్నిటికి కూడా ఒడంబడిక చేసుకుని మరి దాదాపు 250 ఎకరాలు కేవలం రు 25 వేల రూపాయలు అని పేరుకు మాత్రమే కానీ, కోట్లాది రూపాయల నష్టంతో అన్ని ఖర్చులు మనమే భరించి దానికి యివ్వడం జరిగింది సరే దానిని ఆహ్వానించడం మంచిదే అది కాదని అనడం లేదు కానీ ఇలాంటి బిజినెస్ స్కూల్ ఏ పర్‌పస్‌తో ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రిగారు తీసుకువచ్చారంటే ఇక్కడ మేనేజ్‌మెంట్‌ను డెవలప్ చేయడం కోసం ఈ కోర్సులు ప్రవేశపెట్టాలనే ఉద్దేశ్యంతో అని చెబుతూ ఈ కార్పోరేట్ నుంచి ఉదార ఆర్థిక సహాయానికి అయినా ఈ స్కూల్‌ను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు ఏ కార్పోరేట్‌ను ఉదార సహాయం, ఎన్ని కోట్ల రూపాయల ఆర్థిక సహాయం ఎలా ఇస్తారనేది ప్రభుత్వం ఇక్కడ స్పష్టంగా చెప్పడం జరగలేదు అదే విధంగా కోర్సుకు సంబంధించి రెండు సంవత్సరాలలో 120 మంది విద్యార్థులు, మూడవ సంవత్సరం నుంచి అయిదవ సంవత్సరం వరకు 248, ఆరవ సంవత్సరం 485 మంది విద్యార్థులని ఇదంతా ఊహాగానమే తప్ప ఇంతవరకు బిజినెస్ స్కూల్‌లో ఎంతవరకు ఈ కోర్సును అభ్యసిస్తున్నారనేది ప్రభుత్వం స్పష్టంగా చెప్పలేకపోయింది ఎందుకంటే 'ఆరు నెలలు స్వామి చేసినా చివరకు కొండంత ఎలుకనే' అన్నట్లుగా ఇంత కష్టపడి కోట్లాది

రూపాయలు ఖర్చుపెట్టి బిజినెస్ స్కూల్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, బిజినెస్ అవార్డ్ కూడా ముఖ్యమంత్రిగారు తెచ్చుకుని, చివరకు ఆ స్కూల్ నిర్వహణ సరిగ్గా లేకపోతే దానిలో ప్రభుత్వం యొక్క బాధ్యత అశించినంత లేకపోతే, సరిగ్గా కోర్సు పూర్తి చేయలేక పోతే, విద్యార్థులను ఎంకరేజ్ చేయలేని పరిస్థితిలో బిజినెస్ స్కూల్ నిర్వహణ వుంటే ఎలా? ఎంత మంది విద్యార్థులు కోర్సు అభ్యసిస్తున్నారనేది కూడా ప్రభుత్వం స్పష్టంగా చెప్పవలసిన అవసరం వున్నది ఈ బిజినెస్ స్కూల్‌కు సంబంధించిన అగ్రిమెంట్‌ను క్లియర్‌గా బయట పెట్టకపోతే కొన్ని అనుమానాలకు తావు ఏర్పడుతుంది అందుచేత వాటికి సంబంధించిన క్లారిటీ కూడా ప్రభుత్వం యివ్వవలసిన అవసరం వున్నది నష్టపోయిన రైతులను ముందు కన్‌విన్స్ చేసివుంటే బాగుండేది ఆ రైతులకు ఏవిధమైన నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించిందనేది కూడా ఇందులో చెప్పలేదు అది కూడా ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని తమ ద్వారా కోరుతున్నాను

4 30 సా

శ్రీ పి బ్రహ్మయ్య (రాజంపేట) — అధ్యక్షా, ఈ బిజినెస్ స్కూల్ విషయం మనందరికీ తెలుసు ఎకనమిక్స్‌కు సంబంధించే మాత్రమే కాకుండా, మిగతా వాటిలో కూడా భారతదేశంలోనే ఈ బిజినెస్ స్కూల్ అగ్రగామి అని పత్రికలన్నీ కొనియాడుతున్నాయి భారతదేశంలో మాత్రమే కాదు, ప్రపంచంలోని అన్ని దేశాల వారు కూడా ఈ బిజినెస్ స్కూల్‌ను కొనియాడుతున్నారు బిజినెస్ స్కూలుకు వున్న ప్రాముఖ్యత వల్ల—హైదరాబాదు మహానగరం ఎక్కడ వుందనేది గత 50 సంవత్సరాలుగా ఎవరికీ తెలీకపోయినా—ప్రపంచదేశాలన్నీ కూడా హైదరాబాదును గుర్తించడం ఈ రకంగా హైదరాబాదుకు గుర్తింపు రావడం గర్వించదగ్గ విషయం బిజినెస్ చేసేవారికి కానీయండి బిజినెస్ విజ్ఞానం ప్రపంచవ్యాప్తంగా ఎలా వుందనేది అందించడంలో గాని ఈ బిజినెస్ స్కూల్ తోడ్పడుతుంది ఇతర దేశాలవారు ఆర్థికంగా ముందుకు వెళ్ళి, ఇతర దేశాలలో తమ సంస్థలను స్థాపించి, తమ దేశ ప్రతిష్ఠను ఏవిధంగా పెంచారనేది 1948 నుండి మనం చూస్తున్నాము చరిత్ర తెలిసిన వారందరికీ ప్రపంచవ్యాప్తంగా ఈ సంగతి తెలుసు ఇది దాచిపెట్టే విషయం కాదు మన రాష్ట్రంలోని ఎంతోమంది తెలివైన వారు సరియగు విజ్ఞాన శిక్షణ లేక, ఇతర దేశాలకు వెళ్ళి ఇతర సంస్థల ద్వారా తమ విజ్ఞానం పెంపొందించుకొని తీరిగి రావడం జరుగుతోంది మన రాష్ట్రంలో సరియగు వసతి లేకపోవడం వల్ల యితర రాష్ట్రాలలోనో, యితర దేశాలలోనో మన విద్యార్థులు చదువుకోవడం అనేకమంది విజ్ఞానవేత్తలు యితర దేశాలలో సెటిల్ కావడం, మనందరికీ తెలుసు ఈరోజు ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది భావితరాల విద్యార్థులు, విద్యావంతులు, అత్యుత్తమమైన శిక్షణ పొందడం కోసం, 500 దేశాలతో కలిసి ఒకచోట ముఖ్యంగా ఆంధ్రరాష్ట్ర రాజధానిలో బిజినెస్ స్కూల్ స్థాపించడం కోసం ఏర్పాటు చేయడంలో, ఇతర రాష్ట్రాల పోటీ ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కృషి చేసి ఏర్పాటు చేస్తూవుంటే, ప్రభుత్వానికి ఒక మంచిపేరు వస్తుందనే ద్వేషంతో కొందరు ప్రతిపక్ష సభ్యులు ఆరోపణలు చేయడం సమంజసం కాదు అధ్యక్షా, తమందరికీ తెలుసు

పూర్వకాలంలో హైదరాబాదులో చార్మినార్ కట్టడాన్ని కట్టబెట్టి ఇతర రాష్ట్రాల నుండి, ఇతర దేశాల నుండి పర్యాటకులు రావడం జరుగుతోంది తద్వారా ప్రభుత్వానికి ఆదాయం రావడమే కాకుండా, ప్రపంచ ఖ్యాతి ఆర్జించడం కూడా జరిగింది ఒక మంచి పని చేసేటప్పుడు ఏ విధంగా ఆ మంచిపేరు రాకుండా నిరోధించాలి, చంద్రబాబునాయుడికి మంచి పేరు వస్తోంది ఆ మంచిపేరు రాకుండా ఏమి చేయాలి? మేము చేయలేని పని వారు చేస్తున్నారనే ద్వేషం తప్ప ప్రతిపక్షాలకు మరేమీ లేదు అంతే కాకుండా పెద్దపెద్ద కోటీశ్వరులు నవ్వి ఈ యొక్క బిజినెస్ స్కూలు స్థాపిస్తున్నాను ఈ స్కూల్లో మనకు ఆధిక్యత లేదని కొందరు అంటున్నారు ఈ స్కూలు స్థాపించడంలో మనదేశం వారే కాకుండా ప్రపంచంలోని ఆర్థిక శాస్త్రవేత్తలు విజ్ఞానవేత్తలు, ప్రాక్టికల్ నాలెడ్జ్ సంపాదించిన వారు వుంటారు అంతే తప్ప గ్రామాలలో వుండే చిన్న రైతులు వుండరు విజ్ఞానవేత్తలచేత స్థాపించబడి, వారికున్నటువంటి పరిపూర్ణమైన నాలెడ్జ్, వారి అనుభవం కూడా యిందులో యిమడబడి వుంటుంది ప్రపంచంలోని 500 దేశాల్లో వుండే వ్యాపార వేత్తలు, మేధావులు, తమ సంపదను, విజ్ఞానాన్ని క్రోడీకరించి స్థాపించే ఈ స్కూలుకు మన ముఖ్యమంత్రిగారు 250 ఎకరాల స్థలాన్ని మన రాష్ట్ర ప్రయోజనాల కోసం, హైదరాబాదు యొక్క గౌరవప్రతిష్ఠలు ప్రపంచవ్యాప్తంగా వ్యాపింపజేయడం కోసం, విజ్ఞానం ఒక దేశానికి స్వంతం కాకుండా ప్రపంచవ్యాప్తంగా న్యాయసమ్మతంగా పంచాలనే అంతర్జాతీయ నిర్దేశక సూత్రాలను పాటించడం కోసం అందరికీ విజ్ఞానాన్ని పంచాలనే సదుద్దేశంతో యివ్వడం జరిగింది ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విషయంలో ఇక్కడేదో జరుగుతోందంటూ కోర్టుకు పోవడం కూడా జరిగింది ముందుగానే ఏదో జరగబోతోందని ఊహించడం అన్యాయం ప్రభుత్వం యొక్క ప్రతి ఒక్క ప్రతిపాదనను కోర్టు పరిశీలిస్తుంది ఇది న్యాయసమ్మతమే, రాష్ట్రప్రయోజనాల కోసం, ప్రజల ప్రయోజనాల కోసం చేసిందని కోర్టులు కూడా నిర్ణయించాయి దానికి రంగులు పులమకూడదు ఎం బి ఏ కోర్సు అన్నిచోట్లా వున్న విషయం తమకు కూడా తెలుసు ఈ బిజినెస్ స్కూల్ ద్వారా సంపాదించే నాలెడ్జ్ ఏమిటి? ప్రస్తుతం వున్న కోర్సులలో పరిపూర్ణత ఎంతవరకు వుంది? ప్రస్తుతం వున్న కోర్సులలో పరిపూర్ణత లేనందువల్లనే, కేంద్రీకృతంగా హైదరాబాదులో ప్రపంచ బిజినెస్ స్కూల్‌కు 250 ఎకరాలు యివ్వడం జరిగింది మాకు 50 శాతం సీట్లివ్వండి, వారికి మరో కొంత శాతం యివ్వండి అనేది యిందులో లేదు ఇవే ప్రతిపక్షాలు చంద్రబాబునాయుడు 500 సీట్లు రిజర్వేషన్ పెట్టాడని, తెలుగుదేశం పార్టీ వారికే యిచ్చారనే ఆరోపణలు చేసినా ఆశ్చర్యపోనక్కరలేదు అదే విధంగా నీతివంతమైన పద్ధతుల్లో ఈ స్కూలును ఏర్పాటు చేస్తూ వుంటే ఒకవంక ప్రపంచంలోని కొన్ని దేశాల వారు పాల్గొంటూ వుంటే, ముఖ్యమంత్రిని అపఖ్యాతిపాలు చేయడానికి ప్రతిపక్షాల వారు చూస్తున్నారు మంచిపని చేసే వారికి కొన్ని నిందలు తప్పవు కోర్టు నిర్ణయించింది కోట్లాది రైతులు వున్నారు వారికి ఎక్కడయినా భూవసతి వుండవచ్చు చిన్న నెపంతో భూమిరైతుల స్వాధీనంలో లేదని, వారు అనుభవించలేదని, వారికి ఎలాంటివి కూడా యివ్వలేదని, కోర్టుకు ఈడ్చి ప్రభుత్వాన్ని కించపరచే ముద్దేశంతో కొంతమంది వున్నారు

చంద్రబాబునాయుడు యొక్క నీతివంతమైన పాలనలో హైదరాబాదు అమితంగా అభివృద్ధి చెందడం మాడలేనివారు చూసి ఓర్వలేనివారు అపవాదు వేస్తున్నారు ఈ స్కూలును ఆపాలనే ఆలోచనతో ప్రతిపక్షాలు వున్నాయి ఇటువంటి మంచి స్కూలు వుంటే ఎంతోమందికి ఎంప్లాయ్‌మెంట్ దొరుకుతుంది అంతేకాకుండా ఇతర దేశాలలోనే కాకుండా, మన రాష్ట్రంలో కూడా ఆర్థికపరంగా ఎన్నో వ్యాపార సంస్థలు ఉద్భవించ డానికి సహకరిస్తుందని తెలియజేస్తున్నాను ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ టి దేవేందర్ గౌడ్ – అధ్యక్షా, చాలా రోజులుగా ఈ యొక్క బిజినెస్ స్కూల్‌పైన చర్చ జరుగుతోంది ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ వారు బిజినెస్ స్కూలుకు సంబంధించి శాసనసభ బయట, లోపల కోర్టులోకూడా ప్రస్తావన తెచ్చిన విషయం తమకు తెలియ జేస్తున్నాను ఈరోజు రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న విషయం అందరికీ తెలుసు ఆర్థికపరంగా ప్రపంచ వ్యాప్తంగా చాలా మార్పులు వస్తున్నాయి ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న మార్పులకు అనుగుణంగా మనం కూడా మన అవసరాలను గుర్తించి తదనుగుణంగా మార్చుకోవలసిన అవసరం వుందని తమ ద్వారా తెలియజేస్తు న్నాను ఈనాడున్న పద్ధతులలో చాలా మార్పులు భవిష్యత్తులో రాబోతున్నాయి భవిష్యత్తులో చాలా మార్పులు చేపట్టబోతున్నాము గతంలో ప్రభుత్వ కార్యక్రమాలన్నీ పరిమితమైన పరిస్థితిలో వుండేవి ప్రపంచవ్యాప్తంగా పోటీతత్వం ఏర్పడిన తరువాత, ప్రపంచవ్యాప్తంగా ఏర్పడుతున్న మార్పులను చూస్తే, ప్రతి రంగంలో పోటీతత్వం వస్తోంది కాంపిటేటివ్ స్పిరిట్‌తో ప్రపంచం ముందుకుపోతున్న సంగతి మనందరికీ తెలుసు ఈనాడు ఆర్థికపరమైన విప్లవం ఏదయితే వస్తోందో, దేశాలు కానివ్వండి రాష్ట్రాలు కానివ్వండి తమ బౌండరీస్‌ను మార్చుకొని, తమ సరిహద్దులను దాటి విపరీతంగా ఎక్స్‌పాండ్ అవుతున్న సంగతి మనం చూస్తున్నాము ఈ విధమైన మార్పు, ముఖ్యంగా యిన్‌ఫర్మేషన్ టెక్నాలజీతో, వివిధ రంగాల్లో మనం చూస్తున్నాము విపరీతమైన పోటీతత్వం ప్రపంచవ్యాప్తంగా చూస్తున్నాము

4 40 సా ఎవరయితే ఈ టెక్నాలజీ డెవలప్ చేసుకొంటున్నారో, అడాప్ట్ చేసుకొంటున్నారో, ఎవరయితే ఈ మారుతున్న పరిస్థితులను తమకు అనుకూలంగా మలచుకొంటు న్నారో ఆ దేశాలు ముందుకు పోతున్నాయి ఎవరయితే తమ యొక్క కరడు గట్టిన పాత పద్ధతులకే కట్టుబడి ఉంటాం, మేము మారం, మాకు అలాంటి అవసరం లేదు, మేము ఆకలితో పస్తులుండి చస్తాం తప్ప మాలో మార్పుకు మేము ప్రయత్నం చేయం అని భీష్మించుకొని ఉన్న దేశాలు ప్రపంచంలో ఈనాడు ఏవిధంగా హీనస్థితిలో ఉన్నాయో మనం చూస్తూనే ఉన్నాం కనుక మనం మారుతున్న అవసరాలకు అనుగుణంగా, మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా మలచుకోవలసిన అవసరం ఉంది స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లో మన దేశంలో కాని, మన రాష్ట్రంలో కాని ఇటువంటి ఇన్‌స్టిట్యూషన్స్ పెట్టడానికి ముందుకు రాలేదు అందుకనే సెంట్రల్, స్టేట్ గవర్నమెంట్స్ పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్‌ను మనం స్టార్ట్ చేసుకున్నాం మనమే మన యొక్క

946 23 మార్చి 1999 రంగారెడ్డి జిల్లాలోని మణికొండ గ్రామములో ఇండియన్ బిజినెస్ స్కూలు ఏర్పాటు గురించి జన్మభూమి నిదుల దుర్వినియోగము గురించి.

డబ్బుల్ని ఇన్వెస్ట్ చేసి పెర్ఫార్మెన్స్ తో ఉన్న పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ ఏర్పాటు చేసుకున్నాం అయితే వాటిని మనం ఇప్పటికీ కూడ ఉపయోగించుకొంటూ వస్తున్న సంగతి మనం చూస్తూనే ఉన్నాం అయితే ఈనాడు మార్పులు చాల వచ్చాయి బిజినెస్ హౌజ్‌లు చాలా వచ్చాయి అనేక రకాల్లైన ఎకనామిక్ యాక్టివిటీస్ పెరిగిపోయాయి పోటీతత్వం విపరీతంగా వచ్చింది దానితో ఈనాడు పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ ప్రయివేట్ రంగ పరిశ్రమలతో పోటీ పడి నిలబడజాలకపోతున్న పరిస్థితులను మనం చూస్తున్నాం అటువంటి పరిస్థితుల్లో ఈ యొక్క మేనేజ్‌మెంట్ స్కిల్‌ను పెంచుకోవలసిన అవసరం ఉంది

మొత్తం 500 ఫార్చ్యూన్ కంపెనీలు కలుసుకొని, ఒక బిజినెస్ స్కూల్ ఏర్పాటు చెయాలి అన్న నిర్ణయానికి వచ్చిన తరువాత, అటువంటి బిజినెస్ స్కూల్‌ను ఆసియాలో పెట్టాలని ఆసియాలో కూడ ఇండియాలోనే పెట్టాలని నిర్ణయించుకున్నారు వారు ముందుగా మన రాష్ట్రానికి రాలేదు మన కన్న ముందు నాలుగు రాష్ట్రాల వాళ్ళు ఆఫర్స్ ఇచ్చారు ఆ సంగతి గొరవ సభ్యులు గ్రహించుకోవాలి వాళ్ళు మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు హర్యానా, ఢిల్లీ ప్రాంతాలన్నింటిని పరిశీలించిన తరువాత, ఎక్కడ పెడితే బాగుంటుంది అనే ఆలోచన చేసిన తరువాత హైదరాబాద్‌ను పరిగణనలోకి తీసుకున్నారు

ఇతర రాష్ట్రాల వాళ్ళు తమ చేతుల్ని ముడుచుకొని కూర్చోలేదు వాళ్ళ ప్రయత్నాలు వాళ్ళు చేశారు మహారాష్ట్రను కనుక ఒకసారి చూసినట్లయితే బొంబాయి పట్టణం నడిబొడ్డులో 200 ఎకరాలను 45 కోట్ల రూపాయాలకు ఇవ్వడానికి ముందు వచ్చారు అదే విధంగా కర్నాటక బెంగళూరు సిటీకి దగ్గర్లోనే స్థలం ఇవ్వడానికి ఆఫర్ చేశారు అదే విధంగా తమిళనాడు రాష్ట్రం మద్రాసు సిటీ ప్రక్కనే స్థలాన్ని ఆఫర్ చేయడం జరిగింది ఈ విధంగా ప్రతి ఒక్క రాష్ట్రప్రభుత్వం ఇటువంటి ప్రెస్టేజియస్ ఇన్‌స్టిట్యూషన్ తమకే దక్కాలని, అది వచ్చినట్లయితే పెద్ద పెద్ద బిజినెస్ హౌజెస్ వస్తాయి, మేనేజ్‌మెంట్ స్కిల్స్ ఉన్న వ్యక్తులు మనకు రెగ్యూలర్‌గా దొరుకుతారు, దాని వల్ల తను రాష్ట్రాలకు ఇన్వెస్ట్‌మెంట్స్ వస్తాయి దాని వల్ల మేనేజ్‌మెంట్ స్కిల్స్ ఉన్నవ్యక్తులు అందుబాటులోకి వస్తారనే ఆలోచన చేసి, పోటీ పడే విధంగా చాల ఆఫర్స్ ఇచ్చారు దాంట్లో భాగంగానే మన రాష్ట్ర ప్రభుత్వం కూడ 200 ఎకరాల పొలాన్ని ఇవ్వడానికి అది కూడ ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున కాస్ట్ బేస్‌గా ఇవ్వడానికి అంగీకరించాం ఎకరం లక్ష రూపాయలు ఖరీదు చేసే మణికొండ ప్రాంతంలో ఇవ్వడం జరిగింది కన్‌సెషన్ రేటుకుఇచ్చింది వాస్తవమే అదే మహారాష్ట్ర ప్రభుత్వ విషయాన్ని చూస్తే 45 కోట్ల రూపాయల విలువ చేసే భూమిని ఆఫర్ చేసినప్పటికీ అక్కడ ఉన్న పరిస్థితులు, అక్కడ ఉన్న వాతావరణం వల్ల వారి యొక్క అప్రోచ్ వల్ల సంతృప్తి లేక, ఈ రాష్ట్రంలో బిజినెస్ స్కూల్ పెట్టడానికి ముందుకు వచ్చారు ఇక్కడ పెట్టడానికి గల కారణాల గురించి వారు చెపుతూ, ఈ ప్రభుత్వం చూపెడుతున్న చిత్తశుద్ధి, ఈ గవర్నమెంట్ యొక్క అప్రోచ్ వాళ్ళకు చాల చక్కగా నచ్చాయంట మేము ఎప్పుడు వచ్చినా కార్యరూపంలో రిసీవ్

చేసుకొంటున్నారని చెప్పారు హైదరాబాద్‌కు మంచి ఇంటర్నేషనల్ నాలెడ్జ్ సెంటర్ తీసుకొని రావాలనే తపన, మంచి దూరదృష్టి, మంచి ఆలోచనాపరుడైన ముఖ్యమంత్రి ఇక్కడ ఉన్నాడు కాబట్టి హైదరాబాద్ సిటీకే వస్తామని వారు అప్పుడు చెప్పడం జరిగింది

మీరు ఒకసారి చూసినట్లయితే ఐసిఐసిఐ ఒక పెద్ద ఫ్రొఫెషనల్ ఇన్‌స్టిట్యూషన్ వాళ్లు కూడ ఇందులో జాయిన్ అయ్యారు వాళ్లు ఏదో ఇందులో ఇన్‌వెస్ట్ చేసి దీంట్లో వచ్చిన డబ్బుల్ని తీసుకొని వెళ్లి వ్యాపారం పెంచుకొందామని రావడం లేదు వాళ్లలో ఒక్కొక్కరు నాలుగైదు కోట్ల రూ లను స్వంత డబ్బును కాంట్రిబ్యూట్ చేస్తున్నారు, ఈ బిజినెస్ స్కూల్ కోసం 350 కోట్ల రూ లు ఖర్చు పెడతాం అని వాళ్లు చాల స్పష్టంగా చెప్పిన తరువాత, ఆ ప్రణాళిక సిద్ధం చేసుకొన్న తరువాతనే దానిని అంగీకరించిన విషయాన్ని నేను గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను ఆ విధంగా అతి పెద్ద పెట్టుబడిని రాష్ట్రంలోని హైదరాబాద్ సిటీకి తీసుకొని రావడంతో చాల చక్కని అవకాశాన్ని ఆంధ్రరాష్ట్రం కొట్టేసిందని ప్రక్క రాష్ట్రాల వాళ్లు బాధపడుతూ ఉంటే, మన వాళ్లు మరి వారికి అర్థం కాకపోవడం వల్లనో లేక సమాచారం పూర్తిగా లేకపోవడం వల్లనో లేకపోతే దీనిని ఏదో రాజకీయం చేయాలనో చూస్తున్నారు వ్యాపారస్థులన్నా, వ్యాపార వర్గాలన్నా వారితో ఉన్నా, వాళ్లు చాల ప్రమాదకరమైన వ్యాపారస్థులు, వారితో మాట్లాడగానే ఏదో లాబూచీ పడిపోతున్నారనే ఉద్దేశ్యంతో మాట్లాడం జరుగుతున్నది ఇటువంటి ప్రొఫెషనల్స్ ఇన్‌స్టిట్యూషన్ ఇక్కడకు రావడం మనమందరం గర్వపడవలసిన విషయం అని నిర్మొహమాటంగా చెప్పకతప్పదు

ఈనాడు హైదరాబాద్‌కు నాలెడ్జ్‌పార్క్ వచ్చిందంటే ముఖ్యమంత్రిగారి ఎఫెర్ట్స్ వల్లనే, రాష్ట్ర భవిష్యత్ కోసం భావి తరాల కోసం ఈనాడు ఐసిఐసిఐ నాలెడ్జ్ పార్క్ జీల్లాలోనే నానియోజకవర్గంలోనే పెడుతున్నారు ఆ విధంగా వరల్డ్ క్లాస్ ఇనిస్టిట్యూషన్స్ హైదరాబాద్‌కు రావడం మూలంగా వరల్డ్ మ్యాప్‌లో హైదరాబాద్ ప్రముఖ స్థానాన్ని ఆక్రమించి, మనం పెద్దపెద్ద బిజినెస్ హౌజ్‌లోని వెళ్లిపోతున్నామన్న విషయం మనం మరచి పోకూడదు

రాష్ట్ర భవిష్యత్‌ను, రాబోయే తరాలను దృష్టిలో పెట్టుకొని ఇలాంటి ఇన్‌స్టిట్యూషన్స్‌ను మనం వెల్‌కమ్ చేయాలని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకొంటున్నాను

అధ్యక్షా, ఈ రోజు కాంగ్రెస్ పార్టీకి చెందిన జనార్థనరెడ్డిగారు మాట్లాడారు ఆయన నాలుగు విషయాలనే రిపిటెడ్‌గా మాట్లాడారు 250 ఎకరాలు ఇచ్చారన్నారు అది వాస్తవం దాంట్లో అనుమానం ఏమీ లేదు సి ఎం కు చెందిన వాలాలను కూడా ఇచ్చారన్నారు ఎల్ అండ్ టి వాళ్లతో సంబంధం ఉందన్నారు ఒక్క ఎల్ అండ్ టి కంపెనే లేదు అధ్యక్షా 500 ఫార్చూన్ కంపెనీలున్నాయి వాళ్లంతా కాంట్రిబ్యూట్ చేస్తున్నారు

వాళ్ళంతా ఫారిటబుల్‌గా కాంట్రిబ్యూట్ చేస్తున్నారు దీని నుండి మేము ఒక్క రూపాయి కూడ తీసుకోము. మేము డొనేట్ చేస్తున్నాం అని చెప్పారు మేము ఇచ్చిన నోట్‌ను మీరు జాగ్రత్తగా చదివి ఉంటే చాలా సమాచారం మీకు తెలిసి ఉండేది : బీజినెస్ స్కూల్‌కు ఇవ్వబడిన స్థలంలో లోకల్ పీపుల్ 100 సంవత్సరాల నుండి నివశిస్తున్నారు వారిని తొలగించారని చెప్పారు ఆ సంగతి నాకు తెలియదు ఎందుకంటే రికార్డులోగాని ఆ ల్యాండ్‌లెన ఎవరూ ఉన్నట్లుగా లేదు కావాలంటే ఆ సమాచారాన్ని వారికి పంపడం జరుగుతుంది అయితే అనాథరైజ్డ్‌గా ఆక్యుపై చేసి గాని లేదా వ్యవసాయం కాని చేసుకొంటూ ఉండవచ్చు- కాని రికార్డులోగాని మాత్రం ఆక్యుపేషన్‌లో ఉన్నట్లుగా లేదు

అధ్యక్షా, కోర్టు కూడ చాల స్పష్టంగా చెప్పింది "ఇట్ ఈజ్ నాట్ ఏ ప్రొఫిట్ మేకింగ్ ఇన్‌స్టిట్యూషన్ " అని చెప్పింది దీనిని వాళ్ళు మంచి ఉద్దేశ్యంతో పెట్టుకుంటున్నారు ఇందులో ప్రభుత్వం పొరపాటు ఏదీ చేయలేదు అని కోర్టు చాల స్పష్టంగా జడ్జిమెంట్‌లో ఇచ్చిన విషయాన్ని గౌరవ సభ్యులకు ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాను: జడ్జిమెంట్ చాలా స్పష్టంగా ఉంది. వాళ్ళకు కూడా కాపీని ఇస్తాను చదువుకోమనండి.

4.50 సా

గతంలో దీనిపై మేము వైట్ పేపర్ రిలీజ్ చేశాము చాలా స్పష్టంగా యిచ్చాము మాకు చాలా విచిత్రమనిపించే పరిస్థితి ఏమిటంటే, యిదే కాంగ్రెసు వారు ఒక్కొక్క చోట ఒక్కొక్క స్టాండ్ తీసుకుంటున్నారు మహారాష్ట్రలో ముఖ్యమంత్రిని అక్కడి కాంగ్రెసు పార్టీ వారు తిడుతున్నారు ఇంత మంచి స్కూలును తమ అసమర్థత వల్ల చంద్రబాబునాయుడు తీసుకుపోయాడని, వాళ్ళకు సంబంధించిన శాసనసభ్యులు అక్కడ మాట్లాడుతున్నారు పొలిటికల్‌గా, రాజకీయంగా కన్‌ఫ్యూజ్ చేయడానికి చేస్తున్నారే తప్ప మరేం కాదు అదే విధంగా కర్ణాటక కాంగ్రెస్ వారు అక్కడ తమ ముఖ్యమంత్రిని విమర్శిస్తున్నారు, అంత మంచి ఇనిస్టిట్యూషన్ గురించి ఎవరూ చేయనందుకు ఈ విధంగా వాళ్ళు అక్కడ ఉంటే, వీరిక్కడ తిట్టడం చేస్తున్నారు రాజకీయం చేసి లబ్ధి పొందాలనుకునే ఉద్దేశంతో చేస్తున్నారు తప్ప యింకేమీకాదు గౌరవ సభ్యులకు, అన్ని రాజకీయపార్టీల నాయకులకు శాసనసభ్యులకు నేను అపీల్ చేయదల్చుకున్నాను మనం ఈవాడు ఒక ఇనిస్టిట్యూషను తెచ్చుకున్నాం దీని మూలంగా మన రాష్ట్రంలో భవిష్యత్తులో దీని ప్రభావం కనిపిస్తుంది ఈనాడు కనబడకపోవచ్చును భవిష్యత్తులో వచ్చే జనరేషనుపై వక్కని ప్రభావం చూపించబోతుంది మంచి ఇనిస్టిట్యూషను తెచ్చినందుకు, యింకా యిలాంటి మంచి వాటికోసం వాటిని తేవడం కోసం ఏమి చేయాలో చెబితే బాగుంటుంది రయచేసి, రాంగ్ సిగ్నల్స్ యిచ్చిన వాళ్ళం అవుతాము కనుక ఆ విధంగా కాకుండా మాడాలని కోరుతున్నాను

*శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, రెవెన్యూ మినిస్టరు గారు తమ సుదీర్ఘ ఉపన్యాసంలో ప్రపంచం అంతా ఒకపారీ మాపించేశాడు నేను స్పష్టంగా రెండు మూడు

*An asterick made before the name indicates confirmation by the Member.

విషయాలు అడగదల్చుకున్నాను అది 250 ఎకరాల కాస్ట్‌లీ భూమి- లక్ష రూపాయల ప్రభుత్వ రేటు వుంది 25 వేలకు కన్వెషన్ యిచ్చామన్నారు- మరి మాకు కూడా లెక్కలున్నాయి మేము కూడా చాలాకాలంగా రాజకీయాలలో ఉన్నాం అక్కడ రూ-30 లక్షలకు తక్కువ లేదు రేటు రెవెన్యూ మినిస్టరు గారికి మనవి చేస్తున్నాను మీరొక్కసారి చరిత్రగతి చూడండి సుదీర్ఘంగా అధికారంలో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం ఎన్నడూ భూములను తెగనమ్మలేదు లీజుకు యిచ్చింది మరి మీరు ఈ 250 ఎకరాల భూమిని ఎందుకు లీజుకివ్వలేదు? ఎందుకు తెగనమ్మేరు? రెండవది యింత పెద్ద గొప్ప ఇనిస్టిట్యూషన్ అని చెప్పుకుంటున్నారు. మరి ఎం ఓ యు ఒప్పందంలో ప్రభుత్వ అజమాయిషీ ఎంత మేరకు ఉంది? ఒక వేళ భవిష్యత్తులో పూర్తిగా పెట్టుబడి పెట్టి పేమెంట్ను అయిపోయాక వివిధంగా మీరు కంట్రోల్ చేయగలుగుతారు? అప్పుడు ప్రభుత్వం మాట ఏ విధంగా చెల్లుబాటు అవుతుంది? మరి అజమాయిషీ ఒప్పందాలు ఉన్నాయా? మూడవది మరి దేవేందర్‌గౌడ గారు అప్పట్లో ప్రతిపక్షంలో లేరు అపుడు మొట్టమొదటిసారిగా కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉన్నపుడు 10 ఎకరాలు టూటిసీ పార్కు వద్ద రూ 10 వేలు గజం చొప్పున డంకెన్ అండ్ మెకనీల్ వారికి యిస్తామంటే, మీరు మిద్దెలు మేడలు ఏకం చేసి ప్రచారం చేశారు అది ఇవ్వవద్దనీ ప్రచారం చేసి, డంకెన్ అండ్ మెకనీల్ వారి హోగ్యాం ప్రకారం ఆ టెక్నాలజీకి యిస్తే 50 వేల మందికి ఎంప్లాయిమెంటు వస్తుందని చెబితే ఆ సంస్థ రాకుండా ప్రచారం చేశారు ఇప్పుడు ఈ ఇనిస్టిట్యూషను మాత్రం కాంగ్రెసు పార్టీకి వివిధంగానూ వ్యతిరేకం కాదు- ఇనిస్టిట్యూషన్ రాకూడదని మా అభిప్రాయం కాదు మా అభిప్రాయం ఇంత పెద్ద భూమిని (డా ఎస్ జనార్ధనరెడ్డి గారిని ఉద్దేశించి) జనార్ధన్‌రెడ్డి గారూ మీరు బాధ్యత కలిగిన మంత్రిగారు మీరాటిధంగా నవ్వడం మంచిది కాదు

శ్రీ ఆర్ చంద్రశేఖరరెడ్డి – వారు నవ్వడం లేదు మహబూబ్ మేన్షన్ గురించి చెప్పమంటున్నారు

*శ్రీ ఎం కోదండరెడ్డి – మహబూబ్ మేన్షన్, హైటెక్ సిటీ ఆస్పిటి గురించి మాట్లాడుకున్నాం యిష్యూని డైవర్ట్ చేయకండి మీకు దమ్ముంటే ఎంక్వయిరీ పెట్టించండి ఏం మాట్లాడతారు? మూడు విషయాలన్నెన మంత్రిగారు సమాధానం చెప్పాలి అధ్యక్షా ఆ భూమిని లీజుకి యివ్వకుండా ఎందుకు తెగనమ్మేరు? దానిపై రాష్ట్రప్రభుత్వ అజమాయిషీ వుంటుందా? మూడవది, అంతమంది దళితులు అక్కడ ఉన్నారు రెవెన్యూ మినిస్టరు గారంటున్నారు అక్కడ ఎవరికీ అధికారం లేదని గత 50 సంవత్సరాల నుంచి వారక్కడ వ్యవసాయం చేసుకుంటున్నారు పంటలు పండిస్తున్నారు- రికార్డులో కూడా ఉంది అది వ్యవసాయ భూమి తప్పితే మరొకటి కాదు వీరికి యివ్వడానికి మీరు దానిని మార్పు చేశారంటే ల్యాండ్ యూజ్ మార్చేరు మీరు ప్రతిపక్షంలో ఉన్నపుడు ఒక మాట, అధికారంలో ఉన్నపుడు ఒక మాట మాట్లాడుతూ, రెండు నాల్కల ధోరణితో

*An asterick made before the name indicates confirmation by the Members.

వ్యవహారిస్తున్నారు మేము ఈ ఇనిస్టిట్యూషనుకు వ్యతిరేకం కానే కాము మేము రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా మాట్లాడుతున్నాము వివరిగా ఒక మాట అధ్యక్షా, మంత్రిగారు వివరంగా చెప్పారు, కర్నాటక , మహారాష్ట్రలలో ఉన్న కాంగ్రెసు పార్టీ వారు దోహదం చేస్తున్నారని, కర్నాటక ముఖ్యమంత్రి గారు పత్రికల వారు అడిగితే ఒక మాటన్నారు (పత్రికలో వచ్చిన అంశాన్ని చదివాడు)

"బిజినెస్ స్కూలును హైదరాబాదులో స్థాపించేందుకు వ్యాపారవేత్తలు నిర్ణయించడాన్ని ప్రశంసించగా, దాని వల్ల బెంగుళూరుకు వచ్చే నష్టం ఏదీ లేదు హైదరాబాదుకు లాభించనున్నదీ శూన్యం అన్నారు అధిక వ్యయంతో ప్రారంభించనున్న ఆ పాఠశాలను ఉచితంగా భూమి బదిలీస్తోందని హైదరాబాదులో ఏర్పాటు చేయవలసిన దానికి ఏమీ చేయలేమన్నారు అది సుందరమైన తప్పుము లాంటిదని అభివర్ణిస్తూ, అది రాకపోయినంత మాత్రాన కర్నాటక పారిశ్రామిక ప్రగతి కుంటుపడుతుందనడం మూర్ఖత్వమనీ అన్నారు వీదేశాలకు చెందిన విద్యార్థులు ఆ పాఠశాలలో వ్యాపార మెళకువలు అభ్యసించి స్వంత దేశాలకు వెళ్లిపోతారు అందువల్ల భారతదేశానికి ఒరిగే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు " ఈ విధంగా కర్నాటక ముఖ్యమంత్రి ప్రశ్నించారు దీనికి జవాబు చెప్పమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను

శ్రీ కె. రామకృష్ణ – అధ్యక్షా, మంత్రిగారి సమాధానం విన్నాక ఇంకా గట్టిగా అడగలనుకున్నాను ఎవర్నైనా బిజినెస్ స్కూలు గురించి మాట్లాడితే వారు అభివృద్ధి నిరోధకులని, పాతధాలు పట్టుకుని ఉన్నారని, ఆ దేశాలు ఏమయ్యాయో చూడండి అంటున్నారు- ఇండియన్ బిజినెస్ స్కూలు పట్ల మంత్రి గారికి ప్రభుత్వానికి ఎందుకింత ప్రేమ ఉంది? 250 ఎకరాల భూమి యిచ్చారు రోడ్లు వేశారు కరెంటు ల్యైన్లు, ప్రేమ ల్యైన్లు వేశారు- మంచిగా వేశారు యూనివర్సిటీ స్టేటస్ రావడానికి కోఆపరేట్ చేయమంటున్నారు ఎం ఓ-యు లో పెట్టారు వివరకు ఎలక్ట్రిసిటీ ఛార్జీలు కూడా ఫిక్సు చేశారు- రాబోయే 5 సంవత్సరాలలో అవే రేట్లు వుంటాయన్నారు ఇంత సుప్రీమసీ ఏమిటో మంత్రిగారు చెప్పాలి ముఖ్యమంత్రిగారి యింటికి కరెంటు ఛార్జీలు పెంచితే పెంచుతారు- చీఫ్ జస్టిస్ గారి యింటికి, గవర్నరు గారి యింటికి కరెంటు బిల్లు-రేటు పెరిగితే పెంచుతారు- గవర్నరు, చీఫ్ జస్టిస్ కంటే ఎక్కువ అయినట్లు ఎవరికీ లేని స్పెషాలిటీ వీరికి ఏమిటి?

5 00 పా. ఎడ్యుకేషన్ విషయంలోగానీ, ఎంప్లాయిమెంటు విషయంలో గానీ వాళ్లు ఏమయినా వేసుకోవచ్చు- ఏమిటి పార్? క్లారిఫికేషన్ అడుగుతున్నాను వారు బిజినెస్ స్కూలు పేరు మీద రాదాలు అయినట్లు వివరకు రిజర్వేషన్ లేకుండా ఇష్టానుసారం స్టూడెంట్స్ను వేర్చుకోవచ్చు అని చెబుతుంటే ఇది చాలా ఆదర్శవంతమయిన

స్కూలు అని చెప్పడం సమంజసమా కర్ణాటకలో రాలేదు మహారాష్ట్రలో రాలేదు మనకు వచ్చిందని గర్వంగా చెబుతున్నారు ఆ రాష్ట్రాలలో లోకల్ పీపుల్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని వారు అడిగితే ఒప్పుకోనందుకు వారు నిరాకరించారు లోకల్ పీపుల్‌కు ప్రాధాన్యత ఇవ్వకుండా మీ ఇష్టారాజ్యంగా ఉండమన్న ల్యాండ్ ఇస్తాము, అన్నీ ఇస్తాము, మీకు ఎటువంటి షరతులు లేవని చెబితే వారు వచ్చారు రాజ్యాంగపరంగా రిజర్వేషన్ పెట్టండి అభివృద్ధి అందరికే చెందాలి తప్ప కొందరికి కాదు పై వర్గాల వారికి డబ్బున్న వెధవలకు పెట్టిన స్కూలు కానీ సామాన్యులకు కాదు పెద్ద పెద్ద కోటీశ్వరులకు ఇంటిలో అవకాశం కల్పించి రాష్ట్ర అభివృద్ధి దీనిమట్టా ఉందని చెబుతున్నారు ఇది సమంజసం కాదు రాజ్యాంగానికి లోబడి రిజర్వేషన్ అమలు చేయండి గవర్నమెంట్ కంట్రోలు ఇందులో వుండేలా మాడాలని కోరుతున్నాను

శ్రీ ఎం కాశిరెడ్డి (కనిగిరి) – అధ్యక్షా. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఉన్న ప్లేసు మణికొండ గ్రామం దగ్గర హైదరాబాదుకు సమీపంలో వుందని చెబుతున్నారు స్కూలు పెట్టేవాటికి మన్‌కొండ ఎక్కడ ఉందో జనానికి తెలియదు హైటెక్ సిటీ పెట్టాలని అన్నప్పుడు గందరగోళం చేశారు ఏదో పెట్టకపోతే అది కూడా కట్టా చేసుకొనేవారు కాంగ్రెస్ నాయకులు స్కూలు పెట్టకపోయినా కట్టా చేసుకునే పరిస్థితి ఇక్రిశాట్‌ను 32 దేశాలు మేనేజ్ చేస్తుండగా వారికి 3 వేల ఎకరాలు ఇచ్చారు లాభాపేక్ష లేకుండా ఇచ్చారు- దానికి సమ్మతిస్తున్నాము అందుకంటే అది రీసెర్చి సంస్థ ఇండియన్ బిజినెస్ స్కూలు వలన సాఫ్ట్‌వేర్ కంపెనీలు డెవలప్ కావడానికి స్టూడెంట్స్ ఇంటరాక్ట్ కావడానికి అవకాశం ఉంది కర్ణాటక ముందుకు రాకపోతే మనం వచ్చాము ఈ స్కూలు రావడం గర్వకారణం. అంధ్రప్రజలకు ఉపయోగకరమయినది సాఫ్ట్ వేర్ కంపెనీల ద్వారా స్టూడెంట్స్ నాలెడ్జ్ డెవలప్ కావడానికి అవకాశం ఉన్నది కొందరు దీనిని రాజకీయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు కాబట్టి ప్రభుత్వం దీని గురించి పట్టించుకోవలసిన అవసరం లేదు 'తివిరి ఇసుమున తైలంబు తీయవచ్చు, దవిలి మృగతృష్ణలో నీరు త్రాగవచ్చు వేరి మూర్ఖుల మనసు రంజింప రాదు ప్రతిసారీ చర్య- ఏదయినా డెవలప్‌మెంట్ రాద్ధాంతం చేసే పరిస్థితి ఎందుకు ఉండాలి ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి వచ్చి అడుగుతున్నారు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలలో వేటివి బలపరుస్తున్నారో ఇక్కడ విమర్శిస్తున్నారు ఇది సమంజసం కాదని తెలుపుతూ ఈ స్కూలు వలన రాష్ట్రానికి ఇతోధిక ప్రయోజనాలు ఉన్నాయని తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను-

శ్రీ జి బుచ్చయ్యచౌదరి – ఒక సబ్మిషన్ సర్ ఈరోజు యున్నైటెడ్ స్టేట్స్ లాంటి దేశాలలో టాప్ ఎగ్జిక్యూటివ్స్‌గా మన భారత దేశం నుండి వున్నారు- మహాఫాక్ట్ మండి గానీ శాన్‌ఫ్రాన్సిస్కోలో కానీ ఈ దేశం నుండి ట్రైనింగ్ పొంది వెళ్ళినవారే టాప్ ఎగ్జిక్యూటివ్‌గా వున్నారు కనుక భారతదేశం నుండి వస్తున్న అనేక మంది ఇంజనీర్లను.

ఎంబిబి, ఎంసిఎ కోర్సులు చదివిన వారికి అవకాశాలు ఇస్తున్నారు గత కొన్ని సంవత్సరాలుగా ఎన్ని అవకాశాలు మన ఇండియన్స్‌కు కలిగాయో ఆలోచించాలని కోరుతున్నాను- మణికొండ అంటున్నారు ఆ మట్టిప్పక్కల మొత్తం బూదిలేపిల్స్ దాటిన తరువాత ఆ భూమి పిలువ ఏమిలో బాల్ రెడ్డిగారికి, జవార్ధన రెడ్డి గారికి, నాగేందర్ గారికి తెలుసు- అక్కడ ఎన్నో వేల ఎకరాలు కబ్జా చేశారు గతంలో అనేక ప్రతిష్ఠాత్మక సంస్థలకు కాంగ్రెస్ గానీ, తెలుగుదేశం కానీ ఎగ్జంప్షన్ ఇచ్చింది అలోలో హాస్పిటల్‌కు ఎగ్జంప్షన్ ఇచ్చారు అది బాగా అభివృద్ధి చెందింది అందువలన దీనిని గురించి విమర్శించడం సబబు కాదు ఒక ప్రతిష్ఠాత్మకమయిన సంస్థ రాష్ట్రానికి వచ్చింది కాదని అంటున్నారు మహారాష్ట్రలో దానిని అంగీకరించలేదని మీ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు అదే కర్ణాటకలో పటేల్‌గారు రాకపోతే పోయిందిలే అని ఊరుకొంటే అది పట్టుకొన్నారు రాష్ట్ర ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చేస్తున్న కార్యక్రమాలు మనం ప్రోత్సహించవలసి ఉంది అంబానీగారు ముఖ్యమంత్రిగారి బంధువా? మ్నెక్‌టాండన్ ముఖ్యమంత్రిగారికి బావమరిదా? లేక మరొకరు ఆయన కులం వారా? రాష్ట్రంకోసం ఒక విధ్వంసం తీసుకొస్తున్నపుడు విమర్శించే విధానం మార్చుకోవాలని కోరుతున్నాను-

Sri Asaduddin Owaisi:- Speaker Sir, I want some clarifications from the Hon'ble Revenue Minister. Nearly Rs.250.00 crores concession was given by the State Government in the establishment of this Indian Business School. I want to know the net benefits the State of Andhra Pradesh will get. What will be the admission procedure? How much fees will be charged? Minister has to answer them. Whether the admission will be on All India competition level or are they going to follow the Six Point Formula (Presidential Order). Because it is in Telangana. How it benefits the Telangana region? This Indian Business School is going to cater only to the global needs. it does not reflect the ground reality. The General Education in Andhra Pradesh is based on regional to the extent of 90%. It is only 10% of urban who are going to be benefitted. That means. This is consistent, I am not blaming you, with the Chief Minster's Hi-tech policy of falling the World Bank. Secondly we have gross cut on economy. 90% of all these things for a poor person is just mirage in the desert. let the Hon'ble Minister answer.

శ్రీ ఎన్ రాఘవ రెడ్డి – మంత్రిగారు వారు వచ్చిన తరువాతే మనం నాగరికత నేర్చుకొంటే వీళ్లకేం జబ్బు వచ్చింది అంటున్నారు ఈస్ట్ ఇండియా కంపెనీ భారత దేశానికి నాగరికత నేర్పగలిగే వచ్చిందా? ఎన్రాన్ కంపెనీ డెప్యూటీ మేనేజర్ డ్యూబెక్ భారతదేశం వారికి మంచినీరు త్రాగడం నేర్పుతున్నామనీ సమాధానం చెప్పారు దయచేసి వారు మన దేశాన్ని ఆక్రమించుకొంటున్నారు అనే సంగతి మర్చిపోయి పోరాటం చేసి వారిని వెళ్లగొట్టుకొని మళ్లీ వారికి పళ్లెంలో పెట్టి ఇస్తున్నాము ఆంధ్రదేశానికి ఈ స్కూలుకు సంబంధించి ఎంత రిజర్వేషన్ అడిగారు ఆ సంగతి చెప్పాలి రెండవది ఆ భూమి మీద ఎవరూ ఉన్నట్లు మీ రికార్డులో లేదని అన్నారు మీ కాగితాల మీద లేరు కానీ అక్కడ వున్నారు ఆ భూమి మీగ ఉన్నారు వారికి ప్రత్యామ్నాయం ఏమిటి? ఆ పేదవారికి ప్రత్యామ్యాయం చూపిస్తున్నారా లేదా అనేది సమస్య

5 10 సా అందుకనీ ఈ సమస్యలకు పరిష్కారం దయచేసి చెప్పండి సరే, మీరు పొగుడుకుంటే పద్దని అనము ఆఖరుకు అనుభవించాల్సివస్తే అనుభవించక చేసేదేముంది, మా ఖర్మనుకోవాల్సి

*శ్రీ గాదె వెంకట రెడ్డి – స్పీకర్ సర్, నేను మెరిట్స్, డీమెరిట్స్ డిస్కషన్‌లోకి పోను

I would like to readout some portions of the judgments of the High Court and Supreme Court on the discretionary power vested with the Government in disposal of the properties belolnging to the Government. I will readout one or two minutes. "The Government of the day.. "

Mr. Speaker – What is that judgment?

*శ్రీ గాదె వెంకట రెడ్డి – అదే చదువుతున్నాను This is the judgment delivered in the year 1979 by the Supreme Court reported in AIR 1980 SC page 1992. .

మిస్టర్ స్పీకర్ – ముందర ఏ జడ్‌మెంట్ చెప్పండి

*శ్రీ గాదె వెంకట రెడ్డి – ముందర నన్ను కంప్లీట్ చేయనివ్వండి Let me read out

---

*An asterick made before the name indicates confirmation by the Members.

ఇది బిజినెస్ స్కూల్ జడ్జిమెంట్ What I want to say is that I don't go into details

నేను ఎందుకు చెబుతున్నానంటే This is the petition filed by A P Dalit Maha Sabha represented by its Ghanamula Ghanasekhar againsst the Government of Andhra Pradesh who is the first respondent, the second respondent Idian School of Business represnted by its Authorisede Secretary,I.C.I C.IBuilding, Bombay and the third respondent Collector, R.R District So far as writ petiton is concerned, it is well-established everywhere

I would like readout some portion of the Judgment "the Government of the day holds the property of the State as a custodian and in trust It settled law that where the disposal of the property by the Government is for argumentation of revenue and nothing-else State is under obligation to secure the best market price available in market economy " Sir, this is the school only on the basis of market economy at the instance of American people, established. This is the judgement that has been delivered

Mr Speaker.- That is the judgement quoted in the High Court?

*Sri Gade Venkat Reddy.- These are the judgments for reference The well established principle is that the State owned property is not to be dealt with absolute discretion of the Executive. This is not over-ruled He did not touch the principles

Mr Speaker:- Who did not touch?

*శ్రీ గాదె వెంకట రెడ్డి - నేను కోర్టు జడ్జిమెంట్ చదువుతున్నాను The judgment is eventhough quoted not discussed.

---

*An asterick made before the name indicates confirmation by the Members.

జుడిషియల్ రెవ్యూ పవర్ వుందా లేదా అనేది జడ్జిమెంట్ చెప్పారు

Mr Speaker - Whether you are discussing . .

*శ్రీ గాదె వెంకట రెడ్డి – ఇది ఇన్యూ- స్పీకర్ గారూ, వారు జడ్జిమెంట్ డెలివరీ చేసారు కోర్టులో జడ్జిమెంట్ ఇచ్చారని చెప్పబట్టి నేను చెబుతున్నాను అంతే కాని నేను వేరే ఏమీ చెప్పడం లేదు The well-established principle so far as judiciary is concerned, when market economy is there, I feel that the deal of MDU between the State Government and the so-called business representatives is not conducive or is not to help the State Government They are, I think, almost mortgaging the interests of the State Government by selling at Rs 25,000/- eventhough the Minister agreed that the value is Rs.1 00 lakh, but it is much more than that It is not in public interest nor is it in State interest I would like to get clarification from the Government on these

శ్రీ పి నాగేందర్ – స్పీకర్ సర్, ఇప్పుడు మంత్రిగారు మాట్లాడుతూ చెప్పడం జరిగింది బిజినెస్ స్కూల్ స్టార్ట్ చేయడంవల్ల దీనికి గ్లోబల్ రికగ్నిషన్ వచ్చిందని చెప్పడం జరుగుతోంది ఈ మేనేజ్‌మెంట్ ఏదైనా అగ్రిమెంట్‌కు ఎంటర్ అయిందా? ప్రపంచంలో వుండే పెద్ద యూనివర్సిటీలతో ఇక్కడ బిజినెస్ స్కూల్‌కు రికగ్నిషన్ వచ్చింది కాబట్టి రెసిప్రోకల్ అరేంజ్‌మెంట్స్ రావడానికి ఏదైనా ప్రపంచంలో వుండే యూనివర్సిటీలలో మీరు ఒక ఒప్పందానికి వచ్చారా అని అడుగుతున్నాను ఒకవేళ వచ్చినట్లయితే భారతదేశంలో, మన రాష్ట్రంలో వుండే విద్యార్థినీ, విద్యార్థులు ఒక పెద్ద యూనివర్సిటీకి వెళ్లే అవకాశం వస్తుంది కాబట్టి అటువంటి ఎరేంజ్‌మెంట్స్ చేస్తారా?

అదే విధంగా 250 ఎకరాలను బిజినెస్ స్కూల్‌కు ఇవ్వడం జరిగిందని మంత్రిగారు చెప్పడం జరిగింది, సుమారు రు. 10 00 కోట్లతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇతర రాయతీలను వారికి కల్పిస్తున్నారు, ఇందులో రు 25,000/- లతో రిజిస్ట్రేషన్ ఫీ ఆఫ్ కాస్ట్ చేయడం వల్ల మన రెవిన్యూ మనం కోల్పోతున్నాము ఇలా ఫీ ఆఫ్ కాస్ట్ రిజిస్ట్రేషన్ చేయడంవల్ల దీనిని మనం అవసరంలేదని వెనుకకు పోయిన సందర్భంలో మన ప్రాపర్టీ మీద మనకు రెవిన్యూ వుండే విధంగా చూడవలసిన బాధ్యత మనమీద వుంది మన రాష్ట్రం యొక్క ప్రజల యొక్క ప్రయోజనాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది మనం వారికి రు 25,000/- లతో రిజిస్ట్రేషన్ చేసినట్లయితే మన రెవిన్యూ ఎక్కడ వుంటాయి? మన రాష్ట్రంలో వుండే భూములు, ఇతర ఆస్తులూ ఈ రకమైన అండర్‌స్టాండింగ్‌కు వచ్చి ఇచ్చినట్లయితే అల్టిమేట్‌గా మనకు మిగిలేది ఏమీ లేదు మన రాష్ట్రంలో వుండే భూములను బిజినెస్ స్కూల్ పేరు మీద అకాడమీ ఆఫ్ ఆర్కిటెక్చర్‌కు ఇవ్వడం జరిగింది సైబర్ సిటీ కాంప్లెక్స్ గురించి సుమారు 150 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది ఇవన్నీ మంచివే

*An asterick made before the name indicates confirmation by the Members.

మిస్టర్ స్పీకర్ – ఎన్ని అడుగుతారు, మంత్రిగారిని ఏదో ఒక పాయింట్ అడిగితే బాగుంటుంది You are making the Assembly fun

శ్రీ డి నాగేందర్ – మన రాష్ట్రంలో వుండే భూములు ఆస్తులు ఏవైతే ఉన్నాయో అవి ఇతర దేశాలు రాష్ట్రాలకు చెందిన వారికి మనం ఇస్తున్నాము మన ముఖ్యమంత్రిగారు 'నాయుడు కాంప్లెక్స్ అని సింగపూరులో కట్టడం జరిగింది

(అంతరాయం)

Mr Speaker - You are not following the procedure How many times I have to say Please be serious If you want to seek clarification, it is only on the issue

శ్రీ డి నాగేందర్ – నిన్న రాత్రి 1 00 గంట వరకు కూర్చోబెట్టారు సర్ నేను నాయుడు కాంప్లెక్స్ గురించి చెప్పను

Mr Speaker - Whether it is Naidu Complex, or Nagender Comkplex, I don't bother

Sri D. Nagender - I too don't bother నేను తమద్వారా మంత్రిగారిని కోరేదేమంటే మన రాష్ట్రం యొక్క, ప్రజల యొక్క ప్రయోజనాలను కాపాడేందుకు ప్రతి శాసన సభ్యుడి మీద గురుతరమైన బాధ్యత వుంది పొద్దున్న ఒక సందర్భంలో ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట ఇచ్చిన తరువాత ధన్యవాదాలు చెప్పలేదని అనడం జరిగింది నేను ఏమంటున్నానంటే మీరేదైనా ఒక మంచి పని చేస్తే స్పాంటేనియస్‌గా ధన్య వాదాలు చెప్పాలి కాని అడిగి చెప్పించుకుంటే అది ధన్యవాదాలు కాదు

(ఈ దశలో మైకు కట్ చేయడం జరిగింది)

Sir, I am coming to the point

Mr. Speaker - Please don't go beyond the issue

5 20 సా | శ్రీ టి దేవేందర్‌గౌడ్ – ఈ రోజు మొత్తం మీద పైకి బిజినెస్ జరిగింది ఇంకా మా రెవిన్యూ డిమాండ్స్ ఉన్నాయి

Mr. Speaker:- I will stop at 5.30 P M. I have to take up Revenue Demands.

శ్రీ టి దేవేందర్‌గౌడ్ – అధ్యక్షా ఇంతకు ముందే నేను అన్ని పాయింట్లను కవర్ చేయడం జరిగింది కోదండరెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వం యొక్క రోల్ ఏమిటని అడిగారు డెన్‌కన్ మెకనాల్ ఆ ఇద్దరూ ఇప్పుడు లేరు వారికి మేమిచ్చినప్పుడు మేరు అబ్జక్షన్ చెప్పారు ఇప్పుడు మీరెందుకు ఇచ్చారని వారు అడుగుతున్నారు అతను ఎక్కడికి వెళ్లారో తెలియదు

(అంతరాయం)

శ్రీ ఎం కోదండరెడ్డి – లీజుకి మీరు ఎందుకు ఇవ్వలేదు ఎందుకు అమ్మారు? ప్రభుత్వ అజమాయిషి ఏమి ఉంది

శ్రీ టి దేవేందర్‌గౌడ్ – అధ్యక్షా, వారు కర్నాటక ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్ చదివి వినిపించారు నేను ఈ సభలో కర్నాటక ముఖ్యమంత్రి గురించి మాట్లాడడం బాగుండదు ఇదే విధంగా కాంగ్రెస్ పార్టీ వారు అక్కడ ఏమని ఉంటారో గానీ ఆయన ఇరిటేట్ అన్నేమి చేయమంటారు వచ్చిన దానితో వారేమి బాగుపడతారని అని ఉంటారు ఈ విషయంలో నేను డిటెల్స్‌లోకి వెళ్లను

(అంతరాయం)

శ్రీ పి జనార్ధనరెడ్డి – మీరు కర్నాటక ముఖ్యమంత్రిని పొగుడ్తూ ఉంటారు కదా

శ్రీ టి దేవేందర్‌గౌడ్ – మాది మేము చెప్పుకొంటున్నాము ఒకర్ని పొగడడం కానీ, ఇన్‌సల్ట్ చేయడం గానీ మా కల్చర్‌లో లేదు రామకృష్ణగారు మాట్లాడుతూ బిజినెస్ స్కూల్ వారితో ఇంత ప్రేమ ఎందుకు వచ్చిందన్న విషయమ్మె నేను అన్నే చెప్పాను ప్రభుత్వ పరంగా ఈ శతాబ్దములో లేకపోతే మా 5 సంవత్సరాల కాలంలో ఇది తప్ప రెండవ కార్యక్రమం చేయనట్లు మేము చెప్పుకోవడం లేదు ఎన్నో చేశాము అందులో ఒక గొప్ప ఎచీవ్‌మెంట్‌గా చెప్పుకొంటున్నాము బిజినెస్ స్కూల్ తీసుకువచ్చి సర్వ సాధించామని దీనితో రాష్ట్ర భవిష్యత్తే మారిపోతుందనే ఇప్పటి నుండే మనమందరం ఆకాశంలో తిరుగుతామని చెప్పడం లేదు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నాము ఇది దాంట్లో అంతర్భాగమె దీనిని అప్గ్రేషియేట్ చేస్తారని అనుకొన్నాము దీనిని రాజకీయం కొంతమంది చేస్తున్నారు దీని గురించి జవాబు చెప్పడం ఇంత టైమ్ వేస్ట్ చేయాల్సి వస్తోందే తప్ప మరొకటి కాదు

It is a part of the Government duty దీని విషయంలో ప్రత్యేకమైన ప్రేమ మాకు లేదని తెలియజేస్తున్నాను State role and local People గురించి చెప్పారు ఇది ఇంటర్నేషల్ ఇన్స్టిట్యూషన్ వరల్డ్ వైడ్ గా ఇక్కడ అడ్మిషన్స్ ఉంటాయని ఓవైసీ గారికి తెలియజేస్తున్నాను రాఘవరెడ్డిగారు ఇంచుమించు ఇవే విషయాలు అడిగారు అంతకంటే ప్రత్యేకంగా వారు చెప్పిందేమి లేదు

(అంతరాయం)

శ్రీ ఎన్ రాఘవరెడ్డి – రాష్ట్రంలో విద్యార్థులకు ఏమైనా రిజర్వేషన్ ఉందా?

శ్రీ టి దేవేందర్‌గౌడ్ – ప్రపంచ వ్యాప్తముగా అడ్మిషన్స్ ఉంటాయి లోకల్ పీపుల్‌కి తప్పకుండా ఎక్కువగా అవకాశాలు ఉంటాయి రంగారెడ్డి జిల్లాలో మనం ఐ ఐ ఐ టి కి ఇచ్చాము అప్పుడు సిమిలర్ ఇస్యూ వచ్చింది వేశారు 70 శాతం ఇదే రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు అక్కడ అవకాశాలు దొరికాయి డెఫినెట్‌గా లోకల్స్‌కి ఆటోమెటిక్‌గా ఇన్‌స్టిట్యూషన్స్ ఉన్నప్పుడు బెనిఫిట్స్ ఉంటాయి తప్పనిసరిగా దాని ప్రభావము ఉంటుందని తెలియజేస్తున్నాను వెంకటరెడ్డిగారు కోర్టు కేసు గురించి చెప్పారు ఆయన న్యాయరు అనుభవజ్ఞులు కోర్టు జడ్జిమెంట చదివినప్పుడు ఇన్‌టోటల్‌గా చదవాలి మీకు అడ్వాంటేజ్ ఉన్నవి చదువుకోవడం, లేనివి చదిలేయడం ధర్మం కాదు టోటల్‌గా సమ్ అండ్ సబ్‌స్టన్స్ చదివితే అందులో ఉన్న వాస్తవాలు బయటకు వస్తాయి జడ్జిమెంట్‌లో చాలా స్పష్టముగా చెప్పారు దీనిపై మళ్ళీ నేనిక్కడ చెప్పాల్సిన అవసరం లేదు 350 కోట్ల రూపాయల ఇన్వెస్ట్‌మెంట్ రాబోతోంది దీనిపైన సఫ్ అథర్ ఎకనామిక్ యాక్టివిటీలు స్టార్ట్ అవుతాయి మనం ఇచ్చిన కన్సెషన్స్‌లో నాలుగింతలు మనకు వస్తుంది రాష్ట్రం యొక్క భవిష్యత్తుని భావితరాల వారిని దృష్టిలో పెట్టుకొని చేశాము ఇటువంటి ఇన్‌స్టిట్యూషన్ వస్తే మన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఉద్దేశ్యంతో ఇచ్చామని తెలియజేస్తున్నాను

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ ఆ ప్రాంతములో వ్యవసాయం చేసే వారు రికార్డులో లేరని అన్నారు అక్కడ వ్యవసాయదారులు ఉన్నారు వారు పంటలు పండించుకొంటున్నారు వారు వ్యవసాయం చేసిన ఫోటోలు మీకు నేను పంపిస్తున్నాను మన రాష్ట్రములో మెడికల్ కాలేజీలు, ఇంజనీరింగ్ కాలేజీలు, ప్రయివేటు అసుపత్రులు సెలకొల్పుకొంటామంటే మనం స్థలం ఇచ్చాము ప్రభుత్వం పరిశ్రమల్స్ ఇచ్చింది మొత్తం ఖర్చు వారే భరించుకొని అయా ఇన్‌స్టిట్యూషన్స్‌ని ఏర్పాటు చేసుకొన్నారు రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ని పాటించాల్సినదిగా ప్రభుత్వం వారిని ఆదేశించింది మరి ప్రభుత్వం వీరిని ఎట్లా వదిలేసింది? రూల్ ఆఫ్ రిజర్వేషన్ దీంట్లో ఎంతుకూ లేదో తెలియజేయమనండి మంత్రిగారు అరచేతిలో ప్రపంచమంతా చూపించారు వివిధంగా అభివృద్ధి ఔతోందో చెప్పారు ఇండస్ట్రియల్ రెగ్యులేషన్ పాలసీలు వేరే ఉన్నాయి ఇది

బిజినెస్ స్కూల్ ఇక్కడ చదువుకొన్న విద్యార్థులు వేరే వేరే ఉద్యోగాలకు వెళతారు 70 శాతం రిజర్వేషన్ అని చెప్పారు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడం లేదని అంటున్నారు మన భారతదేశంలో ఐ ఐ టి లు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ అని చెప్పారు రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు ప్రపంచములో ప్రఖ్యాతి గాంచినవి భారత రాజ్యాంగ పరిధిలో ఉన్నాయి ఈ బిజినెస్ స్కూల్ వేరే దేశానికి సంబంధించింది 350 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని మీరు ఫ్రీగా ఇచ్చారు వరల్డ్ బ్యాంకు 10 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే రాష్ట్రానికి అప్పజెపుతారా అని అడుగుతున్నాను ఇందులో ప్రపంచవ్యాప్త కాంపటీషన్ అంటున్నారు దీంట్లో మన వాళ్లు రావాలంటే కష్టమౌతుంది ఎస్ సి ఎస్ టి రిజర్వేషన్లు మీరు దీంట్లో అమలు చేయాలి మీరు 50 శాతం రిజర్వేషన్‌లు పెట్టండి ప్రభుత్వం ఇన్ని బెనిఫిట్స్ ఇస్తున్నా వారు ఎందుకు రిజర్వేషన్ అమలు చేయరో కనుక్కోండి బుచ్చయ్య చౌదరిగారు మాట్లాడుతూ వంద్రిబాబునాయుడు బావ మరిది ఉన్నారా? మట్టాలు ఉన్నారా? అనే అన్నారు

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్ - ఆయనకు (బుచ్చయ్య చౌదరి) మీరు సమాధానం చెప్పకూడదు

He is not representing the Government Why do you answer him? I am sorry Janardhan Reddy garu Let us follow the procedure.

(అంతరాయం)

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి, - నేను తప్పు చెప్పడం లేదు వినండి సార్

5 50 సా

Mr Speaker.- I will close then.

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి - అధ్యక్షా, ఎల్ అండ్ టి వారికి అంబానీ వారికి సంబంధం వుంది రామకృష్ణ అనే వ్యక్తి ముఖ్యమంత్రిగారికి బంధువు అతను ఎల్ అండ్ టి లో వున్నారు బంధువులు లేరంటే నేను చెపుతున్నాను ఆయన అందులో ప్రెసిడెంటుగా వున్నారు ఈ బిజినెస్ స్కూలు ఏడ్చితే పెట్టారో, భూమి వ్యవసాయం చేసుకునే రైతులకు సంబంధించింది దాదాపు 50 సంవత్సరాలుగా ఆ భూమిలో వాళ్లు వ్యవసాయం చేసుకుంటున్నారు ఆ భూమిని మీరు ఎల్ అండ్ టి వారికి యిచ్చారు వాళ్లు అందులో 50 శాతం రిజర్వేషన్స్ యివ్వలేదు

960 23 మార్చి, 1999 రంగారెడ్డి జిల్లాలోని మణికొండ గ్రామములో బండిచుర్ బిజినెస్ స్కూలు ఏర్పాటు గురించి

మిస్టర్ స్పీకర్ – చెప్పిందే ఎన్ని సార్లు చెపుతారు? మీరు అడగదలచుకున్నది స్పష్టంగా అడగండి

(అంతరాయం)

శ్రీ టి దేవేందర్ గౌడ్ – అధ్యక్షా, జనార్ధన రెడ్డిగారు ల్యాండు ఎలాట్‌మెంట్ గురించి చెపుతున్నారు అక్కడ వ్యవసాయంచేసుకునే రైతులు వున్నారని చెపుతున్నారు నాదగ్గర వున్న రికార్డుల ప్రకారం చాలా స్పష్టంగా చెప్పాను మేము అథారిటేటివ్‌గా ఎవరి నుండీ భూమిని తీసుకోలేదు మా రికార్డుల ప్రకారం ఎవరికీ ఆ భూమిలో పట్టాలు యివ్వడంగానీ, ఎవరి స్వంత భూమిగానీ అది కాదు గతంలోని ఈ ల్యాండును వాడా వారికి ఎలాట్ చేయడం జరిగింది అదీ ఫ్రీ అఫ్ ఎన్‌కంబ్రెన్స్‌మెంట్ యిచ్చాము అంతే తప్ప వారన్నట్లుగా అది ఎవరికి సంబంధించిన భూమోకాదు మాకు తెలియకుండా వారు ఎవర్నైనా అక్కడ కల్టివేషన్ చేస్తున్నారేమో తప్ప ఆ భూమి ఎవరికీ చెందినట్లుగా మావద్దా రికార్డులు లేవు నేను మొదటినుంచే ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పాను

(అంతరాయం)

నేను మొదటి నుంచి కూడా ఈ డిబేటును మొదలు పెట్టే ముందే ఈ ఐ బి ఎస్ గూర్చి, దాని మూలంగా ఈ రాష్ట్రానికి మన ప్రజలకు, భవిష్యత్తు తరాల వారికి ఉపయోగపడే విధానాల గురించి చెప్పడం జరిగింది అంతే తప్ప మరోటికాదు నేను కాంట్రవర్సీ చేయదలచుకుంటే ఇదే మీరు ప్రభుత్వంలో వున్నప్పుడు ఎవరికి, ఏవిధంగా, ఎన్ని వేల ఎకరాల స్థలాలను ఎలాట్ చేసిందీ చెప్పగలను I can give my those records అని చెపుతున్నాను ఎన్ని భూములు మీరు ఎలాట్ చేశారో ఎంతమందికి యిచ్చారో తెలుసు మీరు చేసినట్లుగా మేము ఎవరికీ పడితే వారికి, లెఫ్ట్ అండ్ రైట్ హ్యాండ్స్‌తో యివ్వలేదు ఒక మంచి పనికి, ఒక ఇన్‌స్టిట్యూషన్‌కు యివ్వడం జరిగింది ఇక్కడ లోకల్‌గా గానీ, రాష్ట్రానికి సంబంధించినంతవరకుగానీ, ఎంతవరకు, ఏమీ బెనిఫిట్ అవుతుందన్న సంగతిని నేను రిపిటెడ్‌గా చెప్పాను I want to repeat again ఈ ఇన్‌స్టిట్యూషన్ మూలంగా మనకు ఈనాడు ఇండస్ట్రియలైజేషన్ కాకుండా Even our own executives ఈనాడు పరిపాలనలో జరుగుతున్న మార్పులకు, ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు Our own administrators, our own officers, కూడా మనం ట్రైనింగు యివ్వడానికి వాళ్ళ నాలెడ్జిని పెంచుకోవడానికి ఇది బాగా పని చేస్తుంది Even our Institutions. ఆర్ బి ఐ, ఎ పి ఎస్ ఇ బి వుంది మనకు అనేక ఫ్యాక్టరీలు అండర్‌టేకింగ్స్ వున్నాయి వాటికి బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో వచ్చే కొత్త టెక్నిక్స్ తెలుసుకోవాలన్నా, కొత్త కన్సల్టెంట్స్ కావాలన్నా దీని మూలంగా మనకు ఇండైరెక్టుగా చాలా బెనిఫిట్స్ ఉంటుందని తమ ద్వారా మనవి చేస్తున్నాను

(అంతరాయం)

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు – అధ్యక్షా, నేను ఎందుకు క్వొశ్చన్ చేస్తున్నాను అన్న విషయం తెలుపవలసి వుంది, ఎం.ఒ.యులో The I B.S shall be at leberty to formulate its own policies regarding admission of students and employment of its own for purpose of functioning. మనకు అడ్మిషన్స్‌లోనూ స్వేచ్ఛలేదని వుంది అందువల్ల ఇది మన ఇన్‌స్టిట్యూషన్‌లను కాపాడే విధంగా లేదు అందువల్ల మాపార్టీ ఈ వర్చులో పార్టిసిపేట్ చేయదనీ, మేము వాకౌట్ చేస్తున్నామనీ తెలుపుతున్నాను

(సి పి ఐ పార్టీ సభ్యులంతా సభనుంచి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్ రాఘవ రెడ్డి – మంత్రిగారిని మేము రెండు మూడు విషయాలు అడిగాము రిజర్వేషన్స్ ఇస్తున్నారని అడగడం జరిగింది ఆంధ్రదేశానికి ఏదీ లాభం కాదు కనీసం అక్కడ వున్న పేద వాళ్లకు వసతి కల్పించమంటే దానికి కూడా మీరు నిరాకరించారు ఇప్పుడు రాష్ట్రానికి బ్రిహ్మాండమైన ప్రయోజనం ఏర్పడుతోందని అంటున్నారు రాజ్యాంగం ప్రకారం రావలసిన రిజర్వేషన్స్ లేవన్నారు మరి యిది ఎందుకు? అందువల్ల మేము దీనిని బలపరచడంలేదు ఎంతసేపు చెప్పినా మంత్రిగారు ఒక్కటే చెపుతున్నారు "అయ్యా ఎన్ని నోముల ఫలమో, ఏనాటి పుణ్యమో ఫలియించె మనకు, కట్టుకోరా మెట్టు గగనతలందాకా తెలుగోడా" అన్నట్లుగా వుంది కనుక మేము వాకౌట్ చేస్తున్నాము

(సి పి ఐ (ఎం) వాళ్లు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – మంత్రిగారు మేము అడిగిన ప్రశ్నలకు అసలు సమాధానాలు యివ్వలేదు కొన్ని విషయాలను మేము స్పష్టంగా చెప్పాము వాటిని ఫ్లోప్ చేసుకోవలసిన అవసరం వుంది కొన్ని కోట్లాది రూపాయల వీలువైన అస్తులను వారు దానికి యిచ్చారు అయితే దానిమీద మనకు ఎటువంటి అధారిటీ లేకపోతే, మన స్టూడెంట్స్‌కు అందులో భాగం లేక పోయినా, మిగిలిన రాష్ట్రాలన్నీ దానిని రెఫ్యూజ్ చేస్తే మనం ఏదో గొప్పగా తీసుకువచ్చి నెత్తిన పెట్టుకొని బాధ్యత వహించవలసి వుండగా ఎటువంటి బాధ్యతా వహించలేదు మేము అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాలేదు అందువల్ల నిరసన తెలుపుతూ నేను వాకౌట్ చేస్తున్నాను

(శ్రీమతి ఎన్ లక్ష్మీపార్వతి – (ఎన్ టి ఆర్ టి డి పి) వాకౌట్ చేశారు)

(అంతరాయం)

962 23 మార్చి, 1999 రంగారెడ్డి జిల్లాలోని మణికొండ గ్రామములో ఇండియన్ బిజినెస్ స్కూలు ఏర్పాటు గురించి

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – హ్యాకోర్ట్ రిజిస్ట్రారు నేషనల్ లా స్కూలు షామీరుపేటలో పెట్టారు అది దేవేందర్ గౌడ్‌గారి సియోజకవర్గం అందువల్ల అక్కడ 3 లక్షల 50 వేల రూపాయలు ఎకరం స్థలం యిచ్చారు నేను మనవి చేసేది ఏమిటంటే ఐ బి స్కూలులో మొట్టమొదటి నుంచి వాళ్ళు ఎల్ అండ్ టికు ఛేవర్ చేస్తున్నారు హ్యాబిక్ సిటీవారికే యిచ్చారు కాకినాడ పోర్టు ఎల్ అండ్ టికి యిచ్చారు ఈ రామకృష్ణ అందులో వున్నారు అందులో రామకృష్ణ ప్రెసిడెంట్

Mr. Speaker: What is your protest?

(అంతరాయం)

శ్రీ పి జనార్ధన్‌రెడ్డి – ఎల్ అండ్ టికి, అంబానీ వారికి సంబంధం వుంది ఈ ఇండియన్ బిజినెస్ స్కూలుకు యిచ్చిన స్థలంలో 60 సంవత్సరాలనుంచి పేద, బలహీన వర్గాల, దళితుల్నెన రైతులు వ్యవసాయం చేసుకుంటూ వుంటే, వారిని అక్కడి నుంచి తరివిక్కొట్టారు. కాయితాలమీద లేదని 60 సంవత్సరాలుగా వున్న వారిని తరిమి కొట్టడం చేస్తున్నారు పోలీసులు అలాగే ఈ ఐ బి ఎస్ వారికి కరెంటు, వాటర్ ఫ్రీగా యిస్తున్నారు వారికి 50 శాతం రిజర్వేషన్స్ వున్నాయి మనకు రాజ్యాంగ పరంగా వచ్చే రిజర్వేషన్స్‌ను కూడా యివ్వడంలేదు దానిని ఇంప్లిమెంట్ చేయడంలో మనకు హక్కు లేదా వారికి సర్వస్వతంత్రాలూ యిచ్చారు దీనిమూలంగా మీ ఉద్దేశ్యం అక్కడ వున్నటు వంటి మీ బంధువుల భూములకు వాల్యూ పెరగాలని మాస్తున్నట్లు వుంది ఆ భూములకు ఎక్కువ ధరలు రావాలనే మీరు ఐ బి ఎస్ వారికి స్థలాన్ని ఫ్రీగా యిస్తున్నారు ప్రపంచ బ్యాంకు లక్షల కోట్ల రూపాయలు ఇక్కడ ఖర్చు పెడుతుందని మీరు రాష్ట్రాన్ని దానికి అమ్మేస్తారా మన రాష్ట్రాన్ని వాళ్ళకు ధారాదత్తం చేస్తారా మా డిమాండు ఏమంటే రిజర్వేషన్స్‌ను గానీ దళితర్రైతుల ప్రయోజనాలను గానీ మీరు కాపాడటం లేదు, రాష్ట్రంలో వుండే విద్యావంతుల్నెన విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటంలేదు ఇది ఇండియన్ బిజినెస్ స్కూలును అంబానీ వారికి ఎల్ అండ్ టి వారికి మీరు తాకట్టుపెడుతున్నారు మీ స్వార్థ ప్రయోజనాలకోసం రాష్ట్రాన్ని వారికి తాకట్టు పెడుతున్నారు కనుక మేము వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రేసు పార్టీకి చెందిన గౌరవ సభ్యులంతా సభనుంచి వాకౌట్ చేశారు)

1999-2000 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పద్దుల (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన – పదునాలుగవ రోజు సర్వే, గణాంకాలు, రెవిన్యూ జిల్లాపరిపాలన తదితర అభ్యర్థనలపై చర్చ

5.40 సా | డా డి ఎల్ రవీంద్రారెడ్డి – అధ్యక్షా రెవెన్యూ డిమాండ్లు ఇన్‌షియేటు చేసేందుకు 1997 సంవత్సరంలో 1998 సంవత్సరంలో నాకే అవకాశం ఇచ్చారు రెవిన్యూశాఖ మంత్రి దేవేందర్‌గౌడ్ గారు అంటే నాకు మంచి గౌరవం మంచి మిత్రులు కూడా 1997, 1998లో మేము అసెంబ్లీలో లేవనెత్తిన రెవెన్యూ కుంభకోణాలు, లేకపోతే అవకతవకలు కాని దేనికి ఇంతవరకు ప్రభుత్వం స్పందించి పనిచేయలేదని నా అభిప్రాయం 1997, 1998లో మాట్లాడినప్పుడు రెవెన్యూమంత్రిగారికి ధన్యవాదాలు చెప్పాను ఇప్పుడు నాకు బాధగా వున్నది ఇవాళ రెవెన్యూ డిమాండ్ల మీద డిస్‌కషన్ ఉందని తెలిసికూడా మంత్రిగారు అసమర్థత అనుకొన్నారో లేకపోతే మంత్రిగారు జవాబు చెప్పలేరని ముఖ్యమంత్రిగారు అనుకొన్నారేమో భూమిలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేదానికి ప్రత్యేకంగా శాసనసభలో ఒక ప్రకటన ముఖ్యమంత్రిగారు చేయడం జరిగింది మంత్రిగారు సమర్థులే నాకు తెలుసు Through you, Sir, I would like to mention that the Hon'ble Chief Minister is taking this august House for right ఇవాళ వర్క్ ఉందని తెలిసికూడా ఈ సభ యొక్క విలువైన సమయాన్ని దాదాపు గంటసేపు వేస్టు చేశారు మేము సభా సమయం వ్యర్థం కాకూడదు అనే ఉద్దేశ్యంతోనే ఆ స్టేట్‌మెంటు మీద ఎటువంటి సప్లిమెంటరీస్ అడగకుండా సభా సమయాన్ని కాపాడాము మరి రెవిన్యూ మంత్రిగారి అసమర్థత వల్లనే వారు ప్రత్యేకంగా ప్రకటన చేయవలసి వచ్చింది

మిస్టర్ స్పీకర్ – రవీంద్రారెడ్డిగారు మీరు ఒకసారి మంత్రిగారి అసమర్థత అంటున్నారు, ఒకసారి సమర్థత కలవారు అంటున్నారు, Which is correct.

డా డి ఎల్ రవీంద్రారెడ్డి – అధ్యక్షా, మంత్రిగారి సమర్థత మీద నాకు నమ్మకం వుంది నాకు వారు మంచి మిత్రులు సౌమ్యులు, వారి సమర్థత మీద నాకు నమ్మకం వుంది ముఖ్యమంత్రిగారికే వారిమీద నమ్మకం లేనట్లు నాకు అర్థం అయినది ఎందుకంటే డిమాండ్లు ఉన్నాయని తెలిసికూడా స్టేట్‌మెంట్ ఇవ్వడం

మిస్టర్ స్పీకర్ – మీకు ఆయన మీద నమ్మకం

డా డి ఎల్ రవీంద్రారెడ్డి – అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి వారి మీద నమ్మకం లేదని నాబాధ వారేమన్నా సెషన్ అయిపోయిన తరువాత పోతారేమో నాకు తెలియదు

(శ్రీ కరణం రామచంద్రరావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఒకటి రెండు సమయాల్లో ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ గురించి చెప్పడం జరిగింది 4 1/2 సంవత్సరాల తరువాత రెవెన్యూ మంత్రిగారు ఒక కాంప్రమైజ్ లెటర్ ఇష్యూ చేస్తున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భూమిశిస్తు పరిపాలనకు సంబంధించి శాసనము

964 23 మార్చి, 1999 1999–2000 సం నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన – పదునాలుగవ రోజు సర్వేలు, గణాంకాలు, రెవిన్యూ జిల్లా పరిపాలన తదితర అభ్యర్థనలపై చర్చ

అనుసరించి ఏకీకరించుటకుగాను అందుకు సంబంధించిన మరియు వాటికి అనుసంఘీకమైన విషయాల కొరకు ఈ బిల్లు తీసుకొనివస్తున్నామని చెప్పారు సంతోషం ఇది 1880 రెవెన్యూ చట్టం దీనిని సవరించటం మంచిదే 4 1/2 సంవత్సరాల తరువాత మేము ఆరోపించిన కుంభకోణాల విషయం ప్రస్తావించకుండా ఒక కొత్త ప్రతిపాదన బిల్లు తెచ్చారు 1997లో నేను మాట్లాడుతూ విశాఖపట్టణం పోర్టు ట్రస్టు భూములను సేకరించేటప్పుడు అక్కడి అధికారులు కుమ్మక్కై ప్రభుత్వానికి నష్టం కలిగించే విధంగా అర్బన్ ల్యాండ్ సీలింగులో సర్ప్లస్ భూమి అని తెలుసుకొని తరువాత ఆ ల్యాండ్‌కు కాంపన్ జేషన్ పేచేయాలని ఆలోచించే ప్రయత్నం చేశారు అప్పుడు మేము శాసనసభలో ప్రస్తావించిన తరువాత కొంతమంది హైకోర్టుకు వెళ్లడం దానిమీద సిబిఐ ఎంక్వయిరీ ఆర్డరు చేయడం జరిగింది రెండు సంవత్సరాలు గడిచిపోయిన సిబిఐ ఎంక్వైరీ ఏమైనది తెలియలేదు వారిమీద చార్జిషీటు ఫైల్ చేశారా? విశాఖపట్టణం పోర్టుట్రస్టు ల్యాండు గురించి సి బి ఐ గురించి what is the status తెలపాలని మీ ద్వారా కోరుతున్నాను విశాఖపట్టణం కుంభకోణం గురించి నేను మెన్షన్ చేసిన తరువాతనే హిందూస్థాన్ పాలిమార్ కంపెనీకి ప్రభుత్వ స్థలాన్ని ఇస్తే దుర్వినియోగం అవుతుందని చెప్పిన తరువాత మంత్రిగారు స్పందించి ఒక జి ఓ ద్వారా ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగింది భాగవతుల చార్జిబుల్ ట్రస్టు వారికి ల్యాండ్ సీలింగ్ ద్వారా సంక్రమించిన భూమి వారు తీసుకొని సబ్‌లేట్ చేశారని ఎలుగెత్తి చెప్తే తప్పకుండా చర్య తీసుకొంటామని అన్నారు కాని తరువాత స్టేటస్ రిపోర్టు ఏమిరాలేదు ప్రభుత్వ ల్యాండ్‌ను స్వాధీనం చేసుకొందా? లేదా? జిల్లా కలక్టరు చేసుకొన్నాడా లేదా? ఇంతవరకు మాకు ఏమీ తెలియదు గాజువాక ల్యాండు విషయం ఈ శాసనసభలో ప్రస్తావించడం జరిగింది హౌస్ కమిటి వేశారు హౌస్ కమిటీ రిపోర్టు ఇచ్చింది హౌస్‌కమిటీ రిపోర్టులో ఒక శాసనసభ్యుని చర్యలను తప్పుపట్టడం జరిగిందని చెప్పి తెలిసింది దీనిమీద చర్యలు ఏమైనా తిసుకొన్నారా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను దాదాపు 12వేల ఎకరాల సింహాచలం భూముల విషయంలో ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంది ఈ విలువైన భూములను కొంతమంది సంఘం వ్యతిరేక శక్తులు ఆక్రమించే చేసుకొంటావుంటే ప్రభుత్వం ఎందుకు చర్య తీసుకోకుండా ఉన్నారు? వారు మీ పార్టీకి సంబంధించిన వారా అని చెప్పి మీ ద్వారా అడుగుతున్నాను విశాఖపట్టణంలో వాల్తేర్ క్లబ్ ఉన్న స్థలం ఎసేట్టు ఎబాలిషన్ యాక్టు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి ఆ ల్యాండ్ వచ్చింది అట్లా వచ్చిన భూమిని వాల్తేర్ క్లబ్ స్వాధీనం చేసుకొని బ్రే వే ఆఫ్ లీజ్‌డీడ్ ఆ భూమిని విశాఖపట్టణం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ అమ్మారు దానికి సంబందించి 35 లక్షల రూపాయలు విశాఖపట్టణం అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీ వాల్తేరు క్లబ్‌కు డబ్బు కూడా కట్టింది దానిమీదకాగ్ కూడా అభ్యంతరం చెప్పారు చెప్పిన తరువాత మేము రెవెన్యూ శాఖ మంత్రికి ఉత్తరం వ్రాశాం- ప్రభుత్వం ఎందుకు ఆ భూమికి కాంపన్‌జేషన్ పే చేయవలసి వచ్చిందో చెప్పి రాస్తే దానికి ఇంతవరకు జవాబు ఏమీ లేదు వాల్తేర్ క్లబ్ ఉన్న భూమికూడా ప్రభుత్వ భూమే వాల్తేర్ క్లబ్ నుంచి కాంపెన్‌జేషన్ తీసుకోకుండా వాల్తేర్‌క్లబ్‌కి మీరు డబ్బు కడుతున్నారు

అంటే ఎంత అమానుషమైన పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం పుండో తెలుసుకోవాలనే చెప్పి మీ ద్వారా కోరుతున్నాను విశాఖపట్టణం, హైదరాబాదులో భూమి కుంభకోణాలలో లేనివి నటి కనిపిస్తున్నాయి- విశాఖపట్టణంలో వారి పార్టీకి సంబంధించిన మాజీ ఎం పి- ఒకరు మంచి పాష లొకాలిటీ అయిన రుషికొండలో ఒక కాలేజీని పెట్టారు ఆ వ్యాపారంలో దాదాపు 20 ఎకరాల స్థలం ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేశారు గతంలో ఈ శాసన సభలో చర్చకు వచ్చింది తరువాత జిల్లా యంత్రాంగం వారికి నోటీసు ఇచ్చారు If you want land, you pay the market value and alienate the land in your favour. Accordingly, the R.D.O. went and say the place. 1982లో జిల్లా యంత్రాంగం ఎకరానికి 5 లక్షల రూపాయల చొప్పున 20 ఎకరాలకు ఒక కోటి రూపాయలు ప్రభుత్వానికి కట్టి అలియనేటు చేయించుకోండి అని మాజీ ఎం పి గారికి ఉత్తరం వ్రాశారు ఆ మాజీ ఎం పి గారు ఇంతవరకు ఊరుకొని, 4 నెలల క్రితం క్యాబినేటు ఒక నిర్ణయం తీసుకొని ఎకరం 5 లక్షల రూపాయలు వీలువ గల భూమిని ఎకరానికి 18 వేల రూపాయల చొప్పున ఆ మాజీ ఎం పి కి దారాదత్తం చేయడం జరిగింది

5 50 సా | దాదాపు కోటి రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూమిని ఈ ప్రభుత్వం కాపాడ లేకపోయింది ప్రభుత్వానికి నష్టం కలిగించేవిధంగా చేయడం తప్పు దయచేసి మీరు మీ నిర్ణయాన్ని తిరగతోడి మంచి నిర్ణయం తీసుకోవాలని మనవి చేస్తున్నాను 1982లోనే కలెక్టరు, జాయింటీ కలెక్టర్లు లెక్క ప్రకారం ఆ భూములు సుమారు రూ 5 లక్షలు ఖరీదు చేస్తాయని చెప్పగా ఈనాడు వాటిని రూ 18,000లకే ఇవ్వటంలోని ఔచిత్యమేమని ప్రశ్నిస్తున్నాను. మాజీ ఎం పి ఒకరు సుబ్బవరంలో 300 ఎకరాల గవర్నమెంట్ భూమిని బినామీ పేర్లమీద ఎస్సైన్ చేపించుకుని ఎంజాయ్ చేస్తున్నాడు. కనీసం ఈ భూమిన్నైనా కాపాడండి బినామీ పేర్లపైన ఉన్న ఆ 300 ఎకరాల ఎస్సైన్మెంట్ ల్యాండ్‌ను బయటకు తీసి బీదలకు పంపండని మీ ద్వారా కోరుకుంటున్నాను ఎన్నో ఇష్యూలు నేను 1997లో రెయిజ్ చేయటం జరిగింది అందులో ఒక దానికి మాత్రం రెస్పాన్సిబుల్ రెవెన్యూ మినిస్టరుగారు రియాక్ట్ అయ్యారు మిగతావన్నీ పాలిటిక్స్‌కు ల్యాండ్ ఇవ్వని డి ఓ ను విత్‌డ్రా చేపించారు మిగిలిన వాటికి ప్రభుత్వం రెస్పాన్స్ కాలేదు రెవెన్యూ అంటే మనందరకూ తెలుసు, రాష్ట్ర రెవెన్యూను జాగ్రత్తగా గమనిస్తూ ఉండే రిస్పాన్సిబుల్ డిపార్ట్‌మెంట్ ఇది ఇప్పుడేకాదు, గతంలో కూడా నేను మంత్రిగారికి ఈ విషయం విజ్ఞప్తిచేశాను భూవివాదాలు, భూతగాదాల వల్లనే రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని చెప్పాను ఫజ్జాదారు పాసిబుక్స్ ఇచ్చేప్పుడుగాని, టైటిల్‌డీడ్స్ ఇచ్చేప్పుడుగాని మీరు సంబంధిత వ్యక్తికి గ్రాంట్‌లో ఆతని భూమిని మాపించి ఇస్తే

బాగుంటుంది- రీసర్వే చేపించండని 1997లోనే ఒక మంచి సలహా ఇవ్వడం జరిగింది రెవెన్యూ శాఖామాత్యులు దానిని శ్రద్ధగా తీసుకోలేదు పదేపదే చెబుతున్నాను, ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలగటానికి కారణం ల్యాండ్ సీలింగ్స్ సర్ప్లస్ ల్యాండ్స్ సరిగా పంచకపోవటం భూవివాదాలకు సంబంధించిన వివాదాలను పరిష్కరించలేక పోవటం అని నా అభిప్రాయం- గత సమావేశాలలో కూడా రిక్వెస్టు చేశాను మొత్తం రాష్ట్రంలోని భూములన్నింటిని సేటిలైట్ రిమోట్ సెన్సింగ్ విజన్స్తోగాని లేక మరే ఇతర విజన్స్తోగాని రీసర్వే చేపించి ఎవరిక్కావలసి వచ్చారు పట్టాదారు పాస్బుక్స్ ఇస్తారో, ఎవరిక్కావలసి వచ్చారు టైటిల్ డీడ్స్ ఇస్తారో వారికి లాండ్ రేకార్డ్స్ ఫిక్స్ చేయించి రాబోయే రోజులలో తగువులకు అవకాశం లేకుండా చేయాలని కోరాను కనీసం ఇప్పుడైనా ఆ నిర్ణయం తీసుకోండి భారత ప్రభుత్వం 1991లో సుమారు రూ 10 కోట్లు దీనికి కేటాయించింది కాని మనం ఆ అవకాశాన్ని సక్రమంగా ఉపయోగించుకోలేదు ఈ మధ్య కాలంలో కేంద్రప్రభుత్వంవారు మధ్యప్రదేశ్‌కు డబ్బులు ఇచ్చారు కేంద్రప్రభుత్వంవారు ఇచ్చిన డబ్బులు తీసుకుని రాష్ట్రంలో ఉన్న మొత్తం భూములను రీసర్వే చేపించి టోటల్ ల్యాండ్ రికార్డ్స్‌ను వారు కంప్యూటరైజ్ చేశారు- దయచేసి రెవెన్యూ శాఖామాత్యులు దీనిని గమనించాలి భూవివాదాలకు సంబంధించిన తగాదాలు భవిష్యత్తులో రాకుండా చాలా జాగ్రత్తగా వారు ల్యాండ్ వివరాలన్నీ కంప్యూటర్‌లో రికార్డ్ చేశారని మీద్వారా రెవెన్యూశాఖామాత్యులకు తెలియచేస్తున్నాను- రంగారెడ్డి జిల్లాలో మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ల్యాండ్ రికార్డ్స్ అన్నీ కంప్యూటరైజ్ చేసి సఫలీకృతమైన విషయం మనందరికి తెలుసు- మంత్రిగారు పొమ్మనలు, మంచివారు, కాని వారిమట్టూ ల్యాండ్‌గ్రాబర్స్ ఉన్నారో వీరా వాకతెలియదు ఎందుకంటే కామెట్ అనే విలేజ్ ఒకటి ఉంది అక్కడ గురుకుల ఫుటకేశ్వర్ ట్రస్ట్ అవేది ఒకటి ఉంది అప్పట్లో హరీష్‌కుమార్‌గారు స్పాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్‌కు డి కి అండ్ అడిషినల్ ఐ-కి గా ఉండేవారు ఆయన రంగారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి భూములన్నింటిని సర్వే చేపించి, గవర్నమెంట్ ల్యాండ్, పట్టాల్యాండ్స్ క్షుణ్ణంగా పరిశీలన చేయించి ప్రభుత్వముకు ఒక రహస్య నివేదిక పంపించారు ఆ రహస్య నివేదికలో ఈ గురుకుల ఫుటకేశ్వర్ ట్రస్ట్‌కు సంబంధించిన భూములలో ముఖ్యమంత్రిగారికి ఎంత ఉంది, మిగతా ముఖ్యమైన వ్యక్తులకు ఎంత ఉంది అనే వివరాలు ప్రభుత్వానికి పంపించారు అయితే వారిగురించి ప్రభుత్వం స్పందించలేదు అయినప్పటి ఆ ప్రాంతంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే పరిస్థితి ఏర్పడింది గురుకుల ఫుటకేశ్వర్ ట్రస్ట్ సుమారు 500 ఎకరాలలో ఉంది అందులో కొంతమంది రియల్ టైమెంట్స్ ఉన్నారు- 50, 60 సంవత్సరాలనుండి ఆ భూములలో వ్యవసాయం చేసుకుంటూ ఆ భూముల మీదే ఆధారపడి కొంతమంది జీవిస్తున్నారు టైమెన్ట్స్ యాక్ట్‌క్రింద కనీసం వారికి ఆ భూములను బదలాయించటానికి ప్రభుత్వం ఎందుకు ఇష్టపడటంలేదు? కామెట్ సర్వే నంబర్లు 12 మరియు 13ల గురించి మంత్రిగారే తమ సమాధానంలో స్పెసిఫిక్‌గా

ఇచ్చారు జరిగింది వాస్తవమే. ఇండిపెండ్యువల్స్‌కు దీనిని అమ్మారు కాని ఇది పెటెంట్ డిస్‌ప్యూట్ అని సమాధానంలో ఇచ్చారు ట్రిస్ట్ భూమి అంటే ప్రభుత్వ భూమనే చెప్పవచ్చు- ఈ సర్వే నంబర్లలో ఉన్న భూమిని కాపాడటం మాకు చేతకాదు ఇవి రెండు మూడురోజుల్లో రిజిస్ట్రేషన్ అయినవి, మేమేమీ చేయలేము. దీనిపై మీరు సివిల్ డిపార్ట్‌మెంట్ పిటిషన్ మీరు వేసుకోండని ప్రభుత్వమే చెప్పే పరిస్థితికి వచ్చిందంటే అక్కడ పరిస్థితి ఎలా ఉందనేది దయచేసి మీరే ఆలోచించాలి హరీష్ కుమార్‌గారి దగ్గర నిరోధక విషయం మీరు ఆలోచించండి 1998లో నేను రెవెన్యూ డిమాండ్స్ మీద మాట్లాడినప్పుడు దేవేందర్‌గౌడ్ గారు రియాక్ట్ అయ్యారు సంపూర్ణ మద్యపాన నిషేధం అమలులో ఉన్నప్పుడు కమీషనర్‌గా అప్పుడు జన్నత్ హుస్సేన్‌గారు ఉన్నారు ఏ వ్యాకేయ నాయకుని పేరా వ్యాపారం చేస్తున్నది ఇండియన్ బేడ్ ఫారిన్ లిక్కర్ వ్యాపారం ఎవరు చేస్తుందీ తెలుపుతూ ప్రభుత్వానికి ఒక రిపోర్ట్ నివేదిక చేసారు ఆ రహస్య నివేదిక ఆధారంగా వేయండి. అనాడు మీరు రామక్రిష్ణగౌడ్ అనే వ్యక్తిని మీరు గుర్తించగలిగితే ఈనాడు కొంగొత్తగా వ్యవహారం అసలు నడిచేదే కాదని మంత్రిగారికి తెలియజేస్తున్నాను రిక్విస్ట్ చేసి మీ మేల్కొని హరీష్‌కుమార్‌గారు ఇచ్చిన రిపోర్టు ఈ సభ ముందు ఉంచాలారా అప్పుడొస్తాయో అసలు ఏముంది, ప్రభుత్వ భూములు ఏవి ఏరాజకీయ నాయకుడి కబ్జాలో ఏయే భూములు ఉన్నాయి అనే మొదలగు వివరాలన్నీ ఉన్నాయి ఆ రిపోర్టును సభముందు పెట్టమని కోరుతున్నాను ప్రభుత్వం మంచిపని చేస్తే మంచిపని చేసిందనే తెలుపుతాము- గతంలో ఈ శాసనసభ ద్వారా అస్సెస్‌మెంట్ కమిటీ శాసనసభ్యులను ఛైర్మన్లుగా నియమించమని వత్తిడి చేశారు ఈ విషయమై మేము గవర్నమెంట్‌ను కంగ్రాట్యులేట్ చేస్తున్నాము, ఎందుకంటే ఇదివరకు కమిటీలకు శాసనసభ్యులు ఛైర్మన్లుగా వేయడం ఒక బోల్డ్ డెసిషన్ తీసుకున్నారు గతంలో ఆర్-డి-ఓ లు ఛైర్మన్లుగా ఉండేవారు- అధికారులు ఎమ్ ఎల్ ఎ ఛైర్మన్లుగా వెనిన తరువాత సవరించుకుంటూ మీరు ఒక జి ఓ- ఇష్యూ చేశారు- ఎమ్ ఎల్ ఎ లు మీటింగ్సుకు హాజరుకాకపోతే, సరిగా మీటింగ్సు పెట్టకుంటే ఎమ్-ఎల్-ఎ- పనిని ఆర్ డి ఓ లేదా ఎమ్ ఆర్ ఓ లు చేయడం ద్వారా మినిట్స్ పాస్ చేసుకుని, ల్యాండ్ అస్సెస్ చేసుకోవచ్చని ఆ జి ఓ లో పేర్కొన్నారు విద్యేవా ప్రభుత్వ భూమిని ఒక పేదవాడికి ఇవ్వాలంటే ఆ పేదవాడు ముందుగా ఒక అర్జీ పెట్టుకోవాలి. తరువాత అతడు అర్హుడా, కాదా అనేది పరిశీలించి, ఆ భూమి ఎన్ని సర్వే నెంబర్లలో ఉన్నది పరిశీలించి, ల్యాండ్ ఫిక్స్ చేసి, ఆ అర్జీదారునికి తెలియచేసి తదనంతరం అస్సెస్‌మెంట్ కమిటీలో పెట్టి పాస్ చేయాలి- కాని ఇదంతా ఎక్కడా జరగటం లేదు మీరే ఎమ్-ఎల్-ఎలను ఛైర్మన్లుగా వేసి సబ్‌సీక్వెంట్‌గా వారు డిస్కస్ చేయకపోతే ఆర్-డి ఓ , ఎమ్-ఆర్-ఓ లు పట్టాలు ఇస్తారని మరొక జి ఓ ఇష్యూచేస్తూ ఎటువంటి పరిస్థితులు ఉత్పన్నమౌతాయో కొంచెం ఆలోచించాలి

1999-2000 సం నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పదువాలుగవ రోజు సర్వేలు, గణాంకాలు, రెవిన్యూ జిల్లా పరిపాలన తదితర అభ్యర్థనలపై చర్చ

6-00 పా-

మేరేమో చెప్పారు దాదాపు 24 వేలమంది లబ్దిదారులకు 30వేల ఎకరాల గవర్నమెంట్ భూములు ఇచ్చామని మా కడప జిల్లాలో చాల బాధాకరమైన పరిస్థితి ఉంది- రెవిన్యూ డిపార్ట్‌మెంటువారు సక్రమంగా పనిచేయడం లేదు 29 499 మంది బెనిఫిషరీస్‌కు 43,920 40 ఎకరాల గవర్నమెంట్ ల్యాండ్ ఇచ్చామని చెప్పారు కడప జిల్లాలో నిజంగా ఎంత ఇచ్చారో చెప్పండి కడప జిల్లాలో ప్రభుత్వ భూమి దాదాపు 50 నుండి 60 వేల ఎకరాలు రెవిన్యూ అధికారుల అవినీతి, అలసత్వం కారణంగా అస్సైన్‌మెంటు కమిటీ ఆదనంగా పంచాలని చెప్పినా పంచకపోవడం వల పేదవారికి ఆ భూములు దక్కే అవకాశం పోయింది చట్టాల ద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు, శాసనసభకే చెడ్డపేరు తెచ్చే విధంగా జరిగింది- దయచేసి మీరిచ్చిన స్టాటిస్టిక్స్‌లో చెప్పిన 29 వేల బెనిఫిషరీస్‌లో కడప జిల్లాకు సంబంధించి ఎంతమందికి ఎన్నివేలు ఎకరాలు గత నాలుగు సంవత్సరాల నుండి ఇచ్చారన్న విషయం మీరు ఒకసారి రెవ్యూ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను అదేవిధంగా మరొకసారి మీరు రెవిన్యూ అధికారులకు ఆదేశాలివ్వండి అస్సైన్‌మెంట్ కమిటీ మీటింగులు సక్రమంగా ఏవిధంగా జరగాలో వారికి స్పష్టమైన ఆదేశాలివ్వండి శాసన సభ్యులకు ఇచ్చిన అధికారాలను ఏ శాసనసభ్యుడూ దుర్వినియోగం చేయలేదు దుర్వినియోగం చేయనప్పుడు మళ్ళీ మీరు జి.ఓ.-కు అమెండ్‌మెంట్ ఎందుకు ఇచ్చారో తెలపాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను-

ఇక ల్యాండ్ రెవిన్యూ విషయానికి వస్తే ల్యాండ్ రెవిన్యూ అనేది నామినల్ థింగ్ ఎవరికైనా ఎప్పుడైనా వస్తుంది, ఇప్పుడు ఉంటి దానికి ట్యాక్స్ కట్టడం జరిగితే ఆ ట్యాక్స్‌వల్ల ఆ వస్తువు కానీ ఇల్లు కానీ తనది అనే ఒక హక్కు కల్పించే మంచి పద్ధతి ఎందుకో గతంలో తీసేశారు-ల్యాండ్ రెవిన్యూను- దానిని మీరు పునరుద్ధరించి ఆ రైతుకో లేక లబ్దిదారుకో ఒక హక్కును పెర్పరచవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను

ఇక వాలా అనేది ఉంది- ప్రభుత్వం ఎంత కాంట్రాక్టరీ సెటిల్‌మెంట్స్ ఇస్తోందంటే అధ్యక్షా, వాలా అంటే నాన్ అగ్రికల్చరల్ ల్యాండ్ అసెస్‌మెంట్ ట్యాక్స్ దానిగురించి మంత్రిగారు తమ వివరణ పత్రంలో 36 కోట్ల రూపాయలు దీనివల్ల ఆదాయం వస్తుందని చెప్పారు- మేము చెప్పలో చూశాను అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇండస్ట్రియలిస్ట్‌కు ఒక హామీ ఇచ్చారు- వీరిమీ 'ఐ డోన్'ట్ కలెక్ట్ వాలా' అని మేము కలెక్ట్ చేయము అని స్పెసిఫిక్‌గా హామీ ఇచ్చారు- మరి ముఖ్యమంత్రిగారి హామీ నిజమా, లేకపోతే మంత్రిగారిచ్చిన వివరణ పత్రం నిజమా? మరి మంత్రిగారేమో తమ వివరణ పత్రంలో 36 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని తెలిపారు- ఈ రెండింటిలో ఏది నిజమో తెలపాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను- ఒకవైపు ఇండస్ట్రియల్‌గా, కమర్షియల్‌గా ఉన్నవారికి ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు- అందుకే వాళ్ళు వాలా ట్యాక్స్ కట్టనవసరంలేదన్న ఆలోచనలో వారున్నారు- అందుకే మీరు వాస్తవమా, ముఖ్యమంత్రిగారు వాస్తవమా

దయచేసి క్లారిఫై చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను

ఇక ల్యాండ్ రిఫార్మ్స్ విషయానికి వస్తే, అధ్యక్షా, ఈ శాసనసభలో అందరికీ తెలిసిందే 1973లో శ్రీ పి వి నరసింహారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ల్యాండ్ రిఫార్మ్స్ బిల్లు తేవడం ద్వారా దాదాపు 7 లక్షల ఎకరాల సర్‌ప్లస్ ల్యాండ్ తీసుకొని పేదలకు పంచడం జరిగింది రెవిన్యూ మంత్రిగారు తమ వివరణ పత్రంలో 31 12 1998 నాటికి దాదాపు 7 లక్షల ఎకరాలు ఎస్ సి , ఎస్ టి టి సి లకు ఇచ్చామని చెప్పడం జరిగింది నేను వారికి సూటిగా ఒక ప్రశ్న వేస్తున్నాను మీరు అధికారంలోకి వచ్చిన తరువాత అంటే 1994 డిసెంబర్ నుండి అనుకోండి లేకపోతే చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన 1995 సెప్టెంబర్ నుండి కాని మీరు సర్‌ప్లస్ ల్యాండ్‌ను ఎంతమేరకు సేకరించారు, అందులో పేదలకు ఎంత పంచారో దయచేసి తెలుప వలసిందిగా నేను మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను ఎందుకంటే మీకు చిత్తశుద్ధి లేదు అందుకే ప్రభుత్వ భూములను ఇండస్ట్రియలిస్ట్‌లకు, కోటీశ్వరులకు లేకపోతే పెద్దపెద్ద వారికి లేకపోతే ఇండస్ట్రియలిస్ట్‌ల యొక్క ఫార్మ్ హౌస్‌లకు దఖలు పరుస్తున్నారు ఈ పరిస్థితుల్లో ప్రజలకు మీమీద నమ్మకం సన్నగిల్లుతోంది ల్యాండ్ రిఫార్మ్స్ వల్ల దాదాపు 14 లక్షల ఎకరాలు సర్‌ప్లస్‌గా ఉంది ఈ 14 లక్షల ఎకరాలను పేదప్రజలకు పంచాలని ఆరోజు 1973లో ఉద్దేశం అందులో సగం మాత్రమే ఇంతవరకు ఇచ్చారు ఆ సగంలోకూడా మేము అధికారంలో ఉన్నప్పుడే దాదాపు 6 లక్షల ఎకరాల పిల్లర మేమే ఇచ్చాము తప్ప మీరు ఇచ్చింది ఏమీ లేదు అందుకే మీకు ల్యాండ్ రిఫార్మ్స్ మీద, భూసంస్కరణల మీద చిత్తశుద్ధి లేదు చిత్తశుద్ధి ఉంటే గత నాలుగున్నర సంవత్సరాల నుండి ఎన్నివేల ఎకరాలు ఇంతవరకు పంచారో చెప్పాలని కోరుతున్నాను కోర్టుల్లో చాల కాలంనుండి నలుగుతున్న కేసులను ఎక్స్‌పిడియట్ చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నారు? మీ వివరణ పత్రంలో చెప్పారు రాజమండ్రి, వైజాగ్ లేకపోతే విజయవాడల్లో మేము కోర్టులు పెట్టాము, ఎక్స్‌పిడియట్ చేస్తున్నామని చెప్పారు కానీ ఈ నాలుగున్నర సంవత్సరాల నుండి ఒక్క కేసుకూడా డిస్పోజ్ కాలేదు, ఒక్క ఎకరం కూడా పేదప్రజలకు ఇవ్వలేదని మీ ద్వారా మనవిచేస్తున్నాను

అలాగే ప్రొహిబిషన్ ఆఫ్ అలీనేషన్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ ఇది ఒక ఫార్స్ అయ్యింది ఎప్పుడో ప్రభుత్వానికి గుర్తుకు వచ్చినపుడు రెవిన్యూ మినిస్టర్‌గారు ఒక ప్రాంతానికి వస్తుంటే అప్పుడు అధికారులు మేల్కొని అప్పటికప్పుడు ఏవో తప్పుడు లెక్కలు సృష్టించి, పాపం పేదవారికి ఆశలు కల్పిస్తూ పట్టాలిస్తారు సార్, నేను కూడా రెవిన్యూ మినిస్టర్‌గా ఉన్నప్పుడు 1991లో అవనిగడ్డ ప్రాంతానికి వెళ్లితే 1953-54లో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారు రెవిన్యూ మినిస్టర్‌గా ఉన్నప్పుడు ఇచ్చిన భూముల పట్టాలు మళ్లీ నాతో ఇప్పించారు అధికారులు మీరు కూడా మీ వివరణ పత్రంలో చాల గొప్పగా చెప్పారు

970 23 మార్చి, 1999 1999-2000 సం నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పదునాలుగవ రోజు సర్వేలు, గణాంకాలు రెవిన్యూ జిల్లా పరిపాలన తదితర అభ్యర్థనలపై చర్చ

ఈ ప్రొహిబిషన్ ఆఫ్ అలీనేషన్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ విషయంలో వయొలేషన్ ఆఫ్ కండిషన్స్ తీసుకున్నాము. తీసుకుని ఎంతమంది పేద ప్రజలకు ఇచ్చామని చెప్పారో అది వాస్తవం కాదు నిజంగా ఈ ప్రొహిబిషన్ ఆఫ్ అలీనేషన్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ యాక్ట్ 9/1977 పరిధిలో ఎన్నో తప్పులు జరిగాయని, ఆ తప్పులను మీరు రెక్టిఫై చేశారా? పేదల భూములను భూస్వాములు బినామీ పేర్లమీద అక్రమించుకున్న భూములను ఈ యాక్ట్ ఆఫ్ 9/77 ప్రకారం స్వాధీనం చేసుకుని ఎంతమేరకు మీరు భూములను పంచారని అడుగుతున్నాను, భూములను నిరుపేదలకు ఇళ్లస్థలాల క్రింద ఇస్తామని ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు ఇందులో క్లియర్‌గా ఉంది ప్రభుత్వ భూమి 12 259 ఎకరాల ప్రభుత్వ భూమిని 3,79 800 మంది లబ్దిదారులకు ఇచ్చామని చెప్పారు వేనాదాయ భూమి భూపరిమితి మిగులు భూమి, ప్రత్యేక తరహా భూమి, ప్రాజెక్టు భూమి సేకరించిన పట్టాభూమి ఇవన్నీ తప్పులతడక మీ గవర్నమెంట్ మూడు నెలల లోపల రెవిన్యూ అధికారులను ఉసిగొల్పి ఏలబ్విచారుడయితే అక్కడ నెలాఖరుకల్లా డాక్టర్ పొసెషన్ పట్టా ఇస్తి తిరిగి లెక్క చూపించారు తప్పితే మీరు ఆ ల్యాండును ఎప్పుడు క్లియర్ చేశారు ఎప్పుడు పంచారు? ఒక ఉదాహరణ చెబుతాను నా నియోజకవర్గంలో కాజీపేట మండలం పుల్గూరు దళితవాడకు 1994లో ల్యాండ్ అక్విజిషన్ ప్రొసెస్ ఇనిషియేట్ చేస్తే ఈనాటికి అవి పూర్తికాలేదు నేను రెండు, మూడు డి డి ఆర్ సి సమావేశాలలో గట్టిగా అడిగితే అధికారులు నోరువిప్పిన పాపాన పోలేదు 1994 ఆఖరులో స్టార్ట్ అయిన ల్యాండ్ అక్విజిషన్‌ను మీరు ఇంత శ్రద్ధగా, ఇంత గట్టిగా ఇన్ని లక్షల మందికి ఇన్ని వందల ఎకరాలు ఇస్తూంటే మరి ఎందుకు దళితవాడకు మీరు ఇళ్లస్థలాలు ఇవ్వలంపోయారని మీద్వారా అడుగుతున్నాను కాబట్టి మీరు చెప్పేది ఒకటి, చేసేది ఒకటి, మీరు వాస్తవాలను వక్రీకరించి పేదప్రజలను మభ్యపెడుతున్నారని నేను ఆరోపిస్తున్నాను కావాలంటే రెవిన్యూ మినిస్టర్ గారిని ఆ రికార్డులు తెప్పించుకోమనండి ఎందుకు ఈ పుల్గూరు దళితవాడలో ఇంతకాలం నుండి ఇళ్లస్థలాలు ఇవ్వకుండా ఉన్నారో, దీనికి కారణమేమిటో? మీరిచ్చే ఇళ్లస్థలాలు వారున్న స్థలాలే పొసెషన్ ఈ విధంగా మార్చి ఇస్తున్నారు కాని మీరు ఏ ల్యాండును అక్యయిర్ చేయలేదని నేనంటున్నాను

అలాగే హోంస్టెడ్ యాక్ట్‌మీద రెవిన్యూ మినిస్టర్‌గారు స్పందించారు ఎందుకో రెవిన్యూ అధికారులలో అలసత్వం పేరుకుపోయింది మంత్రిగారు తమ వివరణ పత్రంలో చెప్పారు రెవిన్యూ సదస్సులను ఎలా యాక్టివేట్ చేస్తున్నారో, రెవిన్యూ సదస్సులలో సమస్యలను ఏవిధంగా పరిష్కరిస్తున్నారో చెప్పారు

6 10 సా రెవెన్యూ సదస్సులు పెట్టారు, ఈసారైతే నెలరోజులు పెట్టారు, రెవెన్యూ సదస్సులను ఆధారంగా చేసుకొని ఎం ఆర్ ఓ లు హెడ్‌క్వార్టర్స్‌లో ఉండకుండా కడపలోనో, ప్రొద్దుటూరులోనో ఉండే పరిస్థితి దాపురించింది ఈ సదస్సులు

పెట్టడం వల్ల మీరు సాధించిందేమిటి? పది హామీలు చేసి, దేనిమీద నిలబడకుండా, ఏమి చేయకుండా ఉంటే ఎలా? హామీలు చేసిన తర్వాత వేదవాళ్ల సమస్యలను పరిష్కారం చేస్తే బాగుంటుంది 1995 జనవరి నుంచి యిప్పటివరకు హౌస్‌సైడ్ యాక్ట్ క్రింద కడప జిల్లాలో మీరు ఎంత భూమి సేకరించారు? వేదవాళ్లు ఎవరైతే ఉన్నారో, వారు నివశిస్తున్న చోట నుంచి వెళ్లిపోమ్మని భూస్వాములు అంటున్నారు ఇటువంటి పరిస్థితులలో దీని గురించి రెవెన్యూ అధికారులకు చెప్పినా ఏమీ జరుగలేదు ఉదాహరణకు ఎద్దులాయిపల్లె, రాజుపేటలో యిటువంటి పరిస్థితులున్నాయి Relief on account of natural calamities రెవెన్యూ శాఖ మాత్యులు చాలా అదృష్టవంతులు 10వ ఆర్థిక సంఘం ద్వారా వారికి రిలీఫ్ క్రింద డబ్బులు చాలా ఎక్కువగా వచ్చాయి అయితే ఎందుకో ప్రభుత్వం స్పందించడంలేదు, ముఖ్యమంత్రిగారు పర్మిషన్ యివ్వలేదో ఫైనో తెలియదు స్టేట్ గవర్నమెంట్ నుంచి రూ 35 9 కోట్లు, సెంట్రల్ షేర్ రూ 107 69 కోట్లు టోటల్‌గా రూ 244 కోట్లు మన దగ్గర కెలామిటి రిలీఫ్ ఫండ్ ఉంది గతంలో మేము అధికారంలో ఉన్నప్పుడు మార్చి వచ్చినప్పుడు రాష్ట్రంలో ఎక్కడ మంచినీటి కొరత ఉంది, ఎన్ని ఆవాస కేంద్రాలు మంచినీళ్లు లేక యిబ్బంది పడుతున్నాయి ఏవిధంగా వారిని ఆదుకోవాలని చెప్పి, దానికి కంటిన్‌జెన్సీ ప్లాన్ తయారుచేసి దాని ప్రకారం ఆయా ప్రాంతాల్లో మంచినీటి సరఫరా చేసి చర్యలు తీసుకున్నాం, ఎక్కడ అవసరమైతే అక్కడ వాటర్ సప్లైకు డబ్బులు యిచ్చాం ఎక్కువ కొరత ఉన్న ప్రాంతాలకు వాటర్ ట్రాన్‌పోర్టు ద్వారా అందించాం, కాబట్టి నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు మేము మార్చి నెలలోనే నిధులు మంజూరు చేయడం జరిగింది మంచినీటి కొరత గురించి ఈనాడు, వార్త, ఆంధ్రభూమి మొదలైన పేపర్లలో 'రాష్ట్రంలో ముంచుకొస్తున్న మంచినీటి కొరత' అని వచ్చింది మీరు యిచ్చే స్టాటిస్టిక్స్ ప్రకారం దాదాపుగా 20192 హ్యాబిటిక్డ్ వాటర్ సప్లై స్కీములున్నాయి అని చెప్పారు ఇందులో విద్యుత్ సరఫరా లేక దాదాపు 366 మోటార్లు కాలిపోయాయి ఈ మధ్యలో ఒక వారం, పదిరోజుల క్రింద 366లో 117 మాత్రమే పునరుద్ధరించారు 224348 బోర్‌వెల్స్ ఉంటే స్టాటిస్టిక్స్ ప్రకారం 13796 సిజనల్ బోర్లు పనిచేస్తున్నాయి కాబట్టి మీరు జాగ్రత్తవహించి రాబోవు వేసవిలో మంచినీటి ఎద్దడి లేకుండా కనీసం జిల్లాకు కోటిరూపాయలు రిలీజ్ చేయాలని మీ అధికారులు వ్యాశారు ఎందుకో ప్రభుత్వం స్పందించలేదు, గత సంవత్సరం కూడా స్పందించలేదు, దయచేసి మీరు స్పందించండి, మంచినీటి సరఫరా సక్రమంగా యివ్వాలని కోరుతున్నాను

ఈ ప్రభుత్వం చేపట్టిన ప్రైవేటీకరణ వ్యవహారం వల్ల విద్యుత్ సరఫరాలో చాలా అంతరాయం జరుగుతోంది ట్రాన్స్‌కో క్రింద ఒక ఊరిలో పి డబ్ల్యు ఎస్ ఉన్నప్పటికీ అ గ్రామస్తులు డబ్బు కట్టలేదని వారికి పవర్ కనెక్షన్ డిస్‌కనెక్ట్ చేశారు మొత్తం గ్రామంలోని నీళ్లులేని పరిస్థితి వచ్చింది రానున్న వేసవిలో మంచినీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని, ట్రాన్స్‌కో వారికి ప్రత్యేకంగా ఆదేశాలు యివ్వండి ఎక్కడైతే మంచినీటికి

సంబంధించి పవర్‌ను డిస్‌కనెక్ట్ చేశారో, వారికి రీకనెక్షన్ చేయమని ఈ సమ్మర్‌లో వారిని ఆదుకునే విధంగా కాపాడే విధంగా ఆదేశాలు యివ్వాలని కోరుతున్నాను

గత పది సంవత్సరాల నుంచి స్టాటిస్టిక్స్ చూస్తే దాదాపుగా 7796 గ్రామాల్లో నీటి సమస్య ఉంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేస్తే, రాబోయే వేసవి కాలంలో నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి అవకాశం ఉంటుంది సమస్యాత్మక జిల్లాలైన కడప, మహబూబ్‌నగర్, అనంతపూర్ ప్రకాశం ఈ నాలుగు జిల్లాల్లో, అప్పుడే మంచినీటి ఎద్దడి ఏర్పడింది ఆ నాలుగు జిల్లాల కలెక్టర్లు ఈ విషయంపై ఉత్తరాలు కూడా వ్రాశారు ప్రభుత్వానికి దీన్ని దృష్టిలో ఉంచుకొని దయచేసి యిమ్మీడియట్‌గా స్పందించి కలామిటీ రిలీఫ్ ఫండ్ నుంచి అమౌంట్‌ను రిలీజ్ చేయాలని నేను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను

రెవెన్యూలో ఒక భాగం అర్థగణాంక శాఖ I think it is under the administrative control of the Finance Department ఇందులో ఆర్థిక సర్వే, ధరల పోకడలు, వర్షపాతానికి సంబంధించిన అంశాలు ఉంటాయి అధ్యక్షా, నేను వాస్తవాలు చెబుతున్నాను, రాబోయే వేసవిలో ఏర్పడే మంచినీటి సమస్య గురించి చెబుతున్నాను యిక్కడ 1102 రెయిన్‌గేజ్ సెంటర్లున్నాయి వర్షపాత వివరాలను కూడా అర్థగణాంక శాస్త్రవేత్తలు పంపిస్తారు, కురిసిన వర్షపాతాన్నిబట్టి, డ్రాట్ ఏరియా లేక ఫ్లడ్ ఏరియా అనే విషయాన్ని గుర్తించడం జరుగుతుంది Irrespective of the party lines, we have requested the Revenue Minister to provide number of rain gauges. గతంలో బ్రిటిష్‌వారు పెట్టిన రెయిన్‌గేజ్‌లే గాకుండా రెయిన్‌గేజ్‌స్‌ను పెంచి వర్షపాత వివరాలు తెప్పించుకొని సర్వేన సమయంలో యాక్ట్ చేస్తే మనం యింకా ఫ్లడ్స్‌ను, డ్రాట్‌ను పూర్తిగా ప్రివెంట్ చేయవచ్చని నా అభిప్రాయం అర్థగణాంక శాఖకు సంబంధించి ఈ మధ్య కాలంలో ప్రతి మండలానికి ఒక స్టాటిస్టికల్ ఆఫీసర్ వచ్చారు కేంద్ర పథకాలకు, రాష్ట్ర పథకాలకు కొన్ని కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాం అవి సక్రమంగా ఖర్చు అవుతున్నాయా, లేక దుర్వినియోగం అవుతున్నాయా కూడా తలియని పరిస్థితి ఏర్పడింది డిఆర్‌డిఎ, డ్వాక్రా డిస్ట్రిక్ట్ షెడ్యూల్‌క్యాస్ట్స్ ఎ కోఆపరేటివ్ సొసైటీస్‌కు సంబంధించి అర్థగణాంక శాఖకు చెందిన స్టాటిస్టికల్ ఆఫీసర్స్‌నుంచి వివరాలు తెప్పించుకోండి సక్రమంగా ఖర్చు అవుతున్నాయో లేదో తెలుసుకోండి రూ 23 కోట్లను ప్రణాళిక, ప్రణాళికేతర వ్యయం క్రింద ఈ రెండు డిపార్ట్‌మెంట్లకు కలిపి ఖర్చు చేస్తున్నాం వివరాలు తెప్పించుకొని పరిస్థితిని పరికేలించి చర్యలు తీసుకోండి

ఎండోమెంట్స్ గురించి, 1966లో Hindu Religious Endowments and Charitable Institutionsఅనే యాక్ట్‌ను తెచ్చారు కొత్త సాంప్రదాయాన్ని సృష్టించారు అర్చకులుగాని, రాష్ట్రంలోని దేవాదాయ ధర్మాదాయ విషయాలు దేవాలయాల ఫంక్షనింగ్‌గాని వీటిని చట్టం ద్వారా క్రమబద్ధీకరణ చేశారు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 1983లో ఒక సవరణ చేశారు, పారిడిటరీ అర్చకులను తేసేస్తూ చాలా సవరణలను తెచ్చారు 1987లో చేసిన సవరణ తర్వాత సుప్రీం కోర్టు ఒక తీర్పు యిచ్చింది ఈ రాష్ట్రంలో 32 వేల దేవాలయాలున్నాయి ఈనాడు ఒక్కొక్క దేవాలయ ఆదాయం రూ 50 వేలకు తక్కువ లేదు 31203 దేవాలయాలు చాలా దయనీయమైన, దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నాయి అర్చకులకు రోజుకు పది రూపాయలు కూడా యివ్వలేని పరిస్థితులున్నాయి It is because of the enactment made by the Telugu Desam Government in the year 1987 What is the stand of the Government as far as the amendment is concerned? 1987లో మరు సవరణ చేసిన తర్వాత సుప్రీంకోర్టు ఒక డెసిషన్ యిచ్చింది

6 20 సా అర్చకులలో చాలా మంది పేదవాళ్లు ఉన్నారు వారికి రెండు పూటలా గడవని పరిస్థితి ఉంది వారివి అదుకోవాలంటే దాదాపు రూ 75 కోట్లతో అర్చక వెల్ఫేర్ ఫండ్‌ను క్రియేట్ చేసి దానిపై వచ్చే వడ్డితో అర్చకులను అదుకోవాలని సుప్రీం కోర్టు డెరెక్ట్ చేసింది సుప్రీం కోర్టు 1996 లో ఆ డెరెక్షన్ ఇచ్చింది శంకర్ దయాళ్ శర్మగారు ప్రెసిడెంట్‌గా, చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా వున్న సమయంలో తిరుపతిలో ఒక మీటింగ్ పెట్టి అర్చకులను ఉరించే విధంగా ఒక నిర్ణయం చేసారు ఫండ్ కొరకు టి టి డి 6 కోట్ల రూపాయలు, మిగితా దేవస్థానాలు 12 41 కోట్ల రూపాయలు ఇచ్చారు సుప్రీం కోర్టు డెరెక్షన్ ప్రకారం 75 కోట్ల రూపాయలు జమచేయాలి కాని టి టి డి వారు, స్టేట్ గవర్నమెంట్ సుప్రీం కోర్టులో ఒక ఎఫిడెవిట్ వేసి మేము అంత మొత్తాన్ని కట్టలేమని చెప్పడం జరిగింది ప్రభుత్వం ఈ విధంగా దాటవేస్తే రెండు పూటలా గడవని పరిస్థితిలో దాదాపు లక్ష మంది అర్చకులు ఉన్నారు-కరీంనగర్ జిల్లాలోని మంథెన అనే గ్రామములో అర్చకునికి జీతం లేక అతను ఊరో ఇమ్మి బియ్యం అడుక్కువచ్చి, ఆ బియ్యంతోనే ప్రసాదం చేసి దేవుడికి నైవేద్యం అర్పించి, తాను భోజనం చేసి బ్రతుకుతున్నారు కాబట్టి అర్చకుల వాస్తవ పరిస్థితిని గురించి ఆలోచించండి వారిని ఏవిధంగా ఆదుకొంటారు? మీ అర్చక వెల్ఫేర్ ఫండ్ ఏమైంది? What is the fate of the poor archakas? What is the stand of the Government as on today?

974 23 మార్చి, 1999 1999-2000 సం నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పరువాలుగల రోజు సర్వేలు, గణాంకాలు, రెవిన్యూ జిల్లా పరిపాలన తదితర అభ్యర్థనలపై చర్చ

మీరు ఆక్ట్ అవండి.

ఛైర్మన్:- కొందరగా హూర్ట్ చేయండి.

డా.డి ఎల్ రవీంద్రారెడ్డి - ఇది ఇంపార్టెంట్, లక్షా మంది వేద పంతుళ్ళ భోజనం లేక వస్తున్నారు.

ఛైర్మన్:- 45 మినిట్స్ అయింది, కొందరగా హూర్ట్ చేయండి

డా డి ఎల్ రవీంద్రారెడ్డి:- 1-7-97 వ టి టి డి మరియు రాష్ట్ర ప్రభుత్వం ఒక ఎఫిడెవిట్ ఫైల్ చేసారు మేము కాంట్రిబ్యూట్ చేయలేమని ఫైల్ చేసారు అలాంటప్పుడు సుప్రీం కోర్టు డైరెక్షన్ ఏమ్మంది? ఎల్పేర్ ఫండ్ ఏమ్మంది? అర్చకులను ఏవిధంగా ఆదుకొంటారు? మొన్నటి రోజున తిరుపతిలో ఒక పూజారిని హత్య చేసారు, వారి కుటుంబానికి కంపెన్సేషన్ ఇచ్చిన పాపాన పోలేదు వారి కుటుంబం దయనీయమ్మైన పరిస్థితిలో వుంది. ఆపద్బంధు పథకం క్రిందగాని, వేరే పథకం క్రిందగాని వారిని ఆదుకోవాలి. ఫండ్ లేనప్పుడు రెండు హూటలా గడవని అర్చకులను ఏవిధంగా ఆదుకొంటారని మంత్రిగారివి అడుగుతున్నాము ఇట్టా మర్జర్స్ అయితే వారి కుటుంబాలను ఏవిధంగా ఆదుకొంటారని అడుగుతున్నాము.

ఇక ట్రస్ట్ బోర్డ్ ల విషయానికి వస్తే ఈ ప్రభుత్వం వచ్చాక ట్రస్ట్ బోర్డులలో క్రిమినల్స్ ఉన్నారా, రేపిస్టులు వున్నారా, ఛాగుబోతులు ఉన్నారా అనేది కనుక్కోలేని పరిస్థితి ఉంది. మొన్న ముఖ్యమంత్రిగారు సభలో వున్నప్పుడే నేను చెప్పాను మొదుకూరు కల్లు మద్యం కేసులో ప్రభావ వంతులైన కుళ్ళాయి శెట్టి శ్రీశైలం ధర్మకర్తల మండలిలో వివిధంగా సభ్యత్వం పొందారని నేను అడిగితే వారు జవాబు చెప్పలేదు కాని బయటికి పోయి ఒక శైలుగు దివ పత్రికలో లేకేడ్ ఇచ్చారు, కుళ్ళాయి శెట్టి ఎట్టా వచ్చారు సి.ఎం. గారం గారం అని పత్రికలో లేకేడ్ వచ్చింది సి.ఎం.గారు సీరియస్‌గా వున్నారు, మొదుకూరులో కల్లు మద్యం మూలంగా 24 మంది వ్యక్తుల మృతికి కారకులైన వ్యక్తి ఎట్టా ధర్మకర్తల మండలిలోకి వచ్చారని పత్రికలో వచ్చింది....

ఛైర్మన్:- మీకు ఇచ్చిన టైం అయిపోయింది, కంక్లూడ్ చేయండి

డా.డి ఎల్.రవీంద్రారెడ్డి:-"ఈవాడు" లో లీక్ వచ్చిన తరువాత ఈ కుళ్ళాయి శెట్టి తన పదవికి ధోకా లేదని సేట్‌మెంట ఇచ్చారు ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందా? ఈ ప్రభుత్వం కల్లు మద్యానికి కారకులైన వారిని, యాంటీసోషియల్ ఎలిమెంట్స్‌ను,

గుండాలను బ్లాస్ట్ బోర్డులలో పెట్టి తద్వారా ఆలయాలను పర్యవేక్షణం చేస్తున్నారు కుళ్ళాయి శెట్టిగారు 1990-91 నుంచి ఎన్ని క్రిమినల్ కేసులలో ఉన్నారో, ఎన్ని కల్ల మద్యం కేసులలో ఉన్నారో మీకు వివరాలు పంపిస్తున్నాను

(వివరాలను ఛైర్మన్‌గారికి అందజేసారు)

చిన్న విషయం మరిచి పోయాను టి ఎస్ ఎస్ స్వామి అనే రిజిస్ట్రర్ ఐ ఎ ఎస్ అధికారి రెవెన్యూ మినిస్టరుగారికి రిప్రజెంటేషన్ ఇచ్చారు అతను ఎట్లా హరాస్ చేయబడుతున్నారో, బంజారాహిల్స్‌లోని రోడ్ నెంబర్ 10 లో సుమారు 40 లక్షల రూపాయలు విలువచేసే అతని భూమిని ఖబ్జాచేసుకొని వివిధంగా అతనిని క్షోభింపజేస్తున్నారో మీకు వివరాలు పంపుతున్నాను

(ఛైర్మన్‌గారికి వివరాలు అందచేసారు)

ఇక బూటీ లెగ్గర్స్ లిస్టు ఇక్కడ పెడతామని ముఖ్యమంత్రిగారు ఒప్పుకొన్నారు ఆ లిస్ట్‌లో కాంగ్రెస్ పార్టీవారు ఉన్నా, తెలుగు దేశం పార్టీవారు ఉన్నా అసెంబ్లీలో పెట్టిన లిస్టు ప్రకారం బూటి లెగ్గర్స్‌పై మీరు ఏం చర్య తీసుకొన్నారు? మండవ వెంకటేశ్వరరావుగారు అయినా ఆ లిస్టు తీసి అందులో మీ పార్టీవారు ఎవరో, మాపార్టీ వారు ఎవరో తెలిపి బూటి లెగ్గర్స్‌ను కంట్రోల్ చేయండి అని మీద్వారా కోరుతున్నాను ఇక ఈనాడు ఎంట్రీ టాక్స్ అనీ, మరో టాక్స్ అనీ ఇలా టాక్సులు వేసి, ప్రజలపై దాదాపు 3 వేల కోట్ల రూపాయలమేరకు భారం మోపి సామాన్య మానవుడి బ్రతుకును దుర్భరం చేసోంది ఈప్రభుత్వం ఈనాడు డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్, కమర్షియల్ టాక్సెస్ ఎక్సయిజ్, సర్వే అండ్ స్టాటిస్టిక్స్ మొదలైన డిమాండ్లను సభ ముందు ఆమోదం కోసం పెట్టారు అయితే న్యాయికత లేని ప్రభుత్వం ఇలాంటి డిమాండ్లను ప్రవేశపెట్టి వాటికి ఆమోదం తెలుప కోవడం మానవత కాదని మీద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తూ, సెలవు తీసుకొంటున్నాను

శ్రీ కె సుబ్బరాజు - అధ్యక్షా, అత్యంత ప్రాధాన్యత కలిగిన సర్వే అండ్ స్టాటిస్టిక్స్, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్, ప్రకృతి వైపరీత్యాలు, వాణిజ్య పన్నులు, ఎక్సయిజ్, ఎండోమెంట్స్ మొదలైన డిమాండ్లకు సంబంధించి మాపార్టీ తరపున కొన్ని అంశాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావలసిన అవసరం ఉంది ముఖ్యంగా రెవెన్యూ శాఖకు సంబంధించినంతవరకు వారు అందజేసిన నోట్‌లో అనేకమైన సానుకూలమైన అంశాలు ఉన్నాయి అయితే అనేక అంశాల పట్ల మా

976 23 మార్చి, 1999 1999-2000 సం నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పదునాలుగవ రోజు సర్వేలు, గణాంకాలు, రెవిన్యూ జిల్లా పరిపాలన తదితర అభ్యర్థనలపై చర్చ

అభిప్రాయాలను కూడా చెప్పవలసిన అవసరం ఉంది ఈ రాష్ట్రంలో వేద బడుగు వర్గాల అభ్యన్నతిని సాధించాలంటే భూ సంస్కరణల అమలు అనేది ప్రధానమైన అంశం భూసంస్కరణలు అమలు జరిగిన వెస్ట్ బెంగాల్, కేరళ రాష్ట్రాలలో మంచి ఫలితాలు సాధించబడ్డాయి మన రాష్ట్రంలో గత రెండు, మూడు సంవత్సరాలుగా దాదాపు 1,41 163 ఎకరాల మిగులు భూములకు సంబంధించిన కేసులు పెండింగులో వున్నాయి వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం ఖచ్చితమైన పద్ధతులలోచర్య తీసుకోవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను ఇక ఈరోజు ఉదయం గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలోవి పేద వర్గాలకోసం ఇళ్ల స్థలాల మంజూరీకి సంబంధించి కొన్ని అంశాలు చెప్పారు చాలా సంతోషం కొన్ని ప్రాంతాలలో అధికంగా జరిగాయి, కొన్ని ప్రాంతాలలో పరిమితంగా జరిగాయి

6 30 సా పేదవర్గాల ఇళ్ల సమస్యకు సంబంధించి అర్బన్ ఏరియాస్‌లో ఇది ముఖ్యమైన అంశము పేద ప్రజానీకానికి ఇళ్లు కడుతున్న పరిస్థితుల్లో మీరు స్టాటిస్టిక్స్ ఇచ్చారు ఆవరణలో కావచ్చు అర్బన్ ఏరియాలలో ఇళ్ల స్థలాల పంపిణీ చాలా పాక్షికంగా కేవలం నామమాత్రంగా జరిగిందనేది ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను అర్బన్ ఏరియాస్‌లో చిత్తశుద్ధితో అమలు జరపాలంటే, ప్రభుత్వం కొన్ని నిర్దుష్టమైన చర్యలు తీసుకోవాలి అర్బన్ ఏరియాస్‌లో భూములు కొనుగోలు కోసం నిర్ధారించిన రేట్లను సడలించాలి ఏనాడో నిర్ణయించిన రేట్లు ప్రకారం కొంటామనే పద్ధతిలో వుంటే, అక్కడ వున్న వీలువ పెరిగి ఏ ఒక్కరూ ఇచ్చే పరిస్థితి వుండదు అందువల్ల అర్బన్ ఏరియాలో కూడా పేదవర్గాలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడానికి కొనుగోలు కోసం నిబంధనలను సరళం చేసి అనేక ప్రాంతాలలో అమలు జరగడానికి కావలసిన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది రెవిన్యూకు సంబంధించి రెండు, మూడు సంవత్సరాలుగా తమతమ అభిప్రాయాలు చెప్పాము అది ఈనాటికి అమలు జరగడం లేదు ఎప్పుడు అమలు జరుగుతుందనే సందర్భం కనిపిస్తుందా? జిల్లాలో వున్న కలక్టర్ను పరిపాలన ప్రజలకు ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్నాయి జిల్లా అధికార యంత్రాంగం, మండల పరిపాలన కొంతవరకు ప్రజలకు అందుబాటులో చేసి పరిపాలనా సంస్కరణలు త్రేవాలపే పేరుతో ఎడిషనల్ కలక్టర్ను నియామకం చేయాలని గతంలో అభిప్రాయపడ్డారు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చెప్పుతున్నది ఇది ఈనాటి వరకూ అమలు కాని పరిస్థితి వుంది ఇది చాలా అవసరమైంది దీనిని ఆలోచించవలసిన అవసరం వుంది ఈరోజు అర్బన్ ఏరియాలలో ఎంఆర్ఓలకు ప్రజలయొక్క సమస్యలను పెంటనే ప్రాక్టికల్‌గా తీర్చే అవకాశం వుండదు ప్రజలకు అవేకరకాల్నివ ఇబ్బందులతో ఎం.ఆర్.ఓ కార్యాలయానికి వస్తే ఏ మంత్రిగారు వచ్చారనో, ఇంకెవరో వచ్చారనో గెస్టంహౌసు చుట్టూ గ్రామ పంచాయతి సభకలకు తిరిగే

పరిస్థితి వుంటే, వారి ఇబ్బందులను ఎలా తీర్చగలడు? అర్బన్ బ్యూరోక్రాట్ ఎంఆర్ఓ వుండాలని ఇంతకు ముందు చెప్పాము చేస్తున్నామని ఇదే సభలో మినిష్టరుగారు హామీ ఇచ్చారు నాలుగు, అయిదు సంవత్సరాలు గడుస్తున్నాకూడా అమలు జరగలేదు అందుకు నిర్దుష్టమైన చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది పరిపాలనా సౌలభ్యం కోసం అన్ని ప్రాంతాలలో అన్ని కార్యాలయాలను ఒక చోట చేర్చడానికి ప్రయత్నం చేయాలి ఖచ్చితంగా అమలు చేయాలి తగిన చర్యలు తీసుకోవాలి పట్టాదారు పాసుపుస్తకాలు గతం కంటె మెరుగైన పరిస్థితి వుంది ప్రాక్టికల్‌గా చూస్తే ఇంకా కొంత శాతం అందని పరిస్థితి వుంది రెండు, మూడు సంవత్సరాల నుంచి చేస్తున్నారు ఎప్పటికప్పుడు ఇస్తున్నామంటున్నారు నూటికి నూరు శాతం వారికి పట్టా పాసుపుస్తకాలు యివ్వడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది అలాగే, అర్బన్ లాండు సీలింగుకు సంబంధించి చాలా ఇబ్బందికరమైన పరిస్థితి వుంది అర్బన్ లాండు సీలింగుకు సంబంధించి అనేక కేసులు పెండింగులో ఉన్నాయి యుఎల్‌సికి సంబంధించి ఆయా ప్రాంతాలలో అనేక కార్యక్రమాలు వున్న సందర్భంలో ప్రభుత్వం అనుమతి యిచ్చేదాంట్లో జాప్యం జరుగుతొంది నాలుగైదు సంవత్సరాలుగా యుఎల్‌సి నిర్ణయాలు, పరిమిషన్స్ మంజూరు కాకపోవడం జరుగుతున్నది ఈరోజు మంచి చేసినవారికి, తప్పు చేసిన వారికి ఒకే రకమైన విధానం కాకుండా మారాలి దీంట్లో ఏది మంచిది ఏది చెడ్డది అని ఆలోచించి నిర్ణయం తీసుకొని క్లియరెన్సు ఇవ్వవలసిన అవసరం వుంది విజయవాడ, ఇంకొచోట్ల అనేకరకాలుగా స్థానిక సంస్థలు ఉత్తరోత్తరా రెకమండ్ చేసి పంపిన కేసులు రాష్ట్రవ్యాప్తంగా పంపినవి ఇక్కడ పెండింగులో వున్నాయి దాని వల్ల ప్రజలు అసంతృప్తితో వున్నారు వాస్తవాలను దృష్టిలో పెట్టుకుని, మంచి కేసులు, అవసరమైన వాటికి క్లియరెన్సు ఇచ్చే పద్ధతిలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను ఈరోజు ప్రధానంగా, భూకబ్జాకేసులకు సంబంధించి చర్యలు తీసుకోవాలి ఏఉద్దేశ్యంతో అయితే భూభకాసురుల భట్టాన్ని ప్రభుత్వం తెచ్చిందో ఇది కేవలం పేదవర్గాలపై పినియోగిస్తున్నారు తప్ప వేలాది ఎకరాలు ఆక్రమించుకొని వున్నవారు పెత్తందారులుగా చెలామణి అవుతున్నారు అయినా ప్రభుత్వం ప్రత్యేక పాత్ర వహిస్తున్నది పేదవారు గుడిసెలు వేసుకుంటే, భూకబ్జా చట్టంపేరుతో కేసులు పెడుతున్నారు దాదాపు అనేక ప్రాంతాలలో కేసులు పెండింగులో ఉన్నాయి దీనిని వాస్తవంగా పెట్టారా? ఏరకంగా పెట్టారని ఆలోచించండి? ఎంతో కొంత కాస్త తీసుకుని ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం వున్నది ఆర్థికంగా వున్నవారికి ఏదో ఒక ధరను నిర్ణయించి వసూలు చేయడం ద్వారా రెగ్యులరైజు చేయాలి అరకంగా కేసులను ఉపసంహరించడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వచ్చే పద్ధతిలో కొన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం _ వుందని మనవి చేస్తున్నాను ఈరోజు అనేక ప్రాంతాలలో

978 23 మార్చి, 1999 1999-2000 సం నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పదునాలుగవ రోజు సర్వేలు, గణాంకాలు రెవిన్యూ జిల్లా పరిపాలన తదితర అభ్యర్థనలపై చర్చ

స్వాతంత్ర్య సమరయోధులు ఎక్స్ సర్వీసుమెన్‌లు, వీరందరూ కూడా దేశం కోసం సమాజం కోసం సేవలు అందించిన వారు, వారికి చట్టం ప్రకారం జీవోల ప్రకారం వారికి ఆయా ప్రాంతాలలో స్థలాలను కేటాయించడానికి అవకాశం వున్నప్పటికి ఆయా ఆఫీసుల్లో ఎంఆర్ఓ, సబ్‌కలక్టరు, కలక్టర్ను ఆఫీసుల చుట్టూ తిరగడం జరుగుతొంది అనేక ప్రాంతాలలో వారి కేసులు పరిష్కరించబడడం లేదు పరిష్కరించే పద్ధతిలో తగిన చర్యలు తీసుకోవాలి వాటికి సంబంధించి కూడా తన జీవితాంతం కొనసాగడానికి, భార్యా పేరు మీద, ఇతరులకు మార్చడానికి వీలు వుండేది మార్చకూడదని జీవో ఇచ్చారు ఇది ప్రజాస్వామ్య విరుద్ధమైన విషయం జీవోలను ఉపసంహరించి న్యాయం చేయాలి ఈరోజు అనేక ప్రాంతాల్లో అర్బన్ ఏరియాస్‌లో ఎగ్రికల్చరు లాండ్ను పేరుతో లాండు సెస్సు వసూలు చేస్తున్నారు అలాగే, రెవిన్యూ సెస్సులు వసూలు చేస్తున్నారు ఇది అభ్యంతరకరమైనది మునిసిపాలిటీల్లో అనేకరకాలుగా పన్ను వసూలు చేస్తున్న సందర్భంలో అక్కడ నాన్ ఎగ్రికల్చరు టాక్సు వసూలు అర్బన్‌ఏరియాలో వసూలు చేస్తున్నారు అర్బన్ ఏరియాస్‌లో డ్యుయల్ పాలసి, డ్యుయల్ టాక్సు సిస్టమ్ సర్వైంది కాదు అర్బన్ ప్రాంతంలో రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను ఈరోజు వీఎఓలు, కావలిదారులు గ్రామాల్లో పని చేసేవారు సమయానికి మించి పని చేస్తున్నారు ఎంతో బాధ్యతాయుతంగా అనేకరకాలుగా తమ వృత్తిని నిర్వహిస్తున్న పరిస్థితి వున్నది అనేక సార్లు వర్చకు వచ్చిన సందర్భంలో వేతనాలు పెంచుతున్నామని చెప్పడం జరిగింది తప్ప అమలు చేయలేదు ఈ అవరణకు వచ్చేసరికి పాక్షికంగా పెంచారు తప్ప, పెరుగుతున్న ధరలకు, పరిస్థితులకు అనుగుణంగా తోటి ఉద్యోగస్థులతోపాటు జీతభత్యాలు ఇవ్వాలి ప్రభుత్వం కాస్త తన మాటను నిలబెట్టుకోవలసిన అవసరం వుందని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను ప్రకృతి వైపరీత్యాలు వచ్చినపుడు కొన్ని నిర్ణయాలు చేయాలి దాదాపు 1030 కి మీ క్షోస్తా తీరము మనకు వుంది దాదాపు వేద ప్రజలు మాత్రమే వున్నారు అక్కడ అయితే, వాటిని ఎదుర్కోవడానికి, ప్రజానీకానికి సౌకర్యాలు కల్పించడానికి చట్టాలను సవరణ చేయవలసిన అవసరం వున్నది ఈనాడు అమలులో వున్న నిబంధనలను మార్చవలెను ఇటీవల జరిగిన వరద ముంపు ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు ప్రభుత్వం తాత్కాలికంగా కొన్ని అభివృద్ధి పర్యలు, సంక్షేమ పర్యలు పేరుతో చేసిందితప్ప రెగ్యులర్‌గా చేయడానికి మాత్రం అరకంగా పనులు కొనసాగిస్తున్న పరిస్థితి లేదు యూనిఫామ్‌గా యీ డబ్బును నిర్వహించాలనే అందుకు పర్యలు తీసుకోవలసిన అవసరం వుంది ఇటీవల అనేక ప్రాంతాలలో నష్టపోయిన వారికి సంబంధించినంతవరకు పట్టాలు, వంట పాత్రలకు సంబంధించి రు 250 ఇవ్వడం జరిగింది

6 40 ఈ రోజున అనేక ప్రాంతాలలో అగ్ని ప్రమాదాలు జరుగుతుంటే కేవలం సా రు 100 00 లు ఇచ్చే పరిస్థితి ఉంది ఈ వంద రూపాయలు జీ ఓ ఎన్నడో నిర్ణయించినది అందువల్ల ఈ రకంగా కాలం చెల్లిన ఉత్తరువులను సవరించవలసిన అవసరం ఉంది 250, 250 రూపాయలను అదనంగా పెంపు చేయవలసిన అవసరం ఉంది అలాగే అద్దెలకున్న వారికి ఇచ్చే సహాయానికి సంబంధించి స్పష్టమైన ఆదేశాలు లేని కారణంగా అద్దెకున్న వారు తమ సర్వస్వం కోల్పోయే పరిస్థితి ఉంది అగ్ని ప్రమాదంలో మొత్తం సామగ్రి కోల్పోయిన పందర్భంగా వీరి దగ్గరకు వచ్చేసరికి ఆర్థికంగా నయాపైసా ఇచ్చే పరిస్థితి లేదు ఇది ఏమాత్రం న్యాయం కాదు అద్దెకున్న వారికి న్యాయం కలుగజేయవలసిన అవసరం ఉంది- ఆర్థిక నష్టాన్ని, ఆర్థిక పరిహారాన్ని పొందడానికి కావలసిన అర్హతకు సంబంధించి ఈరోజు ప్రభుత్వం కేవలం 12 వేల రూపాయలు వార్షిక ఆదాయాన్ని నిర్ణయం చేసింది 12 వేల రూపాయలంటే నెలకు వెయ్యి రూపాయలు వారికి ఏ క్యాటగిరి క్రింద ఏ రకమైన పద్ధతిలో సరిపోతుందని మాస్తే ఏమాత్రం చాలదు కనీసం 18 వేల పైన ఉంటే తప్ప కాదు ఉన్నవారనే పేరున సహాయం ఇవ్వని పరిస్థితి ఉంది ఆ రకమైన మార్పులు చేయవలసిన అవసరం ఉంది

ఈ రోజున ప్రధానంగా పునరావాసాలకు సంబంధించినంతవరకు యూనిఫామ్ నిర్ణయం అవసరం, అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను బర్మా కావచ్చు, పాకిస్తాన్ కావచ్చు, బంగ్లాదేశ్ కావచ్చు, ఇతర ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చి సెటిల్ అయిన వారు ఇక్కడ జీవనం కొనసాగించే వారు వారికి సంబంధించినంతవరకు ఒక్కొచోట ఒక్కో రకమైన చర్యలు తీసుకుంటున్నారు వారికి నిర్ణయించి బడ్జెటులో కేటాయించిన మొత్తం కూడ చాలా నామ మాత్రమైనది పాక్షికమైనది వారికి సంబంధించి పునరావాసం గృహ నిర్మాణం కావచ్చు, ఉపాధి కావచ్చు అటువంటి వాటికి సంబంధించి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలి ఒక జిల్లా రెండు జిల్లాలు అని కాకుండా అన్ని ప్రాంతాలలో ఉన్న వారికి ఒకే రకమైన సౌకర్యం కలిగించే పద్ధతులకు చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది

అలాగే ఈరోజు ఆపద్బంధు పథకానికి సంబంధించి కొంత మార్పు చేయాలి ఈరోజు ప్రమాదవశాత్తు మరణించిన వారు, భవన నిర్మాణ కార్మికులు కావచ్చు మరొకరు కావచ్చు ప్రమాదవశాత్తు మరణించినట్లయితే ఆపద్బంధు పథకంలోకి వచ్చే పరిస్థితి లేదు అటువంటి వారికి కూడ దీనిని సవరించవలసిన అవసరం ఉంది దానికి కావలసిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది అలాగే ఈ రోజున మీగిలిన డిమాండ్లకు సంబంధించినంత వరకు కమర్షియల్ టాక్సెస్ ప్రధానంగా మన రాష్ట్రానికి ఆదాయం వచ్చేది దీని మీద మన

రాష్ట్రం అధారపడి ఉంది ఈ రోజున అనేక ప్రాంతాల నుంచి వ్యాపారస్థులు కొనుక్కు వస్తున్నారు ఇతరత్రా ఉన్నటువంటి వారు చేసే వ్యాపారానికి చెల్లించే వివిధ క్యాటగిరీలకు సంబంధించి నిర్ణయించిన పన్నులలో కూడ వివక్షత ఉన్న పరిస్థితి ఉంది అలాగే ఈ రోజున మన రాష్ట్రంలో పన్నుల పెంపుదల పేరుతో, కమర్షియల్ టాక్స్ పేరుతో కావచ్చు, వ్యాట్ పేరుతో కావచ్చు, రకరకాలైన ఎంట్రీటాక్స్ పేరుతో కావచ్చు ఈ రకమైన బెడదతో వచ్చే పన్నులు, అలాగే రకరకాలైన వ్యాపారస్థులు వారి వినియోగ దారులపైన భారం వేస్తూ వినియోగ దారులకు కొంత ఇబ్బంది పెడుతున్న సంచర్భం ఉంది ప్రభుత్వానికి కూడ గత రెండు సంవత్సరాల నుంచి చెబుతున్నాము మొత్తం ఈ వాణిజ్య శాఖ యొక్క పన్నుల విధానాన్ని సులభతరం చేస్తామని నూతన విధానాన్ని ప్రకటిస్తామని ప్రభుత్వం చెబుతున్నది కాని దాని మీద నిర్ణయం తీసుకోవడం లేదు అందువల్ల మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా పన్నుల విధానాన్ని సక్రిమమైన పద్ధతిలో సులభతరం చేయడం ద్వారా సంస్కరణలు చేయవలసిన అవసరం ఉంది ఎంత సులభమైన పద్ధతిలలో పన్నులు వేస్తే అంత ఎక్కువ ఆదాయం రావడానికి అవకాశం ఉంది స్పష్టంగా అనేక రాష్ట్రాలలో ఉన్న అనుభవాలున్నాయి సులభతరమైన పద్ధతులలో పన్నుల విధానాన్ని సంస్కరింప చేయవలసిన అవసరం ఉంది

చెక్ పోస్టులున్న చోటి మోడరన్నైజ్ చేశారు కంప్యూటరైజేషన్ చేశారు మిగిలిన చోట్ల కంప్యూటరైజ్ చేయవలసిన అవసరం ఉంది దీనికి సంబంధించినంత వరకు చెక్ పోస్టుల దగ్గర పెరిగే అవినీతి బాహాటంగా ప్రతి వెహికల నుంచి అనేక రకాలుగా ఎవనీతి కొనసాగుతున్న పరిస్థితి ఉంది అందువల్ల అవినీతిని అరికట్టడానికి కావలసిన పద్ధతులు కాని చర్యలు కాని తీసుకోవలసిన అవసరం ఉంది పొరుగు రాష్ట్రాల నుంచి మనం వస్తువులు వినియోగించుకునే పరిస్థితి బాహాటంగా కనిపిస్తున్నది ఇతర రాష్ట్రాలలో వాణిజ్య పన్నుల పర్సెంటేజ్ చాలా తక్కువగా ఉన్న పరిస్థితిలో మన రాష్ట్రంలో ఉన్న వారు ఇతర ప్రాంతాలకు, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి వెళ్లి అక్కడ కొనుక్కు రావడం ద్వారా మన రాష్ట్రం అనేక రకాలుగా ఆదాయం కొల్పోతున్న పరిస్థితి ఉంది ఇవన్ని కూడ ఐటెమ్ వారిగా చెప్పాలంటే చాలా ఐటెమ్స్ ఉన్నాయి అందువల్ల ఇతర రాష్ట్రాల్లో ఉన్న వాటిని స్టడీ చేసి ఆ రకమైన పద్ధతిలో మన రాష్ట్రంలో పన్నుల విధానాన్ని సరళీకృతం చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను

స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్‌కు సంబంధించి ఒక ప్రధానమైన అంశం మనం గమనించాలి ఈ రోజు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌లో మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా కంప్యూటరైజేషన్ చేశారు మంచి పద్ధతులలో ప్రజానీకం వినియోగించుకునే పరిస్థితి

కల్పించారు చాలా దీర్ఘకాలం కాకుండా త్వరితగతిని పనులు చేసుకునే పరిస్థితి కల్పించారు కాని దురదృష్టం కంప్యూటరైజ్ అయిన తరువాత కూడ కరప్షన్ తగ్గలేదు ఈ రకంగా అనేక ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలంటే కరప్షన్ అనే పరిస్థితి ఉంది దానిని తొలగించి కావలసిన చర్యలు తీసుకోవాలి రెవిన్యూ స్టాంపుల కొరత ఇవన్ని కూడ ఇంతకు ముందు నేను చెప్పిన సందర్భంలో చెప్పడం జరిగింది స్టాంపుల కొరతే కాకుండా ప్రతి ఒక్క స్టాంపు మీద కధిక ధర చెల్లించి రూపాయి స్టాంపు కావాలంటే 1 50 లు 2 50 3 రూపాయలు కూడ అదనంగా చెల్లించవలసి వస్తున్నది కోర్టు ఫీ కూడ అంతే ఇది ఓపెన్ సీక్రెట్ ప్రతి ఒక్కరూ అదనంగా చెల్లించవలసిన పరిస్థితి ఉంది అందువల్ల దీనిని నివారించడానికి తగిన ఎర్పాట్లో చర్యలు తీసుకోవడానికి ప్రజానీకానికి సౌకర్యాలు కల్పించడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్‌కు సంబంధించి దీని ద్వారా వచ్చే ఆదాయంలో స్థానిక సంస్థలు బాగా భాగస్వామ్యాలు అవుతున్నాయి వారి ఆర్థిక పరిపుష్టి పెరుగుతుంది ఇదే సందర్భంలో ఈ పెరుగుతున్న ఆదాయానికి అనుగుణంగా స్థానిక సంస్థలకు కూడ మరి కొంత ఆదాయం కల్పించడానికి దోహద పడే కొన్ని చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది

అలాగే ఈ రోజు ప్రధానంగా ఎక్సయిజు రంగానికి సంబంధించి కొత్త పాలసీ ఏమి లేదనేది సిన్హా, మొన్న ప్రకటించడం జరిగింది కాని ఈ రోజున రాష్ట్రంలో ఉన్న షాపులు బ్రాండీ షాపులు కావచ్చు ఇతరత్రా ఉన్న షాపులకు సంబంధించి గతంలో వచ్చిన అండ్‌శనకు అనుగుణంగా కొన్ని చోట్ల తగ్గించినప్పటికి కూడ ఈరోజున అనేక షాపులలో నియమ నిబంధనలను కాదని కొన్ని షాపులలో ఒక ప్రత్యేకమైన రూమ్ను ఏర్పాటు చేసుకుని డైరెక్టుగా మద్యాన్ని స్వీకరించి ఇతరులకు అసౌకర్యం కలుగజేసే కార్యక్రమాలు ఉన్నాయి వాటిని నివారించడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి బ్రాండీ షాపులకు సంబంధించినంతవరకు అటు పోలీసు డిపార్టుమెంటు కాని, ఎక్సయిజు కాని బాధ్యత అన్నతికంగా అరాచక కార్యకలాపాలు కొనసాగించడానికి అవకాశం ఇచ్చే పద్ధతిలో షాపుకి ఇంత అనే పద్ధతిలో బాహాటంగా సాపుల యజమానుల దగ్గర లంచాల పేరుతో డబ్బు వసూలు చేస్తున్న విషయం ఉంది దానికి అనుగుణమైన పద్ధతులలో దానిని నివారించడానికి కావలసిన పద్ధతిలో చర్యలు తీసుకోవాలి

కల్లుగీత కార్మికులకు సంబంధించి ఒక ప్రధానమైన అంశం ఉంది ఈ రోజున కల్లుగీత కార్మికులకు సంబంధించి గీసే వాడికే చెట్టు అన్న వివాదం గతంలో నుంచి ఉంది ఇది అమలు జరగడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి కల్తీ కల్లుకు సంబంధించి కల్తీ కల్లు విపరీతంగా పెరుగుతున్నది తద్వారా ప్రమాదాలు పెరుగుతున్న పరిస్థితి ఉంది అందువల్ల కల్లులో పెరుగుతున్న కల్తీని నివారించడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి దేవాలయాల దగ్గర, విద్యాలయాల దగ్గర, మత పరమైన సంస్థల దగ్గర బ్రాండీ

షాపు లున్నాయి కలక్టర్ గారికి డిస్ట్రిక్ట్ అధారిటీలకు కంప్లయింట్స్ ఇచ్చినా చర్యలు తీసుకోకపోవడం వల్ల అనేక చోట్ల అందోళన చేస్తున్న పరిస్థితి ఉంది కనీసం రెన్యూవల్ టైమ్ సందర్భంలోనైనా ఇటువంటి కంప్లయింట్స్ వచ్చిన చోట్ల రెన్యువల్ చేయకుండా క్యాన్సిల్ చేసే పద్ధతిలో చర్యలు తీసుకోవాలి

6 50 పా దేవదాయ శాఖకు సంబంధించినంత వరకు కొన్ని ప్రధానమైన అంశాలు ఈ రోజున ఉన్నాయి గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు రిపీట్ చేయడం కాదు ఈ రోజు రాష్ట్రంలో ఉన్న దేవాలయాలలో ప్రతి క్షణం దైవాన్ని నమ్ముకుని జీవిస్తున్న అర్చకుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది, అర్చకుల సంక్షేమం కోసం అనేక చోట్ల పని చేస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల సంక్షేమం కోసం ఇవ్వాళ సుప్రీంకోర్టు దాదాపు రు. 75 కోట్లు ఫీర్చాలని నిర్ణయం చేసింది, దానిని అమోదించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాని, ఎండోమెంట్స్ కాని ఈ రోజున మేము చేయము అవే పద్ధతిలో కోర్టుకు వెళ్లే పరిస్థితి వచ్చింది; ఇది చాలా విడ్డూరమైన సమస్య; ఒక వైపున ప్రభుత్వం కోర్టు ఉత్తర్వులను గౌరవించాలి అన్నారు, కొంత డబ్బు చెల్లించి ప్రభుత్వం కాని ఎండోమెంట్స్ డిపార్టుమెంట్ కాని మళ్లీ వివరణకు వచ్చేసరికి మేము చెల్లించము అనే పరిస్థితిలో, మమ్ములను మిసలాయించండి అనే పద్ధతిలో కోర్టుకు వెళ్లడం అంటే ఏమిటి? మన రాష్ట్రంలో దేవాదాయ శాఖకు రెవిన్యూ డిపార్టుమెంట్‌కు సంబంధించి ఉన్నతాధికారులు కమిటీలో ఉంటారు ఈరకంగా ప్రభుత్వం విరుద్ధమైన పద్ధతిలో ఉన్నత స్థాయిని శంకించే పరిస్థితిలో పరస్పర విరుద్ధమైన నిర్ణయాలు ఎందుకు తీసుకుంటున్నారో అన్నది ఆలోచించవలసిన అవసరం ఉంది అంతే కాకుండా అర్చకుల సంక్షేమం కోసం తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది అలాగే ఈ రోజున పాలక వర్గానికి సంబంధించి కేవలం రాజకీయపరమైన పద్ధతిలో పాలక వర్గాలన్నవి ఉన్నాయి ఈ పాలక వర్గాలు పొలిటికల్ అపాయింట్‌మెంట్స్‌గా ఉన్నాయి కేవలం అధికార పక్షానికి సంబంధించిన వ్యక్తులు రకరకాలైన వారు కనీస సంప్రదాయాలు నీతి నియమాలు లేకుండా ఉన్న వ్యక్తులను రాజకీయం పేరుతో దేవాలయాలలో పాలక వర్గాలుగా వేసి కలుషితం చేస్తున్న పరిస్థితి ఉంది ఇటువంటి సంప్రదాయం ఎవరు చేసినా కూడా సరయినది కాదు అందువల్ల ఇటువంటి దానిని నివారించడానికి కావలసిన చర్యలు తీసుకోవాలి పాలక

వర్గాల వారిని నియమించే దానికి ప్రయత్నం చేస్తున్నారు- ఈ ప్రభుత్వం వచ్చి 4 1/2 సంవత్సరాలయింది అనేక ప్రాంతాలలో ఇప్పటికి కూడ పాలక వర్గాలు లేని పరిస్థితి ఉంది అందువల్ల పాలక వర్గాలను నియమించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను దీనిలో మంచి పాలక వర్గాన్ని, ద్వేషం మీద ధ్యాస, ఆశక్తి పెంపొందించడానికి కృషి చేసే వారికి పాలక వర్గానికి ఎంపిక చేయవలసిన అవసరం ఉంది-

ప్రధానంగా ఇంకో అంశం మీద నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను- మన హైదరాబాదు నగరంలో బుద్ధ మహాత్ముని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది ఈ బుద్ధ విగ్రహం చేయాలని 1995 నుంచి అనుకోవడం డబ్బు కూడ ఖర్చు పెట్టడం జరిగింది దాదాపు తయారయిన పరిస్థితి ఉంది ఇవ్వాళ ప్రపంచ వ్యాప్తంగా అనేక మందికి ఆకర్షనీయంగా తయారయిన విగ్రహానికి సంబంధించి ఎందుకు ప్రారంభించడం లేదు- పర్యాటకులకు అవకాశం కలిగించడానికి ఎందుకు దాని మీద చర్యలు తీసుకోవడం లేదు, దానికి ఖర్చు పెట్టిన దేవాదాయ శాఖను ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను దాని మీద కూడ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది దేవస్థాన ఉద్యోగులకు సంబంధించి జీతాల విషయంలో ప్రభుత్వ ఉద్యోగులకు విరకమైన పద్ధతిలో జీతాలు ఇస్తున్నారో దేవస్థాన ఉద్యోగులకు కూడ దేవస్థానాలకు ఆదాయం లేకపోయినా అదేమాదిరిగా ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణనలోకి తీసుకుని వారందరికీ వ్యాయం కలిగించే పద్ధతిలో వారి వారి కుటుంబాలను గట్టెక్కించే పద్ధతిలో తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎన్ రాఘవ రెడ్డి – అధ్యక్షా ఇప్పుడు ఈ రెవిన్యూ పద్దులో ప్రధానమైనది రెవిన్యూ అనే దానికన్నా భూసమస్యలే ప్రధాన సమస్యగా వచ్చింది- భూసంస్కరణలు అన్నిటికన్నా ముఖ్యమైన అంశం మన రాష్ట్రంలో 20 లక్షల హెక్టార్లకు పైగా భూమి మిగులుతుంది అన్నారు ఇప్పుడు మీరు లెక్కలు చూపించిన దానిలో 61000 మిగులుతుంది అందులో ఇంత పందాము, ఇంత ఉపయోగించుకున్నామని చెప్పారు- అసలు ఇప్పటికే లక్ష ఎకరాలపైన కోర్టు వ్యాజ్యంలో ఉందని చెప్పారు వాటిని ఎప్పటికి తేలుస్తారు, అదేవిధంగా ప్రాజెక్టులు ఇలాంటివి ఏర్పాటు చేసిన వాటి అటి మెట్ట భూమిగా పరిగణించబడుతున్నది మాగాణి కూడా ఉంది పోతే ఎంతో మంది బినామీలు జరిగినవి ఇవ్వాళ రాష్ట్ర వ్యాప్తంగా కనపడుతున్నారు నేను ఇదివరకు ఉదాహరణలతో సహా చెప్పాను మళ్ళీ చెప్పవలసిన అవసరం లేదనుకుంటున్నాను మంత్రిగారు అలాంటివి

బయటకు తీసి పంచితే ప్రయోజనం ఉంటుంది భూసంస్కరణలు ఎంతవరకు అమలుజరప బడవో అంతవరకు ఈ భూస్వామ్యవిధానం గ్రామాలలో పెత్తనం చెలాయించే పద్ధతి అంతం కాదు ఇది బీహార్‌లో, యు పి లో మన ప్రాంతంలో కూడ కనపడుతోంది తెలంగాణా జిల్లాల్లో కొన్నిట్లో బాగా అనాదు సాయుధ పోరాటం జరిగిన ప్రాంతాలలో కొంతవరకు భూస్వాములు చితికిపోవడం వల్ల సామాన్య జనంలో చైతన్యం అబ్బి వారి భూములు కొద్దో గొప్పో కాపాడుకున్న ప్రాంతాలున్నాయి మిగతా ప్రాంతాలలో అది కనపడదు

రెండవ సమస్య మేరు పేద వాళ్ళు దేవుళ్ళు అని చెబుతున్నారు మరి పేద వాళ్ళు దేవుళ్ళయితే ఈ భూసంస్కరణల ద్వారా లక్షల కుటుంబాలకు భూమి ఇవ్వడానికి అవకాశం ఉంది కవేసం కౌలుదారులను సాగుదారులుగా అనుమతి చేస్తే చాలు అనుమతి చేస్తే వారు ఏదో బ్యాంక్‌లో అప్పు తీసుకోవడం కాని అదే విధంగా మీరిచ్చే రెమిషన్స్ కాని ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా వారికి ఇచ్చే రాయితీలు వారికి చెందకుండా పట్టేదారుకు వెళుతున్నాయి ఇలాంటి సమస్యలు పరిష్కారం కావలసి ఉంది ఇది కూడ కొన్ని లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుంది పది మంది భూస్వాములకు ఇచ్చే ప్రాధాన్యత ఈ కౌలుదారులకు ఇవ్వడలచుకోలేదు మరి పేద వాళ్ళు ఎక్కడ దేవుళ్ళు అవుతారో నాకు అర్థం కావడం లేదు దేవాలయ భూములు సాగు చేసే వారిని కౌలుదారులుగా నమోదు చేయండి అంటే ప్రకటిస్తామని అన్నారు· ఇంతవరకు చేయలేదు· దానిని కూడ చేయండి అసలు దేవాలయ భూములు వాస్తవ కౌలుదారులు ఒకరు అనుభవిస్తున్నది మరొకరు అటువంటిది కాకుండా దేవునికి టోపి, సాగు చేసే వానికి టోపీ లాగ రెండు విధాలుగా జరుగుతోంది దానిని అరికట్టండి ఇలాంటివి అరిష్టపై దశలో లేరనేది కనపడుతోంది

అలాగే పట్టణ భూ సంస్కరణలు ఇది పవిత్రమైన పిత్రం ఈ పిత్రం ఎంతగా ఉందంటే పట్టణ భూ సంస్కరణలు 1973 లో చట్టం వేసి 1976 లో అమలు జరిపితే అమలులోకి రాగా రాగా 36,998 కేసులు, 44,515 హెక్టార్లు భూమి ఉందని తేలింది, అని మీ లెక్కలలో వ్రాశారు, 31,424 కేసులు విచారణ పేశారట, స్వాధీనానికి 32,436 హెక్టార్లు తేలుతుందని అనుకొన్నారు, తర్వాత మార్చి వేసి విచారణ చేసి మిగులుగా ప్రకటించిన భూమి 8199 కేసులలో 10744 ఎకరాలు అంటే పంచపాండవులంటే మంచం కోళ్ళు చూపి 3,2, 1 అని సూచిస్తున్నట్లుగా ఉంది, దాదాపు 44 వేల నుంచి పది వేలకు వచ్చి స్వాధీనానికి వాస్తవంగా తీసుకుంది 2671 కేసులు, పదివేలు హెక్టార్లు భూమి అని తేలింది పంచింది ఫుమిలేదు, అందుకని చెబుతున్నాను, ఆ పంచిందానిలో 1100 హెక్టార్లు వివిధ డిపార్టుమెంటులకు అవసరాలకు ఇచ్చారు, ఇంకో 1100 హెక్టార్లు షేరి దగ్గర ఉంది, కాబట్టి పంచపాండవులు మంచం కోళ్ళు కళ్లలాగ వుంది, మీరేదయినా మారిస్తే చెప్పండి, వారు చేసింది, మీరు చేసింది ఒక్కటే, చివరకు టి,డి,పి, ఆ చట్టమే వీకేసున్నది, ఎందుకంటే మీరు చేసిన ఈ తిమ్మక్కే జవానికి అశ చూపి ఇంత భూమి తీసుకునే పరిస్థితి లేదు,

7 00 రాత్రి

వ్యాధుల లేస్తే వాళ్లను వెక్కిరించిన వీళ్లు కూడా ఇవాళ ఆ పరిస్థితికే వచ్చారు అర్బన్ సీలింగ్ యాక్ట్‌ను అక్కడకు వెళ్లి బలపరిచారు దాని వలన వున్నది కాస్తా పూడిపోయింది 267 హెక్టార్లు ఇప్పుడు స్వాధీనం చేసుకుని ఇంకా వారి చేతులలో అయిదు పట్టణాలలో 1000, 600 హెక్టార్లు వున్నట్లు చూపిస్తున్నారు, కనీసం పేదలకు అయినా ఇవ్వవచ్చుగదా? ఒక్క ఎకరం కూడా పేదలకు ఇవ్వలేదనేది ఇక్కడ కనపడుతున్నది అందుకని పట్టణ భూ సంస్కరణల పరిస్థితి, గ్రామీణ భూ సంస్కరణల పరిస్థితి ఎలా వున్నాయనేది దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. రెండవది- పాస్ పుస్తకాలు ఒక పెద్ద ప్రహసనం అయింది నాలుగు సంవత్సరాలు వాళ్లు పరిశీలనచేసి, వ్యాసే, వ్యాసే వాళ్లు దిగివోయారు ఆ తరువాత ఈ తెలుగుదేశం పార్టీ వచ్చి నాలుగున్నర సంవత్సరాలు కావస్తున్నది వీళ్లు కూడా వ్యాయగా, వ్యాయగా అది ఇంకా ఎక్కడ వున్నదంటే 20 శాతం ఇంకా చేరవలసి వున్నది అంటే 8 లేదా 10 సంవత్సరాలు అయినా అది ముగిసే పరిస్థితిలో లేదు ఇచ్చినా 80 శాతం అయినా చెల్లుతున్నాయా అంటే అవి చెల్లని పరిస్థితి వచ్చింది ఎందుకని అంటే వాటి మీద వేసిన రేటు తక్కువ ఏనాడో నిర్ణయించినది వేశారు ఇప్పుడు రిజిస్ట్రేషన్ ఆఫీసులో వున్న రేటుకు, దీనికి సంబంధంమే లేదు ఎప్పటికప్పుడు వారి ఆదాయం కొరకు పెంచుతూ పోతున్నారు అందుచేత రైతు అవస్థపడి మరల రిజిస్ట్రేషన్ ఆఫీసుకు వెళ్లి కాళీ తెమ్మకోవలసి వస్తున్నది అదే విధంగా పట్టాదారు పాస్ పుస్తకాలు తీసుకోకపోతే అప్పు ఇచ్చే పరిస్థితి లేదు పట్టాదారు పాస్ పుస్తకాలలో తప్పుడు నమోదులు వున్నాయి అందుచేత కాపీలు తెమ్మకోమని అంటున్నారు అందుకని ప్రయోజనం లేకుండా పోతున్నది ఫ ఉద్దేశ్యంఫో అయితే ఈ పట్టాదారు పాస్ పుస్తకాలు యివ్వబడ్డాయో ఆ ఉద్దేశ్యం మాత్రం నెరవేరలేదు అదే విధంగా ఇనాం అబాలిషన్ యాక్ట్ తెలంగాణా ప్రాంతంలో 1978వ సంవత్సరంలో చేయబడింది ఇప్పుడు 1999వ సంవత్సరానికి వచ్చాము అంటే 21 సంవత్సరాలు అయింది అది కూడా చేస్తూనే వున్నారు ఇప్పుడు పాస్‌పుస్తకాలు పోయినట్లే పోతున్నది ఇంతవరే పట్టా కాదు అసలు పట్టా అయినా పాస్ పుస్తకం రాదు వాడు కనీసం అప్పు తెమ్మకునే అవకాశం కూడా లేదు వీళ్లందరు పని పాటలు వాళ్లు అని తెలంగానాలో వాడుతాము పని, పాటల వాళ్లు అంటే చాకలి, మంగలి, కుమ్మరి, కమ్మరి, మల, మాదిగ ఇలాంటి బాపతు చేతి వృత్తుల వాళ్లందరికి కూడా ఈ ఇనాం ఇవ్వబడింది వాళ్లందరికి ఆ ఇనాం భూమి పట్టా చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తే వాళ్లు అప్పులకు అర్హులు అవుతారు డి ఆర్ డి ఎ డబ్బులన్న మధ్యవర్తులు కాజేస్తున్నారు తప్ప వీళ్లదాక పోని పరిస్థితి వున్నదనేది మంత్రిగారికి తెలియని విషయం కాదు అందుకని సమగ్రమైన పాస్ పుస్తకాలుగా చేయమని చెబుతున్నాను రెండవ వైపున భూములలో కొన్ని రకాలు వున్నాయి ఎవాక్యు ప్రాపర్టీ ఒకటి వున్నది వారు పాకిస్తాన్

పోక ముందే కౌలుదారులుగా నమోదు అయి కొంత మంది వున్నారు కొంత నమోదు గాకుండా సాగు చేస్తున్నారు తరతరాల నుంచి దీని మీదనే వుండి ఇళ్లు కట్టుకున్న భూములు వున్నాయి గ్రామాలలో రైతులకు పట్టాలు ఇవ్వక అసలు ఏ హక్కు లేకుండా వాళ్లను అలా పడేస్తే వాళ్ల పరిస్థితి ఏమిటి? ముఖ్యమంత్రిగారు దేవరకొండ వచ్చినప్పుడు మేమి కూడా ఇచ్చారు తప్పకుండా పట్టా చేస్తామన్నారు కానీ ఇంతవరకు ఎలాంటి చర్య తీసుకోలేదు మంత్రిగారు దానిని నోట్ చేసుకోవాలని చెబుతున్నారు ఎవాక్యు ప్రాపర్టీ అనేది ఏమో వారి దృష్టిలో వున్నది వాళ్లు మాత్రం తరాల నుంచి సాగు చేస్తున్నారు వాళ్లు కొన్ని చోట్ల నమోదు అయి, కొన్ని చోట్ల నమోదు కాలేదు అందుకని అది ఒక తీవ్రమైన సమస్య వున్నది అలాగే ఈ రెవిన్యూ ఇప్పటికి జరుగుతున్నది ఏమిటంటే చెరువులు శిఖంగా వున్నాయి వాటిని వదిలి పెట్టి ప్రయివేట్ చెరువులని వందల ఎకరాల భూములు వున్నవి వున్నాయి అవి నెల్లూరు జిల్లాలో, ఇతర జిల్లాల్లో కొన్ని ఉదాహరణలు వున్నాయి ప్రయివేట్ చెరువులుగా నమోదు అయిన వాటి క్రింద 300, 400 ఎకరాలు రైతువారీ కాస్తులు వుంటే వాటికి నీళ్లు దయ వుంటే ఇస్తారు లేకపోతే లేదు తెగిపోతే మాత్రం వాళ్లు రిపేరీ చేయాలి పన్ను మాత్రం ప్రభుత్వం వసూలు చేసుకుంటుంది ఇలాంటి పద్ధతులు వున్నాయి అది ఏమిటో నాకు అర్థం కావడం లేదు అదే విధంగా తెలంగాణా ప్రాంతంలో ఒక ప్రత్యేక పరిస్థితి వున్నది చెరువుల క్రింద 100 ఎకరాలు, 150 ఎకరాలు ఇలా స్థిరీకరించబడ్డ ఆయకట్టు వున్నది దానినిపూర్వం ఎప్పుడో 70, 80 సంవత్సరాల క్రితం ఆ ఆయకట్టును నిర్ణయిస్తే అది ఇప్పటికి కొంత పారకుండా వున్నది లేనివి పారుతున్నాయి బంచరాయి ఎట్టాలు ఇచ్చినాము రకరకాల భూములకు పట్టాలు ఇస్తే ఇవన్నీ చేరుతున్నాయి ఒక సబ్ కలెక్టరుకు బుద్ధి పుట్టి పెనాల్టీ వేస్తున్నారు ఎందుకంటే ఇది ఆయకట్టు అనేది ఎలా సర్? ఒక ఆయన మెట్ట భూములకు వెళ్లి ఇది ఆయకట్టులో వున్నది, పన్ను ఎందుకు కట్టడం లేదని వసూలు చేస్తున్నారు ఇలా రకరకాల్లేన పద్ధతులలో రైతాంగాన్ని ఇబ్బంది పెట్టే పని జరుగుతున్నది ఇది రెవిన్యూ రూలులోనే ఇది వరకు వున్నది ఏమని అంటే మూడు సంవత్సరాలు వరుసగా మిగతా ఆయకట్టుకు నష్టం జరగకుండా పారితే దానిని ఆటోమాటిక్‌గా ఆయకట్టులో చేర్చాలనేది రూలులో వున్నది అది ఎవ్వరికి పట్టలేదు ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు అనే పద్ధతితో జరుగుతున్నది అలాంటి వాటిని కూడా వారు మార్చవలసిన అవసరం వున్నది అదే విధంగా నెల, రెండు నెలలు పారిన కుంటలు చాలా సంవత్సరాలుగా వున్నాయి నీట పన్ను, కరెంట్ పన్ను అని రెండు రకాల పన్నులు కొన్నిటిలో వసూలు అవుతున్నది ఉదాహరణకు నాగార్జునసాగర్ క్రింద ఆయకట్టులో వ్యాని వున్నది కానీ నీరు పోదు వేస్టువాటర్ ఎక్కడో పోతూ వుంటే ఆ వృధాగా పోయే నీటిని పైకి లిఫ్ట్ ద్వారా తెచ్చుకుని కరెంట్ మోటర్ పెట్టుకుని తెచ్చుకుంటే ఆయకట్టులో

వున్నది పన్ను తెమ్మని ఈయన కూర్చున్నారు నీటి పన్ను వసూలు కోసమని ఆయన, కరెంట్ పన్ను వసూలు కోసమని ఈయన ఇలా రెండు విధాల వాళ్ల దగ్గర నుంచి వసూలు చేసే పద్ధతి నడుస్తున్నది అలాగే మూసి నది క్రింద ఇదే పరిస్థితి వున్నది ఇలాంటివి ఎన్నో కేసులు సభ దృష్టికి తెచ్చాము ఒక సందర్భంలో ముఖ్యమంత్రిగారు అలాంటివి మేము చేయము, ఒకే పన్ను వసూలు చేస్తామని ఇదే సభలో హామీ ఇచ్చారు కానీ ఈ నాటికి అమలులో లేదని మాత్రం నేను తమ దృష్టికి తేదలచుకున్నాను

గ్రామీణ ప్రాంతాలలో వి ఎ ఒ లు వున్నారు వారిని గ్రామాధికారులని మేము వాడుతాము వాళ్ల స్కేల్స్ ఇవ్వమని, స్కేల్స్ ఇచ్చి ట్రాన్స్‌ఫర్ చేస్తే ఎక్కడికి అయినా వెడతామని అంటున్నారు ఎల్ డి సి స్కేలు ఇవ్వకున్నా కనీసం రికార్డు అసిస్టెంట్ స్కేలు అయినా ఇవ్వండి సమస్య పరిష్కారం అవుతుంది అదే విధంగా గ్రామ సేవకులు వున్నారు వాళ్ల మొత్తుకుంటున్నారు మేము వెట్టి వాళ్లం కాదు, తెల్లవారిన దగ్గర నుంచి పొద్దుగూకే వరకు చేయిస్తున్నారు, పార్ట్ టైమ్ అని పేరుకు మాత్రమే అంటున్నారు వీళ్లకు కూడా వాచ్‌మెన్‌గానో, లేకపోతే కనీసం క్లాస్‌ఫోర్ ఎంప్లాయీస్‌గానో కుదించి వారికి కావలసిన స్కేల్ ఇచ్చి ట్రాన్స్‌ఫర్ చేసినా మాకు ఎలాంటి ఇబ్బంది లేదని మనవి చేయదలచుకున్నాను అదే విధంగా బంజరు భూముల సమస్య మంత్రిగారు చెప్పారు పలానా తేదీ లోపల ఆ ప్రాంతంలో వున్న బంజరు భూములన్నిటికి పట్టాలు ఇవ్వాలి లేకపోతే ఎం ఆర్ ఒ పైన చర్య తీసుకోబడుతుందని చెప్పండి సాగుదాయక బంజరు అన్నిటిని కూడా పలానా తేదీ లోపల అంటే ఒక నెలో రెండు నెలలో, మూడు నెలలో పెట్టి ఈ లోపల ఒక్కటి కూడా లేకుండా పట్టాలు కావాలని లేకపోతే అతని పైన చర్య తీసుకుంటామని చెప్పమన్నాము అలాగే చేస్తామని చెప్పారు మరి ఏతేదీ క్రింద ఇచ్చారో ఎవరికి తెలియదు ఇంతవరకు పట్టాలు కాలేదు ఆ పట్టా పవిత్రం ఏమిటంటే కొండా వెంకట రంగారెడ్డి గారు వున్నప్పుడు పట్టాలు యివ్వడానికి ఆర్డరు వేస్తే ఆయన పోయి ఎంత కాలం అయినదో రెవిన్యూ మంత్రి లెక్క చేసుకుంటే అప్పటి నెంది ఇప్పటిదాకా ఇంకా చేస్తూనే వున్నారు ఎప్పుడు మాసినా బంచరాయి వున్నది పట్టాలు ఇస్తాము అంటారు ఎన్నాళ్లకు ఇస్తారు? అందుకని ఒక తారీఖు నిర్ణయించి దీనిని ముగించాలని పెట్టండి అదే విధంగా పాస్ పుస్తకాల విషయంలో ఒక తారీఖు నిర్ణయించి ముగించండి ఇనాం భూముల విషయంలో కూడా ఒక తేదీ నిర్ణయించి పలానా తేదీ లోపల అని డెడ్‌లైన్ పెట్టి ఆ తేదీ లోపల పూర్తి కావాలని పెట్టండి అప్పుడు మాత్రమే పూర్తి అవుతుందని చెబుతున్నాను

7 10 రాత్రి

బంచరాయి పట్టాలు ఇచ్చిన దానికి రాళ్లు పాతి ఇచ్చే విధంగా ఏర్పాటు చేయాలి సర్వే అనేది ఒక పెద్ద సమస్య ఇప్పుడు తెలంగాణా ప్రాంతంలో ఏమో దొంబాయి సర్వే, ఆంధ్ర ప్రాంతంలో ఏమో మద్రాసు సర్వే వారికి ఏమో ఒక సర్వే సెంటర్లు సబ్‌డివిజన్ చేయడానికి వీలు వున్నది వీరికి లేదు వీరి సిస్టం వేరు మాది కుంటల సిస్టం వారిది సెంట్ల సిస్టం ఈ రెండు సిస్టములు ఒకే రాష్ట్రంలో అమలుజరుగుతున్నాయి సరే ఖారేమో రెవిన్యూ కోడ్ చేస్తాము అంటున్నారు అది లేదే పరిస్థితి పెట్టారు అది తొందరగా పాస్ చేసి ఈ రెండింటిని ఏకీకృతం చేశారో లేదో నాకు తెలియదు కానీ ఈ సర్వేను మత్స్యం ఈ రెండు ప్రాంతాలలో ఒకే రకమైన సర్వే కావాలి అది తొందరగా చేయండి వాళ్లు పాస్ పుస్తకాలతో పాటు తహసీల్ భూమిని సర్వే మ్యాప్ దానికి తగిలిస్తే ప్రయోజనకరంగా వుంటుంది కాకపోతే 5 10 వేసిన వాడు ధరించడానికి ఇబ్బంది వుండదు అలాగే ఇప్పుడు రాజుగారు చెప్పినది అయ్యా ఈ ఏర్పాన్ ఏరియాలో వున్న ఎం4ఆర్4ఓ4లు కేవలం మంత్రులకు, ఆ వచ్చే పోయే అధికారులకు మర్యాద చేయడంలో సతమతమవుతున్నారు ప్రజల మాట పట్టించుకునే పరిస్థితి లేదు అందుకని ఒక హెల్పింగ్ కాల్ ఎం ఆర్ ఓ ను పెట్టండి అని వారు చెప్పారు ఆ పని అవసరం అని నేను చెబుతున్నాను ఇది వరకు శాసన సభలో చెప్పాము కానీ అమలుకాలేదు అది చాలా అవసరం అలాగే మరొక సమస్య వున్నది ఎం ఆర్ ఓ ఆఫీసులో ఇప్పుడు మీరు వెల్‌ఫేర్ సిస్టం పెట్టారు అవి పెట్టిన తరువాత పని జరుగుతుందా, పని స్పీడప్ అవుతుందా లేదా అనేది ఒక సమస్య గ్రామాలలో కనుక్కుంటే వాళ్లు చె

అనేది ఒక సమస్య గ్రామాలలో కనుక్కుంటే వాళ్లు చెప్పింది ఏమిటంటే ప్రభుత్వం ఎన్ని రెవిన్యూ సదస్సులు పెట్టి ఏమి చేసినా వాళ్ల డ్యూటీ వాళ్లు మరచిపోయే పరిస్థితి వున్నది జన్మభూమి పేరు మీద, ఫ్యామిలీ ప్లానింగ్, ఇలా తిరిగి అసలు పని కాకుండా పోతున్నదనేది మాకు అర్థం అవుతున్నది, మాకు వాస్తవంగా అక్కడ కనపడుతున్న పరిస్థితి అది దాని వలన ఏమవుతున్నదంటే ఈ వారం రోజులు వాళ్లు తిరగాలి దానికన్నా ముందు వారం రోజులు మీటింగులకు వెళ్లాలి దాని తరువాత ఫైలేమి చేసింది లెక్కలు చెప్పడానికి వెళ్లాలి ఈ పనే తప్ప అసలు పని లేదు దీని తోటి ఏదయితే వాళ్లు నిజంగా చేయాలనే పనిని చేయలేకపోతున్నారనేది ఇక్కడ గమనించవలసిన అవసరం వున్నది డివిజనులు కొన్ని పెంచాలి మా దగ్గర నల్గొండ జిల్లాలో, దేవరకొండలో ఆర్ డి ఓ ఆఫీసు పెట్టాలని ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేశారు అది అమలు జరగలేదు అలాగే రిజిస్ట్రేషన్ విషయానికి వస్తే అది ఒక పవిత్రము కంప్యూటర్స్ పెట్టాము అన్నీ పరిష్కారం అవుతాయని చెప్పారు కంప్యూటర్స్ పెడితే ఆయన తీసుకున్న డబ్బులు తరువాత కంప్యూటర్‌కు ఎక్కిస్తున్నారు కంప్యూటర్ చెబుతుంది లంచగొండితనం పోతుందని వారు అంటున్నారు నేను అదే అనుకున్నాను ఆయన తినింది ఈ కంప్యూటర్ చెబుతుందని

అనుకున్నాను అది చెప్పడం లేదు అంతా తీసుకున్న తరువాతనే దానికి ఎక్కిస్తున్నారు అధి ఒక పెద్ద పంచాయతీ అందుకని అసలు కంప్యూటర్ అనేదే ఒక సమస్య అయింది ఆ కంప్యూటర్‌లో వచ్చే డాక్యుమెంట్ తెలుగులో వస్తే బాగుంటుంది ప్రజలకు తెలుస్తుంది అందులో ఏమి వ్రాసిందో వాటిని అర్థం అయ్యే భాషలో పెట్టండి అసలు వారు ఎన్ని కంప్యూటర్స్ పెట్టినా అర్థం అయ్యే భాషలో పెట్టాలి ఇది వరకు ప్రజలకు పరిపాలన అనేది తెలియవద్దని బ్రిటిష్ వాళ్ళు ఇతర భాషలలో పెట్టారు అదే విధంగా నిజాం పరిపాలనలో మూడు భాషలు తెలుగు, కన్నడం, మహారాష్ట్ర ఈ మూడు భాషలే గాకుండా ఉర్దూ వున్నది అసలు ఎవ్వరికి తెలియకుండా వుండే భాష వుంటే బాగుండేది ఇప్పటికి ప్రజలకు ఈ పరిపాలన ఏమిటో తెలియదు నిజం ఏమిటో తెలియదు కానీ వాటిని శిక్షించేది మాత్రం తెలిసింది ఇప్పటికి నేను మొత్తుకుంటూనే వున్నాను చట్టాలు అన్నీ తెలుగులో చేయించండి ప్రజలు చదువుతారని ముఖ్యమంత్రిగారితో ఇదే సభలో నేను చెప్పడం జరిగింది అది కూడా వాళ్ళకు అర్థం అయ్యే వ్యవహారిక భాషలో చేయడం ఎక్కడి నుంచో నిఘంటువులు వెతికి వెతికి భూ రాజస్వ మండలాధికారి అని ఆర్ డి ఒ లు వ్రాస్తారు అది ఎవ్వరికి తెలియదు ఇదేమిటిరా మరల ఇంకో మండలం ఎక్కడి నుంచి వచ్చిందని అనుకునే పద్ధతిలో వున్నది ఆ వెతికేది అలాంటి పదాలు వెతుకుతారు మరి ఎందుకు వెతుకుతారో అర్థం కావడం లేదు గ్రాంధికం వ్యవహారికం అనే భాషలు వున్నాయి ఇంకొక గ్రామ్యం అనే భాష కూడా ఒకటి వున్నది ప్రజలకు అర్థం అయ్యే భాషలోకి అన్వయించి చేయాలని నేను కోరుతున్నాను

ఇక దేవాదాయ విషయానికి వస్తే నాకు ఒక్కటి మాత్రం అర్థం కాలేదు దేవుళ్ళను కూడా రాజకీయం చేస్తున్నారు అది ఎందుకు చేస్తున్నారో నాకు తెలియదు అసలు వారు దేవుళ్ళను భక్తులకు వుండనియ్యదలచుకున్నారా, లేకపోతే వారిని కూడా మన ఆదాయంలో ఒక సోర్స్‌గా పెట్టదలచుకున్నారా? చిన్న దేవాలయాలు కూడా విడవిపెట్టకుండా వారి పార్టీ వాళ్ళను వేసుకుంటున్నారు— కాంగ్రెసు పార్టీ వాళ్ళు అధికారంలో వున్నప్పుడు పెద్ద, పెద్ద దేవాలయాలకు వేసుకునే వారు వేరు మాత్రం చిన్న వాటిని కూడా విడిచిపెట్టడం లేదు ఆఖరుకు అక్కడ ఏమీ లేకున్నా 5 ఎకరాల ఇనాం భూమి అయినా అనుభవించే దానికి వచ్చింది దేవుడు నోరు లేని వాడు ఆయనను కొట్టినా చప్పుడు చేయడు అనే దగ్గరకు వచ్చింది తప్ప ఇంకొకటి లేదు వారు కమిటీ వేస్తున్నది అది రాజకీయంగా వేస్తున్నారు తప్ప దాని వలన దేవాలయాల యొక్క పూజా పునస్కారాలు దెబ్బతింటున్నాయి అలాగే అర్చకుల విషయం మరీ ఘోరంగా వున్నది, అర్చకుల వెల్ఫేర్ ఫండ్ అని దానిని వాళ్ళకు ఖర్చు పెట్టకుండా తిరిగి వాపస్ తీసుకునే పరిస్థితి ఇవాళ వారు నిర్ణయించినట్లు తెలుస్తున్నది అలాగే భూముల విషయంలో ఎవ్వరయితే పెద్దాయన కొలుదారుగా వుంటారు చిన్నాయన సాగు చేస్తూ వుంటే వీరందరిని సాగుదారులుగా నమోదు చేస్తే వాళ్ళకు భూమి హక్కు దొరుకుతుందని ఆ పని చేయండని అంటే పడే, పడే చేస్తామని అంటారు కానీ చేయడం లేదు

990 23 మార్చి 1999 1999-2000 సం నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పదునాలుగవ రోజు సర్వేలు గణాంకాలు రెవిన్యూ జిల్లా పరిపాలన తదితర అభ్యర్థనలపై చర్చ

ఇక పోతే కమర్షియల్ ట్యాక్స్‌ది ఒక పెద్ద కథ వెయ్యి రూ బద్దలతోటి ఒట్టిలు, తట్టలు అల్లుకునే కార్మికులు వుంటారు వాళ్లకు కొన్ని సంఘాలు వున్నాయి ఆ సంఘాలకు సేల్స్‌ట్యాక్స్ తీసి వేస్తామని ఇది వరకు వున్న ప్రిన్సిపల్ సెక్రటరీ రాంబాబుగారు అంగీకరించారు కానీ అది ఎందుకు అమలుజరుగలేదు రెండు లక్షల ఆదాయం వున్న నొస్నేటీలు అన్నిటికి తీసి వేస్తామని అంటున్నారు కానీ అది జరగడం లేదు అదే విధంగా కమర్షియల్ ట్యాక్స్ వసూలు చేసే దానిలో విచిత్రం వున్నది అసలు వారి వసూళ్లు దినదినం తగ్గుతూ వున్నాయి పన్నులు పెంచుతున్నారు వసూళ్లు మాత్రం తగ్గుతున్నాయి 1997-98న సంవత్సరంలో రు 4 107 కోట్లు వసూలు అయింది 1998-99 సంవత్సరంలో 2 వేల 7 వందల 4 కోట్ల 51 లక్షల రూపాయలు అంటే మరి ఎందుకు తగ్గుతుందో చెప్పాలి అదే విధంగా ఇతర పన్నులు కూడా తగ్గుతున్నాయి అలాగే ఇంటి పన్ను 11 వందల 29 కోట్ల 16 లక్షల రూపాయలు బాకీ వున్నది వసూలు కావలసిన బాకీలు ఇవి ఇది మరల ప్రతి సంవత్సరం కొంత పెనక్కు పడుతుంది డిమాండ్ చెప్పడం లేదు దయచేసి గమనించండి వారి డిమాండ్ ఎంత అయ్యా అంటే 1996-97 సంవత్సరంలో 3వేల 174 కోట్ల 71 లక్షలు వసూలు అయింది ఇది 2 వేల 987 కోట్ల 7 లక్షలు అంటే ఇక్కడ సుమారుగా ఒక 187 కోట్ల రూపాయలు బాకీ పడ్డది ప్రతి సంవత్సరం బాకీ పడుకుంటూ వస్తున్నది అది ఎందుకు బాకీ పడుతున్నది అసలు ఒకసారి డిమాండ్ నిర్వహించిన తరువాత బాకీలు ఎందుకు పడుతున్నాయో ఇప్పటికి నాకు అర్థం కావడం లేదు అందుకని వాటిని వసూలు చేయాలి వాస్తవంగా వస్తువుల మీద వసూలు కావలసినంత పన్ను వసూలు కావడం లేదు జనానికి వాడకందారుకు రాగలడం లేదు వారికి రావడం లేదు రెండు విధాల వాళ్లు కాజేసి అనుభవిస్తున్నారు అలాగే అంబర్‌పేట దగ్గర చెక్ పోస్టు వున్నది దీని విషయం ఈ శాసన సభలో చెప్పాము రోడ్డు మీది నుంచి ఆ చెక్‌పోస్టును తరలించండి రోడ్డు మీద వచ్చిపోయే వారికి చాలా ఇబ్బంది అవుతున్నది ట్రాఫిక్ కూడా జామ్ అవుతున్నది

7 20 రా ఇక ఆబ్కారీ విషయం ఇందులో అసలు చెప్పడానికే అవకాశం లేదు సారా ఇప్పుడు ఊరూరా కుటీర పరిశ్రమగా అభివృద్ధి చెందుతున్నది మీరు ఎందుకు దాని జోలికి పోవడం లేదు సార్? దాని జోలికి పోకుండా ఆ సారాను అట్లాగే అభివృద్ధి చేయిస్తే, జనంలో విసుగు వస్తుంది కదా అప్పుడు దానికి కూడ ఓపెన్ ప్రకటిస్తే, కొంత ఆదాయం వస్తుంది అనే ఆలోచనతో కనీసం దాని మీద దృష్టి తీసుకోవడం లేదు ఎక్సైజ్ అధికారులకు పోలీసులకు ఇంకో పనిలేదు ఆ మామూళ్లు తీసుకోవడం తప్ప అదే పెద్ద పని క్రింద మారింది అసలు బ్రాందీ షాపులను మండలానికి ఒకటి పోయి రెండు పోయి ఇప్పుడు 10 అయింది ఇంకో తమాషా ఏమిటంటే నల్గొండ పట్టణంలో ఒకటి ఇస్తే, దాని ప్రక్కనే రెండు కిలో మీటర్ల దూరంలో అడవిలో ఇంకొకటి ఇచ్చారు అక్కడ ఊరు ఉండదు మంది ఉండరు ఆయనకు ఇచ్చిన తరువాత నాకు ఎందుకు ఇవ్వవు అని మరొక

అయన పెజిరీ తెస్తాడు వాడు తిరిగి ఎక్కడ అమ్ముతాడు అంటే మళ్లీ వల్లాండకే తెచ్చి అమ్ముతాడు ఈ విధంగా మేరే పరస్పర విరుద్ధమైన పనులు ఎందుకు చేస్తున్నారో వాకు అర్థం కావడం లేదు ఒక వైపున ఇలాంటి పద్ధతులు అవలంభిస్తూ మరో పక్క జాతీయ రహదారి మీద కూడ బ్రాందీ షాపులు ఇవ్వడం వల్ల యాక్సిడెంట్స్ కావడం జరుగుతున్నది- ఎందుకయ్యా అంటే లారోడో తాగాడని చెప్పడంలో అర్థం ఏమిటో నాకు తెలియడం లేదు

కల్లు విషయానికి వస్తే మరింత ఘోరంగా ఉంది నేను ఇంతకు ముందే చెప్పాను హైదరాబాద్‌లో బోగస్ సొసటీలున్నాయన్నది అందరికి ఎరుకే మంత్రికి ఎరుకే ముఖ్యమంత్రికి ఎరుకే మరి మీ చట్టంలో ఏమంది? చెట్లు ఎక్కే వారిలో నూటికి 80 మంది సొసైటీలో ఉండాలి అయ్యా ఉన్నారా? 80 మంది కాదు 8 మంది అయినా ఎక్కేవాళ్లను చూపిస్తారా? చెట్లుఎక్కేవాళ్లకు అసోసియేట్ సభ్యత్వం ఇస్తామన్నారు ఇచ్చారా? ఒక్కరినైనా చెట్టు ఎక్కేవాడిని చూపిస్తారా? చెట్టు ఎక్కేవాడు ఎక్కడో వల్లాండ వరంగల్ అనంతపురం, మహబూబ్‌నగర్‌లో ఎక్కడో ఉంటాడు ఇక్కడ ఏమో ఇంకొకాయన కట్ల కాంపౌండ్ మెట్లు ఎక్కగలడు చక్కగా ఇతరత్రా మత్తుపదార్థాలు మాత్రం చక్కగా కలుపగలడు అదే విధంగా సొసైటీని ఒకాయన ఏర్పాటు చేస్తే ఇంకొకాయన సబ్-లీజుకు తీసుకొని నడిపే పద్ధతి ఉంది ఎక్కడయితే మధ్యదళారీలున్నారో వారిని తొలగించి ఎక్కడయితే చెట్లు ఎక్కేవారు ఎక్కువ మంది ఉన్నారో వారికి ఒక బజారు అప్పగించండి- ఆ విధంగా అయితేనే ఈ పద్ధతి మారుతుంది వాస్తవంగా గీసేవాడికి రావడానికి వీలు ఉంటుంది, కల్లు తగ్గుతుంది ఆ పని చేయండని కోరుతున్నాము అదే విధంగా కల్లు కాంపౌండ్‌లో పనిచేసే టీతగార్లకు ఐడెంటీ కార్డులు, కల్లు గీసేవాడికి ఐడెంటీ కార్డులు ఇవ్వాలి చట్టంలో ఆ విధంగా ఇవ్వాలి అని ఉన్నా అమలుచేయడం లేదు అదే విధంగా సర్వే ప్రకారం చెట్లు ఎక్కడెక్కడ ఉన్నాయో నమోదు చేయాలి ఇప్పుడు ఫీ ఫీ చెట్లు ఎక్కడున్నాయో మీకు తెలియదు అదే విధంగా ఆకు నరికేవాడిని, గెలు నరికేవాడిని శిక్షించే అధికారం రూల్స్‌లో ఉంది అది అమలుచేయడం లేదు మీరు కేవలం రెంటుల్ప్ తీసుకొంటున్నారు చెట్టు పన్ను తీసుకొంటున్నారు తప్ప వాటికి రక్షణ కల్పించడం లేదు- ప్రతి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న దూరంలో ఉన్న ఊరులో కొత్త షాప్ ఇస్తామంటున్నారు ఇంతవరకు పెట్టుకున్న దరఖాస్తుల గురించి అసలు ఏమీ పట్టించుకోలేదు సూపరింటెండెంట్‌ను అడిగితే పి ఐ ఇస్తారంటారు, పి ఐ ని అడిగితే ఇంకొకరు అంటారు నిజానికి గీసే వాడికి సభ్యత్వం లేకుండా ఉంది కల్లు ఆదాయంలో నుండి 25 శాతం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి కేటాయించాలి అది చేయడం లేదు కల్లు గీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థను పెట్టారు దానికి ఆఫీస్, ఫిషరీస్ సొసైటీల మాదిరిగా ఎన్నికలు జరిపించండి జిల్లాకు ఒక డైరక్టర్‌ను లేకపోతే ఆయా సొసైటీల సంఖ్యను బట్టి బి ఎఫ్ టి ల సంఖ్యను బట్టి ఎన్నికలు పెడితే అది డెమక్రాటిక్‌గా

ఉంటుంది- మేరు వామినేట్ చేస్తే జరిగేది ఏమిటంటే రాజకీయంగా ఉపాధి లభిస్తుంది, రాజకీయ ఉద్యోగం దొరుకుతుంది తప్ప, వాళ్లకు కలిగే ప్రయోజనం సున్న అని మాత్రం నేను చెప్పదలచుకున్నాను అదే విధంగా కల్లు గీసే సమయంలో వారికి ఏదైన ప్రమాదం జరిగితే ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి వీళ్లకు కూడ ఆపద్బంధు స్కీమ్ వర్తింపచేయండి లక్ష్మ ధూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించండి అదే విధంగా దీనికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులకు పరిపడ డబ్బులైన విడుదల చేయండి అని నేను మనవి చేస్తున్నాను అదే విధంగా హైదరాబాద్‌లోని బోగస్ టాక్సేటీల సమస్యను పరిష్కరించమని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను

శ్రీ బద్దం బాల్‌రెడ్డి - అధ్యక్ష, దాదాపు 8 డిమాండ్స్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకొంటున్నాను

ఉదయమే ముఖ్యమంత్రిగారు రెవిన్యూ శాఖామాత్యులకు సర్టిఫికేట్ ఇచ్చారు అయన మంచి విజయాలు సాధించాడని పేద ప్రజలకు పట్టాలు ఇవ్వడంలో గాని లేదా రెవెన్యూ చట్టాలన్నింటిని క్రోడకరించి, ఆంధ్రప్రదేశ్ రెవన్యూ కోడ్ తీసుకొనిరావడంలో శ్రమ పడి, బిల్లును తీసుకొనివచ్చారని చెప్పడం జరిగింది ఇంకా ఆ బిల్ పాస్ కావాలి అదే రకంగా క్వాటిల్ డీడ్స్, ఇతరత్రా రిజిస్ట్రేషన్లను కంప్యూటర్స్ ద్వారా చేయాలని మంచి కార్యక్రమం తలపెట్టాడు ఈ విధంగా రెవెన్యూ శాఖకు సంబంధించిన రంగాల్లో ఆయన విజయం సాధించారని చెప్పకతప్పదు అయితే ఎన్ని చట్టాలు తీసుకొని వచ్చినా, ఎన్ని మార్పులు తీసుకొని వచ్చినా పనులు జరగడం లేదు అధికారులు అవినీతికి పాల్పడుతునే ఉన్నారని చెప్పకతప్పదు-

రైతులకు పట్టాలు ఇస్తామని గత 30, 40 సంవత్సరాలుగా చెపుతూనే ఉన్నారు వాటిని ఇంతవరకు ఇవ్వలేదు మన రాష్ట్రంలో, హైదరాబాద్‌ను మినహాయిస్తే 22 జిల్లాల్లో 98,34,374 పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు అయితే ఇప్పటి వరకు పంపిణీ చేసినవి 91,22,705 పుస్తకాలు మాత్రమే, అదేవిధంగా భూమి యజమానులకు ప్రభుత్వం 98,84,272 క్వాటిక్ డీడ్స్ ఇవ్వాలని లక్ష్యం పెట్టుకుంది అయితే ఇంతవరకు ఇచ్చింది 87,77,950 మాత్రమే అయితే పట్టాదారు పాస్‌పుస్తకాల జారీకి సంబంధించి 1650 కేసులు రెవెన్యూ కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయని చెపుతున్నారు- ఇంకా 79,821 మంది పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది అధ్యక్ష, ఎం ఆర్ ఓ ల దగ్గర ఇంకా చాలా పాస్‌పుస్తకాలు ఉన్నాయి వి ఎ ఓ ల దగ్గర ఉన్నాయి వాటిని ఎప్పటిలోగా రైతులకు ఇస్తారు?

రెవిన్యూ శాఖలో ఈవేళ పేద ప్రజానీకం చాల ఇబ్బందుకు గురవుతున్నారు- రెవెన్యూ శాఖలోని క్రిందిస్థాయి అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు ఏ సి-బి- 173 కేసులు ఈ మూడు నెలల్లో నమోదు చేస్తే అందులో 34 కేసులు రెవెన్యూ శాఖకు చెందినవే ఎక్కువమటుకు ఎం ఆర్ ఓ లు పి ఎ ఓ లు, అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు- ఎన్నిసార్లు చెప్పినా వాళ్ల మీద ఏలాంటి చర్య తీసుకోవడం లేదు కాని యింతవరకు రెడ్ 7 30 | హ్యాండెడ్‌గా పట్టుకుని సస్పెండు చేయలేదు రెవెన్యూ డిపార్టుమెంటు అవినీతి రా | రోజురోజుకు పెరిగిపోతుంది దానిని ఏ రకంగా అరికడతారు? పేలింగ్ యూనివర్సిటీ వచ్చినప్పటికీ గ్రామాలలో ఉన్న పేద రైతులకు భూమిలేని పేదవారికి లక్షలాది ఎకరాలు పంచుతామని అన్నారు మరి ఏ రకంగా పంచుతారో చెప్పలేదు ఇళ్ల స్థలాలు యిస్తామనీ ముఖ్యమంత్రి గారు చెప్పారు స్టేట్‌మెంటు యిచ్చారు ఇది వచ్చినవరగిచవే 5 లక్షల 47 వేల యిళ్ల స్థలాలు యిచ్చామనీ చెబుతున్నారు మరీ రైతులకు పేదవారికి, భూమిలేని వారికి ఎన్ని లక్షల ఎకరాలు యిచ్చారు ఇప్పటికైనా ప్రభుత్వం బంజరు భూములను భూమిలేని పేదవారికి యివ్వాలని, లేకపోతే ధొంగ డాక్యుమెంట్లు పుట్టించి భూఆక్రమణదారులు కబ్జా చేసుకునే ప్రమాదం ఉంది- కాబట్టి ప్రభుత్వం వెంటనే తీసుకోవాలి 5 లక్షల 47 వేల పట్టాలిచ్చామంటున్నారు కాని వారికి పొసెషన్ యివ్వడం లేదు అది యివ్వడంతో జాప్యం జరుగుతోంది కోర్టు కేసులున్నాయంటున్నారు స్టాండింగ్ కౌన్సిల్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల పట్టాలు యిచ్చినా పొసెషన్ యివ్వడం లేదు ఉదాహరణకు నేను ఎమ్మెల్యే అయినాక 1980 నుంచి అయోధ్య నగరంలో 150 మందికి క్రియరెన్సు యివ్వలేదు ఇళ్లు కట్టడం లేదు పట్టాలు యిచ్చినప్పటికే పదేపదే చెప్పినప్పటికే యివ్వడం లేదు భూఆక్రమణదారుల నుంచి రక్షణ లేదు- కలెక్టరుకు ప్రిన్సిపల్ సెక్రటరీకి రెవిన్యూ మంత్రి గార్లకు వ్రాసినప్పటికే 15 సంవత్సరాల నుంచి 150 మందికి క్రియరెన్సు యివ్వడం లేదు దేవాలయభూములను పేదప్రజలకు 250 మందికి యివ్వాలని కోరితే యివ్వలేదు నేను మొర పెట్టుకున్నా పట్టాలు యివ్వడం లేదు జిల్లాలలో 20 వేలు 30 వేలు యిస్తున్నారు కాని హైదరాబాదులో కేవలం 5 వేలు మాత్రమే యిస్తున్నారు- మరి ఎందుకు దీనిని పెంచడం లేదు? కూలీ నాలీ చేసుకునే పేదవారు బజారున పడ్డారు- వారికి కూడు, గుడ్డ యిళ్లు యివ్వాలి ఇళ్లు లేని వారికి పట్టాలు యిచ్చి హౌసింగు స్కీము అమలు చేయాలి- సెంట్రల్ గవర్నమెంటు మనకు 20 లక్షల యిళ్లు కట్టించి యిచ్చింది- దీనిలో 13 లక్షల గ్రామీణ ప్రాంతాలలో యివ్వడానికి అర్బన్ ఏరియాలలో 7 లక్షలు యివ్వడానికి నిర్ణయించింది ముఖ్యమంత్రిగారు నాలుగు లక్షల యిస్తామన్నారు- రాజీవ్‌గాంధీ గారు వచ్చి ప్రారంభోత్సవం కూడా చేశారు మావద్ద ఒక్క యిల్లు కూడా యివ్వలేదు- కాబట్టి ప్రభుత్వం ముందుకు వచ్చి పట్టాలు యిచ్చి పొసెషన్ యివ్వాలి- ఇళ్లు కట్టించాలి

ఇక స్టాంపు డ్యూటీ విషయానికి వస్తే చాలా పెండింగు కేసులున్నాయి చాలా రికవరీ చేయాల్సివుంది మరి యిది ప్రభుత్వ దృష్టికి రాలేదా 1975 నుంచి పెండింగులో ఉన్నాయి సి ఎ జి కూడా ఈ విషయంలో తప్పు బట్టారు 12 కోట్ల రూపాయలు తక్కువ స్టాంపు డ్యూటీ వసూలు చేశారు జిల్లా కలెక్టరు చెప్పినప్పటికే సబ్‌రిజిస్ట్రార్లు 1975 నుంచి వసూలు చేయడంలేదు జిల్లా కలెక్టరు చేసిన అపీల్సు పెలువ 2 కోట్ల 87 లక్షలు వుంటే కేవలం 91-5 లక్షలు మాత్రమే వసూలు చేయగలిగేరు ఇంకా 41 లక్షల కేసులు పరిష్కరించలేకపోతున్నాం దీని మీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను ఒక ఉదాహరణ చెబుతాను పాజిన్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారు (బంజారాహిల్సు) డాక్యుమెంటు వాల్యూ 3 లక్షల నుంచి 5 లక్షల వరకూ ఉన్నప్పటికీ వెయ్యి రూపాయలు మాత్రమే వాళ్లు కడుతున్నారు కోట్ల రూపాయలు యింకా వచ్చే అవకాశం ఉంది కేవలం 40-50 యిళ్లతో ఒక సొసైటీ లాగా ఏర్పడి ఈ రకంగా చేస్తున్నారు ఈ విధంగా మరి రాష్ట్రంలో ఎన్నో జరుగుతున్నాయి 100 కోట్ల రూపాయలువచ్చే అవకాశాలు వదులుకొంటున్నాము మరి ఏ రకంగా పనిచేస్తున్నామో చూడండి

వాణిజ్య పన్నుల విషయంలో యిప్పటికే 100 కోట్ల రూపాయలు ప్రతి సంవత్సరం వసూలు చేయలేకపోతున్నాం అవినీతి బాగా పెరిగిపోయింది ప్రజలు మోసపోతున్నారు చిన్నవిన్ను వ్యాపారస్థులపై హారాస్‌మెంట్ పెరిగిపోతోంది రాష్ట్ర ఆదాయానికి గండి కొడుతున్నారు పంక్షేమ కార్యక్రమాలు జరపాలంటే మనకు రెవెన్యూ ముఖ్యం ఈ రెవెన్యూలో సగానికి పగం మాత్రమే వసూలు జరుగుతున్నట్లు లెక్కలు ఉన్నాయి మిగిలిన సగం అవినీతికి బలవుతున్నాం చెక్‌పోస్టులు ఉన్నప్పటికీ డి సి టి ఓ సి టి ఓ ఇన్స్‌పెక్టర్లు ఉన్నప్పటికీ, కట్టుదిట్టమయిన ప్రయత్నాలు చేసినప్పటికీ సక్రమంగా పన్ను వసూలు కావడం లేదు వాళ్లు పెంచే పన్నులు పెంచుతూనే ఉన్నారు ఈ ప్రభుత్వంవచ్చేక 1995-96లో రూ 2 954 51 కోట్లు 1996-97లో 3.515 79 కోట్లు, 1997-98లో రూ 4 524 10 కోట్లు, 1998-99లో రూ 5 200 కోట్ల వసూలు చేశారు ఈ ప్రభుత్వం 6 వేల కోట్ల వసూలు చేయాలనుకుంటోంది మరి పన్నులు పెంచుతున్నారు పెంచినపుడు గతంలో ఒకటి కోడడం జరిగింది సామాన్యుడు, పేదవాడికి తినడానికి రొట్టె అవసరం దానికి మైదా అవసరం మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో, గుజరాత్‌లో మైదా మీద పన్ను లేదు కాని మన రాష్ట్రంలో 4 శాతం పన్ను వసూలు చేస్తున్నారు దీనిని రద్దు చేయాలంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు ఇతర రాష్ట్రాలలో వలే మైదాపై పన్నును తొలగించాలని కోరుతున్నాను

దేవాలయాలు విషయంలో మంత్రిగారు కోడ్ ఆఫ్ కాండక్టును ఖచ్చితంగా అమలు చేయాలి- భక్తులైన పేదలకు, ధనికులకు సరియైన పద్ధతులలో పూజలు, దర్శనము కావడానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు యితర సిబ్బంది కలసి మంచి ఏర్పాటు చేస్తున్నందులకు నిజంగా అభినందిస్తున్నాను దేవాదాయశాఖ ముందుకు రావాలి రాష్ట్రప్రభుత్వం కామన్ గుడ్‌ఫండు క్రింద 6 కోట్ల రూపాయలు బడ్జెట్ ఉందని చెబుతున్నారు ఈరోజు మనరాష్ట్రంలో వున్న 23 జిల్లాల్లోను కల్యాణమంటపాలు కట్టాలి మండలవారీగా కడతామని గతంలో రామారావుగారు అన్నారు- ఈ బడ్జెట్‌ను రు 12 కోట్ల వరకు పెంచాలని కోరుతున్నాను 90

7 40 రా

కల్యాణ మండపాలు శాంక్షన్ చేశామని అంటున్నారు ఇది శాంక్షన్ వరకే పరిమితం అవుతుందా లేక మొదలు పెడతారా? దశాబ్దం క్రితం నా నియోజకవర్గంలో 40 లక్షల రూపాయలతో టి టి డి కల్యాణమండపం శాంక్షన్ చేసినా ఇంతవరకు పునాదిరాయి వేయలేదు పని జరగలేదు దీనికోసం తుల్జాభవన్ దగ్గర 2 వేల గజాల స్థలం ఇచ్చినా కల్యాణమండపం ప్రారంభించలేదు మీరయినా ఏర్పాటు చేయండి దేవాలయ భూములు ఆక్రమణకు గురి కాకుండా కాపాడవలసిన అవసరం ఉంది అక్కడ వున్న ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ స్టాండింగ్ కౌన్సిల్ అసిస్టెంట్ కమీషనర్ కమీషనర్ వీటిని కాపాడడానికి ఉత్తరువులు జారీచేసి ఆక్రమణదారులపై కఠినచర్యలు తీసుకోవాలి చాలావరకు దేవాలయ భూములు అన్యాక్రాంతం అయినాయి దీనిని అరికట్టడానికి మన దేవాదాయ శాఖమంత్రిగారు ఒక మాట చెప్పారు అది హర్షించదగ్గిన విషయం సింహాచలం దేవస్థానానికి సంబంధించి 4వేల ఎకరాల భూమి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌వారు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న పరిస్థితిలో మాకు చెందవలసిన భూమి ఒక ఎకరం తక్కువయినా ముఖ్యమంత్రిగారి దగ్గర ధర్నా చేస్తానని అన్నారు ఈ ధైర్యానికి తప్పకుండా మెచ్చుకోవలసి ఉంది

(గౌ ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

ఇక సర్వే అండ్ సెటిల్‌మెంట్ విషయానికి వస్తే హైదరాబాద్ సిటిలో టౌన్ సర్వే వచ్చిన తరువాత బంజారాహిల్స్‌లోను షేక్‌పేట దగ్గర చాలా కేసులు వున్నాయి సామాన్యప్రజలు భూమి కొనుగోలు చేసినా, ప్రభుత్వభూమి ఉన్నా ల్యాండ్‌గ్రాబర్స్ ఈ భూమిని తమ మజిల్‌పవర్ ఉపయోగించి కబ్జా చేసుకొంటున్నారు షేక్‌పేట గ్రామం విషయంలో టౌన్ సర్వే చెల్లదని హైకోర్టు తీర్పు ఇచ్చినా ప్రభుత్వం ప్రైవేటుభూములు గవర్నమెంట్‌వి అంటుంది గవర్నమెంట్ భూమి ప్రైవేటువారు అమ్ముకొంటే చప్పుడు చేయదు దీనికిగాను రీ సర్వే చేయాలని సెంట్రల్ గవర్నమెంట్ చెప్పినదానిపై మన ముఖ్యమంత్రిగారు ఎకరానికి రు 10 లు వసూలుచేసి ఈ సమస్యలను పరిష్కారం చేస్తామని అన్నారు ఇది చేయనందుకు అక్కడ భూ తగాదాలు పెరిగాయి టౌన్ సర్వే సెటిల్‌మెంట్ విషయంలో ప్రభుత్వం ఆలోచించి వెంటనే రీ సర్వే చేయాలని మీద్వారా కోరుతున్నాను ఎక్సయిజ్ శాఖ విషయానికి వస్తే కమీర్షియల్ శాఖ తరువాత ఈ శాఖ నుండే ప్రభుత్వానికి కావలసిన డబ్బు వస్తుంది వీలు చేసే కృషి అభినందనీయమే కానీ అంతకంటే ఎక్కువగా తింటున్నారు ఎక్కడ లేని అవినీతి ఇందులోనే వుంది మద్యపాన నిషేధ సడలింపు చేసినా ఇన్ని లక్షలు వారికి ఏవిధంగా వస్తున్నదో అర్థం కావడంలేదు ఇందులో ఇద్దరు ఐ ఏ ఎస్ అధికారులు రంగారెడ్డి జిల్లా సబ్ డివిజనల్ ఆఫీసర్ అందరినీ ట్రాన్స్‌ఫర్ చేయడంలో లక్షల రూపాయలు

996 23 మార్చి 1999 1999-2000 సం నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పదునాలుగవ రోజు సర్వేలు, గణాంకాలు, రెవిన్యూ జిల్లా పరిపాలన తదితర అభ్యర్థనలపై చర్చ

తింటున్నారు ఈ విషయంలో ప్రభుత్వదృష్టికి కమీషనర్ దృష్టికి ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చినా చర్య లేసుకోలేదు నిజామాబాద్ జిల్లాకు ట్రాన్స్‌ఫర్‌కు సిఫారసు చేయడానికి గాను రు 4 లక్షలు సికింద్రాబాదు సబ్ డివిజన్‌కు పోస్టింగ్ ఇవ్వడానికి రు 3 లక్షలు తీసుకొన్నారు సి ఐ పోస్టింగులకు సంబంధించి మొత్తం రు 10 లక్షలు తిన్నారు ఈ వాస్తవాలను ఎంక్వయిరీ చేయాలని ఇది కాక ముషీరాబాద్ డోగిపేట అధికారులను అక్కడ నుండి ట్రాన్స్‌ఫర్ చేయడానికి రు 3 లక్షలు తిన్నారు ఈ ఇద్దరు ఐ ఏ ఎస్ అధికారులు పంజగుట్ట కాలనీలో వుంటారనే రోజు మద్యం సేవిస్తే, కోట్ల రూపాయలు వసూలు చేస్తున్నారని తెలుస్తున్నది దీనిని ఎందుకు అరికట్టడంలేదో నాకు అర్థం కావడంలేదు అబ్కారీ డిపార్ట్‌మెంట్ చాలా నష్టాలకు గురవుతున్నది బ్రేవరేస్ కార్పొరేషన్ నష్టాలకు గురవుతుంటే బండ్‌వేసి కార్మికుల పొట్టలు కొడుతున్నారు ఇక్కడ అధికారులు కోట్ల రూపాయలు తింటున్నారు కర్నాటక నుండి దొంగసారా వస్తుంటే దానిమీద చెక్ లేదు దీనవలన మన ఆదాయం చాలావరకు దెబ్బతింటున్నా మంత్రిగారు ఎటువంటి చర్యలు తీసుకోరు అసెంబ్లీలో మేము అరుస్తాము కాబట్టి ఇక్కడ కొన్ని షాపులు ఇచ్చారు ఎక్కువ ఇచ్చినవాటిని క్యాన్సిల్ చేయడానికి అధికారులు ఏ తప్పు చేయని వారిపై తప్పుడు కేసులు పెట్టి వరిత్రలు సృష్టించి ఈరోజు వరకు డిపాజిట్ ఇవ్వరు లసెన్సులు రద్దు చేస్తున్నామని అంటారు, జైలుకు పంపుతామని అంటారు, పెపికల్స్ సీజ్ చేస్తామని అంటారు ఎక్సయిజ్ డిపార్ట్‌మెంట్‌లో ఏ రకంగా కరప్షన్ జరుగుతోందో అర్థం చేసుకోవాలి ఎక్సయిజ్ విషయానికి వస్తే 1997-98 సంవత్సరానికి గాను రెంటల్స్ సక్రమంగా వసూలు చేయకపోవడం వలన వడ్డితో సహా రు 18 లక్షల 20 వేల రాబడి తగ్గిందని భారత కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్ తప్పు పట్టారు ఇది కొత్తగా లేనివాని విషయాలు చెప్పడంలేదు మీరు ఇచ్చిన రిపోర్టు మద్యం దుకాణాలకు తిరిగి ఆక్షన్ చేయడం సరిగా జరగనందున రు 8 కోట్ల 46 లక్షల 76 వేలు నష్టం వచ్చింది ఆక్షన్ సరిగా చేయలేక మీరు మోసపోయి, ప్రజలను మోసగిస్తున్నారు మీ డిపార్ట్‌మెంట్‌లో వున్న కరప్షన్ ఎక్కడా లేదు తప్పుడు కేసులు పెట్టిన వాటిపై డాక్యుమెంట్లు రిలీజ్ చేయండి పెపికల్స్ రిలీజ్ చేయండి ప్రతి జిల్లాలోనూ నాటుసారా వరదలై పారుతుంటే దానిని అరికట్టలేకపోయారు ఈ మధ్యపాన నిషేధం సడలింపు వలన చాలా అవినీతి జరుగోందనే విషయం మర్చిపోవద్దు

హైదరాబాద్ సిటీలో పేదలకు 5 వేల ఇండ్లస్థలాలు ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు ఇంకా 4, 5 వేలమందికి ఇస్తామని అన్నారు పేదప్రజలు ఇండ్లు లేక రోడ్ల మీద ఉన్నవారికి పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాము స్లమ్స్‌ను రెగులరైజ్ చేయాలని కూడా కోరుతున్నాను అర్బన్‌ల్యాండ్ సీలింగ్ కేంద్రప్రభుత్వం వేసిందని మీమీద నింద మోపుతున్నారు అప్పుడు యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం వున్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రిగారు కన్వీనర్‌గా వున్నారు అప్పుడు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మంత్రిగా

వున్నారు వారు ఎందుకు అర్బన్ లాండ్ సీలింగ్ చట్టం రూపొందించలేదు సామాన్యప్రజలు కొనలేని పరిస్థితి వస్తే ప్రభుత్వం ఎందుకు ఈ చట్టాన్ని ఇంకా తొలగించడంలేదు? అర్బన్ ల్యాండ్ సీలింగ్ విషయంలో కేంద్ర ఇచ్చిన రూల్స్ ప్రకారం తొలగించడానికి ప్రయత్నం చేస్తారని కోరుకొంటూ నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ ఎం. బ్రాహ్మణయ్య (బందరు) – ప్రస్తుత సౌకర్యాలు పెద్దఎత్తులో అతి కీలకమయిన రెవిన్యూశాఖ పద్దు మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను ఈ రోజు ముఖ్యమంత్రిగారు పేదప్రజలకు 5 లక్షల 47 వేల ఇండ్లను 12-3-99 నాటికి మంజూరు చేశామని చెప్పారు అందుకు వారిని రెవిన్యూ సిబ్బందిని అభినందిస్తున్నాను ఈ సందర్భంగా అర్బన్ ఏరియాలలో వున్న కొన్ని సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను ఉదాహరణకు మచిలీపట్నం అర్బన్ ఒక మండలం, రూరల్ ఒక మండలం క్రిందకు వస్తాయి అర్బన్‌లో 1 లక్షమంది రూరల్‌లో 70 వేల మంది జనాభా వున్న విషయం మీదృష్టికి తెస్తున్నాను మన గౌరవ ముఖ్యమంత్రిగారు రాబోయే 3, 4 నెలల్లో మరొక 5 లక్షల పేదప్రజానీకానికి ఇస్తామని ఎనౌన్స్ చేశారు పేద ప్రజలకు ఇళ్ల స్థలాలను సత్వరమే అందజేయాలంటే ముఖ్యంగా 7 50 పట్టణ ప్రాంతాలలో అనేకమైన ఇబ్బందులను ఎదుర్కొవలసివస్తోంది పరిపాలన రా[illegible] నిర్వహణలో, అతి పెద్ద మండలంగా వున్న అర్బన్ మండలం, రూరల్ మండలానికి ఒకే ఎం ఆర్ ఓ పర్యవేక్షణ చేయాలంటే చాలా కష్టతరంగా వుంది అంతే కాకుండా మచిలీపట్నం జిల్లా హెడ్ క్వార్టర్ కాబట్టి ఎప్పుడూ మినిస్టర్లు కాని వి.ఐ.పి.లు కాని రావడంవల్ల ఎం ఆర్ ఓ కు కేవలం ఆ ప్రోటోకాల్ అటెండ్ అవడమే సరి పోతోంది

అందువల్ల నేను మనవి చేసేది,-508 జి ఓ ను విడుదల చేసి 2 సంవత్సరాలైంది అర్బన్ ఏరియాలో మనం ఎంత ప్రయత్నం చేసినా దరిదాపుగా 2600 మంది అప్లయి [illegible] కేవలం 300 మందికి ఇవ్వగలిగాము దీంట్లో వున్న ప్రధానాంశం మీ దృష్టికి నేను తీసుకురాదలచుకున్నది ఏమిటంటే, ఈ మొత్తం రూరల్ మండలానికి అర్బన్ మండలానికి, ఆఫీసులో వుండే సర్వేయర్ ఒకరు మాత్రమే ఆయన సర్వే చేయలేని కారణంగా చాలా జాప్యం జరుగుతోంది పేదలకు పట్టాలు ఇవ్వాలనే ఆశయం మనకు ప్రధానమైన ఆశయం అది నెరవేర్చాలనుకుంటే, అర్బన్ ఏరియాకు ప్రత్యేకమైన ఎం ఆర్ ఓ ఆఫీసు వుండాలి ఆ విధంగా కాకుండా 2 50 లక్షల మంది జనాభాకు ఒకే ఒక ఎం ఆర్ ఓ ఆఫీసు కనుక వున్నట్లయితే పరిపాలన నిర్వహణలో చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి అనుకొన్న సమయంలో పేద ప్రజలకు పట్టాలను ఇవ్వలేకపోతున్నాం

998 23 మార్చి, 1999 1999-2000 సం నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పదునాలుగవ రోజు సర్వేలు, గణాంకాలు రెవిన్యూ జిల్లా పరిపాలన తదితర అభ్యర్థనలపై చర్చ

పేద ప్రజలకు, మధ్య తరగతి ప్రజలకు రెవిన్యూ శాఖలోనే పనులు ఎక్కువ వుంటాయి అవి అనుకొన్న వ్యవధిలో నెరవేరాలంటే ఇది డివైడ్ చేయవలసిన అవసరం వుంది ఇది కృష్ణా జిల్లా మచిలీపట్నం విషయంలోనే కాదు మన రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో అర్బన్ ఏరియా వున్న చోట జనాభా ఎక్కువ వుండడంవల్ల అనేక సమస్యలు ఎదురవుతున్నాయి ఈ రోజు అర్బన్ మండలంలో హౌజింగ్ స్కీమ్ టేకప్ చేయాలన్నా పొసెషన్ సర్టిఫికేట్ ఇవ్వాలన్నా ఇబ్బంది కలుగుతోంది, అదే కేవలం మనకు సిబ్బంది కొరతవల్ల ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవలసిందిగా కోరుతున్నాను

తమద్వారా రెవిన్యూ మినిస్టర్ గారికి మనవి చేసేది జనాభా ఎక్కువగా వున్నచోట్ల కొన్ని చోట్ల రూరల్ మండలంలో 50,000 60,000 మంది జనాభాకు ఒక ఎం ఆర్ ఒ ఆఫీసు వుంటే దగ్గర దగ్గరగా 2 50 లక్షల మంది జనాభా వున్న 2 మండలాలకు ఒక ఆఫీసు వుండడంవల్ల ఇబ్బంది వస్తోంది హౌజింగ్ స్కీమ్ వెనుకబడుతోంది అతి ముఖ్యమైన హౌజింగ్ స్కీమ్ చేయాలంటే ఇది డివైడ్ చేయవలసిన అవసరం వుంది అదే విధంగా సర్వేయర్ కొరత కూడా అక్కడ వుంది అందుచేత ఎవర్నైనా రిట్నర్ అయిన వారిని కాంట్రాక్ట్ బేసిస్ మీద ఏర్పాటు చేసి సర్వే నిర్వహణ చేసి పేద ప్రజలకు పట్టాలు ఇచ్చే కార్యక్రమం, ఇళ్లు నిర్మించే కార్యక్రమాలలో మరింత శ్రద్ధ తీసుకోవలసిన అవసరం వుందనే నా అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తూ ఈ రోజు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ కరణం రామచంద్రరావు (మెదక్) - అధ్యక్షా నేడు ఈ శాసన సభలో ప్రవేశపెట్టిన 8 డిమాండ్లను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను ఈనాటి డిమాండ్లలో చాలా ముఖ్యమైన డిమాండ్లున్నాయి

ముఖ్యంగా రెవిన్యూకి సంబంధించి మనం ఆలోచిస్తే, సమాజంలో వుండే శిరుపేదలకు, అందరికీ ఉపయోగపడే శాఖ ఇదని చెప్పవచ్చు భూముల వివరాలను పొందుపరచడం కాని భూములు లేని వారికి భూములను ఇవ్వడం కానీ ఇళ్ల స్థలాలు లేని వారికి ఇళ్ల స్థలాలను ఇవ్వడం కాని - ఇటువంటి సామాన్యుడికి సంబంధించి అత్యుత్తమ కార్యక్రమాలను నెరవేర్చడానికి వీలు కల్పించే సేవాభావంతో కూడిన శాఖ ఏదైనా వుందంటే అది రెవిన్యూ శాఖేనని చెప్పక తప్పదు దీంట్లో లొసుగులను తీసివేసి సమర్థవంతంగా పనిచేయడానికి ఎన్నో కార్యక్రమాలను చేయవలసిన అవసరం వుంది ఇది గమనించి, ప్రతిసారి ఈ శాఖ మీద విమర్శలు వస్తున్నాయి, భూ సంస్కరణల చట్టాల గురించి చర్చలు వస్తూన్నాయి అది సమర్థవంతంగా అమలు కావడంలేదన్న సంకల్పంతోనే మన ముఖ్యమంత్రిగారు ఈ శాఖలో సంస్కరణలు తీసుకురావాలి, వేగవంతం చేయాలి తద్వారా తుఫాను బాధితులకు కాని సమాజంలో వుండే నిరుపేదలకు కాని నిర్దేశిత సమయంలో సౌకర్యాలు కల్పించాలన్న

ఉద్దేశ్యంతో ఎన్నో సంస్కరణలను చేపట్టడం జరిగింది ఈ 3, 4 సంవత్సరాల కాలంలో దాని పర్యవసాన ఫలితంగానే 4 మాసాల కాలంలో 5 లక్షలకు పైగా ఇళ్లస్థలాలను ఇవ్వగలిగాము

ఈ శాఖను సమర్థవంతంగా పని చేయించాలి, సమూలంలో వుండే నిరుపేదల ఇబ్బందులు దూరం కావాలి గతంలో వుండే విధానాలకు స్వస్తి పలికి సమర్థవంతంగా పని చేయాలనే తపనతో పనిచేసిన ఫలితంగానే 4 మాసాలలో 5 లక్షలకు పైగా ఇళ్లస్థలాలను ఇవ్వగలిగాము దీనికి ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారిని రెవిన్యూ మంత్రిగారిని అధికారులను అభినందించక తప్పదు

భూ సంస్కరణల విషయం గురించి ఆలోచించినట్లయితే 1375లో వచ్చిన చట్టం అమలులో దోషం జరిగిన పర్యవసానంగా భూమి లేనివారికి భూమిపై హక్కు రాని పరిస్థితి కనపడుతోంది ఈనాడు సత్వరమే మిగులు భూమిని పంచాలి, తద్వారా ఉత్పత్తి పెంచాలి ఈ సమస్యకు శాస్వత పరిష్కారం చేపట్టాలి, భూ సంస్కరణలు అమలు జరిగాయి ఇక మిగులు భూమి లేదు ప్రభుత్వ భూమి లేదు అని చెప్పే పరిస్థితి వుండాలనే సంకల్పంతోనే అత్యుత్తమైన కార్యక్రమాలను చేసి టార్గెట్లను పెట్టి నిర్ణీత కాలంలో ఈ కార్యక్రమాలను చేయాలని తీసుకున్న నిర్ణయాల ఫలితంగానే నేడు ఈ విధంగా ఫలితాలను చూపడం జరిగింది ఇంకా ఏమైనా సీలింగ్ భూములు కోర్టు వివాదాలలో వుంటే వాటిని సత్వరమే పరిష్కరింపజేసి అర్హులకు త్వరగా ఇవ్వాలనే స్థితికి రావాలని ఆ దిశగా కావలసిన సూచనలు ఇవ్వాలనీ నేను సవినయంగా మనవి చేస్తున్నాను భూ సంస్కరణల విషయంలో కాని ఇళ్ల స్థలాల విషయంలో కాని ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యలు అభినందనీయం

ఇక రిలీఫ్ విషయాలను చూసినట్లయితే ఈ 4 సంవత్సరాలలో గణనీయమైన కార్యక్రమాలను చేసిన సందర్భాలు కోకొల్లలు గత సంవత్సరంలో వచ్చిన తుఫానులు కాని లేక భారీ వర్షాల వల్ల కాని జరిగిన నష్టాల విషయంలో ప్రభుత్వం పనిచేసిన తీరు అందరి అభినందనలను చూరగొన్నదంటే అది అతిశయోక్తి కాదు గతానికి ఇప్పటికి ఆ శాఖ పనిచేస్తున్న తీరుకు ఇది దర్పణం పట్టినట్లుగా వుంది ఒడే కాక టైమ్ బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి కార్యక్రమాలు చేయడమే కాకుండా లాభోక్తుల ఇచ్చే డబ్బును పెంచిన ఉదంతం కూడా ఈ ప్రభుత్వ కాలంలోనే జరిగింది గతంలో లాగ కాకుండా ఇచ్చేవాడికే నష్టపోయిన వారికి ఊరట కలిగించే విధంగా వుండాలనే ఉద్దేశ్యంతోనే డబ్బును పెంచి జొన్న రాగి పంటలకు రు 750/- లు ధాన్యం మొక్కజొన్న పంటలకు రు 1 000/- వెరకు, పత్తి వంటి వాటికి రు 1200/- ఉద్యానవనాలకు రు 1250/- చొ"న ఇచ్చి నష్టపోయిన వాటికి ఊరట కలిగించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది

1000 23 మార్చి, 1999 1999-2000 సం నకు వార్షిక ఆదాయ వ్యయ పత్రిక (బడ్జెట్) గ్రాంట్లు కొరకు అధ్యర్థన - భూసాలుగవ రోజు సర్వేలు, గణాంకాలు, రెవిన్యూ జిల్లా పరిపాలన తదితర అధ్యర్థనలపై చర్చ

ఇది అక్షరాలా ట్రిమ్ బౌండ్ ప్రోగ్రామ్‌గా జరిగి ఎవర్నైతే ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయారో వారికి ఊరట కలిగించే విధంగా, లాభాలను కలిగించిన సంపదనలు మన అనుభవంలో వున్నాయి గత సంవత్సరం జరిగాయి అయితే వీటని అన్నిటినీ సమర్థవంతంగా పని చేయించారీ సంస్కరణలను తీసుకురావాలంటే ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని కోడించక తప్పదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, అధికార యంత్రాంగం పనిచేయడానికి కావలసిన వసరులను సమకూర్చాలనే ఉద్దేశ్యంతో కంప్యూటరైజేషన్ చేయడం జరిగింది కలెక్టర్ ఆఫీసు, ఎం ఆర్ ఒ ఆఫీసులు అన్నీ కంప్యూటరైజ్ చేయడం జరిగింది కమ్యూనికేషన్ గ్యాప్‌లు వుండకుండా చూడడం కోసం మండలాలలో వైర్‌లెస్ సెట్లను ఏర్పాటు చేసిన విషయాన్ని గమనించవలసిన అవసరం వుంది ఇటువంటి సత్వర చర్యలు తీసుకోడానికి ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడానికి కావలసిన చర్యలు తీసుకున్న ప్రభుత్వాన్ని అభినందించక తప్పదు తద్వారా వారి కార్యక్రమాలు పెరిగి ట్రిమ్ గ్యాప్ లేకుండా సత్వరమే కార్యక్రమాలను చేయడానికి ఉపయుక్తంగా వుంటుందనడానికి నిదర్శనం ఈనాడు మనం రిజిస్ట్రేషన్ ఆఫీసులలో చూస్తున్నాము

రిజిస్ట్రేషన్ ఆఫీసులను కంప్యూటరైజ్ చేయడంవల్ల అదే రోజు రిజిస్ట్రేషన్ చేసుకున్న తరువాత మనం రికార్డులను తీసుకునే స్థితికి వచ్చాము గతంలో మాదిరిగా డాప్యం లేకుండా ఇతర కార్యక్రమాలకు తావు లేకుండా సక్రమంగా రిజిస్ట్రేషన్ జరిగి డాక్యుమెంట్లను తీసుకునే పరిస్థితికి వచ్చామని నేను సవినయంగా మనవి చేస్తున్నాను ఈ విధంగా సమర్థవంతమైన పరిపాలనను అందిస్తూ, కావలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ ఇటు పేదలకు సహాయం చేయడమే కాకుండా అవకతవకలు జరగకుండా ఫ్లాపిల మీద అడ్రసులను జతపరిచాము, కావాలంటే దానిని పరిశీలించుకుని దానిని సరియైన పద్ధతిలో మార్చుకోడానికి అవకాశం వుంటుందని ముఖ్యమంత్రిగారు చెప్పిన సందర్భాన్ని ఈ ఉదయమే మనం చూసాం ఈ శాఖ సమర్థవంతముగా పనిచేయడానికి అన్ని ఏర్పాట్లు

8 00 | జరిగాయి ఆపద్బందు పథకం ప్రవేశ పెట్టాము దీని ద్వారా ప్రమాదవశాత్తు
రా | చనిపోయిన పేద వారికి లక్ష రూపాయలు, 17 సంవత్సరాల లోపు ఉన్న వారికి 50 వేల రూపాయలు వచ్చే మాదిరిగా ఇన్స్యూరెన్స్ చేశారు పేద వారిని ఆదుకోడానికి ఈ పథకం ప్రవేశపెట్టింది ఈ ప్రభుత్వమేనని తెలియజేస్తున్నాను పేద వారు ప్రమాద వశాత్తు చనిపోయిన సందర్భంలో వారి కుటుంబాన్ని ఆదుకోడానికి ఈ పథకం ప్రవేశపెట్టడం అన్నది తెలుగుదేశం ప్రభుత్వం యొక్క ఘనవిజయాల్లో ఒకటని చెప్తున్నాను బీద వారి ఇళ్లు కాలిపోయినప్పుడు 5వందల రూపాయల సహాయం ఇవ్వడమే కాకుండా వారికి ఐ ఎ ఐ క్రింద పట్టాలు ఇవ్వడం జరుగుతోంది ప్రమాద వశాత్తు రైతుల ధాన్యం కుప్పలు కాలిపోతే ఏ విధమైన సహాయం అందడం లేదు ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించి ఎన్ని ఎకరాలకు సంబంధించిన కుప్ప కాలిపోయిందో అంచనా వేసి పేద రైతులను ఆదుకోడానికి గాను ఒక పథకాన్ని ప్రవేశపెట్టాల్సినదిగా ప్రభుత్వానికి

1999-2000 సం నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్), గ్రామంల్ల కొరకు అభ్యర్థన మీదనాలుగవ రోజు సర్వేలు, గణాంకాలు, రెవిన్యూ జిల్లాపరిపాలన తదితర అభ్యర్థనలపై చర్చ

మార్చి 23 1999 1001

సూచిస్తున్నాను ఎండాకాలంలో గడ్డివాములు తగలబడిపోతుంటాయి రైతులకు పశుగ్రాసములేకుండా పోయే పరిస్థితులు ఏర్పడుతుంటాయి తాత్కాలికంగా వారు పశువులను అమ్ముకొనే పరిస్థితి ఏర్పడుతుంది ఈ విధంగా పేదరైతులు ఇబ్బందికి గురౌతున్న దృష్ట్యా గడ్డివాములు తగలబడ్డప్పుడుకాంపెన్సేషన్ ఇచ్చే విధానం ప్రవేశ పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను మిగులు భూములు లేవనే నిర్ధారణకి మనం వచ్చేశాము సీలింగ్ భూముల విషయంలో కోర్టులో ఉన్న కేసులను, ఇతరత్రా రావాల్సిన భూములు విషయమై సత్వర పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను భూసంస్కరణల ద్వారా లభించిన భూమిని సంబంధితులందరికీ ఇవ్విందనే స్థితికి ఈ ప్రభుత్వం ఎదగాలని తెలియజేస్తున్నాను ఇళ్ల పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను ఒక వినూత్న ప్రక్రియ ద్వారా సమాజంలో ఉంటే నిరుపేదల ఇబ్బందులు దూరం చేయడానికి ఒక క్రొత్త ప్రణాళిక పెట్టారు రెవిన్యూ సదస్సులు, జన్మభూమి కార్యక్రమాలు వేశారు నిరుపేదల పట్టాదారు పాస్‌పుస్తకాలు దొరకపోయినా పట్టా సర్టిఫికెట్లు దొరకకపోయినా ఇళ్ల స్థలాలు లేకపోయినా ఇబ్బందులకు గురౌతున్నా ఎం ఆర్ ఓ ఆఫీసుకి వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్న వారి సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోంది నేడు వీరు ఎం ఆర్ ఓ ఆఫీసుకి వచ్చే పరిస్థితి లేదు అధికార వికేంద్రీకరణ చేయాలనే తద్వారా ప్రజలు సమస్యలు తీర్చడానికి ప్రజల వద్దకు వెళ్లి పరిష్కారం చేయాలని గౌరవ్ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావు గారు ఉన్నప్పుడు మండలిక రాజ్యాంగ విధానానికి రూపకల్పన చేయడం జరిగింది- తద్వారా అధికార యంత్రాంగాన్ని ప్రజలు దగ్గరికి తీసుకువెళ్లడం జరుగుతోంది అన్ని డిపార్ట్‌మెంట్స్‌కి ఒకటే ఏరియా ఆఫ్ ఆపరేషన్ ఉండే విధంగా వీటిని మలచడం జరిగింది అదే దీని ప్రత్యేకత గతంలో ఉన్న ఏ ప్రభుత్వానికి ఇంత మంచి ఆలోచన రాలేదు వారు చేయలేదు గతంలో రెవిన్యూ తాలూకాలు ఉంటే తాలూకాల పరిధి వేరు పంచాయితీ సమస్యల పరిధి వేరు దీని వల్ల ప్రజలు ఇబ్బందుల పాల్జేశారు మండలిక రాజ్యాంగ విధానానికి అన్ని శాఖలను మార్చి ఏరియా ఆఫ్ ఆపరేషన్‌ని ఒకటిగా పెట్టి యూనిట్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ చిన్నదిగా ఉండాలని చేసింది మండలిక రాజ్యాంగ విధానాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసి కృషి చేస్తోందని తెలియజేస్తున్నాను ఇంకా వికేంద్రీకరణ చేసి మండలాలలోని ఆఫీసులకు రాని రైతులు నిరుపేదలు ఉంటారు వారి సమస్యలు పరిష్కరించడానికి అధికార యంత్రాంగం వారి దగ్గరకే వెళ్లే విధంగా జన్మభూమి కార్యక్రమాన్ని పెట్టడం జరిగింది జన్మభూమి కార్యక్రమంలో గ్రామాలకు వచ్చిన అధికారులకు పేద వారు, రైతులు తమ ఇబ్బందులను చెప్పుకొనే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది దీని ద్వారా సత్ఫలితాలు ఉంటాయి గ్రామాలలో రెవిన్యూకి సంబంధించిన సమస్యలు ఉంటాయి

1002 23 మార్చి 1999 1999-2000 సం నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పునాదిగవ రోజు సర్వేలు, గణాంకాలు, రెవిన్యూ జిల్లా పరిపాలన తదితర అభ్యర్థనలపై చర్చ

ఈ సమస్యల శాశ్వత పరిష్కార నిమిత్తం తెలుగుదేశం ప్రభుత్వం రెండు పర్యాయాలు రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేసింది ఈ ప్రభుత్వ ఈ ప్రయత్నం శ్లాఘనీయం అని తెలియజేస్తున్నాను రెవిన్యూ సదస్సుల్లో సాధించిన ఫలితాలను డిమాండ్స్ పుస్తకంలో పొందుపరచడం జరిగింది వీటిని చూసినప్పుడు చాలా సంతోషించదగిన పరిణామాలు ఉన్నాయి పట్టాపుస్తకాలను ప్రవేశ పెట్టి భూ యాజమాన్య హక్కులు వారికి ఇవ్వాలి రికార్డులు వారి వద్ద ఉండాలి బ్యాంకుల వారు దీనిని ఆధారముగా తీసుకొని ఋణ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యముతో పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది ఇంకా ఇవ్వాల్సి ఉంది ముఖ్యంగా రెవిన్యూ సదస్సుల్లో వస్తున్న సమస్యలేమంటే పట్టాపుస్తకాలు ఇవ్వాలనీ తండ్రి చనిపోయిన కుటుంబంలో కుటుంబ పేరుతో పట్టాలు రాలేదని, అన్న తమ్ముళ్ళు విడిపోయినప్పుడు అనుభవిస్తున్న వారి పేర భూమి రాలేదని తదితరాలు వస్తున్నాయి రెవిన్యూ సదస్సుల ద్వారాకొంత వరకు పరిష్కారాలు జరుగుతున్నా ఇంకా సమస్యలు చాలా పరిష్కరించలేకపోతున్నారు ప్రభుత్వం వీటి విషయమై ఒక టైం బౌండ్ పోగ్రాం పెట్టుకొని అన్నతమ్ముళ్ళు విడిపోయినప్పుడు తండ్రి చనిపోయినప్పుడు పేరు మార్చడం తదితరాల విషయాలలో పర్యటలు చేపట్టాలని కోరుతున్నాను ఈ విషయాల నిమిత్తం ప్రభుత్వాధికారులను ఆదేశించి టైం బౌండ్ పోగ్రాం పెట్టి వీటన్నిటికి శాశ్వత పరిష్కారం చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది

అర్బన్ ల్యాండ్ సీలింగ్ విషయమై సభ్యులు శ్రీ రాఘవరెడ్డి గారు చాలా చక్కగా చెప్పారు ఇందులో అసంతృప్తి ఉన్నమాట వాస్తవమే సమస్యలు పరిష్కరించాలి పట్టణ ప్రాంతాలలోని వారికి గృహ వసతి సముదాయాలకు భూమి సేకరించి అదే భూమి త్వరగా ఇప్పించాల్సిన అవసరం ఉంది ఆ సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాను రెవిన్యూలో ఇంకో భాగంగా పద్దుల్లో చెప్పడం జరిగింది ఆఫీసు కాంప్లెక్స్‌లు కడతామని అన్నారు ఈ ఆలోచన బాగానే ఉంది వీటికి గాను కావాల్సిన నిధులు సమకూర్చుకోవాల్సి ఉంది కలెక్టర్లను నిధులు మీరే సమకూర్చుకొని మీరే చేయండని అంటే అది సత్వరమే కాదు ఆఫీసు కాంప్లెక్స్‌లు ఒకే చోట ఉండాలనే ఆలోచనకు రూపకల్పన చేయడానికి నాంది పలికి నందుకు ధన్యవాదాలు ప్రభుత్వమే కావాల్సిన ఆర్థిక వనరులు ఏర్పాటు చేసి జిల్లా కేంద్రాలలో కలెక్టర్ ఆఫీసు మండల కేంద్రములో మండల ఆఫీసులు అన్నీ ఒకే చోట ఉండే విధంగా చేస్తే బాగుంటుంది నిధులను సమకూర్చి కార్యాలయాలన్నీ ఒకే కాంప్లెక్స్‌లో ఉండే విధంగా చేసి ప్రజలకు అందుబాటులో కార్యాలయాలు ఉండే విధంగా తీసుకురావాలని కోరుతున్నాను నిధులు ప్రభుత్వం వెంటనే సమకూర్చాలని కోరుతున్నాను ఇకపోతే,

8 10 రా సర్వే రికార్డులకు సంబంధించి చూసినట్లయితే ప్రతిమండలంలోనూ ఒక సర్వే యరు వుండవలసి వుంది అయినప్పటికి, వాస్తవంగా అలా లేకపోవడం వల్ల మనం ఆయా మండలాలలో వున్న భూములను సర్వే చేయించలేని పరిస్థితి వుంది

అందువల్ల, అన్ని భూములను సర్వే చేయించి యాజమాన్యం హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానికి వుంది అందువల్ల భూమి తగాదాలు వచ్చినప్పుడు, కొత్తగా పట్టాలను పంచవలసి వచ్చినప్పుడు తగువిధమైన నిర్ణయాలను వేసేవిధంగా సర్వే రికార్డులు వుండేలా సర్వేయర్లను ఏర్పాటు చేసి, సత్వరం తగాదాలు తీర్చడమూ, ఆయాభూముల పద్దులను ప్రజలకు అందించే ఏర్పాటు చేయాలని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను

ఇక గ్రామాధికారుల సమస్య ఒకటి వుంది అది అనువంశికంగా వస్తున్న పద్ధతి బాగలేదని దానిని తప్పించారు బాగానేవుంది మళ్లీ యిప్పుడు వుండాలని వారిని పెట్టడం జరిగింది అయితే వారి జీవన స్థితిగతులకు సరిపడా డబ్బును మాత్రం వారికి యివ్వడం లేదు అందువల్ల వారు నిన్న ఇక్కడకు ప్రదర్శన నిర్వహిస్తూ రావడం జరిగింది వాళ్ల కోరిక సమంజసమైనదే కనుక వారికి కూడా ఒక స్కేలు యిచ్చి, వారికి కూడా ట్రాన్స్‌ఫర్స్ పెట్టి, ఎలాగు అనువంశిక పద్ధతి లేదు కాబట్టి వారికి ప్రజాస్వామ్య పద్ధతిలో అవకాశం కల్పించి రెమ్యునిరేషన్ యివ్వడం సమంజసమైనదిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను వారి కోర్కెలను ప్రభుత్వం పరిశీలించవలసిందిగా కోరుతున్నాను

ఇక గ్రామ సేవకుల విషయానికి వచ్చినట్లయితే, వీరు గ్రామానికి ఎవరు వెళ్లినా రెవిన్యూ అధికారిగానీ, ఇతర అధికారులుగానీ ప్రజాప్రతినిధులు గానీ ఎవరు వెళ్లినా బాధ్యత వహించి సౌకర్యాలు కల్పిస్తారు అక్కడికి వెళ్లిన ప్రతివారూ వీరి సేవలను అందుకుంటున్నాము అయినప్పటికి వారి సమస్యలను మాత్రం పరిష్కారం చేయడంలేదు వాళ్లు తమ డిమాండ్లును తెలుపుతూ ప్రభుత్వానికి విన్నపాలు చేసుకున్నప్పటికి ఎటువంటి పరిష్కారం జరగడం లేదు కనుక ఆ విషయంలో కూడా ప్రభుత్వం తగు విధమైన చర్యలను తీసుకోవాలని వారి సమస్యలను సత్వరం పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను

ఇక దేవాదాయ భూములకు, దేవాలయాలకు సంబంధించి మనం చూసినట్లయితే అర్చకుల విషయంలో సుప్రీంకోర్టు తీర్పు యిచ్చింది ప్రకారం ఆ బాధ్యతలను అప్పగించారు అయినప్పటికీ అర్చకుల సమస్యలు పరిష్కారం కావడం లేదు కనుక వీరి సమస్యలు పరిష్కారం కావాలంటే ఎండోమెంట్స్ డిపార్టుమెంటుకు సంబంధించి దేవాలయాలను జీర్ణోద్ధరణకు పూనుకోవాలి కొన్ని దేవాలయాలకు ఆస్తులు లేవు ప్రతి గ్రామంలోనూ ఏదో ఒక దేవాలయం వుంటుంది అవన్నీ కూడా జీర్ణోద్ధరణకు నోచుకోక పాడైపోతున్నాయి పూజలు లేకుండా కూడా పోయే అవకాశం వుంది అలాంటి చోట్ల ఆయా దేవాలయాలను ఎండోమెంట్స్ వారు తీసుకుని పునరుద్ధరించడంగానీ లేక సి డి ఎఫ్ నుండి ఆయా దేవాలయాలకు అవసరమైన నిధులను కనీసం 30, 40 వేలకు రూపాయలను యిచ్చి పునరుద్ధరించవలసిందిగా కోరుతున్నాను

1004 23 మార్చి 1999 1999-2000 సం నకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పదునాలుగవ రోజు సర్వేలు, గణాంకాలు, రెవిన్యూ శాఖ పరిపాలన తదితర అభ్యర్థనలపై చర్చ

ఇకపోతే ఇనాము అబాలిషను యాక్టు క్రిందకు వచ్చే భూములు జాగీరుదారీ భూములకు సంబంధించి లెక్కలు యిచ్చారు కోర్టులో కేసులు వున్నాయి కనుక సమస్యలను సత్వరం పరిష్కారం చేయలేకపోతున్నాము అంటున్నారు ఎండోమెంట్స్‌కు సంబంధించిన భూములు కౌలుదారులు అనుభవిస్తున్నప్పటికీ వారికి పట్టాలు రాని స్థితి వుంది అటువంటి సమస్యలను కూడా ప్రభుత్వం అటువైపు నుంచి పరిష్కరించి వారికి న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను

ఇక అబ్కారీ విషయంలో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో కల్లు చాలా విపరీతంగా వాడుకలో వుంది కనుక స్వచ్ఛమైన కల్లు రావడానికి చెట్లను పెంచవలసిన అవసరం వుంది అందుకుగాను పథకాలు వేయబడినా అవి అమలు లోకి రావడం లేదు కాబట్టి ఇందుకుగాను ప్రత్యేకంగా కొన్ని భూములను వారికి కేటాయించమనీ లేక పోతే చెట్లు వున్న స్వంతదారులకు రెమ్యునరేషన్ యిచ్చి ఆ వృత్తిని చేస్తున్న వారికి ప్రోత్సాహకాలు యిచ్చి కల్తీకల్లు రాకుండా చర్యలు చేపట్టాలని కూడా తెలియజేస్తున్నాను ఈ విధంగా ఉపాధిలేని వారికి ఉపాధిని కల్పించినట్లవుతుందని తమ ద్వారా విజ్ఞప్తిచేస్తున్నాను

సమస్యలు ఎన్నో వున్నప్పటికీ సమయాభావం వల్ల స్పీకరుగారు కూర్చోమంటున్నారు ఈ విషయాన్ని తెలిపి నేను ముగిస్తాను ముఖ్యంగా గ్రామాలలో రైతులకు సంబంధించి సమస్యలు చాలా వున్నాయి కుప్పలు కాలిపోయినా, గడ్డివాములు కాలిపోయినా నష్టపరిహారం యివ్వే ప్రొవిజను లేదు కనుక ఆ విషయాలను ఆలోచించి, వారికి నష్టపరిహారం యివ్వాలనీ ఇంకా ప్రభుత్వంలో పారదర్శకత రావడం కోసం కావలసిన నిర్ణయాలను తీసుకుని సమస్యలను అన్నిటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను

ఇక వాణిజ్య విషయానికి వచ్చినట్లయితే చెక్ పోస్టులలో చాలా అవకతవకలు జరుగుతున్నాయి కొంతవరకు చెక్‌పోస్టుల ద్వారా సమస్యలను పరిష్కరించినా వాటి ద్వారా ప్రభుత్వానికి రావలసిన రెవిన్యూను పకడ్బందీగా రాబట్టేందుకు గాను తగు చర్యలను తీసుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ, తమరీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను

Mr Deputy Speaker - The House is adjourned to meet again tomorrow at 9 00 a m

(The House then adjourned at 8 17 p m. to meet again at 9 00 a m on Wednesday, the 24th March, 1999.)

పేజి నెం

10 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు 905

1 పశ్చిమ గోదావరి జిల్లాలో జన్మభూమి నిధుల దుర్వినియోగము గురించి

2 రంగారెడ్డి జిల్లాలోని మణికొండ గ్రామంలో ''ఇండియన్ బిజినెస్ స్కూలు'' ఏర్పాటు గురించి

11 1999-2000 సం నకు వార్షిక ఆదాయ, వ్యయ పద్దిక (బడ్జెట్) 963
గ్రాంట్ల కొరకు అభ్యర్థన - పదునాలుగవ రోజు
సర్వీసు - గణాంకాలు, రెవెన్యూ జిల్లా పరిపాలన తదితర అభ్యర్థనలపై చర్చ (కొనసాగింపు)

Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press Public Gardens Hyderabad

J.142